
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
గుంటూరు
శనివారం 19 ఆగస్టు 2017 | 20 | ★★★★★★★



ప్రభుత్వ ప్రతిష్ఠను పెంచారు..

19

● సమష్టి కృషితోనే ఆపరేషన్ చందు విజయం ● అధికార యంత్రాంగం కృషి స్ఫూర్తిదాయకం ● అభినందనసభలో స్పీకర్ డాక్టర్ కోడెల, మంత్రి పుల్లారావు



‘ఎయిమ్స్’కు.. ముందడుగు

ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఎయిమ్స్ నిర్మాణ పనులు మరో పక్షం రోజుల్లో ప్రారంభం కానున్నాయి. రూ.600 కోట్లకు పైగా వ్యయంతో రెండు ప్యాకేజీలుగా ఎయిమ్స్ నిర్మాణ పనులకు టెండర్ల ను కేంద్ర వైద్య, ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఖరారు చేసింది. ఇప్పటికే రూ.8.5కోట్ల వ్యయంతో చేపట్టిన ప్రహరీ నిర్మాణ పనులు చివరి దశకు చేరుకున్నాయి. ఎయిమ్స్ నిర్మాణానికి టెండర్లు పిలవడంతో నవ్యనగరి నిర్మాణంలో మరో ముందగుడు పడినట్లయింది.

- పనులకు టెండర్లు ఖరారు
- మరో పక్షం రోజుల్లోప్రారంభం కానున్న పనులు
- రెండు ప్యాకేజీలుగా రూ.600 కోట్ల వ్యయం
- వెల్లడించిన మంత్రి కామినేని శ్రీనివాస్



7లో..



వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు తనయుడు హరీష్‌బాబు వివాహ రిసెప్షన్‌కు శుక్రవారం సీఎం చంద్రబాబు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు.

20

వైద్యుడు నిత్య విద్యార్థి

- అప్పుడే వైద్య రంగంలో రాణింపు
- ఆరోగ్య శాఖ మంత్రి కామినేని శ్రీనివాస్ వెల్లడి
- ప్రారంభమైన ఎపీకాన్ రాష్ట్ర సదస్సు

8



● జ్యోతి ప్రజ్వలన చేస్తున్న మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్

భూమాతకు.. తూట్లు

“భూమాతకు తూట్లు పొడుస్తున్నారు.. నీటి కోసం భూమాతను ఇష్టం వచ్చినట్లు పొడిచేస్తున్నారు. రూ.లక్షలు వెచ్చించి వందల అడుగుల్లో బోర్లు తవ్వుతున్నా కొన్ని ప్రాంతాల్లో నీరు పడటంలేదు. దీంతో వీటిని వదిలేస్తున్నారు. ఇలా వదిలేసిన బోర్లు ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారుతున్నాయి. బోర్లు వేయడానికి ప్రభుత్వం వాల్టా చట్టాన్ని ప్రవేశ పెట్టింది. ఈ చట్ట ప్రకారం ఎవరిష్టం వచ్చినట్లు వారు బోర్లు వేయకూడదు. కాని జిల్లాలో దీని గురించి అటు ప్రజలు.. ఇటు అధికారులు పట్టించుకోవడంలేదు. మొదట్లోనే బోర్లు వేయడంపై నియంత్రణ.. నిబంధనలు పాటించేలా చేస్తే వినుకొండ మండలం ఉమ్మడివరంలో చోటుచేసుకున్న పరిణామాలు సంభవించేవి కావు.”

- ఎవరికీ పట్టని వాల్టా నిబంధనలు
- ఇష్టారాజ్యంగా తవ్వేస్తున్న వ్యవసాయ బోర్లు
- పనికిరాని వాటిని వదిలేస్తుండటంతో ప్రమాదాలు
- జిల్లాలో పని చేయని బోర్లు అధికారికంగా 10వేలపైనే

10,11



బాలిక ఉసురు తీసిన రుబెల్లా వ్యాక్సిన్ ? 3 అంగన్‌వాడీల్లో శిశు ఆధార్ ● సెప్టెంబర్ 30 వరకు గడువు 8

నిరుద్యోగులకు ఎన్‌సీఎస్ ఓ వరం

- డాక్టర్ రజనీప్రియ, జిల్లా ఉపాధి అధికారి




ఆఫీసర్స్ వాయిస్

ఆంధ్రజ్యోతి, గుంటూరు : గతంలో నిరుద్యోగులు ఉద్యోగ వివరాల కోసం జిల్లా ఉపాధి కార్యాలయానికి వచ్చి వివరాలు తెలుసుకోవాల్సి వచ్చేది. జిల్లా కేంద్రంలో ఉపాధి కల్పన కార్యలయం ఒక్కటే ఉన్నందున సుదూర ప్రాంతాల విద్యార్థులు జిల్లా కేంద్రానికి వచ్చి రిజిస్ట్రేషన్ చేయుంచుకునేందుకు వ్యయ ప్రయాసలకు గురువుతున్నారు. అందులో జిల్లాలో ఉద్యోగ అవకాశాలు మాత్రమే తెలిసేవి. ఈ నేపథ్యంలో నిరుద్యోగులకు ఎన్‌సీఎస్ ఓ వరం. నేషనల్ కెరీర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం ద్వారా దేశం అంతటా ఉన్న ఉద్యోగ అవకాశాలు, వివరాలు తెలుసుకోవచ్చు. దీని కోసం ఆన్‌లైన్‌లో ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. ఈ సైట్ ద్వారా దేశంలోని అన్ని ఎప్లాయిమెంట్ కార్యాలయాలు అనుసంధానం చేయబడింది. అందువలన దేశంలోని అన్ని ప్రాంతాల్లో ఉద్యోగ అవకాశాలు వాటి వివరాలను నిరుద్యో గులు తెలుసుకోవచ్చు. ఈ సైట్‌లో రిజిస్టర్ అవటానికి www. ncs. gov.in సైట్‌లో లాగిన్ అయి తమ వివరాలను నమోదు చేసుకోవాలి. అధార్‌కార్డు తప్పని సరి. నమోదు అయిన తరువాత అభ్యర్థి మొబైల్ నెంబర్‌కు ఓటీపీ వస్తుంది. ఈ సైట్ ద్వారా దేశంలోని ఉద్యోగ వివరాలతో పాటు వివిధ ఎంప్లాయిమెంట్ కార్యాలయంలో జరుగు ఉద్యోగ మేళాలు, క్యాలెండర్ వివరాలు తెలుసుకోవచ్చు.

స్మార్ట్ పవర్

విద్యుత్ శాఖ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో ముందడుగు వేస్తోంది. మెరుగైన సేవలను అందుబాటులోకి తెస్తోంది. విద్యుత్ బిల్లు వివరాలు, చెల్లింపులు మొదలైనవి ఆన్‌లైన్‌లోనే చూసుకునే విధంగా ఊర్జామిత్రా, బీమ్ వంటి యాప్‌లను అందుబాటులోకి తెచ్చింది. విద్యుత్ కోతల వివరాలు కూడా తమ ఫోన్ల ద్వారా తెలుసు కోవచ్చు.





తెనాలి రూరల్ : గతంలో కరెంటు బిల్లు చెల్లించాలంటే గంటలకొద్దీ క్యూలో వేచి ఉండాలి. ఎప్పుడెప్పుడు కరెంటు కోతలు ఉంటాయో తెలియదు. ఇప్పుడు ఆ సమస్యలకు విద్యుత్ శాఖ చెక్ పెడుతోంది. నూతన సాంకేతిక పరిజ్ఞానంతో వినియోగదారులకు విద్యుత్ సేవలను అందించేందుకు ముందడుగు వేస్తోంది. నూతన విద్యుత్ కొత్త కనెక్షన్ తీసుకోవడం దగ్గరనుంచి బిల్లుల చెల్లింపులు, ఫిర్యాదుల నమోదు.. ఇలా అన్నీ ఇంటి వద్ద కూర్చునే ఆన్‌లైన్‌లో చేసుకునే విధంగా ఏర్పాట్లు చేసింది.

● ఊర్జా మిత్ర యాప్ మీ సెల్‌ఫోన్‌లో డౌన్‌లోడ్ చేసుకుంటే ఎప్పటికప్పుడు విద్యుత్‌కు సంబంధించిన సమాచారాన్ని తెలుసుకోవచ్చు. మీకు సంబంధించిన విద్యుత్ లైన్‌లో ఎన్ని గంటలవరకు విద్యుత్ కోత విధించేది వివరాలు ఇందులో తెలుసుకోవచ్చు. లోవోల్టేజి సమస్యను ఇందులో పరిష్కరించుకోవచ్చు. ఇందులో రిజిస్టర్ అయితే ఏ సమయంలో విద్యుత్ కోత విధిస్తున్నదీ ఫోన్‌కు మెసేజ్ రూపంలో వస్తుంది.

● బిల్లు చెల్లింపుల విధానాన్ని సరళీకృతం చేసేందుకు ఏపీఎస్‌పీడీసీఎల్ పేమెంట్ యాప్, బీమ్ యాప్‌ను ప్రవేశ పెట్టారు. దీని ద్వారా వినియోగదారులు ఆన్‌లైన్‌లో తమ క్రెడిట్, డెబిట్ కార్డుల ద్వారా బిల్లులు చెల్లించే వీలుంటుంది. దీంతో వినియోగదారులకు సమయం వృథా కాకుండా ఉండ టంతో పాటు కార్యాలయాల చుట్టూ తిరిగే పని తప్పుతుంది. ఈ నూతన విధానంలో ఏపీఎస్‌పీడీసీఎల్ వెబ్‌సైట్‌లోతమ సర్వీసు నెంబర్, వారి వివరాలు నమోదు చేస్తే వారికి ఆ నెల లో ఎంత విద్యుత్ బిల్లు వచ్చిందో, ఎప్పటిలోగా గడువు తేదీ ముగుస్తుంది... యూనిట్ల వాడకం ఎంత తదితర వివ రాలను చూసుకోవచ్చు.

● విద్యుత్ శాఖ కూడా వినియోగదారుల విద్యుత్ సర్వీస్ నెంబర్లకు వారి ఆధార్, ఫోన్ నెంబర్లను అనుసంధానం చేయడం వల్ల ఎప్పటికప్పుడు సంబంధిత సమాచారం వారి చరవాణికి మేసేజ్ రూపంలో వచ్చేస్తుంటుంది. గడువు తేదీ లోపు విద్యుత్ బిల్లులు చెల్లించుకున్నా లేక బిల్లులు బకాయి ఉన్నా వినియోగదారులకు సమాచారం ఇస్తూ అప్రమత్తం చేస్తుంది.

● కొత్తగా విద్యుత్ కనెక్షన్ కావాల్సిన వారు నేరుగా మీ సేవలో దరఖాస్తు చేసుకుని సంబంధిత పత్రాలు, ఆధార్ పరిశీలించి వెంటనే విద్యుత్ సర్వీసు మంజూరు చేయడం జరుగుతుంది. అందుకు సంబంధించిన మొత్తాన్ని కూడా ఆన్‌లైన్ విధానంలోనే చెల్లించవచ్చు. విద్యుత్ సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులో కూడా వినియోగదారులు తెలియజేసేందుకు టోల్ ఫ్రీ నెంబర్‌కు 1800 4251 3355కు ఫోన్ చేయవచ్చు. విద్యుత్ బకాయిలను నివారించేందుకు త్వరలో ప్రీ పెయిడ్ మీటర్లను కూడా ప్రవేశ పెడుతున్నట్లు అధికారులు చెబుతున్నారు.

- **సాంకేతిక పరిజ్ఞానంతో విద్యుత్ సేవలు మరింత సులభం**
- **ఊర్జామిత్ర యాప్‌తో కరెంటు సమస్యలకు చెక్**
- **ఏపీఎస్‌సీడీసీఎల్ యాప్‌తో సులువుగా బిల్ పేమెంట్**
- **నూతన సర్వీస్ నమోదు నుంచి ఫిర్యాదుల వరకు ఆన్‌లైన్‌లోనే..**
- **అందుబాటులోకి తీసుకువచ్చిన విద్యుత్ శాఖ**

మెరుగైన సేవలందించడమే లక్ష్యం



విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలందించడమే లక్ష్యం. మారుతున్న కాలానికి అనుగుణంగా సత్వర సేవలందించేందుకు ఏపీఎస్‌పీడీసీఎల్ నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఎప్పటికప్పుడు అందుబాటులోకి తెస్తోంది. వినియోగదారుల వారి సమస్యల పరిష్కారం కోసం, విద్యుత్ కనెక్షన్లు, బిల్లు వివరాలు, చెల్లింపులు మొదలైనవి ఆన్‌లైన్‌లోనే చూసుకునే విధంగా ఊర్జామిత్రా, బీమ్ వంటి యాప్‌లను అందుబాటులోకి తెచ్చింది. విద్యుత్ కోతల వివరాలు కూడా తమ ఫోన్ల ద్వారా తెలుసుకోవచ్చు. విద్యుత్ శాఖ సేవలను వినియోగదారులు సద్వినియోగపరచుకోవాలి.

- విశ్వేశ్వరప్రసాద్, ఏడీఈ



దుర్గగుడిలో ఆర్జిత సేవలు

- తెల్లవారు జాము 3.00గంటలకు కవాట ఉద్ఘాటన. అనంతరం సుప్రభాత సేవ, ప్రాతఃకాలర్చాన, బాలభోగనివేదన, హారతి
- ఉదయం 6-7, 10.45-11.45, 4.45 నుంచి 5.45 గంటల వరకు త్రికాలార్చన
- 4 గంటలకు సర్వదర్శనం, 5 గంటల వరకు ఖడ్గమాల పూజ
- 6.30గం. అమ్మవారికి నివేదన
- ఉదయం 7 - 9గంటల మధ్య రుద్రహోమం
- ఉదయం 9 - 12.00 మధ్య లక్ష కుంకుమార్చన, శ్రీచక్రార్చన, చండీహోమం, శాంతి కల్యాణం
- 11 - 12 మధ్య సౌభాగ్య ప్రదాయనీ పూజ
- మధ్యాహ్నం 12 గంటలకు మహానివేదన
- సాయంత్రం 6- 6.30 గంటల మధ్య పంచహారతులు
- రాత్రి 10 గంటలకు ఆలయం మూసివేత

శ్రీవారి సమాచారం



తిరుమల తిరుపతి శ్రీవారి ఆర్జిత సేవలు వివరాలు టీటీడీ కళ్యాణ మండపం లోని ఈ దర్శనం కౌంటర్‌లో...

ప్రత్యేక దర్శనం : ఆగస్టు 28 నుంచి నవంబర్ 30 వరకు ఖాళీలు ఉన్నాయి.


ఆర్జిత సేవలు : కల్యాణం, ఊంజల్ సేవ, వసంతోత్సవం, ఆర్జిత బ్రహ్మోత్సవం,సహస్ర దీపాలంకరణ, విశేషపూజ సేవలకు సంబంధించి అక్టోబరు 18వ తేదీకి శనివారం జారీ చేస్తారు.

కాటేజీలు: అక్టోబర్ 3 నుంచి డిసెంబర్ 17 వరకు ఖాళీలు ఉన్నాయి. రూ.300ల ప్రత్యేక దర్శకం టిక్కెట్లు ఒక్కరు ఎంత మందికైనా పొందవచ్చు. సేవా టిక్కెట్లు ఇద్దరికే జారీ చేస్తారు. టిక్కెట్ల కోసం వెళ్లే భక్తులు తమ ఆధార్ కార్డును, టిక్కెట్లు ఎవరికి తీసుకుంటున్నారో వారి ఆధార్ కార్డులను తీసుకు వెళ్లాలి. సేవా టిక్కెట్లు 60 రోజుల ముందుగా, ప్రత్యేక దర్శనం టిక్కెట్లు, కాటేజీలు 120 రోజుల ముందు జారీ చేస్తారు.

ఈదర్శన్ కౌంటర్‌లు పనిచేయు వేళలు : సోమవారం నుంచి శనివారం వరకు ఉదయం 9గంటలనుంచి మధ్యాహ్నం 1గంట వరకు, తిరిగి సాయంత్రం 3 గంటల నుంచి 6 గంటల వరకు, ఆదివారం సాయంత్రం 7 గంటల వరకు కేంద్రం పనిచేస్తుంది. ప్రతి మంగళవారం శెలవు

- చిలకలూరిపేట టౌన్

మినీ లోకం



దంపతులను బలిగొన్న ట్రక్కు ఆటో

● అతివేగమే కారణం

● మృతదేహాలను సందర్శించిన నన్నపనేని




కొల్లి రాజ్యలక్ష్మి, కోటయ్యల మృతదేహాలు

నరసరావుపేట లీగల్: మితిమీరిన వేగంతో వచ్చిన ట్రక్కు ఆటో... ఓ జంట ప్రాణాలను బలిగొన్న సంఘటన మండలంలోని పెట్లూరివారిపాలెం వద్ద చోటు చేసుకుంది. దీనికి సంబంధించి రూరల్ ఎస్ఐ ఏవీ బ్రహ్మం తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి:

పెట్లూరివారిపాలెంకు చెందిన భార్య, భర్తలు కొల్లి కోటయ్య(40), రాజ్యలక్ష్మి(36) నరసరావుపేటలోని వైద్యశాలలో చికిత్స చేయించుకొని ద్విచక్ర వాహనంపై స్వగ్రామం వెళ్తున్నారు. గ్రామ సమీపంలో వినుకొండ నుంచి నరసరావుపేట వైపు మితిమీరిన వేగంతో వస్తున్న ట్రక్కు ఆటో ఎదురుగా వచ్చి వీరి బైకును ఢీకొట్టింది. దీంతో దంపతులు అక్కడికక్కడే మృతి చెందారు. వీరికి ఇరువురు సంతానం ఉన్నట్టు తెలిసింది. వ్యవసాయం చేసుకొని వీరు జీవిస్తున్నారు. కాగా, వినుకొండలో జరిగే ఓ కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్తున్న రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ నన్నపనేని రాజకుమారి మార్గమధ్యంలో మృతులను సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యవసాయదారులైన మృతుల కుటుంబాన్ని ప్రభుత్వం తరుపున అన్ని విధాలా ఆదుకుంటామని తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ ఏవీ బ్రహ్మం చెప్పారు. గత కొంత కాలంగా ప్రమాదాలు ఎక్కువగా ట్రక్కు ఆటోల వలనే జరుగుతున్నాయని, దీనిపై దృష్టి సారించినట్టు పేర్కొన్నారు. ఈ విషయంపై ఉన్నతాధికారులతో చర్చించి ప్రమాదాల నివారణకు కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తామని ఆయన తెలిపారు.

కరెంటు షాకుతో యువకుడి మృతి

విద్యుత్తు తీగను కర్రతో కదిలిస్తుండగా విద్యుదాఘాతం




బాలకృష్ణ మృతదేహం. విలపిస్తున్న తల్లి కుమారి, కుటుంబసభ్యులు

బెల్లంకొండ: విద్యుత్తు తీగను కర్రతో కదిలించే ప్రయత్నంలో ఓ యువకుడు కరెంటు షాకుతో మృతిచెందాడు. బెల్లంకొండ మండలం మాచాయపాలెం గ్రామంలో శుక్రవారం ఉదయం ఈ విషాదం చోటుచేసుకుంది. మృతుడు మారినబోయిన బాలకృష్ణ(18) కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం... ఉదయం 9 గంటల ప్రాంతంలో ఇంట్లో విద్యుత్ సరఫరా లేకపోవటంతో బాలకృష్ణ సమీపంలో ఉన్న విద్యుత్ వైర్‌ను కర్రతో కదిలించాడు. కర్ర వర్షానికి తడిసి ఉండటంతో షాక్ తగిలి కిందపడిపోయాడు. గమనించిన కుటుంబసభ్యులు బాలకృష్ణను హుటాహుటిన ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు.

శోకసముద్రంలో కుటుంబ సభ్యులు

అల్లారు ముద్దుగా పెంచుకున్న కుమారుడు విద్యుత్‌షాక్‌కు గురై మృతి చెందటంతో తల్లి కుమారి, కుటుంబసభ్యులు శోకసముద్రంలో మునిగిపోయారు. కుటుంబసభ్యుల రోదనలు స్థానికుల కంటతడిపెట్టించాయి. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఎస్సై శ్రీనివాసరావు కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి



గురజాల: గుర్తు తెలియని వ్యక్తి మృతిచెందిన సంఘటన శుక్రవారం గురజాల పట్టణంలోని అక్షర పాఠశాల సమీపంలో చోటు చేసుకుంది. అనారోగ్య కారణాలతో మృతిచెంది ఉండవచ్చని స్థానికులు బావిస్తున్నారు. మృతుని వయసు 60 సంవత్సరాలు ఉండొచ్చు. పింకు కలర్ టీషర్టు ధరించివున్నాడు. స్థానికులు పట్టణ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. వైద్యులు పోస్టుమార్టం నిర్వహించారు.

రైతుల సొమ్ము కొట్టేసి ప్రియురాలికి బహుమతులు

● చాకచక్యంగా నిందితుడిని పట్టుకున్న పోలీసులు

● రూ. లక్ష 70 వేల నగదు, ప్రేయసికి ఇచ్చిన నగలు స్వాధీనం



వివరాలు వెల్లడిస్తున్న అర్బన్ ఎస్పీ విజయరావు, వెనుక సర్కిల్‌లో నిందితుడు సంతోష్‌కుమార్



స్వాధీనం చేసుకున్న సొత్తును పరిశీలిస్తున్న అర్బన్ ఎస్పీ

గుంటూరు: మడత మంచాల లాడ్జిలో రైతుల సొమ్ము అపహరించి ప్రియురాలితో కలిసి జల్సా చేస్తున్న యువకుడిని కొత్తపేట పోలీసులు అరెస్ట్ చేశారు. రైతుల సొమ్ము కొట్టేసి ఆ మొత్తంతో తన ప్రియురాలికి బంగారు ఆభరణాలు, సెల్‌ఫోన్‌లు, వాచీ, డ్రస్, ఎల్ఈడీ టీవీ, హోం థియేటర్, డీవీడీ ప్లేయర్ వంటివి కొనిచ్చాడు. నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేసి ఆ మొత్తం స్వాధీనం చేసుకున్నారు. సీసీఎస్ స్టేషన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అర్బన్ ఎస్పీ విజయరావు రాజమండ్రికి చెందిన నిందితుడు కోయ సంతోష్ కుమార్‌ను మీడియా ఎదుట హాజరు పరిచి వివరాలు వెల్లడించారు. ఎస్పీ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి:

బొల్లాపల్లి మండలం గరికపాడుకు చెందిన దాచినేని రామకృష్ణ, మరో రైతు కలిసి గుంటూరులో మిర్చిని విక్రయించారు. వచ్చిన రూ.6 లక్షల 17వేల 110 నగదుతో ఈనెల 9న కొత్తపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని బృందావనం మడత మంచాల లాడ్జికి వచ్చారు. లాడ్జిలో వారు డబ్బులు లెక్కించుకుని లాకర్‌లో పెట్టుకుని తాళం వేయకుండా బాత్‌రూమ్‌కు వెళ్ళి వచ్చారు. ఆ తరువాత చూసుకోగా నగదు సంచీ కనిపించలేదు. దీంతో కొత్తపేట పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి సీఐ శ్రీకాంత్‌బాబు దర్యాప్తు ప్రారంభించారు. అర్బన్ ఎస్పీ విజయరావు ఆదేశాల మేరకు సీసీఎస్ సీఐ రత్నస్వామి, లాలాపేట ఎస్ఐ కృష్ణారెడ్డి, కొత్తపేట హెడ్ కానిస్టేబుల్ మధుసూదనరావు, శ్రీనివాసరావు, ఇందిర, గోవింద్, సీసీఎస్ కానిస్టేబుల్ ప్రసాద్, ఐటీ కోర్ బాలాజీ తదితరులు రంగంలోకి దిగి సీసీ కెమెరాల ఫుటేజ్ ఆధారంగా నిందితుడిని గుర్తించారు. అయితే అతడు చాకచక్యంగా పోలీసులకు దొరకకుండా పారిపోయాడు.

ప్రేయసికి నగలు, దుస్తులు, ఎలక్ట్రానిక్ పరికరాలు

నిందితుడిని రాజమండ్రికి చెందిన కోయ సంతోష్‌కుమార్‌గా గుర్తించారు. నిందితుడు మడత మంచాల లాడ్జిలో ఉంటూ లీలామహల్ థియేటర్ సమీపంలో టీ మాస్టర్‌గా పని చేస్తుంటాడని గుర్తించిన పోలీసులు గాలింపు ప్రారంభించారు. నిందితుడు విశాఖపట్నంలోని తాడిచెట్లపాలెంలో గల తన ప్రియురాలు సంధ్యకు మూడు బంగారు ఉంగరాలు, బ్రాస్‌లెట్, చైను, వాచీ, ఖరీదైన సెల్‌ఫోన్, మూడు జతల బంగారు చెవి కమ్మలు, నెక్లెస్, మూడు జతల డ్రెస్‌లు కొనుగోలు చేశాడు. తన తల్లిదండ్రులు దుబాయ్‌లో ఉంటున్నారని అక్కడ నుంచిపెద్ద మొత్తంలో డబ్బు పంపారని సంధ్యకు చెప్పాడు. లాడ్జిలో డబ్బు అపహరించిన తరువాత నిందితుడు సంతోష్‌కుమార్ సెల్‌ఫోన్ స్విచ్చాఫ్ చేశాడు. పోలీసులు ఆ నెంబరు ఆధారంగా ప్రియురాలి నెంబర్‌ను గుర్తించి తాడిచెట్లపాలెంలోని ఆమె ఇంట్లో నిందితుడు సంతోష్‌కుమార్‌ను అదుపులోకి తీసుకున్నారు. నిందితుడి నుంచి రూ.లక్షా 70 వేల నగదుతో పాటు బంగారు ఆభరణాలు, టీవీ, సెల్‌ఫోన్, దుస్తులు స్వాధీనం చేసుకున్నారు. వాటి ఖరీదు సుమారు రూ.6 లక్షలు ఉంటుందని పోలీసులు తెలిపారు.

కేబుల్ ఆపరేటర్‌నంటూ సెల్‌తో ఉడాయింపు

రైతుల సొమ్ముతో ఉడాయించి పట్టుపడిన సంతోష్‌కుమార్‌ను విచారించిన పోలీసులకు మరో సెల్‌ఫోన్ చోరీ కేసు వెలుగు చూసింది. ఇటీవల సంతోష్‌కుమార్ కొత్తపేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఓ ఇంటికి వెళ్ళి తాను కేబుల్ ఆపరేటర్‌ని అని చెప్పి ఇంట్లో వారు వంటగదిలోకి వెళ్ళిన సమయంలో అదను చూసి రూ.50 వేల ఖరీదైన సెల్‌ఫోన్‌ను అపహరించుకుపోయాడు. అతడి నుంచి ఆ సెల్ ఫోన్‌ను కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

నిందితుడు దేశదిమ్మరి

సంతోష్‌కుమార్‌ది రాజమండ్రి ప్రాంతం కాగా చిన్నతనంలోనే తల్లి చనిపోయింది. తండ్రి వదిలేసి వెళ్ళిపోయాడు. అప్పటి నుంచి సంతోష్‌కుమార్ దేశదిమ్మరిగా మారి ఊళ్ళ వెంబడి తిరగడం అలవాటు చేసుకున్నాడు. ఈ క్రమంలో గుంటూరులోని మడత మంచాల లాడ్జిలో ఉంటూ టీ మాస్టర్‌గా జీవనం సాగిస్తున్నాడు.

అధికారులు, సిబ్బందికి రివార్డులు

చోరీ కేసు ఛేదించిన అధికారులు, సిబ్బందికి రివార్డులు ఇవ్వనున్నట్లు అర్బన్ ఎస్పీ విజయరావు తెలిపారు. విలేకరుల సమావేశంలో అదనపు ఎస్పీ తిరుపాల్, సీసీఎస్ డీఎస్పీలు శ్రీనివాస్, మల్లికార్జునరావు, ఈస్ట్ డీఎస్పీ కండే శ్రీనివాసులు, కొత్తపేట సీఐ ఎన్ శ్రీకాంత్‌బాబు, సీసీఎస్ సీఐ రత్నస్వామి, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

కాలువ ఉధృతికి కొట్టుకుపోయి... రైతు మృత్యువాత

కాకుమాను: మండల పరిధి చినకాకుమానులో కొమ్మమూరు కాలువలో పడి రైతు మృతిచెందాడు. ఎస్సై రామాంజనేయులు తెలిపిన కథనం ప్రకారం... గ్రామానికి చెందిన కర్నాటి నరసింహారావు (51) గురువారం బాపట్లలో వరినారు కొని చినకాకుమానుకు సాయంత్రం 5 గంటల సమయంలో చేరుకున్నాడు. ఊళ్ళో నుంచి పొలానికి పడవ లేదా ఈత ద్వారానే చేరుకోవాలి. బోటు కూడా మరమ్మతులకు గురికావటంతో రైతు ట్రాక్టర్ మీద ఉన్న నారును కూలీల సహాయంతో కిందకు దించాడు. కూలీలకు డబ్బులు తీసుకురావాలని ఊళ్ళోకి ఈత ద్వారా కాలువ దాటే ప్రయత్నంలో సగం దాటాక ప్రవాహ ఉధృతి పెరగడంతో రైతు నరసింహారావు కాలువలో కొట్టుకుపోయాడు. శుక్రవారం స్థానికులు, పోలీసులు విస్తృతంగా కాలువలో గాలించారు. అప్పాపురం సమీపంలో పైలట్ ప్రాజెక్ట్ ఎదురుగా మృతదేహం తేలడం గమనించి ఒడ్డుపైకి లాక్కొచ్చారు. విషయం తెలుసుకున్న మృతుడి భార్య పార్వతి, ఇద్దరు కుమారులు, కూతురు, తల్లి, స్థానికులు అక్కడికి చేరుకున్నారు. భార్య పార్వతి, కూతురు రాశి విలపించిన తీరు గ్రామస్థులను సైతం కంటతడి పెట్టించింది.



రైతు కర్నాటి నరసింహారావు మృతదేహం వద్ద విలపిస్తున్న కుటుంబ సభ్యులు

బాలిక ఉసురు తీసిన రుబెల్లా వ్యాక్సిన్?

తాడేపల్లి టౌన్: తాడేపల్లి పట్టణంలోని యానాదుల కాలనీలో రుబెల్లా వ్యాక్సిన్ వికటించి తమ 13 యేళ్ళ కుమార్తె కత్తి చెంచమ్మ మృతి చెందిందంటూ స్థానిక పోలీస్‌స్టేషన్ లో మృతురాలి తల్లిదండ్రులు కోటమ్మ, రమణయ్య శుక్రవారం ఫిర్యాదు చేశారు. ఈ ఆరోపణలను జిల్లా వైద్యశాఖ అధికారులు తోసిపుచ్చారు. వివరాలు ఇలా ఉన్నాయి.



చెంచమ్మ మృతదేహం

యానాది కాలనీకి చెందిన కోటమ్మ, రమణయ్యలకు ముగ్గురు సంతానం. చెంచమ్మ మొదటి సంతానం. స్థానిక ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న చెంచమ్మకు గురువారం మధ్యాహ్నం పాఠశాలలో పీహెచ్‌సీ సిబ్బంది రుబెల్లా వ్యాక్సిన్ వేశారు. మొత్తం 42 మందికి ఈ వ్యాక్సిన్ ఇచ్చారు. ఇంటికి వచ్చిన అనంతరం చెంచమ్మ చలి, జ్వరం, తలనొప్పి వంటి లక్షణాలతో నీరసపడటంతో ఓ ప్రైవేట్ వైద్యుని వద్దకు తీసుకువెళ్ళగా, ప్రభుత్వ వైద్యులు రుబెల్లా వ్యాక్సిన్ ఇవ్వడంతో తాము వైద్యం చేయలేమని తిరస్కరించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. గురువారం అర్ధరాత్రి 12 గంటల సమయంలో చెంచమ్మ స్పృహ లేకుండా పడి ఉండటంతో 108 సిబ్బందిని పిలవగా అప్పటికే పాప మృతి చెందిందని సిబ్బంది చెప్పారు.

పరిశీలనకు వచ్చిన జిల్లా వైద్యశాఖ అధికారులు

వ్యాక్సిన్ వికటించి బాలిక మృతి చెందిన ఘటనపై జిల్లా వైద్యశాఖ అధికారులు వెంటనే స్పందించారు. శుక్రవారం ఉదయాన్నే జిల్లా వైద్యశాఖ అధికారి టి రమేష్ నేతృత్వంలో స్థానిక పీహెచ్‌సీ వైద్యుడు రమేష్‌నాయక్ ఆధ్వర్యంలో మృతురాలి ఇంటి వద్దకు చేరుకొని సమాచారం సేకరించారు. వ్యాక్సిన్ వలన చెంచమ్మ మృతిచెంది ఉండదని ప్రాథమికంగా తాము భావిస్తున్నట్లు చెప్పారు. మృతదేహాన్ని గుంటూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. డాక్టర్ రవిప్రకాష్, అడిషనల్ జాయింట్ డైరెక్టర్ వాణిశ్రీ, డాక్టర్ నీరజ, డీఐవో సుహాసినితో పాటు ఏడుగురు సభ్యులతో కూడిన బృందం తాడేపల్లి వచ్చింది. కాగా, రెక్కాడితే కాని డొక్కాడని పేదలు కోటమ్మ, రమణయ్యల కుమార్తె చెంచమ్మ మృతికి ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వాలని సీపీఎం నేతలు డిమాండ్ చేశారు.

సబ్సిడీపై యంత్ర పరికరాలు

వెల్దుర్తి: ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో 50 శాతం సబ్సిడీపై రైతులకు పలు యంత్ర పరికరాలను అందజేయనున్నట్లు ఉద్యానవన శాఖాధికారి శాంతి తెలిపారు తైవాన్ స్ప్రేయర్లు, టార్పాలిన్ పట్టాలు, పవర్ ట్రిల్లర్లు, రోటోవేటర్లు అందుబాటులో ఉన్నాయని అన్నారు. కావాల్సిన రైతులు ఆధార్, పట్టాదారు పాసు పుస్తకం, బ్యాంకు ఖాతా నకలు, రెండు పాస్ పోర్టు సైజు ఫొటోలతో స్థానిక ఉద్యానవన శాఖాధికారులను సంప్రదించాలని సూచించారు. వివరాలకు సెల్: 7995086915, వెల్దుర్తి రైతులు సెల్: 8185887077, దుర్గి రైతులు సెల్: 7382449521, మాచర్ల రైతులు సెల్: 7036564654ను సంప్రదించాలని కోరారు.

ఆక్రమణలకు చెక్!!

- ఇకపై రోడ్డు మార్జిన్ లోపలే వ్యాపారులు
- ప్రభుత్వ శాఖల సంయుక్త కార్యాచరణ
- త్వరలోనే రంగం సిద్ధం
- ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం

పట్టణంలో ఎన్నో యేళ్లుగా వేధిస్తున్న ట్రాఫిక్ సమస్య తీరనుందా? అంటే.. అవుననే అంటున్నారు పురపాలక సంఘ అధికారులు. నాలుగు ప్రభుత్వ శాఖల అధికారులు సమిష్టిగా జాయింట్ యాక్షన్‌గా ఏర్పడి త్వరలో రోడ్డు కిరువైపులా ఉన్న ఆక్రమణలు తొలగించేందుకు ప్రణాళిక సిద్ధం చేయనున్నారు.

(మాచర్ల రూరల్)

వ్యాపార సముదాయాలు రోజుకు కొంచెం కొంచెంగా రోడ్డుపైకి చేరుతుండడంతో మార్జిన్ కానరాని పరిస్థితి ఏర్పడింది. ప్రధానంగా పార్కు సెంటర్, రింగురోడ్డు, బస్టాండ్, పోస్టాఫీసు సెంటర్లలో రోడ్డు ఆక్రమణ ఎక్కువగా ఉంది. వ్యాపారాలు నిర్వహించుకునేందుకు దుకాణదారులు క్రమేణా రోడ్డు వరకు చేరుతున్నారు. వివిధ పనుల నిమిత్తం పట్టణానికి చేరుకునే వాహనదారులు దుకాణాల ముందు వాహనాలను పార్కింగ్ చేస్తున్నారు. ఇవి రోడ్డు సగానికి పైగా ఆక్రమిస్తుండటంతో వన్‌వేగా మారుతోంది. వీటికి తోడు ఆటోలను కూడా రోడ్డుపైనే నిలిపి ఉంచుతున్నారు. ఆయా మార్గాల్లో లారీలు, బస్సులు వెళ్లాలంటే ఇబ్బందికరంగా మారుతోంది. అంతేగాక సుమోలు, జీపులు, కార్ల యజమానులు రోడ్డు మార్జిన్లలో గంటల తరబడి నిలిపివేస్తుండటంతో ట్రాఫిక్ సమస్య ఉత్పన్నమవుతుంది. గతంలో తూతూమంత్రంగా ట్రాఫిక్ పోస్టు ఏర్పాటు చేసినప్పటికీ సిబ్బంది నియామకం జరగలేదు. ప్రస్తుతం దాని రూపురేఖలే కానరావడం లేదు.





పట్టణంలో రహదారిపైకి వచ్చి నిర్వహిస్తున్న వ్యాపారాలు

కార్యాచరణ ఇలా..

పురపాలక సంఘం, రెవెన్యూ, పోలీసు, ఆర్అండ్‌బీ శాఖల సమిష్టిగా ఆక్రమణలు తొలగింపును చేపట్టనున్నాయి. రోడ్డుకిరువైపులా ప్రధాన సైడు కాలువకు ఈవలి వైపు నున్న ఆక్రమణలన్నింటినీ తొలగించనున్నారు. త్వరలోనే నాలుగు శాఖల అధికారులు సమావేశమై కార్యాచరణ రూపొందించనున్నారు. ఇదే గనక జరిగితే ట్రాఫిక్ సమస్యకు దాదాపు తీరినట్టే. నాలుగేళ్ల క్రితం ఇక్కడ సీఐగా పని చేసిన శ్రీనివాసరావు ఆక్రమణలను తొలగించేందుకు చర్యలు చేపట్టారు. ఆ తరువాత ఆయన మూడు రోజులకే ఆయన సస్పెన్షన్‌కు గురయ్యారు. ఈ క్రమంలో ఆక్రమణల తొలగింపు అర్ధంతరంగా నిలిచిపోయింది. కాగా, ప్రస్తుతం ప్రభుత్వ శాఖలు చేపట్టనున్న జాయింట్ యాక్షన్ కార్యరూపం దాల్చాలని పట్టణ ప్రజలు భావిస్తున్నారు.

త్వరలోనే సమావేశం..



త్వరలోనే రెవెన్యూ, ఆర్అండ్‌బీ, పోలీసు శాఖాధికారులతో సమావేశం నిర్వహిస్తాం. ఆక్రమణల తొలగింపుపై ప్రణాళిక రూపొందించి చర్యలు చేపడతాం. ఇప్పటికే పట్టణంలో ఆక్రమణలు తొలగించాల్సిన మైక్ ప్రచారం చేశాం.

- నాగేశ్వరరావు, టౌన్ ప్లానింగ్ అధికారి

దుర్గి మండలంలో
ట్రైనీ కలెక్టర్ పర్యటన

దుర్గి: మండలంలో శుక్రవారం ట్రైనీ కలెక్టర్ స్వప్నిక్ పొందుకర్ పర్యటించారు. ముందుగా ఆయన తహసీల్దారు కార్యాలయానికి చేరుకున్నారు. తహసీల్దారు శ్రీమన్నారాయణమూర్తితో రెవెన్యూ అంశాలకు సంబంధించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మండలంలో పనిచేయని బోర్లన్నింటిని వెంటనే మూసివేయించాలని ఆదేశించారు. అనంతరం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లారు. డాక్టర్ సాయిప్రసన్న, అభివృద్ధి కమిటీ చైర్మన్ కటకం గోపాల్ నుంచి రోగులకు అందిస్తున్న వైద్య సేవలను గురించి అడిగి తెలుసుకున్నారు. అక్కడ నుంచి అడిగొప్పలకు వెళ్లిపోయారు.



పీహెచ్‌సీలో వైద్యాధికారితో మాట్లాడుతున్న ట్రైనీ కలెక్టర్ స్వప్నిక్ పొందుకర్

'ఇంటింటికి తెలుగుదేశం'
విజయవంతం చేయండి

నియోజకవర్గ ఇన్‌చార్జి చలమారెడ్డి

మాచర్ల: సెప్టెంబర్ నుంచి ప్రారంభం కానున్న 'ఇంటింటికి తెలుగుదేశం' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కొమ్మారెడ్డి చలమారెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన నియోజకవర్గస్థాయి విస్తృత సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారని, ఆయన ఆశించిన మేరలో ఫలితాన్నివ్వడం బాధ్యతగా గుర్తెరగాలని అన్నారు. ఇంటింటికి తిరిగి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ ఫలాలను ప్రతి ఒక్కరికి వివరించి రాష్ట్రాభివృద్ధికి చంద్రబాబునాయుడు చేస్తున్న కృషిని వివరించాలని సూచించారు. 2019 ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా ప్రతి కార్యకర్త శ్రమించాలని వివరించారు. మార్కెట్‌యార్డు చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు మాట్లాడుతూ నిత్యం రాష్ట్రం అభి వృద్ధి పథంలో పయనించాలంటే అది ఒక్క ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే సాధ్యమవుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో మరలా ముఖ్యమంత్రి పీఠాన్ని చంద్రబాబు అధిష్టించే వరకు అందరం సైనికుల్లా పనిచేద్దామని పేర్కొన్నారు. విజయపురిసౌత్‌లో ఆక్రమణకు గురైన భూములపై విచారణ జరపాలని కోరుతున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ షాకీరూన్ జలీల్, సుభాని, నేరేటి వీరాస్వామి యాదవ్, వేముల దుర్గ, మదార్‌సాహెబ్, సానికొమ్ము పుల్లారెడ్డి, షేక్ మోసిన్, యాకోబు, గట్ల కోటిరెడ్డి, సీతా అంజి తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు ఇళ్లు నిర్మించాలని వినతి



చైర్‌పర్సన్ మంగమ్మకు అందజేస్తున్న వినతిపత్రం

మాచర్లటౌన్: పట్టణంలో 500 మంది దాకా వికలాంగులున్నారని, వారిలో సుమారు 200 మంది దాకా కనీసంగా జీవించేందుకు ఇళ్లు కూడా లేదని, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద వారికి ఉచితంగా నిర్మించి ఇవ్వాలని కోరుతూ చైతన్య వికలాంగుల సంక్షేమ సేవా సంఘం అధ్యక్షుడు షేక్ అన్వర్‌బాషా శుక్రవారం మున్సిపల్ చైర్ పర్సన్ నెల్లూరి మంగమ్మకు వినతిపత్రం అందించారు. వినతిపత్రం అందించిన వారిలో కరుణాకర్, ముత్తయ్య, రాజేష్, గురుమూర్తి తదితరులు ఉన్నారు.

ఆదర్శ గ్రామాలపై ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ

ధర్మవరం (దుర్గి): రాష్ట్రంలో 28 గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా ప్రభుత్వం ఎంపిక చేసిందని, ఈ గ్రామాలపై ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటారని స్మార్ట్ ఏపీ ఫౌండేషన్ ప్రోగ్రాం అధికారి కృష్ణయ్య పేర్కొన్నారు. మండలం ధర్మవరంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం అన్ని ప్రభుత్వ శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో ధర్మవరం, కొత్తూరు ఎంపికయ్యాయని, ఈ గ్రామాల్లో 20 సూత్రాలను అమలు చేసి స్మార్ట్ విలేజీలుగా తీర్చి దిద్దడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈడీఎఫ్, ఎస్‌డీఎఫ్ నిధులు పుష్కలంగా రానున్నాయన్నారు. ఈ సందర్భంగా ధర్మవరం గ్రామానికి సంబంధించి సమగ్ర సమాచారానికి ఆయా శాఖల అధికారుల నుంచి సేకరించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో అజ్మీరా దేవిక, సర్పంచ్ చిరుమామిళ్ల మధుసూదనరావు, ఇన్‌చార్జి సర్పంచ్ ఒట్టికొండ వీరభద్రయ్య, పంచాయతీరాజ్ ఏఈ సురేందర్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రవి, హౌసింగ్ ఏఈ జయరాజబాబు, పశువైద్యాధికారి చెన్నయ్య, ఏఈవో తారాసింగ్, వెలుగు ఏపీఎం చినబాబు, గ్రామ కార్యదర్శి హఫీజ్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నాగేంద్రమ్మ పాల్గొన్నారు.



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న కృష్ణయ్య

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన

మాచర్ల రూరల్: అగ్ని ప్రమాదాల నివారణపై అగ్నిమాపక శాఖ మాచర్ల ఇన్‌చార్జి అగ్నిమాపక శాఖాధికారి కె.శ్రీనివాసరావు శుక్రవారం పట్టణంలోని రింగురోడ్డు సమీపంలో ఉన్న పెట్రోల్ బంకులో నిర్వాహకులు, సిబ్బందికి అవగాహన కల్పించారు. అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు తీసుకోవాల్సిన తక్షణ చర్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక శాఖ సిబ్బంది, బంకు నిర్వాహకులు శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న అగ్నిమాపక సిబ్బంది

ఆఫీసర్స్ వాయిస్

21న రుణమేళా

ఎంపీడీవో రామానాయక్



వెల్దుర్తి: మెగా రుణమేళ ఈ నెల 21న నిర్వహించనున్నాం. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపు కార్పొరేషన్ రుణాల కోసం ఆన్ లైన్ చేసుకున్న అభ్యర్థులు హాజరుకావాలి. గతంలో రుణాలు మంజూరుకాని వారు కూడా పాల్గొనవచ్చు. మండల పరిషత్ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు ఈ కార్యక్రమం ప్రారంభిస్తాం. అధికారుల తోపాటు పలు బ్యాంకుల సిబ్బంది పాల్గొని అర్హులను ఎంపిక చేయనున్నారు. అభ్యర్థులు తమ ఒరిజనల్ సర్టిఫికెట్లతో రుణమేళాకు హాజరుకావాలి.

గురజాల అధికారుల ఫోన్ నెంబర్లు

ఆర్డీవో	9849904015
తహసీల్దారు	9949096528
ఎంపీడీవో	7032983491
డీఎస్పీ	9440796210
ఎస్ఐ	7702779100
ఈవోపీఆర్డీ	7032983491
పంచాయతీ ఈవో	9949423793
ఏడీఈ	9440812281
ఏవో	8886614205
ఏపీఎం	8978804825
ఏపీవో	9701667355
సీడీపీవో	9032961987
పశుసంవర్ధక శాఖ ఏడీ	8790550909

సినిమా గైడ్

వెంకటేశ్వర	నేనే రాజు నేనే మంత్రి
నాగార్జున	లై
శ్రీరామ	జయ జానకి నాయక

మాచర్ల కూరగాయల ధరలు (రూ.) 1 కిలో

టమోటా:రూ.60, పచ్చిమిర్చి: రూ.35, బెండ:రూ.15, దొండ:రూ.15, బంగాళ దుంప: రూ.20, దోస:రూ.15, వంకాయలు: రూ.20, బీర:రూ.20, క్యారెట్:రూ.50, బీట్ రూట్:రూ.40, ఉల్లిగడ్డలు:రూ.30 కీర: రూ.40, కాకర:రూ.40, క్యాబేజి రూ20, మునక్కాయ(1):రూ.4, సొరకాయ:రూ.10.

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో సామాజికపరమైన (వ్యక్తిగతమైనవికాదు) సమస్యలు ఉన్నాయా? ఫోన్ చేసి ఆంధ్రజ్యోతికి తెలపండి. ఆ సమస్య పరిష్కారానికి సంబంధిత అధికారి దృష్టికి తీసుకువెళ్తాం.

సమయం : ప్రతిరోజు సాయంత్రం 6 నుంచి 8 గంటల మధ్య
ఫోన్ నెంబర్ : 08642 224949

నిరుపయోగ బోరు బావుల మూసివేత

వెల్దుర్తి: మండల కేంద్రమైన వెల్దుర్తిలో నిరుపయోగంగా ఉన్న బోరు బావిని శుక్రవారం తహసీల్దారు వెంకటేశ్వరరావు దగ్గరుండి మూసివేయించారు. ఇంకా ఏవైనా నిరుపయోగంగా ఉన్న బోరు బావులుంటే దృష్టికి తీసుకురావాలని కోరారు. లేదంటే స్వచ్ఛంధంగా మూసివేయాలని గ్రామస్థులకు సూచించారు. అనంతరం గ్రామంలో ఆక్రమణకు గురవుతున్న శ్మశాన వాటికను పరిశీలించారు. తహసీల్దారు వెంట ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ నాగశ్రీనివాస్, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.



బోరు బావిని మూసివేయిస్తున్న తహసీల్దారు వెంకటేశ్వరరావు

చింతలతండా, విజయపురిసౌత్ గ్రామాల్లో...

విజయపురిసౌత్: మాచర్ల మండలంలోని చింతల తండా, విజయపురిసౌత్ గ్రామాల్లో శుక్రవారం రెవెన్యూ అధికారులు నిరుపయోగంగా ఉన్న బోరు బావులను రాళ్లు, కంచె వేసి పూడ్చివేయించారు. గ్రామాల్లో ఎక్కడైనా మూసివేయని బోరు బావులుంటే తమకు దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు జానయ్య, నారాయణ, వీఆర్ఏలు రవి, రాజారావు, మానవ సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

స్వచ్ఛందంగా మూసివేయాలి

గురజాల: పంచాయతీ పరిధిలో నిరుపయోగంగా ఉన్న బోరు బావులను వెంటనే మూసివేయాలని పంచాయతీ ఈవో ఉన్నం శంకరయ్య కోరారు. ప్రజలు స్వచ్ఛందంగా బోరు బావులను మూసివేసి తమకు సహకరించాలన్నారు.

ఆన్‌లైన్‌లో రెవెన్యూ సేవలు

తహసీల్దారు వెంకటేశ్వర్లు

పులిపాడు (గురజాల): రైతులు పట్టాదారు పాసు పుస్తకాలు, రెవెన్యూ సేవలు ఇక నుంచి ఆన్‌లైన్‌లో మీ సేవా కేంద్రాల ద్వారా ఎప్పటికప్పుడు త్వరితగతిన పొందవచ్చని తహసీల్దారు వెంకటేశ్వర్లు తెలిపారు. మండలంలోని దైద, పులిపాడు గ్రామాల్లో శుక్రవారం నిర్వహించిన గ్రామ సభల్లో ఆయన మాట్లాడారు. చుక్కల భూముల వివరాలు, అడంగల్‌లో మార్పులు, చేర్పులు, సర్వే అర్జీలు, మీకోసం మీ భూమి, మీ సేవా ద్వారా వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరిస్తున్నామన్నారు. రెవెన్యూ శాఖ ద్వారా రైతులకు పారదర్శక, సత్వర సేవలందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ఆయా గ్రామసభల్లో 11 అర్జీలు స్వీకరించారు. ఈ గ్రామసభల్లో ఆర్ఐ శ్రీనివాసరావు, సర్పంచ్‌లు, రైతులు పాల్గొన్నారు.

ఆయుర్వేద వైద్యశిబిరం

విజయపురిసౌత్: విజయవాడకు చెందిన ప్రాంతీయ ఆయుర్వేద చర్మ రోగ పరిశోధనా సంస్థ ఆధ్వర్యంలో గిరిజన ఆరోగ్య సంరక్షణ పరిశోధనా పథకం కింద మాచర్ల మండలంలోని బీకేవీపాలెం చెంచుకాలనీ, పెద్ద అనుపు, చింతలతండా, విజయపురిసౌత్, హస్నాబాద్‌తండాలలో గురు, శుక్రవారాల్లో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా 62 మంది రోగులను పరీక్షించి ఉచితంగా మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో రీసెర్చ్ అధికారి డాక్టర్ ఏజేవీ సాయి ప్రసాద్, డాక్టర్ ఎం వెంకట నరేంద్ర, ఫార్మాసిస్టు మహ్మద్ సల్మాన్‌ఖాన్, ఎంటీఎస్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

4935 మందికి ఎంఆర్ వ్యాక్సిన్

వెల్దుర్తి: మండలంలోని ఉప్పలపాడు పీహెచ్‌సీ పరిధిలో 5328 మందికి గాను 4935 మందికి ఎంఆర్ వ్యాక్సిన్ వేసినట్లు పీహెచ్‌సీ వైద్యాధికారి రఫుల్లాఖాన్ తెలిపారు. ఈ నెల 1 నుంచి 18 వరకు ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి పాఠశాల విద్యార్థులకు వ్యాక్సిన్ వేసినట్లు చెప్పారు. మిగతా వారికి త్వరలోనే ఇంటింటికి తిరిగి వ్యాక్సిన్ అందేలా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.

పాతపాటేశ్వరికి ప్రత్యేక పూజలు



ప్రత్యేక అలంకరణలో అమ్మవారు

గురజాల: పట్టణంలో వేంచేసియున్న పాతపాటేశ్వరి అమ్మవారికి శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం నుంచి భక్తులు అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. కుంకుమ పూజలు జరిపారు. పోటు శ్రీకాంత్ అనే భక్తుడు అమ్మవారి అలంకరణకు పూలను అందజేశారు. ఆలయ చైర్మన్ నలబోతుల రామాంజనేయులు, గౌరవ అధ్యక్షుడు నవులూరి పుల్లయ్య ఏర్పాట్లను పర్యవేక్షించారు.

భూ సమస్యలను పరిష్కరించుకోవాలి

తహసీల్దారు వెంకటేశ్వరరావు

వెల్దుర్తి: రైతులు భూ సంబంధిత సమస్యలను రైతు సేవలో సభ ద్వారా పరిష్కరించుకోవాలని తహసీల్దారు వెంకటేశ్వరరావు సూచించారు. వెల్దుర్తి పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం గ్రామసభ నిర్వహించారు. రైతుల నుంచి 15 అర్జీలు అందినట్టు తహసీల్దారు వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ చలమయ్య, సర్వేయర్ పుష్పలత, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

శ్యామరాజపురంలో..

దుర్గి: శ్యామరాజపురంలో శుక్రవారం రైతు సేవలో రెవెన్యూ గ్రామసభ నిర్వహించారు. ప్రజల నుంచి పలు సమస్యలపై అధికారులు అర్జీలు స్వీకరించారు. తహసీల్దారు శ్రీమన్నారాయణమూర్తి మాట్లాడుతూ రిజిస్టర్ డాక్యుమెంట్లు ఉన్న వారు పట్టాదారు పాసు పుస్తకాల కోసం దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. చుక్కల భూములు కలిగిన రైతులు పన్నెండేళ్ల నుంచి అనుభవంలో ఉన్నట్లు రుజువులు చూపి ఫారం-3 ద్వారా క్లయిమ్ చేసుకునే అవకాశం ప్రభుత్వం కల్పించిందన్నారు. ఈ గ్రామసభలో డిప్యూటి తహసీల్దారు తులసీరాం, సర్వేయర్ ఖాసీంఖాన్, ఆర్ఐ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



గ్రామసభలో అర్జీ స్వీకరిస్తున్న తహసీల్దారు వెంకటేశ్వరరావు

చవితి మండపాలకు అనుమతులు తప్పనిసరి: ఎస్ఐ

దుర్గి: వినాయక చవితి మండపాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి అని దుర్గి ఎస్ఐ బీ సుబ్బానాయుడు పేర్కొన్నారు. ముందుగానే పోలీస్‌స్టేషన్లో సంప్రదించి ఏ రోజున ఏ సమయానికి నిమజ్జనం జరుగుతుందోనన్న సమాచారాన్ని కూడా అందించాలన్నారు. మండపాల వద్ద, నిమజ్జన సందర్భాల్లో అవాంఛనీయ సంఘటనలు జరిగినా నిర్వాహక కమిటీపై చర్యలు ఉంటాయని ఎస్ఐ సుబ్బానాయుడు హెచ్చరించారు.

గ్రావెల్ మాఫియాపై తక్షణ నివేదిక

● విజిలెన్స్ ఎస్పీ శోభామంజరి ఆదేశాలు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

(ఆంధ్రజ్యోతి - గుంటూరు) నాయుడుపేట కేంద్రంగా జరుగుతున్న గ్రావెల్ మాఫియాపై వెంటనే నివేదిక ఇవ్వాలని విజిలెన్స్ ఎస్పీ శోభా మంజరి ఆదేశించారు. ఆంధ్రజ్యోతి జిల్లా సంచికలో శుక్రవారం 'గ్రావెల్ మాఫియా - జీఎంసీ స్టిక్కర్లతో దర్జాగా లారీల్లో తరలింపు' అనే శీర్షికతో ప్రత్యేక కథనం ప్రచురితమైంది. దీనిపై విజిలెన్స్ ఎస్పీ గుంటూరులోని తన కార్యాలయంలో అధికారులతో సమీక్షించారు. నాయుడుపేటలోని మైనింగ్ ప్రాంతం రెవెన్యూ, ఫారెస్ట్ పరిధిలో ఉందా? ఆ భూములు ఏ శాఖ కింద ఉన్నాయో వెంటనే వివరాలు సేకరించాలన్నారు. గుంటూరు నగరపాలక సంస్థ స్టిక్కర్లతో అక్రమంగా మైనింగ్ జరుగుతున్నా అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నాయుడుపేట మైనింగ్ ప్రాంతాల్లో వెంటనే పర్యటించి నివేదికలు ఇవ్వాలని స్పష్టం చేశారు. విజిలెన్స్, మైనింగ్ అధికారులు యుద్ధ ప్రాతిపదికపై రంగంలోకి దిగారు.

బస్సు కింద పడి వృద్ధురాలి దుర్మరణం

తెనాలి క్రైం: ప్రమాదవశాత్తు బస్సు కింద పడి వృద్ధురాలు మృతి చెందిన ఘటన శుక్రవారం స్థానిక బస్టాండ్‌లో చోటు చేసుకుంది. టూ టౌన్ ఎస్ఐ జె క్రాంతి కిరణ్ తెలిపిన వివరాల ప్రకారం... 70 సంవత్సరాల వయస్సు కల్గిన గుర్తుతెలియని వృద్ధురాలు మధ్యాహ్నం సమయంలో కొత్తూర్లంక బస్సు కింద పడి దుర్మరణం పాలైంది. డిపో నుంచి డ్రైవర్ బస్సును తీసుకువచ్చి స్టాండ్‌లో నిలుపుతున్న క్రమంలో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. వాహనం వెనక చక్రాల కింద వృద్ధురాలు పడి అక్కడికక్కడే మృతిచెందింది. సంబంధీకులు ఎవరైనా ఉంటే స్థానిక పోలీసు స్టేషన్‌లో సంప్రదించాలని ఎస్ఐ కోరారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

ఉరివేసుకొని కూలీ ఆత్మహత్య


దానాల ధర్మ మృతదేహం

గురజాల: ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన పట్టణంలోని సుంకర గుంట సమీపంలో గురువారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. పట్టణ సీఐ రాయన ధర్మేంద్రబాబు తెలిపిన వివరాల ప్రకారం.. తెనాలి పట్టణంలో నివసించే దానాల ధర్మ (35) పట్టణంలోని తన బంధువుల వద్దకు కూలీ పనులు నిమిత్తం వచ్చాడు. గత కొంతకాలంగా ఇక్కడే కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. అర్ధరాత్రి సమయంలో గృహంలో ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. గమనించిన బంధువులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. సీఐ ధర్మేంద్రబాబు సంఘటనా ప్రాంతానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఆత్మహత్యకు కారణాలు తెలియరాలేదు.

రైలు కింద పడి యువకుడు...

నరసరావుపేట లీగల్: పట్టణానికి చెందిన షేక్ కుడాన్ సా(25) శుక్రవారం ఉదయం రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. పట్టణంలోని గడియార స్తంభం వద్ద టింకరింగ్ పని చేస్తూ జీవించే అతడు తొమ్మిదేళ్ల నుంచి కుటుంబ కలహాలతో భార్యకు దూరంగా ఉంటున్నాడు. ఈ నేపథ్యంలో విసిగి వేసారి రెండో గేటు వద్ద హుబ్లీ ప్యాసింజర్ కింద పడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కేసు దర్యాప్తు చేస్తున్నట్టు రైల్వే పోలీసులు తెలిపారు.

దొంగతనం కేసులో నిందితుల అరెస్టు

తెనాలి క్రైం: స్థానిక ఐతానగర్‌లోని పాలేటివారి వీధిలో ఇటీవల జరిగిన దొంగతనం కేసును చేధించినట్లు ఎస్ఐ పీ భాస్కరరావు తెలిపారు. శుక్రవారం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ తెనాలి ఎస్తేరు రాణి ఇంటిలో 9వ తేదీన ఆమె బంధువులే ఎవరూ లేని సమయం చూసి 46 గ్రాముల బంగారం అపహరించినట్లు చెప్పారు. వీరంతా నందులపేటకు చెందిన వారిగా తెలిపారు. చోరీకి పాల్పడిన కొండారి సౌధ, శ్రీనివాసరావు, వెంకట వంశీకృష్ణలను అదుపులోకి తీసుకుని సొత్తు రికవరీ చేసినట్లు చెప్పారు. నిందితులపై కేసు నమోదు చేసి అరెస్టు చూపినట్లు వివరించారు.

నగదు లెక్కిస్తుండగా రూ.17 వేలు లాక్కొని పరార్

అమరావతి: బ్యాంకులో తీసుకున్న సొమ్మును లెక్కపెట్టుకుంటున్న మహిళ నుంచి గుర్తుతెలియని ముగ్గురు వ్యక్తులు రూ.17 వేలు లాక్కొని ఉడాయించిన ఉదంతమిది. అమరావతికి చెందిన బత్తుల కోటమ్మ స్థానిక ఆంధ్రాబ్యాంక్‌లో తన ఖాతా నుంచి శుక్రవారం రూ.50 వేలు డ్రాచేసింది. నోట్లు లెక్కిస్తున్న తరుణంలో గుర్తుతెలియని ముగ్గురు వ్యక్తులు ఆమె దగ్గరికి వచ్చారు. ఆమె నోట్లను లెక్కిస్తుండగా ముగ్గురిలో ఒకడు నగదు పట్టుకోగా రెండవ వ్యక్తి ఆమె భుజం తట్టడంతో తలతిప్పి పక్కకు చూసింది. ఇంతలో రూ.17 వేలు లాక్కొని పారిపోయారు. సీసీ ఫుటేజీని పరిశీలించిన పోలీసులు... వారు ఇతర రాష్ట్రానికి చెందిన దొంగలుగా అనుమానం వ్యక్తంచేశారు. బాధితురాలి పిర్యాదు మేరకు విచారణ చేపట్టారు.

కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వాస్పత్రులు

● జీజీహెచ్‌లో డయాలసిస్ సెంటర్ ప్రారంభోత్సవంలో ఆరోగ్య శాఖ మంత్రి కామినేని


డయాలసిస్ చేయించుకుంటున్న బాధితులను పలకరిస్తున్న మంత్రి కామినేని శ్రీనివాస్

గుంటూరు (సంగడిగుంట): రాష్ట్రంలోని ప్రభుత్వాసుపత్రులను కార్పొరేట్ ఆసుపత్రులను తలదన్నేలా తీర్చిదిద్దేందుకు ప్రయత్నిస్తున్నామని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్ అన్నారు. ఇటీవల పీపీపీ (ప్రభుత్వ - ప్రైవేటు భాగస్వామ్యం) పద్ధతిలో ఏర్పాటైన 19 యూనిట్ల డయాలసిస్ సెంటర్‌ను శుక్రవారం ప్రారంభించారు. అనంతరం ఇటీవల జీజీహెచ్‌లో మోకాలు ఆపరేషన్ చేయించుకున్న రోగులను పరామర్శించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ డయాలసిస్ సెంటర్లను పీపీపీ పద్ధతిలో గతంలో కొన్న తక్కువ ధరకే ఒప్పందం చేసుకున్నామన్నారు. గతంలో జీజీహెచ్ అన్ని సదుపాయాలు సమకూర్చి రూ.1300కు డయాలసిస్‌ను అందిస్తే ఇప్పుడు ప్రైవేటు కంపెనీయే అన్ని ఏర్పాటు చేసుకుని జీజీహెచ్ రోగులకు సేవలు అందించేందుకు రూ.1250కే ఒప్పందం చేసిందన్నారు. దీని వల్ల ప్రభుత్వ ధనం ఎంతో ఆదా అవుతుందన్నారు. అంతేకాక డయాలసిస్ యూనిట్లను రాష్ట్రంలో ఎక్కువ చోట్ల ఏర్పాటు చేస్తున్నామన్నారు. శాశ్వతంగా కిడ్నీ ఇబ్బందులకు గురైన రోగులకు రూ.2500 పింఛన్ అందిస్తామన్నారు. జీజీహెచ్ ఆర్థోపెడిక్ విభాగం వైద్యుల చిత్తశుద్ధి వల్లే మోకీలు మార్పిడి సర్జరీలు విజయవంతంగా జరుగుతున్నాయన్నారు. ప్రభుత్వాసుపత్రులపై నమ్మకం పెంచేందుకే తానే స్వయంగా జీజీహెచ్‌లో చికిత్స చేయించుకున్నానని చెప్పారు. ప్రభుత్వాసుపత్రులలో సేవలు పెరగడం వల్ల తమ ప్రాక్టీసు దెబ్బతింటుందని ప్రైవేటు ఆసుపత్రులు గగ్గోలు పెడుతున్నాయని పేర్కొన్నారు. మాతా శిశు సంరక్షణ కేంద్రం నిర్మాణాన్ని త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డీఎంఈ సుబ్బారావు, జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ రాజు నాయుడు, ఆర్థోపెడిక్ విభాగ వైద్యులు డాక్టర్ వరప్రసాద్, డాక్టర్ యశస్వీ రమణ, డాక్టర్ కృష్ణ ప్రసాద్, నెఫ్రాలజీ విభాగాధిపతి డాక్టర్ గొంది శివరామకృష్ణ ప్రసాద్, ఆర్ఎంవో రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి దృష్టికి పలు సమస్యలు

ఈ సందర్భంగా సూపరింటెండెంట్ చాంబర్‌లో హెచ్‌డీఎస్ కోచైర్మన్ చుక్కా ఏసురత్నం, సభ్యులు మంత్రి దృష్టికి పలు సమస్యలను తీసుకొచ్చారు. టీబీ సెంటర్‌ను తరలించి నిర్మాణాలను ప్రభుత్వాసుపత్రిలో కలపడడం, జీజీహెచ్‌లో నీటి సమస్య, కాంట్రాక్టు ఉద్యోగుల జీతాలు, ఎంసీహెచ్ బ్లాక్ నిర్మాణం వంటి వాటిని ప్రస్తావించారు. వీటన్నింటినీ త్వరలోనే పరిష్కరిస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

డయాలసిస్ ఎందరికో వరం..

ప్రభుత్వాసుపత్రులలో కిడ్నీ రోగులకు ఉచిత డయాలసిస్ వరంగా ఉందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్ అన్నారు. గుంటూరు ప్రభుత్వాస్పత్రిలో పీపీపీ పద్దతిలో నెఫ్రో ప్లస్ కంపెనీ ఏర్పాటు చేసిన 19 యూనిట్ల డయాలసిస్ యూనిట్‌ను శుక్రవారం ఆయన ప్రారంభించారు. అనంతరం ఇటీవల ఇక్కడ మోకీలు మార్పిడి చేయించుకున్న 10 మంది రోగులను పరామర్శించారు. వారందరూ తాము ఎంతో సౌకర్యంగా ఉన్నామని తెలిపారు. అనంతరం ఆర్థోపెడిక్ వైద్య బృందాన్ని మంత్రి ప్రత్యేకంగా అభినందించారు.

'ఆపరేషన్ చందూ' సంతృప్తినిచ్చింది: డీఎఫ్‌వో

ఆంధ్రజ్యోతి, గుంటూరు: 'ఆపరేషన్ చందూ చాలా సంతృప్తినిచ్చింది. నా సర్వీసులో ఇదో గొప్ప అనుభూతి...' అని జిల్లా అగ్నిమాపక అధికారి (డీఎఫ్‌వో) జిలానీ పేర్కొన్నారు. బోరుబావి ఆపరేషన్ అనుభవాలను సిబ్బందితో కలిసి శుక్రవారం ఆయన మీడియాతో పంచుకున్నారు.

'సుమారు 10 గంటలకు పైగా జరిగిన ఆ రెస్క్యూ ఆపరేషన్ ఎన్నో కొత్త అనుభవాలను నేర్పింది. ప్రమాద సమాచారం తెలియగానే అవసరమైన సామగ్రితో హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నాం. ఎన్‌డీఆర్‌ఎఫ్ టాస్క్ ఫోర్స్‌తో సమన్వయం చేసుకుని బాలుడుని సురక్షితంగా బయటకు తీయడానికి కలెక్టర్ కోన శశిధర్, ఎస్పీ అప్పలనాయుడుతో కలిసి వ్యూహ రచన చేశాం. గుంటూరు ఫైర్ సిబ్బందితో పాటు నరసరావుపేట, వినుకొండ ఫైర్ సిబ్బంది శ్రమించారు. తమ ఫైర్ టీంలో కొందరికి రెస్క్యూ ఆపరేషన్, ఫ్లడ్ సిట్యువేషన్స్ పై ప్రత్యేక శిక్షణ ఇచ్చాం. వారు ఈ ఆపరేషన్‌లో బాగా ఉపయోగపడ్డారు. బోరు బావి టాస్క్ కొత్త అయినప్పటికి గతంలో 2015, 2016లో నగరంలో మట్టి పెళ్లలు కింద పడిన వారిని కాపాడిన అనుభవం అక్కరకొచ్చింది. బాలుడిని ఎలాగైనా రక్షించాలనే కృత నిశ్చయంతో రంగంలోకి దిగాం ఏ చిన్న ప్రమాదం లేకుండా బిడ్డను బయటకు తీయటం మాటల్లో వర్ణించలేని విషయం. మా బృందంలోని సభ్యులందరం సమన్వయంతో పని చేశాం...' అని డీఎఫ్ఓ జిలానీ వివరించారు.


సిబ్బందిని అభినందిస్తున్న డీఎఫ్ఓ జిలానీ

ప్రాణం తీసిన వివాహేతర సంబంధం

గన్నవరం (మాచర్ల): వివాహేతర సంబంధం ఓ ప్రాణాన్ని బలితీసుకుంది.. ప్రియురాలి భర్త రోకలిబండతో మోది ప్రియుడిని హతమార్చాడు.. మాచర్ల మండలం గన్నవరం శివారు మతుకుమల్లిలో గురువారం రాత్రి ఈ సంఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన కొవ్వూరి వెంకటస్వామికి అతడి ఇంటి సమీపంలోనే నివాసముంటున్న మహిళతో కొన్నేళ్లపాటు వివాహేతర సంబంధం కొనసాగింది. అయితే వెంకటస్వామి తనను వేధిస్తున్నాడంటూ ఆమె 2014లో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. అప్పటి నుంచి వీరి మధ్య వివాహేతర సంబంధం నిలిచిపోయింది. కాగా గురువారం రాత్రి సమయంలో వెంకటస్వామి ఆమె ఇంటికి వెళ్లాడు. ఆమె భర్త దుర్గయ్య రోకలిబండతో వెంకటస్వామి తలపై మోదాడు. తీవ్ర గాయాల పాలైన వెంకటస్వామి అక్కడికక్కడే మృతిచెందాడు. దీంతో ఆ మహిళ, ఆమె భర్త పరారయ్యారు. గమనించిన స్థానికులు పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించారు. ఎస్ఐ లోకేశ్వరరావు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. మృతదేహాన్ని మాచర్లలోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మృతుడి సోదరుడు కృష్ణ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. గురువారం అర్ధరాత్రే నిందితులిద్దరినీ అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ తెలిపారు. మృతుడి మొదటి భార్య మరణించగా, రెండో భార్య అతడికి దూరంగా ఉంటోంది. సంతానం లేదు.


మృతుడు వెంకట స్వామి పాతచిత్రం

ఎయిమ్స్‌కు.. ముందడుగు

● నిర్మాణ పనులకు టెండర్లు ఖరారు

● మరో పక్షం రోజుల్లో ప్రారంభం కానున్న పనులు

● రెండు ప్యాకేజీలుగా రూ.600 కోట్ల వ్యయం

● వెల్లడించిన మంత్రి కామినేని శ్రీనివాస్



ఎయిమ్స్ నిర్మాణ ఊహాచిత్రం

మంగళగిరి: ఎప్పుడెప్పుడాని ఎదురుచూస్తున్న మంగళగిరి ఎయిమ్స్ ఆసుపత్రి నిర్మాణ పనులు మరో పక్షం రోజుల్లో ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు రూ.600 కోట్లకు పైగా వ్యయంతో రెండు ప్యాకేజీలుగా ఎయిమ్స్ నిర్మాణ పనులకు టెండర్లను కేంద్ర వైద్య, ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఖరారు చేసింది. రూ.300 కోట్ల వ్యయంతో ఓపీ విభాగంతోపాటు సిబ్బంది క్వార్టర్లు, మరో రూ.300 కోట్ల వ్యయంతో ఆసుపత్రి భవనాలు, వైద్య కళాశాల భవనాలను నిర్మించనున్నారు. ఈ రెండు కాంట్రాక్టులను రాష్ట్రానికే చెందిన సంస్థలే దక్కించుకున్నట్టు తెలిసింది. ఇప్పటికే రూ.8.5 కోట్ల వ్యయంతో ప్రతిపాదిత ఎయిమ్స్ స్థలం 192 ఎకరాల చుట్టూ ప్రహరీ నిర్మాణం చేపట్టారు. ఈ పనులు చివరి దశలో వున్నాయి. ఎయిమ్స్ స్థాపన కోసం 2015 డిసెంబరు 19న ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా సంయుక్తంగా శంకుస్థాపన చేశారు. ఇరవై మాసాల అనంతరం టెండర్ల ప్రక్రియను పూర్తిచేసుకుని నిర్మాణ పనులకు కేంద్ర మంత్రిత్వ శాఖ సిద్ధమైంది. ఈ మేరకు రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్ శుక్రవారం తన మంగళగిరి పర్యటనలో ఎయిమ్స్ నిర్మాణ పనుల ప్రారంభాన్ని గురించి ప్రకటన చేశారు. ఒకేసారి అన్నీ కలిసొచ్చినట్టు అటవీ శాఖ భూములను సైతం డీరిజర్వు చేస్తూ కేంద్రం తాజాగా ఉత్తర్వులను వెలువరించడం విశేషం. ఇదే సందర్భంలో ఎయిమ్స్ టెండరు ప్రక్రియ కూడా యాదృచ్ఛికంగా పూర్తయింది.

67 సంవత్సరాల క్రితం ఆరోగ్య సేవల నిమిత్తం ఎంపిక చేయబడిన స్థలం నేడు అత్యున్నత వైద్య సేవా కేంద్రంగా పరిఢవిల్లనుంది. అప్పట్లో పాలకులు యాదృచ్ఛికంగానో... లేక దూరాలోచనతోనే ఆహ్లాదకరమైన సువిశాల వాతావరణంతో కూడిన బ్రహ్మాండమైన స్థలాన్ని ఎంపిక చేసి టీబీ శానిటోరియంను ఏర్పాటు చేశారు. 1985లో శానిటోరియం స్థానే దేశంలోనే తొలిసారిగా వైద్య కళాశాలలకు ప్రత్యేక విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. కానీ, చివరి క్షణంలో అది విజయవాడలో ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీగా తప్పిపోయింది. ఆ తరువాత ఈ స్థలంలో యూనివర్సిటీ జనరల్ ఆసుపత్రిని కొన్నాళ్లపాటు నిర్వహించినా... ఆనక 2005లో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని నిర్మించాలని ప్రభుత్వం సీరియస్‌గా నిర్ణయించింది. అప్పట్లో అది కాస్తా... జిల్లాల ప్రాతిపదిక ప్రాంతీయ భేదం పొడసూపడంతో కార్యరూపం దాల్చలేదు. ఎన్‌డీఆర్ఎఫ్ బెటాలియన్, ఎన్ఐడీ వంటి సంస్థలను ఇదే స్థలంలో ఏర్పాటు చేసేందుకు భూకేటాయింపులు చేసి నిర్మాణాలు ప్రారంభించారు. అయినప్పటికీ ఈ స్థలానికి ఎయిమ్స్ రాసిపెట్టి ఉండటంతో ఆ కేటాయింపులు సైతం రద్దు చేయడం గమనార్హం. కానీ, చిట్టచివరకు ఏకంగా అఖిల భారత వైద్య విజ్ఞాన సంస్థకు నెలవుగా మారింది. అంటే... 67 ఏళ్ల నాటి స్థల ఎంపిక పరిణామం మంగళగిరిలో సుప్రసిద్ధ ఎయిమ్స్ ఆసుపత్రి ఏర్పాటుకు దారితీసింది.

రాష్ట్ర విభజన వరాలలో ఒకటిగా ప్రాప్తించిన ఎయిమ్స్‌కు 13 జిల్లాలలో ఇంతకంటే అనువైన పరిస్థితులతో కూడిన ప్రదేశం మరోటి లేదని... ఆ మాటకొస్తే యావత్ దేశంలో వున్న ఎయిమ్స్ ఆసుపత్రులలోకెల్లా మంగళగిరి ఎయిమ్సే అత్యుత్తమ ఎయిమ్స్‌గా అవతరిస్తుందని నాటి స్థల పరిశీలనకు వచ్చిన కేంద్ర బృందం చెప్పిన మాటలను ఈ సందర్భంగా గుర్తుచేసుకోవాలి. ఏది ఏమైనా రూ.1680 కోట్ల వ్యయంతో చేపడుతున్న ఈ ప్రతిష్ఠాత్మక ఎయిమ్స్ ఆసుపత్రితో మంగళగిరి రూపురేఖలు పూర్తిగా మారనున్నాయి. మంగళగిరికి ఓ వైపు రాజధాని నగరం ఆవిర్భవిస్తుండగా... మరోవైపు ఎయిమ్స్ ఆసుపత్రి... ఇంకోవైపు అయిదు వేల ఎకరాలకు పైగా విస్తీర్ణంలో అంతర్జాతీయ విమానాశ్రయం ఏర్పాటు కాబోతున్నాయి. దీంతో మంగళగిరికి మహావైభవం రానుంది.

ప్రభుత్వాసుపత్రులను సంస్కరించాం

● మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్

మంగళగిరి: రాష్ట్రంలో ప్రభుత్వ ఆసుపత్రులను ఈ మూడేళ్లలో పూర్తిగా సంస్కరించామని వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ శ్రీనివాస్ అన్నారు. స్థానిక ఐటీ పార్కులోని ఏపీ వైద్యసేవలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం ఆ సంస్థ డైరెక్టర్లుగా డాక్టర్ కేవీవీఏ నారాయణరావు (అనకాపల్లి), డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం (తిరుపతి) తదితరులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి మంత్రి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఆసుపత్రుల అభివృద్ధిలో ఏపీఎంఎస్ఐడీసీ సైతం చిత్తశుద్ధితో కృషి చేస్తోందన్నారు. ఆసుపత్రుల్లో శాస్త్రీయ పద్ధతుల్లో పారిశుధ్య నిర్వహణ చేపడుతున్నట్లు తెలిపారు. మొత్తంగా ఇప్పటివరకు 250 ఆసుపత్రుల దశను మార్చగలిగామన్నారు. ముఖ్యంగా కడప, నెల్లూరు, తిరుపతి ఆసుపత్రులను తీర్చిదిద్దామన్నారు. మందుల కొనుగోలులో కాంట్రాక్టర్లు ఎక్కడైనా కక్కుర్తి పడితే వారిని బ్లాక్‌లిస్టులో పెడతామన్నారు. ప్రస్తుతం ఏపీఎంఎస్ఐడీసీ రూ.400 కోట్ల వ్యయంతో ఆసుపత్రి భవన నిర్మాణ పనులు, రూ.300 కోట్ల వ్యయంతో మందులను కొనుగోలు చేస్తున్నట్టు ఆయన చెప్పారు. ఏపీఎంఎస్ఐడీసి ప్రజలకు మరిన్ని నాణ్యమైన సేవలను అందించాలని.. కొందరిని సొంత ఉద్యోగులుగా నియమించుకోవడంతో పాటు మరికొంత మందిని డిప్యూటేషన్, కాంట్రాక్టు పద్ధతిలోను తీసుకోవాలని మంత్రి సూచించారు. ఏపీఎంఎస్ఐడీసీ ఎండీ సీహెచ్‌వీ గోపినాథ్, కార్పొరేషన్ చైర్మన్ ఆర్ లక్ష్మీపతి, ఏపీ మెడికల్ బోర్డు చైర్మన్ రాజారావు, నూతన డైరెక్టర్లు డాక్టర్ నారాయణరావు, డాక్టర్ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి డాక్టర్ కామినేని

పరిశ్రమలకు పెద్దపీట

● 'కృష్ణా'లో ఇండస్ట్రియల్ పార్కులకు 100 ఎకరాలు

● జీ కొండూరులో 43.50 ఎకరాలు

● గుడిమెట్లలో 50 ఎకరాలు

● ఏపీఐఐసీకి ఉచితంగా ప్రభుత్వం కేటాయింపు

● రూ.7 కోట్ల వ్యయంతో ఇండస్ట్రియల్ పార్కుల అభివృద్ధి



(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

కృష్ణా జిల్లాలో ఇండస్ట్రియల్ పార్కులకు రాష్ట్ర ప్రభుత్వం 100 ఎకరాలను కేటాయించింది. జీ కొండూరు, గుడిమెట్ల గ్రామాల్లో ఉన్న ఈ భూములను ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చరల్ కార్పొరేషన్ (ఏపీఐఐసీ)కి కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. జీవో 106ను అనుసరించి ఈ భూములను రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా ఏపీఐఐసీకి కేటాయించటం గమనార్హం. ఈ భూములను ఏపీఐఐసీ రూ.7 కోట్ల వ్యయంతో ఇండస్ట్రియల్ పార్కులుగా అభివృద్ధి చేస్తుంది. స్థానికంగా ఉన్న ఔత్సాహికులను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దటం, స్థానికంగా అనేక మందికి ఉపాధి కల్పించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ప్రతి నియోజకవర్గంలో ఇండస్ట్రియల్ పార్కును ఏర్పాటు చేయాలని జిల్లా యంత్రాంగాలకు దిశానిర్దేశం చేసింది. రాష్ట్ర ప్రభుత్వ పిలుపు మేరకు జిల్లా యంత్రాంగం యుద్ధ ప్రాతిపదికన స్పందించింది. జిల్లాలోని 16 నియోజకవర్గాల్లో మొత్తం 16 ఇండస్ట్రియల్ పార్కులను ఏర్పాటు చేయాలన్న ఉద్దేశంతో జిల్లా కలెక్టర్ లక్ష్మీకాంతం చర్యలు చేపట్టారు. ప్రతి నెలా పారిశ్రామికవేత్తలతోనూ, ఏపీఐఐసీ, ఇండస్ట్రీస్ శాఖలతో సమావేశమౌతున్న కలెక్టర్ లక్ష్మీకాంతం భూ సేకరణ బాధ్యతను తీసుకున్నారు. ఈ క్రమంలో భాగంగా రెవెన్యూ సహకారాన్ని కలెక్టర్ తీసుకుని ప్రతి నియోజకవర్గంలో భూముల గుర్తింపు చేపడుతున్నారు. ముందుగా జిల్లాలో మైలవరం నియోజకవర్గానికి సంబంధించి జీ.కొండూరులోను, నందిగామ నియోజకవర్గానికి సంబంధించి చందర్లపాడు మండలం గుడిమెట్లలో ఇండస్ట్రియల్ పార్కుల కోసం భూములను గుర్తించి అనుమతుల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు.

మైలవరం నియోజకవర్గానికి సంబంధించి చూస్తే జీ కొండూరుకు కిలోమీటర్ దూరంలో రెవెన్యూ సర్వే నెంబర్ 47/ఏ బ్లాక్‌లో 73.51 ఎకరాల భూములను కలెక్టర్, ప్రభుత్వానికి పంపించారు. ఈ భూముల్లో 8.22 ఎకరాలు ఆక్రమణల్లో ఉన్నాయి. 4.98 ఎకరాలు అసైన్‌మెంట్స్‌గా ఉన్నాయి. 3.47 ఎకరాల్లో రోడ్లు ఉన్నాయి. 12.50 ఎకరాలను క్వారీలకు లీజులు ఇచ్చారు. ఇవన్నీ పోను 43.50 ఎకరాల భూముల లభ్యత ఉంది. ఈ భూములకు సంబంధించి స్థానికుల అభ్యంతరాలను స్వీకరించటానికి ప్రజాభిప్రాయసేకరణ కోరారు. ప్రజల నుంచి ఎలాంటి అభ్యంతరాలు రాకపో వటంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ భూములను జీవో నెంబర్ 106 ప్రకారం ఏపీఐఐసీకి ఉచితంగా కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఏపీఐఐసీ ఈ భూములలో ఎకరానికి రూ. 8.88 లక్షల వ్యయంతో అభివృద్ధి పనులు చేపడుతుంది. మొత్తం 43.50 ఎకరాల్లో రూ. 3.84 కోట్ల వ్యయంతో అభివృద్ధి చేపడుతుంది.

నందిగామ నియోజకవర్గానికి సంబంధించి చూస్తే చందర్లపాడు మండలం గుడిమెట్ల గ్రామంలో రెవెన్యూ సర్వే నెంబర్ 280/1 , 350/1 లలో ఉన్న భూములలో 50 ఎకరాలను కేటాయించవలసిందిగా కలెక్టర్ లక్ష్మీకాంతం ప్రభుత్వానికి ప్రతిపాదించారు. ఈ భూములకు సంబంధించి ప్రభుత్వం పరిశీలన జరిపింది. రెవెన్యూ సర్వే నెంబర్ 280/1 లో 51.05 ఎకరాలు, రెవెన్యూ సర్వే నెంబర్ 350/1 లో 93.40 ఎకరాలను గుర్తించారు. వీటికి సంబంధించి అభ్యంతరం లేనివి, హైటెన్షన్ లేని భూములను గుర్తించారు. రెండు సర్వే నెంబర్లలో చెరో పాతిక ఎకరాల చొప్పున మొత్తం 50 ఎకరాల భూములను ఏపీఐఐసీకి ఉచితంగా కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ భూముల్లో ఏపీఐఐసీ ఎకరానికి రూ.6.60 లక్షల చొప్పున మొత్తంగా 50 ఎకరాలకు రూ.3.30 కోట్ల వ్యయంతో అభివృద్ధి. చేపట్టనుంది. ఓవరాల్‌గా చూస్తే అటు మైలవరం, ఇటు నందిగామ నియోజకవర్గాల ఇండస్ట్రియల్ కారిడార్లకు సంబంధించి రూ.7.1 కోట్ల వ్యయంతో అభివృద్ధి పనులను ఏపీఐఐసీ చేపట్టనుంది. రాష్ట్ర ప్రభుత్వం భూములను కేటాయించటంతో ఏపీఐఐసీ తక్షణం రంగంలోకి దిగనుంది.

వైద్యుడు నిత్య విద్యార్థి

- అప్పుడే వైద్య రంగంలో రాణింపు
- ఆరోగ్య శాఖ మంత్రి కామినేని శ్రీనివాస్ వెల్లడి
- ప్రారంభమైన ఎసీకాన్ రాష్ట్ర సదస్సు
- ఆసక్తికరంగా సాగిన సైంటిఫిక్ సెషన్

గుంటూరు (మెడికల్): వైద్య రంగంలో రాణించాలంటే డాక్టర్ నిత్య విద్యార్థిగా ఉండాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్ ఉద్బోధించారు. గుంటూరు వైద్య కళాశాల జింకానా ఆడిటోరియంలో 'అసోసియేషన్ ఆఫ్ సర్జన్స్ ఆఫ్ ఇండియా' (ఏఎస్ఐ) ఆంధ్రప్రదేశ్ చాప్టర్ 40వ వార్షిక సదస్సు శుక్రవారం ప్రారంభమైంది. ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి కామినేని సదస్సును ప్రారంభించి సావనీర్‌ను ఆవిష్కరించారు. శస్త్రచికిత్సల్లో నూతన సాంకేతిక పద్ధతులను వైద్యులు అధ్యయనం చేయాలని సూచించారు. ప్రభుత్వం మూడేళ్లుగా తీసుకున్న చర్యలతో ప్రభుత్వాస్పత్రులకు వస్తున్న రోగుల సంఖ్య అనూహ్యంగా పెరిగిందని, నెలకు 48 లక్షల 50 వేల మంది ఓపీ రోగులు వస్తున్నట్లు చెప్పారు. శాస్త్రీయ పారిశుధ్య విధానం అమలు, భద్రత సిబ్బంది పెంపు వంటి చర్యలతో ఆసుపత్రుల్లో చక్కటి వాతావరణం నెలకొన్నట్లు తెలిపారు. త్వరలో ప్రభుత్వాస్పత్రుల్లో 'రోగే ముందు' (పేషెంట్ ఫస్ట్) అనే సైన్ బోర్డులు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. వైద్య విద్యార్థుల్లో నైపుణ్యం పెంచేందుకు అన్ని వైద్య కళాశాల్లో స్కిల్ ల్యాబ్స్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. 7600 మంది వైద్య విద్యార్థులకు వుల్లీ లోడెడ్ ట్యాబ్స్ పంపిణీ చేసినట్లు చెప్పారు.

అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీ...

వైద్య విద్య సంచాలకులు డాక్టర్ ఎస్.సుబ్బారావు మాట్లాడుతూ బోధన ఆసుపత్రుల్లో ఖాళీగా ఉన్న అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి రెండు రోజుల్లో నోటిఫికేషన్ జారీ చేస్తున్నట్లు తెలిపారు. మరో డీఎంఈ(అకడమిక్) డాక్టర్ బాబ్జీ మాట్లాడుతూ ఏపీలోని అన్ని ప్రభుత్వాస్పత్రుల్లో జనరల్ సర్జరీ విభాగాలకు సర్జికల్ ఆల్ట్రాసౌండ్ మెషిన్లను అందజేసినట్లు తెలిపారు. వీటితో సర్జికల్ ఇండికేషన్ సరిగా గుర్తించవచ్చన్నారు. జనరల్ సర్జన్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ జి.భాస్కరరావు ప్రసంగిస్తూ అమరావతి రాజధానిగా మారిన తర్వాత గుంటూరు ప్రభుత్వాస్పత్రిలో రకాల అవయవ మార్పిడి ఆపరేషన్లు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సదస్సు ఆర్గనైజింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ జి.సుబ్బారావు, సెక్రటరీ డాక్టర్ నూతలపాటి శ్రీనివాసరావు, ఏపీ మెడికల్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ యలమంచిలి రాజారావు, సీనియర్ సర్జన్ డాక్టర్ మద్దినేని గోపాలకృష్ణ, ప్రభుత్వాస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ డీఎస్ రాజునాయుడు, జనరల్ సర్జన్ల సంఘం ప్రతినిధులు అత్తోట సతీష్ బాబు, త్రిమూర్తిరావు, టీవీ నారాయణరావు, నరసింహరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సదస్సుకు మెడికల్ కౌన్సిల్ ఆరు సీఎంఇ క్రెడిట్ అవర్స్ కేటాయించింది. ఏపీ మెడికల్ కౌన్సిల్ ఎథిక్స్ కమిటీ ప్రతినిధి డాక్టర్ పట్టాభిరామయ్య పరిశీలకులుగా హాజరయ్యారు. సదస్సు పురస్కరించుకొని పలు మెడికల్ కంపెనీలు తమ ఉత్పత్తులతో స్టాల్స్ ఏర్పాటు చేశాయి. వీటిని వైద్యులు ఆసక్తిగా తిలకించారు. జింకానా ప్రధాన ఆడిటోరియంతో పాటు పలు సెమినార్ హాళ్లల్లో సైంటిఫిక్ సెషన్ నిర్వహించారు. పీజీ విద్యార్థులకు పోస్టర్ ప్రజెంటేషన్ పోటీలు జరిగాయి.



మంత్రి కామినేనికి జ్ఞాపికను అందిస్తున్న మద్దినేని గోపాలకృష్ణ, భాస్కరరావు

ఆసక్తికరంగా సైంటిఫిక్ సెషన్

సాధారణ హెర్నియా ఆపరేషన్లకంటే లేప్రోస్కోపీ పద్ధతిలో చేసే హెర్నియా శస్త్రచికిత్సలు ఉత్తమం అని సిగ్మా హాస్పిటల్ (మైసూరు)కు చెందిన జనరల్ సర్జన్ డాక్టర్ జీ సిద్దేష్ తెలిపారు. హెర్నియాల్లో ఇంగ్వినల్ హెర్నియా73 శాతం, ఫిమరల్ హెర్నియా 17 శాతం, అంబ్లికల్ హెర్నియా 8.5 శాతం, ఇతర హెర్నియాలు 1.5 శాతం ఉంటాయని ఆయన వివరించారు. ఎక్కువ బరువులు ఎత్తడం, ఎక్కువ కాలంగా దగ్గుతో బాధపడటం, స్థూలకాయం, మలబద్ధకం, ధూమపానం, కడుపులో నీరు చేరడం, వృద్ధాప్యం, మేజర్ ఆపరేషన్లు జరగడం వంటి పలు కారణాలతో హెర్నియా ఏర్పడుతుందని ఆయన తెలిపారు. సాధారణంగా పాలీ ప్రొపిలిన్‌తో చేసిన మెష్ వేసి హెర్నియా రిపేర్ శస్త్రచికిత్సలు చేస్తారని ఆయన చెప్పారు. నేడు వైద్యుల్లో చాల మంది బెసిని రిపేర్ పద్ధతిని అనుసరించడం లేదన్నారు.

గ్రామాల్లో జనరల్ సర్జన్లకు విలువ..

సూపర్ స్పెషాలిటీ సర్జన్ల రాకతో జనరల్ సర్జన్లకు విలువ తగ్గిందని, అయితే నేటికీ గ్రామీణ ప్రాంతాల్లో ఆ విలువ ఉందని డాక్టర్ సీహెచ్ సత్యనారాయణ మూర్తి తెలిపారు. సైంటిఫిక్ సెషన్‌లో థైరాయిడ్ జబ్బులపై ఆయన ప్రసంగించారు. శస్త్రచికిత్స అనేది ఒక కళ అని ఆయన పేర్కొన్నారు. కేవలం ఐదారు రకాల ఆపరేషన్లకే సర్జన్లు పరిమితం అవుతున్నారని ఆయన వివరించారు. రోగులకు రానురాను వైద్యులపై నమ్మకం తగ్గిపోతోందని డాక్టర్ సత్యనారాయణ మూర్తి ఆవేదన వ్యక్తంచేశారు. విజయనగరానికి చెందిన ఎండోస్కోపీ సర్జన్ డాక్టర్ కొడాలి తిరుమల ప్రసాదరావు థైరాయిడ్ శస్త్రచికిత్సల గురించి వివరించారు. మగవారితో పోలిస్తే మహిళల్లోనే థైరాయిడ్ సమస్యలు అధికమని ఆయన చెప్పారు.

అటవీ భూములపై అనిశ్చితి

- కృష్ణా డీ నోటిఫై అటవీ భూములు అబేయన్స్‌లో ...
- ఇక్కడ ప్రతిపాదించిన అటవీ భూములు 5900 హెక్టార్లు
- ఇప్పుడు అంత అవసరం లేదన్న భావనలో కేంద్రం
- రాజధాని గ్రామాల్లోని భూముల వరకే అనుమతి

(ఆంధ్రజ్యోతి, విజయవాడ): నవ్యాంధ్ర ప్రదేశ్ అమరావతి రాజధాని అవసరాల కోసం కృష్ణా జిల్లాలో ప్రతిపాదించిన 5900 హెక్టార్ల డీ నోటిఫై ప్రతిపాదిత అటవీ భూములను కేంద్ర ప్రభుత్వం అబేయన్సులో పెట్టింది. రాజధాని గ్రామాల్లోని భూములను మాత్రమే డీ నోటిఫై చేసిన కేంద్రం కృష్ణా జిల్లాలోని ప్రతిపాదిత అటవీ భూములపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. కృష్ణాజిల్లాలో ప్రతిపాదించిన అటవీ భూముల డీ నోటిఫై అంత అవసరం లేదన్న భావనలో కేంద్ర ప్రభుత్వం ఉందని, అందుకే అబేయన్సులో పెట్టిందన్నది సమాచారం. జిల్లా నుంచి ప్రతిపాదించిన అటవీ భూములకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం అనాసక్తి చూపినా.. ఈ భూములు అవసరం లేదని మాత్రం అధికారికంగా చెప్పలేదు. కేంద్ర ప్రభుత్వం దీనికి సంబంధించి ఒక స్పష్టత ఇచ్చి ఉంటే.. అటవీ శాఖ వన, జల సంరక్షణ చర్యలను ఆయా అటవీ ప్రాంతాలలో చేపట్టడానికి అవకాశం ఉంటుంది. కేంద్రం స్పష్టంగా తన వైఖరి చెప్పనందున ఈ భూముల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలా? వద్దా? అన్న మీమాంసలోనే అటవీ శాఖ కొట్టుమిట్టాడుతోంది.

రాజధాని అభివృద్ధి, అవసరాలను దృష్టిలో ఉంచుకుని కృష్ణా, గుంటూరు జిల్లాల పరిధిలో ఉన్న రాజధాని ప్రాంతంలోని 12 వేల హెక్టార్లకు పైగా అటవీ భూములను డీ నోటిఫై చేయటానికి కేంద్రానికి ప్రతిపాదించిన సంగతి తెలిసిందే. ప్రతిపాదించిన భూములలో గుంటూరు జిల్లా పరిధిలోని రాజధాని ప్రాంతానికి చెందిన వెంకటాయపాలెంలో 1835 ఎకరాలు, తాడేపల్లిలో 251.77 ఎకరాల మళ్లింపుకు కేంద్రం ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే. అయితే కృష్ణాజిల్లా పరిధిలోని రాజధాని ప్రాంతంలోని అటవీ భూముల మళ్లింపుకు సంబంధించి ఎలాంటి అనుమతులు ఇవ్వలేదు. కృష్ణాజిల్లాలో విజయవాడ అటవీ డివిజన్ పరిధిలో మైలవరం నియోజకవర్గంలోని కొండపల్లి రిజర్వు ఫారెస్ట్‌తో పాటు నందిగామ నియోజకవర్గంలోని చందర్లపాడు మండలం గుడిమెట్ల, గన్నవరం నియోజకవర్గంలోని విజయవాడ రూరల్ మండలం కొత్తూరు తాడేపల్లి, బాపులపాడు మండలంలోని మెట్లపల్లి అటవీ భూములను డీ నోటిఫైకి ప్రతిపాదించారు. మైలవరం అటవీ డివిజన్ పరిధిలో.. బంగాలపల్లి, దాసుళ్ళపాలెం, చంద్రగూడెం, వెల్వడం, తోలుకోడు, టీ గన్నవరం అటవీ భూములను ప్రతిపాదించటం జరిగింది. నూజివీడు అటవీ డివిజన్ పరిధిలో వట్టిగూడుపాడు, కాట్రేనిపాడు, అన్నవరంలలోని అటవీ భూములను కూడా డీ నోటిఫైకి ప్రతిపాదించటం జరిగింది. ఈ ప్రతిపాదిత అటవీ భూములను కేంద్ర ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోకపోవటం వల్ల రాజధాని ప్రాంత అభివృద్ధి సంస్థ నిరుత్సాహం చెందుతోంది. ఈ భూములపై అటో, ఇటో నిర్ణయం తీసుకోకుండా అబేయన్సులో పెట్టడంతో వాటిలో తాము కార్యక్రమాలు అమలు చేయాలో, వద్దో తెల్చుకోలేకపోతున్నామని అటవీ శాఖాధికారులు ఉన్నారు. గుంటూరు జిల్లా రాజధాని ప్రాంతానికి చెందిన వెంకటాయపాలెం, తాడేపల్లి అటవీ భూములకు సంబంధించి కూడా ఇంకా పూర్తి స్థాయి మళ్లింపు అనుమతులను కేంద్ర ప్రభుత్వం ఇవ్వలేదని తెలుస్తోంది. టైర్ - 1 అనుమతులు మాత్రమే ఇచ్చింది. టైర్ - 2 అనుమతి వస్తేనే పూర్తి స్థాయిలో అనుమతులు వచ్చినట్టుగా భావించాల్సి ఉంటుంది. టైర్ - 1 అనుమతులు ఇచ్చిన తర్వాత రాజధాని ప్రాంత అభివృద్ధి సంస్థ, ప్రభుత్వంతో సంప్రదించి కేంద్ర ప్రభుత్వ షరతులకు సంబంధించి పూర్తిచేయాల్సిన వ్యవహారాలు ఉన్నాయి. వీటిలో ప్రతిగా ఇస్తున్న భూములను అటవీ ప్రాంతాలను అభివృద్ధి చేయటానికే ఇస్తున్నట్టు లిఖితపూర్వకంగా ఇవ్వాలి. తీసుకుంటున్న భూములకు సంబంధించి ఏం చేస్తున్నారో తప్పనిసరిగా తెలపాల్సి ఉంటుంది.

అంగన్‌వాడీల్లో 'శిశు ఆధార్'


- సెప్టెంబర్ 30 వరకు గడువు
- మహిళా శిశు సంక్షేమ శాఖ కమిషనర్ అరుణ్‌కుమార్

ఆంధ్రజ్యోతి, గుంటూరు: ఐదేళ్ల లోపు పిల్లలకు వెంటనే ఆధార్ కార్డులు తీసుకోవాలని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ కమిషనర్ హెచ్.అరుణ్‌కుమార్ ఆదేశించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో ఉండే కార్డులు పంపిణీ ప్రక్రియను కామన్ సర్వీస్ సెంటర్స్ (సీఎస్‌సీ)లకు అప్పగించామన్నారు. జిల్లా పరిషత్ మీటింగ్ హాలులో శుక్రవారం 13 జిల్లాలోని కామన్ సర్వీస్ సెంటర్ల నిర్వాహకులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. మహిళా శిశు సంక్షేమ శాఖ అంగన్ వాడీ కేంద్రాల్లో ఉండే పిల్లలకు ఆధార్ కార్డు ప్రక్రియకు ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేశామన్నారు. శిశు ఆధార్ ప్రాజెక్టుగా దీనిని గుర్తించామన్నారు. సెప్టెంబర్ 30లోపు రాష్ట్రంలోని అన్ని అంగన్ వాడీ కేంద్రాల్లో ఐదేళ్ల లోపు పిల్లలకు ఆధార్ కార్డులు తీసే ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. సీఎస్‌సీ అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ రాజ్‌కిషోర్ మాట్లాడుతూ రాష్ట్రంలో సుమారు 40 లక్షల మంది ఐదేళ్ల లోపు పిల్లలు ఉన్నట్లు తెలిపారు. వీరిలో ఇప్పటివరకు సుమారు 17 లక్షల మందికి ఆధార్ నమోదు ప్రక్రియ పూర్తి అయిందన్నారు. ఆధార్ రిసోర్స్ పర్సన్ గిరిధర్, సీఎస్‌సి స్టేట్ ప్రెసిడెంట్ వై.రవికుమార్, జిల్లా కో ఆర్డినేటర్ శివకుమార్ మాట్లాడుతూ దశల వారిగా అన్ని కేంద్రాల్లో ఐదేళ్ల లోపు పిల్లలకు ఆధార్ కార్డుల ప్రక్రియను పూర్తి చేస్తామన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర కమిషనర్ అరుణ్‌కుమార్ శిశు ఆధార్ ప్రాజెక్టు వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు.



సమావేశంలో ప్రసంగిస్తున్న కమిషనర్ అరుణ్ కుమార్

వినోదాల హరివిల్లుగా శాఖమూరు ఉద్యానవనం


సమావేశంలో లక్ష్మీ పార్థసారధి, వివిధ సంస్థల ప్రతినిధులు

నిపుణులతో ఏడీసీ వర్క్‌షాప్

ఆంధ్రజ్యోతి, అమరావతి: రాజధానిలో రూపుదిద్దుకునే పలు ఆకర్షణల్లో ప్రధానమైనదిగా శాఖమూరు ఉద్యానవనాన్ని తీర్చిదిద్దాలన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడి ఆదేశాలను నెరవేర్చే క్రమంలో అమరావతి అభివృద్ధి సంస్థ (ఏడీసీ) ప్రత్యేక వర్క్‌షాపును నిర్వహించింది. విజయవాడలోని తన ప్రధాన కార్యాలయంలో శుక్రవారం నాడది జరిపిన ఈ కార్యశాలలో శాఖమూరు పార్కును అన్ని వయస్సుల వారినీ అలరించే అత్యుత్తమ అమ్యూజ్‌మెంట్‌గా తీర్చిదిద్దడమెలాగన్న దానిపై దేశ విదేశాల్లో పనిచేసిన అనుభవమున్న నిపుణులు హాజరయ్యారు. స్నో వరల్డ్, హెచ్‌యుఎస్‌ఎస్ పార్క్స్ అట్రాక్షన్స్, క్లాసిక్ ఫౌంటెన్స్, వైట్ వాటర్ తదితర సంస్థలకు చెందినవారు వీరిలో ఉన్నారు. శాఖమూరు ఉద్యానవనాన్ని పచ్చదనంతో శోభాయమానంగా చేయడంతోపాటు అందులో పర్యాటకులను ఆకట్టుకునేలా రిసార్ట్స్, ఫారెస్ట్ కాటేజీలు, ఫౌంటెన్లు, లేక్‌వ్యూ విల్లాలు, వాటర్‌ఫ్రంట్ విల్లాలు, లాన్లు, క్రాఫ్ట్ బజార్లు ఏర్పాటు చేయాలని ఏడీసీ భావిస్తోంది. వివిధ సంస్థల ప్రతినిధులు గతంలో తాము చేపట్టిన ఇలాంటి ప్రాజెక్టుల గురించి, ఆ సమయంలో తమ అనుభవాల గురించి వివరించారు. ఇలాంటి భారీ ఉద్యానవనాల నిర్వహణలో తీసుకోవాల్సిన పలు జాగ్రత్తలను కూడా తెలిపారు. ఈ వర్క్‌షాపులో ఏడీసీ గ్రీన్ కన్సల్టెంట్ అయిన హెచ్‌సీసీ డైరెక్టర్ (స్ట్రాటజీ) కునాల్ పటేల్ ఆధ్వర్యంలోని నిపుణులు, ఏడీసీ అర్బన్ గ్రీనరీ- అటవీ విభాగాధిపతి బి.మురళీకృష్ణ, అర్బన్ ప్లానింగ్ విభాగాధిపతి పి.సురేష్‌బాబు, అటవీ విభాగం ఉప కన్సర్వేటర్ వై.రమేష్, ఎస్ఆర్ఓ ఎం.ఓబుల్‌రెడ్డి, గ్రీనరీ విభాగాధికారులు పాల్గొన్నారు.

రేపు ఓపెన్ చెస్ టోర్నమెంట్

గుంటూరు(క్రీడలు) : జిల్లా చెస్ అసోసియేషన్ సహకారంతో ఈ నెల 20న (ఆదివారం) ఆనంద్ చెస్ వింగ్స్ ఆధ్వర్యంలో కృష్ణనగర్ 4వ లైనులోని నారాయణ ఐఐటీ ఒలింపియాడ్ స్కూల్లో జిల్లా ఓపెన్ చెస్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు సంఘం డైరెక్టర్ ఎం. గోపి నాథ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల క్రీడాకారులు తమ చెస్ సెట్స్ తెచ్చుకోవాలని, పేర్లను ఆదివారం ఉదయం 9 గంటల లోపు నమోదు చేసుకోవాలని, ఇతర వివరాలకు 9703049378లో సంప్రదించాలని కోరారు

రేపు యంత్ర పరికరాల ప్రదర్శన

ఆంధ్రజ్యోతి, గుంటూరు: వట్టిచెరుకూరు మండలం కొర్నెపాడులోని రైతునేస్తం శిక్షణాసంస్థలో ఈ నెల 20న 25రకాల యంత్ర పరికరాల ప్రదర్శనను నిర్వహిస్తున్నట్లు చైర్మన్ యడ్లపల్లి వెంకటేశ్వరరావు తెలిపారు. ప్రకృతి వ్యవసాయంలో రైతులకు తక్కువ ధరలో అందుబాటులో ఉండే 25రకాల యంత్ర పరికరాలను ఎలా ఉపయోగించాలనే అంశంపై రైతులకు అవగాహన కల్పిస్తారు. శిక్షణలో పాల్గొనే రైతులు 0863 - 2286255, 9705383666, 9676797777కు ఫోన్ చేసి తమ పేర్లు నమోదు చేసుకోవాలని చైర్మన్ వెంకటేశ్వరరావు కోరారు.

బయోమెట్రిక్ పనిచేయకుంటే ఐరిస్

- **బీసీ సంక్షేమ హాస్టళ్లలో పకడ్బందీగా అమలు**
- **విదేశీ విద్య కోసం రూ. 4.15 కోట్లు మంజూరు**
- **హాస్టళ్ల మరమ్మతుల కోసం రూ.1.67 కోట్లు**
- **బీసీ సంక్షేమశాఖ కార్యచరణ ప్రణాళిక ఇదే!**
- **ఇన్‌చార్జి డిప్యూటీ డైరెక్టర్ డి.కల్పన**



గుంటూరు(విద్య): జిల్లాలో వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ హాస్టళ్లలో పకడ్బందీగా బయోమెట్రిక్ అమలు చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని, బయోమెట్రిక్ పనిచేయనిచోట ఐరిస్ ద్వారా విద్యార్థుల హాజరుతీసుకునేలా ప్రణాళిక సిద్ధంచేశామని బీసీ సంక్షేమశాఖ ఇన్‌చార్జి డిప్యూటీ డైరెక్టర్ డి.కల్పన పేర్కొన్నారు. సంక్షేమ భవన్‌లోని కార్యాలయంలో బీసీ సంక్షేమశాఖ కార్యాచరణ ప్రణాళిక అమలుపై శుక్రవారం ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జిల్లాలో 54 బీసీ సంక్షేమ శాఖ హాస్టళ్లకుగాను బాలికల కోసం 11, బాలుర కోసం 43ఉన్నాయని తెలిపారు. ఆయా హాస్టళ్లలో 5,479మంది విద్యార్థులు వసతి పొందుతున్నట్లు చెప్పారు. కళాశాల హాస్టళ్లు 34 ఉండగా, వీటిలో ఇంటర్ నుంచి పీజీ వరకు చదువుకునే 2,504మంది విద్యార్థులు వసతి పొందుతున్నారని తెలిపారు. ఆయా హాస్టళ్లలో మొత్తం 132 బయోమెట్రిక్ యంత్రాలు అమర్చినట్లు తెలిపారు. బయోమెట్రిక్ పనిచేయకుంటే ఐరిస్ ద్వారా హాజరుతీసుకునే విధానం అమల్లో ఉందన్నారు. హాస్టళ్లలో ఎటువంటి బోగస్ హాజరుకు అవకాశం లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఈ విద్యాసంవత్సరం బీసీ విద్యార్థులు విదేశాల్లో చదువుకునేందుకు ప్రభుత్వం 84మందికి ఒక్కొక్కరికి రూ. 10 లక్షల వంతున మొత్తం రూ.4.15 కోట్లు మంజూరుచేసిందన్నారు. విదేశీవిద్య కోసం వెళ్లేవారికి హెల్త్ ఇన్స్యూరెన్స్ అమలు చేస్తున్నట్లు కల్పన తెలిపారు.

బీసీ సంక్షేమశాఖ హాస్టళ్లలో చదువుకునే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో నిరంతర పర్యవేక్షణ చేస్తున్నామని కల్పన తెలిపారు. విద్యార్థులకు అవసరమైన పాఠ్య, నోటుపుస్తకాలు, రెండు జతల దుస్తులు, బెడ్‌షీట్లు ఇప్పటికే పంపిణీ చేశామని తెలిపారు. నిజాంపట్నం మండలం కొత్తపాలెంలో ఏడున్నర ఎకరాల్లో బాలికల కోసం గురుకుల హాస్టళ్లు ఏర్పాటుచేస్తున్నట్లు తెలిపారు. 900 మందికి ఇక్కడ వసతి కల్పిస్తామని వివరించారు. ఇప్పటికే అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమైందని తెలిపారు. బీసీ సంక్షేమశాఖకు మొత్తం 25సొంత భవనాలు ఉన్నాయని, వీటి మరమతుల కోసం ప్రభుత్వం రూ. 1.67కోట్లు విడుదల చేసినట్లు తెలిపారు. టెండర్లు పిలిచి ఇప్పటికే పనులు ప్రారంభించామని వివరించారు. ఇంటర్ నుంచి పీజీ వరకు బీసీ, ఈబీసీ విద్యార్థులకు స్కాలర్‌షిప్పులు అందించేందుకు ఆన్‌లైన్ నమోదు ముమ్మరంగా చేపడుతున్నట్లు వివరించారు. ఫ్రెష్, రెన్యువల్ విద్యార్థులు 85వేల మంది ఉంటారని తెలిపారు. ఈ ఏడాది కూడా పదో తరగతిలో అత్యధిక ఉత్తీర్ణత శాతం సాధించేలా విద్యార్థులను ఇప్పటి నుంచే సన్నద్ధం చేస్తున్నామని పేర్కొన్నారు. బీసీ సంక్షేమశాఖ అమలు చేసే పథకాలు క్షేత్రస్థాయిలో అమలయ్యేలా ఎస్‌డబ్ల్యూవోలు, ఇతర అధికారులు పర్యవేక్షిస్తారని తెలిపారు. కళాశాల, పాఠశాల స్థాయి హాస్టళ్లలో పూర్తిస్థాయిలో వార్డెన్లు ఉన్నారని చెప్పారు.



మట్టి గణపతే.. మహా గణపతి. ఉన్నంతలో మట్టి వినాయకుడ్ని ప్రతిష్ఠిద్దాం. పత్రి, ఫలాలతో పూజిద్దాం. దీనివల్ల అటు పర్యావరణానికి, ఇటు ఆరోగ్యానికి రెండింటికీ మేలు కలుగుతుంది. నల్లరేగడి, బంకమట్టితో చేసిన విగ్రహాలు వెంటనే నీటిలో కరుగుతాయి. ఇవి నీరు భూమిలోకి ఇంకి పోకుండా అవసరాలకు ఉపయోగపడేందుకు దోహదం చేస్తుంది. పర్యావరణానికి.. జీవరాశులకు హాని కలిగించే ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ వద్దే వద్దు. వీటి వినియోగంతో భూమి తల్లికి ముప్పు ఏర్పడుతోంది. ప్రస్తుతం తయారవుతున్న విగ్రహాల వల్ల అటు పర్యావరణానికి, ఇటు ఆరోగ్యానికి హాని కలుగుతుంది. ఈ విగ్రహాల్లో ఉపయోగించే వివిధ రకాల వస్తువుల వల్ల కాలుష్యం ఎలా కలుషితమవుతుందో ప్రత్యేక కథనం...?

మట్టి గణపతే.. మహా గణపతి

గుంటూరు(నల్లచెరువు): జిల్లాలో ఘనంగా జరిగే ప్రధానమైన పండుగల్లో వినాయక చవితి ఒకటి. ఉమాసుతడిని వాడవాడలా అధిష్ఠించి నవరాత్రులు శోభాయమానంగా చేయనున్నారు. యువత కేరింతలు, భజనలు, సందడి వాతావరణం ప్రారంభం కానుంది. ఏటా వేల సంఖ్యలో విగ్రహాలను ప్రతిష్ఠిస్తుండగా అందులో అత్యధికం ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో తయారు చేసినవే ఉంటున్నాయి. వీటి వల్ల కాలుష్యం పెరుగుతోంది.

జిల్లాలో వినాయక పందిళ్లు ప్రతి ఏటా పెరుగుతున్నాయి. ఎవరికి వారు శక్తి కొలది మంటపాలు ఏర్పాటు చేసి లంబోధరుడ్ని ప్రతిష్ఠిస్తున్నారు. అయితే ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో చేసిన ఈ విగ్రహాలు అంత తొందరగా నీటిలో కరగవు. ఈ విగ్రహాల తయారీకి కాల్షియం సల్ఫేట్ అనే రసాయనాన్ని వాడుతున్నారు. దీనిని వేడి చేస్తే వచ్చే పదార్థాలు వాయు కాలుష్యానికి దోహదమవుతున్నాయి. కోబాల్ట్ ఆక్సైడ్, ఫెర్రిక్ ఆక్సైడ్, క్రోమియం ఆక్సైడ్ వంటి పదర్థాల మిశ్రమంతో కూడిన రంగులు విగ్రహాలకు వాడుతున్నారు. వీటిలో పాదరసాన్ని వినియోగిస్తారు. ఫలితంగా నీరు కలుషితమవుతుంది. జలచరాలు చనిపోతున్నాయి. ఇది మానవుని పైనా తీవ్ర ప్రభావం చూపుతోంది. ముఖ్యంగా కాలేయం, మూత్రపిండ సంబంధిత వ్యాధులకు కారణమవుతున్నాయి.

- **మెగ్నీషియం :** అనేక రంగుల్లో మెగ్నీషియం వినియోగిస్తారు. ఇది చేతిపై చేరి స్వేద గ్రంథుల ద్వారా శరీరంలోని నరాల్లోకి చేరుతుంది. నాడీ వ్యవస్థను దెబ్బతీస్తుంది. మెదడు మొద్దు బారుతోంది.
- **కాల్షియం :** నీళ్లలో కాల్షియం శాతం పెరిగితే ఆ నీరు బరువెక్కుతుంది. నీటి గాడత పెరుగుతోంది. ఈ నీటిని వినియోగిస్తే పక్షవాతం వస్తుంది. మెదడు సంబంధిత వ్యాధులు వస్తాయి. జుట్టు రాలిపోతుంది. థైరాయిడ్ వంటి సమస్యలు ఉత్పన్నమవుతాయి.
- **లెడ్ :** వైద్య పరిభాషలో లెడ్‌ని విషంతో పోలుస్తారు. రంగుల ద్వారా ఈ లెడ్ శరీరంలోకి చేరుతుంది. దీని వల్ల క్యాన్సర్ వచ్చే అవకాశం ఉంది.
- **ఆర్గాక్ :** దీని వల్ల ఎముకల సమస్య ఉత్పన్నమవుతుంది. కిడ్నీలు పాడయ్యే ప్రమాదం ఉంది.
- **మెలిగ్నం :** నరాల సమస్య, మెదడు సంబంధిత వ్యాధులు వచ్చే అవకాశం ఉంది.
- **ఇనుము :** వినాయకునికి వాడే రంగులు నీళ్లలో కలవడం వల్ల నీటిలో ఇనుము శాతం పెరిగే అవకాశం ఉంది. ఖనిజ లవణాలు కలుషితం అవుతాయి.

మట్టి వినాయకుడ్నే ప్రతిష్ఠిద్దాం

ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో కాలుష్యం

పర్యావరణానికి.. ఆరోగ్యానికి హాని

నీటిలో తొందరగా కరగని విగ్రహాలు



భూమాతకు .. తూట్లు

ఎవరికీ పట్టని వాల్టా నిబంధనలు

ఇష్టారాజ్యంగా తవ్వేస్తున్న వ్యవసాయ బోర్లు

చిలకలూరిపేట అర్బన్: పొలం.. రహదారులు.. ఇళ్లు.. అక్కడా ఇక్కడా అన్న తేడా లేకుండా ఎక్కడ చూసినా బోరుబావులు నోళ్లు తెరుస్తున్నాయి. అనుమతుల్లేకుండా యథేచ్ఛగా బోర్లు వేస్తున్నారు. జిల్లాలో వాల్టా చట్టానికి ఏకంగా తూట్లు పొడుస్తున్నారు. బోరుబావుల్లో చిన్నారులు పడుతున్న ఈ ఘటనలతో కనువిప్పు కలగడం లేదు. మనవద్ద కాదుకదా అన్న నిర్లక్ష్యమే కనిపిస్తోంది. జిల్లాలో ఎక్కడ చూసినా బోర్లు ప్రమాదకర పరిస్థితుల్లో దర్శనమిస్తున్నాయి. జిల్లాలో కరువు ఛాయలు ఎప్పుడూ పలకరిస్తూనే ఉంటాయి. దీంతో భూగర్భజలాన్ని ఉపయోగించి వ్యవసాయం చేస్తున్న అన్నదాతలు ఎక్కువ మందే ఉన్నారు. జిల్లాలో వినుకొండ, మాచర్ల, నరసరావుపేట, గురజాల, చిలకలూరిపేట, ఫిరంగిపురం, తాడికొండ తదితర నియోజకవర్గాల పరిధిలో బోర్లు అధికంగా వేస్తున్నారు. ఓ వైపు భూగర్భజలం పూర్తిగా అడుగంటుతోంది. ఆశతో పంటను బతికించుకోవడానికి ఒక్కో రైతు మూడు, నాలుగు బోర్లు సైతం వేస్తున్నారు. బొల్లాపల్లి, ఈపూరు, నూజెండ్ల, దాచేపల్లి, రెంటచింతల, మాచర్ల, వెల్దుర్తి, దుర్గి, గురజాల తదితర ప్రాంతాలలో 500 అడుగులు నుంచి 800 అడుగుల వరకు బోర్లు తవ్వుతున్నా నిష్ఫలమే. ప్రమాదకర స్థాయికి బోరు గుంతలు తీసి నీళ్లు పడక బోర్లు అలాగే వదలేస్తున్నారు. జిల్లాలో బోర్లు 85,000లకు పైగా ఉండగా వీటిలో పనిచేస్తున్నవి 74వేల వరకు ఉన్నాయి. పని చేయనవి 10వేలపైగానే ఉంటాయని అధికారుల గణాంకాలు చెబుతున్నాయి. ప్రస్తుతం ఇందుకు సంబంధించి జిల్లాలోని అన్ని మండలాలలోని గ్రామ వీఆర్వోలచేత బోరుబావులకు సంబంధించిన వివరాలు సేకరిస్తున్నారు. ఇక అనధికారికంగా వదిలేసిన బోర్లు వేలల్లోనే ఉన్నాయనేది సమాచారం. ఇలా బోరు బావి తవ్వినా నీళ్లు పడని వాటిని కొందరు గోనె పట్టాలు కట్టి వాటిపై బండరాళ్లు పెడుతున్నారు. మరికొందరు బోరుబావిలోకి దించిన పైపును మూతవేయకుండా అలానే ఉంచేస్తున్నారు. పశువులను మేతకు పొలాల్లోకి వదలిన సమయంలో బోరు గుంతలపై రాళ్లు పక్కకు జరిగి.. గోనె సంచి రంధ్రాలు పడటంతో ప్రమాదకరంగా మారుతున్నాయి.

చట్టం ఇలా చెబుతున్నా....

2002లో అమల్లోకి వచ్చిన వాల్టా చట్టం ప్రకారం బోరు, బావి తవ్వాలంటే తహసీల్దార్‌కు అనుమతి కోసం దరఖాస్తు చేసుకోవాలి. భూగర్భ శాస్త్రవేత్తలు పరీక్ష చేసి నీరు సమృద్ధిగా ఉండి ఇతర బోర్లుకు 250-300 మీటర్లు దూరంలో ఉంటేనే భూగర్భ జలశాఖ ద్వారా ధ్రువీకరణపత్రం ఇస్తారు. నిబంధనలు ప్రకారం లేకపోతే పత్రం ఇవ్వరు. ఈ ధ్రువీకరణ పత్రం లేనిదే తహసీల్దార్ అనుమతి ఇవ్వరు. ఒకవేళ అన్నీ సక్రమంగా ఉండి అనుమతి వచ్చినా సుప్రీంకోర్టు మరికొన్ని ఆంక్షలు పెట్టింది. గ్రామాల్లో సర్పంచులు, పట్టణాల్లో పురపాలక ఆధ్వర్యంలో ఈ తవ్వకాలు చేపట్టాలని సూచించింది. తవ్వకాలు జరిగేచోట సూచిక బోర్డులు పెట్టాలని తెలిపింది. ఒకవేళ నీరు పడకపోతే వెంటనే ఆ బోరు బావిలో రాళ్లు, మట్టి నింపి బంకమన్ను వేసి పూడ్చివేయాలి. నీటి ఊటను గుర్తించి బోరు మోటారు బిగించడం ఆలస్యమైతే బోరుబావి చుట్టూ కంచె ఏర్పాటు చేయాలని పలు సూచనలు చేసింది.

ఆ ఊసేది...?

బోరుబావి తవ్వడానికి భూగర్భజలశాఖ అనుమతి ఎంత ముఖ్యమో.. బోరు వేసి నీళ్లు రాకపోతే దానిని మూసివేయించేందుకు అధికారులు చర్యలు తీసుకోవడం అంతే ముఖ్యం. అలాంటి నిబంధనలకు నీళ్లొదులుతున్నారు. వాల్టా చట్టప్రకారం ఏటా లక్ష్యం వంద బోర్లు కాగా 2016-17 సంవత్సరానికి కేవలం పదుల సంఖ్యలో దరఖాస్తులు అందాయి. దీనిని బట్టే అవగాహన, అనుమతులు లేకుండా ఏ తరహాలో బోర్లు వేస్తున్నారో అర్థం చేసుకోవచ్చు. కొత్తగా బోర్లకు సైతం జియో ట్యాగ్ అన్నా జిల్లాలో అమలు ఊసేలేదు. జిల్లాలో జియాలజిస్టుల కొరత ఉంది. కేవలం నలుగురు మాత్రమే పనిచేస్తున్నారు. ఇదే విషయాన్ని ఆ శాఖ డీడీ రాంప్రసాద్ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు చిలకలూరిపేటలో నిర్వహించిన సమావేశంలో తెలిపారు. దీంతో సిబ్బంది కొరత కారణంగా బోర్లు వేసేందుకు కొందరు ప్రైవేటు జియాలజిస్టులను సంప్రదిస్తూ ఇష్టారాజ్యంగా బోరు బావులను తవ్వేస్తున్నారు.



108 ఆరోగ్య సంజీవని

108 అంబులెన్స్‌లు.. రోగులను, క్షతగాత్రులను, బాధితులను వైద్యశాలకు మాత్రమే తరలించేవి. అయితే ప్రస్తుతం ఈ అంబులెన్స్‌లు అత్యవసర చికిత్స అందిస్తూ రోగులు, బాధితులు, క్షతగాత్రుల పాలిట అపరసంజీవనులుగా మారాయి. రూ.2 లక్షలతో 108 వాహనాల్లో 40 వరకు పరికరాలు అత్యాధునిక వైద్య పరికరాలను ఏర్పాటు చేశారు. వీటి ద్వారా ఆస్పత్రికి తరలించేలోపు బాధితులను, క్షతగాత్రులను ప్రాణాపాయం నుంచి తప్పించేలా 108 సిబ్బంది అత్యవసర చికిత్స అందిస్తున్నారు.

అత్యాధునిక పరికరాలతో అత్యవసర చికిత్స

108 వాహనాల్లో రూ.2 లక్షలతో వైద్య పరికరాలు

రోగులకు, క్షతగాత్రులకు అక్కరకు వస్తున్న పరికరాలు



'పట్టణానికి చెందిన షేక్ కరిముల్లా అనే వృద్ధుడు అనారోగ్యంతో నీరసించి నోటిలో నురగతో మంచంపై కూలబడి అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. సమాచారం అందుకున్న 108 సిబ్బంది కరిముల్లా వద్దకు చేరుకుని అతడికి షుగర్ ఉన్నట్టు బంధువుల ద్వారా తెలుసుకున్నారు. గ్లూకోమీటర్ ద్వారా పరీక్షలు నిర్వహించగా షుగర్ స్థాయి 20 పాయింట్లకు మాత్రమే ఉన్నట్టు గుర్తించి షుగర్ ఫ్లూయిడ్ అందించారు. దీంతో కరిముల్లా లేచి కూర్చున్నాడు. ఆ తర్వాత అతడ్ని గుంటూరులోని ఆసుపత్రికి తరలించగా ప్రాణాపాయం తప్పింది.

'పట్టణంలోని గుండయ్యతోటకు చెందిన సరోజిని అనే మహిళ పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. సమా చారం అందుకున్న 108 సిబ్బంది ప్రాథమిక చికిత్సలో భాగంగా సక్షన్ ఆపరేటస్‌తో ఆమె తాగిన పురుగుమందుల అవశేషాలను నోటి ద్వారా బయటకు తీసి ఆసుపత్రిలో చేర్చారు. ఆస్పత్రిలో చికిత్స అనంతరం ఆమె క్షేమంగా ఇంటికి చేరుకుంది.'

చిలకలూరిపేట టౌన్: పై రెండు సందర్భాల్లోనే కాదు వివిధ సమయాల్లో 108 సిబ్బంది బాధితులకు, రోగులకు అత్యవసర చికిత్స అందిస్తూ ప్రాణాపాయం నుంచి తప్పిస్తున్నారు. 108 వాహనంలో రూ.2లక్షలతో ఏర్పాటు చేసిన పలు చికిత్సలకు అవసరమైన అత్యాధునిక వైద్య పరికరాలు అత్యవసర సమయంలో రోగులకు సంజీవనిలా మారుతున్నాయి. రోగం లక్షణాల ఆధారంగా ప్రాథమికంగా తీసుకోవలసిన చర్యలు చేపట్టేందుకు కావలసిన అన్ని పరికరాలు వాహనంలో ఉన్నాయి. దీంతో 108 వాహనంలో ఆసుపత్రికి వెళ్లిన వారు ఎక్కువశాతం ప్రాణాపాయం నుంచి బయటపడి క్షేమంగా ఇంటికి చేరుకుంటున్నారు.

వాహనంలో అందుబాటులో ఉన్న పరికరాలు ఇవే..

మల్టీపెరా మానిటర్: ఈసీజీ, ఎస్‌పీవో2 (స్ప్యాచ్యురేషన్ ఆఫ్ ఆక్సిజన్), పల్స్, బ్రీతిం గ్ రేట్, బీపీ, టెంపరేచర్, పీడియాట్రిక్ అవసరాలకు ఈ పరికరం ఉపయోగపడుతుంది. తీవ్ర అస్వస్థతకు గురైన రోగిని ఆసు పత్రికి తరలించేలోపు ప్రాణాలు పోకుండా ఉండేందుకు ఈ పరికరం దోహదపడుతుంది.


మల్టీపెరా మానిటర్

సక్షన్ ఆపరేటస్: పురుగు మందులు, విషం తదితర రసాయనాలు తాగి బలవన్మరణానికి పాల్పడిన వారి కడుపులో నుంచి ఆయా రసాయనాలను బయటకు తీసేందుకు ఈ పరికరం ఉపయోగపడుతుంది.


సక్షన్ ఆపరేటస్

పోర్టబుల్ ఆక్సిజన్ సిలిండర్: బహుళ అంతస్థులలో నివసించే వారికి అత్యవసర వైద్యం అందించాల్సి వస్తే పెద్ద ఆక్సిజన్ సిలిండర్ తీసుకువెళ్లాలంటే కష్టంతోపాటు సమయాభావంతో కూడుకుంది. ఈ సమయంలో వారికి శ్వాస అందించేందుకు పోర్టబుల్ ఆక్సిజన్ సిలిండర్ ఎంతోగానో సాయపడుతుంది. దీనిని తీసుకెళ్లడం కూడా 108 సిబ్బందికి సులువుగా ఉంది.


పోర్టబుల్ ఆక్సిజన్ సిలిండర్

పల్స్ ఆక్సి మీటర్: మానవుడి దేహంలో పల్స్, ఆక్సిజన్ శాతాన్ని తెలుపుతూ సరైన వైద్యం అందించేందుకు ఇది ఉపయోగపడుతుంది.


పల్స్ ఆక్సి మీటర్

ఫీటల్ వార్మర్: అత్యవసర సమయంలో చిన్న పిల్లలను ఆసుపత్రులకు తరలించే సమయంలో వారిలో ఉష్ణం తగ్గిపోకుండా ఈ పరికరంపై ఉంచుతారు.


ఫీటల్ వార్మర్

అంబు బ్యాగ్స్: కృత్రిమ శ్వాస అందించేందుకు సంబంధిత యంత్ర పరికరాలలో విద్యుత్ ఛార్జింగ్ అయిపోతే ఈ బ్యాగ్స్ ద్వారా చేతులతో ఒత్తిడి చేస్తూ శ్వాస అందించేందుకు వీలుపడుతుంది.


అంబు బ్యాగ్స్

ఇమ్ మొబిలిటీస్: రోగులు, క్షతగాత్రులను ఆసుపత్రులకు తరలించే సమయంలో శరీరంలోని ఇతర అవయవాలపై ప్రభావం పడకుండా ఉండేందుకు ఇమ్ మొబిలిటీస్


ఇమ్‌మెబిలిటీ బెడ్ స్ట్రక్చర్

బెడ్‌లను ఉపయోగిస్తారు. వీటితోపాటు అధునాతన స్ట్రెచర్, వీల్ ఛైర్, గ్లూకో మీటర్, యూరోక్యాన్స్, బెడ్‌ఫ్యాన్స్ తదితర పరికరా లతో కలుపుకుని మొత్తం 40 వరకు కొత్త పరికరాలు 108లో అందుబాటులో ఉన్నాయి.


జంబ్లింగ్ వర్డ్స్

1. LBOD ▸..........................
2. SGNI ▸..........................
3. FTLI ▸..........................
4. CPYO ▸..........................

జంతర్‌మంతర్

1. విలయంద్యా ▸..........................
2. వేశంమాస ▸..........................
3. కాగారారం ▸..........................
4. వాదేయంల ▸..........................

చెప్పగలరా?




ఆదిలో ఉన్నా
కానీ మదిలో లేను
యుగంలో ఉన్నా
కానీ సగంలో లేను
నీవులో ఉన్నా కానీ నీరులో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో
చెప్పగలరా?

సూక్తి

తెలియని
విషయం గురించి
మాట్లాడటం అంటే -
నీ అవివేకాన్ని
బయటపెట్టుకోవడమే!

చుక్కలు కలపండి





స్మైల్ ప్లీజ్



ఇంటి పండుగైనా.. బంధువుల ఇంట వేడుకైనా.. నలుగురు కలిసిన ఏ వేళైనా.. ఫొటో క్లిక్‌మంటుంది. అందమైన జ్ఞాపకం కెమెరా కన్నుల్లో మరింత అందంగా ముస్తాబవుతుంది. ఎన్నో భావాలకు, మరెన్నో మధురానుభూతులకు సాక్ష్యంగా నిలిచేది ఫొటో. ప్రకృతి అందాలు, పక్షుల సోయగాలు, సెలయేళ్ల హొయలు, నదీనదాల పరవళ్లు, ఆకాశ అద్భుతాలు, నేలమ్మ ఆనందాలు.. అన్నింటినీ ఇట్టే బంధించేస్తుంది కెమెరా. ఇప్పుడెందుకు ఫొటో ముచ్చట్లు అంటే.. ఈ రోజు 'ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం'!

సెల్ఫీ.. సెన్సేషన్ సృష్టించినా.. గ్రూపీ.. గ్రూపులు కట్టినా.. ఫొటోకు సాటి రావు. మానవ జీవితంలో ఫొటోగ్రఫీకి విడదీయలేని అనుబంధం ఉంది. దానికి శతాబ్దాల చరిత్ర ఉంది. 18వ శతాబ్దంలో పారిస్‌లో నలుపు, తెలుపులతో ప్రారంభమైన ఫొటోగ్రఫీ కాలక్రమంలో రంగులు అద్దుకుంటూ కొత్తపుంతలు తొక్కుతోంది.

రెండు గ్రీకు పదాల కలయికే 'ఫొటోగ్రఫీ'. ఫొటో అంటే కాంతి, గ్రఫీ అంటే గీయడం అని అర్థాలు. 'ఫొటోగ్రఫీ' అంటే.. కాంతితో చిత్రాన్ని గీయడం.

ఫ్రాన్స్‌కు చెందిన లూయిస్ జె.ఎమ్. డాగ్యూరే, జోసెఫ్ నైస్‌ఫొరెలు 1837లో 'ఫొటోగ్రఫీ ప్రాసెస్'ను ప్రపంచానికి పరిచయం చేశారు. 'ఫ్రెంచ్ అకాడమీ ఆఫ్ సైన్సెస్' డాగ్యూరే రూపొందించిన 'ఫొటోగ్రఫీ ప్రాసెస్'ను అధికారికంగా గుర్తించింది. ఆ తర్వాత 1839, ఆగస్టు 19న ఫ్రాన్స్ ప్రభుత్వం 'ఫొటోగ్రఫీ ప్రాసెస్' పేటెంట్ హక్కులను సొంతం చేసుకుని, ప్రపంచానికి ఉచిత బహుమతిగా అందించింది. అందుకే ప్రతి ఏటా ఆగస్టు 19న ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం జరుపుతున్నారు.

మనదేశంలో 1857 వరకు ఫొటోగ్రఫీ అందుబాటులోకి రాలేదు. 1977 ముందు వరకు బ్రిటీష్ వాళ్లు, జమీందారులు, సిపాయిలు మాత్రమే ఫొటోలు తీసుకునేవారు. ఆ తర్వాత ఇది సామాన్యులకు అందుబాటులోకి వచ్చింది. లాలా దీనదయాళ్ భారత్‌లో తొలిసారిగా 'ఫొటోగ్రఫీ'కి శ్రీకారం చుట్టారు.

1860లో నలుపు, తెలుపు రంగుల ఫొటోలు కాస్త రంగుల్లోకి మారిపోయాయి. జేమ్స్ క్లార్క్ మ్యాక్స్‌వెల్ 'కలర్ ఫొటో'లకు ప్రాచుర్యం తెచ్చాడు.

❖ 1988లో మొదటి డిజిటల్ కెమెరా (ఫ్యుజీ డీఎస్-1పీ) అందుబాటులోకి వచ్చింది. ఫొటోను కంప్యూటరైజ్డ్ ఫైల్‌లో నిక్షిప్తం చేసుకునే సౌకర్యం వచ్చింది.

❖ మొదటి డిజిటల్ కెమెరాలో 1.4 మెగా పిక్సల్స్ మాత్రమే ఉండేది. ఆ కెమెరా ధర 10 వేల డాలర్లు.

స్మార్ట్ ఫోన్ రాక ముందు... ఎంతోమంది మెడలో కెమెరా వేసుకుని, లెన్స్ జూమ్ చేస్తూ.. తమకు ఇష్టమైన వాటిని ఫొటోలు తీస్తుండేవారు. అదో గొప్ప కళగా భావించేవారు. రాను రాను జనాలు కెమెరాలు కొనడం మానేశారు. కానీ ఆనాటి తరం కెమెరాల నుంచి ఈ నాటి అత్యాధునిక కెమెరాల వరకు అన్నింటికి చోటు కల్పిస్తూ హర్యానాలోని చక్కర్‌పుర్‌లో 'వింటేజ్ కెమెరా మ్యూజియం' ఇటీవలే ప్రారంభమంది. మనదేశంలోనే ఇది అతి పెద్దది కావడం విశేషం. దాదాపు ఇందులో 700 కెమెరాలు ప్రదర్శనకు ఉంచారు. 100 ఏళ్ల నాటి కెమెరాలను కూడా ఇక్కడ చూడొచ్చు. ఆదిత్యా ఆర్య అనే ఫొటోగ్రాఫర్ వీటిని సేకరించారు.




ప్రపంచంలోనే అతి ఎక్కువ ధర పలికిన కెమెరా 'డాగ్యురే టైప్'. ఇది 168 సంవత్సరాల క్రితం నాటిది. దీని ధర దాదాపు లక్షా ముప్పై రెండు వేల డాలర్లు కావడం విశేషం.

ఔనా!



కాకుల గుంపును 'మర్డర్' అంటారు.

బొమ్మ గీయండి



మీకు తెలుసా?



ఉరుములకు ఆడవారి కన్నా మగవారే 5 రెట్లు ఎక్కువ ఉలిక్కిపడతారు.

టంగ్ ట్విస్టర్స్



1. How many yaks could a yak pack pack if a yak pack could pack yaks?
2. There's a sandwich on the sand which was sent by a sane witch.
3. There was a little witch which switched from Chichester to Ipswich.

నవ్వుల్ నవ్వుల్




టీచర్ : ఏమ్మా! రాణీ! స్కూలుకు ఇంత ఆలస్యంగా వచ్చావేమిటి?
రాణి : మా నాన్నగారు రోడ్డు చూసుకుంటూ వెళ్లమన్నారు టీచర్! రోడ్డంతా చూస్తూ వచ్చేసరికి ఈ సమయమైంది.
టీచర్ : !!!!!!!!!!

రంగులు వేయండి



క్రాస్ వర్డ్

music sound voice sports
editing reports weather announce



జవాబులు

చెప్పగలరా? : ఆయువు
జంబ్లింగ్ వర్డ్స్ : 1. BOLD 2. SIGN 3. LIFT 4. COPY
జంతర్‌మంతర్ : 1. విద్యాలయం 2. సమావేశం
3. కారాగారం 4. దేవాలయం

చిన్నపిల్లల శరీరాన్ని వెచ్చగా ఉంచే కొవ్వు ఏది?



ఆర్. సురేష్
సీనియర్ ఫ్యాకల్టీ

1. **తేలు జంతు రాజ్యంలోని ఏ వర్గానికి చెందుతుంది?**
   ఎ) కార్డేట బి) అనెలిడా
   సి) ఆర్థ్రోపోడా డి) మొలస్కా
2. **ఈల్ అనేది ఒక ....**
   ఎ) చేప బి) క్షీరదం సి) పక్షి డి) అకశేరుకం
3. **కర్పరాన్ని కలిగి ఉన్న ప్రోటోజోవన్ ఏది?**
   ఎ) ఎల్ఫీడియం బి) యూగ్లీనా సి) వర్టిసెల్లా డి) నత్త
4. **కింది వాటిలో నిజమైన సర్పం కానిది ఏది?**
   ఎ) గాజు పాము బి) బ్లైండ్ స్నేక్
   సి) సముద్ర సర్పం డి) ట్రీ స్నేక్
5. **వ్యాపనం ద్వారా శ్వాసక్రియను జరుపుకొనే జంతువు?**
   ఎ) తేలు బి) అమీబా సి) వానపాము డి) బి, సి
6. **కింది వాటిలో కర్పరం లేని మొలస్కా వర్గపు జీవి ఏది?**
   ఎ) నత్త బి) డేవిల్ ఫిష్ సి) జలగ డి) ఏదీకాదు
7. **కింది వాటిలో సరైన వాక్యాన్ని గుర్తించండి.**
   1. హైడ్రా నిడేరియా వర్గానికి చెందుతుంది
   2. హైడ్రాలో నోరు పాయువుగా కూడా పనిచేస్తుంది.
   ఎ) 1 బి) 2 సి) 1 & 2 డి) ఏదీకాదు
8. **పురుషుల్లో ఉండే ప్రొస్టేట్ గ్రంథి బరువు సుమారుగా?**
   ఎ) 20 గ్రాములు బి) 100 గ్రాములు
   సి) 85 గ్రాములు డి) 0.5 గ్రాములు
9. **ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం పుట్టిన శిశువు కనీసం ఎన్ని కిలో గ్రాముల బరువు ఉండాలి?**
   ఎ) 2 బి) 4.6 సి) 5.2 డి) 3.3
10. **'బ్లూ బేబీ సిండ్రోమ్' ఉన్న శిశువులో ఏ అవయవంలో లోపాలుంటాయి?**
    ఎ) మెదడు బి) గుండె సి) కన్ను డి) ఊపిరితిత్తులు
11. **'డౌన్స్ సిండ్రోమ్' ఉన్న మానవునిలో ఎన్ని క్రోమోజోములు ఉంటాయి?**
    ఎ) 46 బి) 45 సి) 23 డి) 47
12. **కింది కొన్ని ఎముకలు, అవి ఉండే భాగాల పేర్లు ఉన్నాయి. వాటిలో సరైన జత కానిది?**
    1. టిబియా - కాలు 2. అట్లాస్ - వెన్నెముక
    3. కార్పెల్ - చేయి 4. స్టెపిస్ - ముక్కు
    ఎ) 1, 4 బి) 3, 4 సి) 2, 3, 4 డి) కేవలం 4
13. **'కానిబాల్స్' అంటే?**
    ఎ) రక్తాన్ని పీల్చే జంతువులు
    బి) ఫలాలు తినే జంతువులు
    సి) మలాన్ని తినే జంతువులు
    డి) తమ వంటి జీవులను తినే జంతువులు
14. **కింది వాటిలో జలచర క్షీరదం?**
    ఎ) డుడాంగ్ బి) డాల్ఫిన్
    సి) తిమింగలం డి) పైవన్నీ
15. **వెంట్రుకల్లో ఉండే ప్రోటీన్?**
    ఎ) ఎవిడిన్ బి) కెసిన్
    సి) కెరాటిన్ డి) కెరోటిన్
16. **కింది వాటిలో అవశేష అవయవం?**
    ఎ) జ్ఞానదంతం బి) రెటీనా
    సి) ప్లీహం డి) క్లోమం
17. **'మస్కులర్ డిస్ట్రోఫి' దేనికి సంబంధించిన వ్యాధి?**
    ఎ) మెదడు బి) గుండె
    సి) ఎముకలు డి) కండరాలు
18. **చేప ప్రధాన విసర్జక పదార్థం?**
    ఎ) అమ్మోనియ బి) యూరియ
    సి) యూరికామ్లం డి) క్రియాటిన్
19. **కుల్యా వ్యవస్థను కలిగి ఉండటం ఏ జంతువు లక్షణం?**
    ఎ) వానపాము బి) స్పంజిక
    సి) బద్దెపురుగు డి) అమీబా

జనరల్ స్టడీస్ - బయాలజీ

20. **కింది ఏ జీవిలో ఏక రక్త ప్రసరణ కలదు?**
    ఎ) కప్ప
    బి) పాము
    సి) ఏనుగు డి) చేప



21. **చేప గుండెలో ఉండే కర్ణికల సంఖ్య?**
    ఎ) 1 బి) 2 సి) 3 డి) 4
22. **ఏ జంతువు గుండెలో మిశ్రమ రక్తం ఉంటుంది?**
    ఎ) చేప బి) కప్ప సి) మొసలి డి) పైవన్నీ
23. **కింది వాటిలో చేపల లక్షణం కానిది?**
    ఎ) ఉష్ణరక్త జీవులు బి) బంధిత రక్త ప్రసరణ
    సి) బ్రాంఖియల్ హృదయం డి) బాహ్య ఫలదీకరణ
24. **మలంతో పాటు చీము, రక్తం రావడం ఏ వ్యాధి లక్షణం?**
    ఎ) ఫైలేరియ బి) మలేరియ
    సి) అమీబిక్ డీసెంట్రీ డి) టైఫాయిడ్
25. **'ఎంటరిక్ ఫీవర్' అని ఏ వ్యాధిని పిలుస్తారు?**
    ఎ) టైఫాయిడ్ బి) మలేరియ
    సి) ఫైలేరియ డి) క్షయ
26. **ఏ రకానికి చెందిన ట్యూమర్‌ను శస్త్ర చికిత్స ద్వారా తొలగించవచ్చు?**
    ఎ) బినైన్ బి) మాలిగ్నెంట్
    సి) బినైన్, మాలిగ్నెంట్ డి) ఏదీకాదు
27. **అధిక బరువును కలిగి ఉన్న మానవుని బాడీమాస్ ఇండెక్స్ ఎంత?**
    ఎ) 18.5 కంటే తక్కు బి) 18.5 నుంచి 24.9
    సి) 25 నుంచి 29.9 డి) 15.5 కంటే తక్కువ
28. **కీలు చుట్టూ ఉండే ద్రవాన్ని ఏమంటారు?**
    ఎ) పెరిప్లూరల్ బి) పెరికార్డియల్
    సి) సైనోవియల్ డి) మస్తిష్క మేరు ద్రవం
29. **చేతి వేలితో ఒక వ్యక్తి కాలుపై నొక్కినప్పుడు గుంతలు ఏర్పడితే అతడు ఏ వ్యాధితో బాధపడుతున్నట్లు?**
    ఎ) స్కర్వీ బి) గౌట్ సి) ఫ్లోరోసిస్ డి) ఎడిమా
30. **కింది వాటిలో ఎగిరే చేప ఏది?**
    ఎ) టార్పిడో బి) ఎక్సోసీటస్
    సి) డాల్ఫిన్ డి) డెవిల్ ఫిష్
31. **పుట్టిన పిల్లల్లో శ్వాసక్రియ రేటు?**
    ఎ) 32 బి) 16 సి) 25 డి) 70
32. **మానవుని శరీరంలో యూరియా సంశ్లేషణ జరిగే ప్రదేశం?**
    ఎ) కాలేయం బి) క్లోమం
    సి) మూత్రపిండం డి) ప్లీహం
33. **సీతాకోకచిలుక ఆకారంలో ఉండే వినాళ గ్రంథి?**
    ఎ) పీయూష బి) అధివృక్క
    సి) అవటు డి) పార్శ్వ అవటు(పారా థైరాయిడ్)
34. **టిబియా అనే ఎముక ఏ భాగంలో ఉంటుంది?**
    ఎ) చేయి బి) కాలు సి) చెవి డి) ముక్కు
35. **'వెరికోస్' అనేది దేనికి సంబంధించిన వ్యాధి?**
    ఎ) ధమనులు బి) ఎర్రరక్త కణాలు
    సి) కాలేయం డి) సిరలు
36. **చిన్నపిల్లల శరీరాన్ని వెచ్చగా ఉంచే కొవ్వు ఏది?**
    ఎ) బ్రౌన్ ఫ్యాట్ బి) పసుపు ఫ్యాట్
    సి) ఎరుపు ఫ్యాట్ డి) బ్లూ ఫ్యాట్
37. **పాలలో ఉండే ప్రోటీన్ ఏది?**
    ఎ) లాక్టోజ్ బి) ఎవిడిన్ సి) కెరాటిన్ డి) కెసిన్
38. **కింది వాటిని జతపరచండి.**
    1. కణ మేధస్సు ఎ. మైటోకాండ్రియ
    2. కణ కొలిమి బి. కేంద్రకం
    3. కణ భాండాగారం సి. రిక్తిక
    4. కణ వంటశాల డి. హరితరేణువు
    ఎ) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి బి) 1-బి, 2-ఎ, 3-సి, 4-డి
    సి) 1-బి, 2-ఎ, 3-డి, 4-సి డి) 1-బి, 2-డి, 3-సి, 4-ఎ
39. **మానవుని రక్త వర్గాలకు సంబంధించి ఎన్ని జన్యు రూపాలు ఉంటాయి?**
    ఎ) 4 బి) 2 సి) 8 డి) 6
40. **'పెప్సిన్' అనేది ఒక ......**
    ఎ) హార్మోన్ బి) ఎంజైమ్ సి) విటమిన్ డి) స్టిరాయిడ్
41. **కణం ప్రోటీన్ల కర్మాగారం అని దేన్ని పిలుస్తారు?**
    ఎ) లైసోజోమ్ బి) పెరాక్సిజోమ్
    సి) రైబోజోమ్ డి) మైటోకాండ్రియ
42. **ఎగిరే క్షీరదం అని దేన్ని పిలుస్తారు?**
    ఎ) డాల్ఫిన్ బి) తిమింగలం
    సి) గబ్బిలం డి) డుడాంగ్
43. **పాలలో లభించని పోషక పదార్థం?**
    ఎ) కాల్షియం బి) ప్రోటీన్లు సి) ఇనుము డి) పైవన్నీ
44. **హెర్పిస్ అనే వ్యాధిని కలుగజేసింది?**
    ఎ) బ్యాక్టీరియా బి) శిలీంధ్రం
    సి) ప్రోటోజోవన్ డి) వైరస్
45. **వైడాల్ : టైఫాయిడ్ :: బయాప్సి : ....**
    ఎ) రేబీస్ బి) క్యాన్సర్ సి) ఎయిడ్స్ డి) సిఫిలిస్
46. **ఉసిరిలో పుష్కలంగా లభించే విటమిన్?**
    ఎ) విటమిన్-సి
    బి) విటమిన్-ఇ
    సి) విటమిన్-డి
    డి) విటమిన్-ఎ



47. **మూత్రంలో విసర్జితమయ్యే విటమిన్?**
    ఎ) విటమిన్-డి బి) విటమిన్-సి
    సి) విటమిన్-కె డి) విటమిన్-ఎ
48. **బటన్, మిల్కి, పాడిస్ట్రా అనేవి?**
    ఎ) పుట్టగొడుగు రకాలు బి) వరి రకాలు
    సి) మామిడి రకాలు డి) అరటి రకాలు
49. **కింది వాటిలో రక్తనాళాలు లేని జంతువు ఏది?**
    ఎ) వానపాము బి) బొద్దింక సి) కప్ప డి) పైవన్నీ
50. **పట్టుపురుగుల పెంపకాన్ని ఏమంటారు?**
    ఎ) ఎపికల్చర్ బి) మోరికల్చర్
    సి) ఒలేరికల్చర్ డి) సెరికల్చర్

సమాధానాలు

			25) ఎ	34) బి	43) సి
1) సి	9) డి	17) డి	26) ఎ	35) డి	44) డి
2) ఎ	10) బి	18) ఎ	27) సి	36) ఎ	45) బి
3) ఎ	11) డి	19) బి	28) సి	37) డి	46) ఎ
4) ఎ	12) డి	20) డి	29) డి	38) బి	47) బి
5) డి	13) డి	21) ఎ	30) బి	39) డి	48) ఎ
6) బి	14) డి	22) బి	31) ఎ	40) బి	49) బి
7) సి	15) సి	23) ఎ	32) ఎ	41) సి	50) డి
8) ఎ	16) ఎ	24) సి	33) సి	42) సి	

ఉద్యోగాలు

షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా - **మెరైన్ ఇంజనీర్స్** పోస్టుల భర్తీకి ఉద్దేశించిన **'జిఎంఇ'(గ్రాడ్యుయేట్ మెరైన్ ఇంజనీర్స్) కోర్స్**‌కు దరఖాస్తులు కోరుతోంది. ఈ కోర్సులో 8 నెలల ప్రీ సీ ట్రైనింగ్, 10 నెలల షిప్ బోర్డ్ ట్రైనింగ్ ఉంటుంది.
మొత్తం ఖాళీలు: 40
కోర్సు ఫీజు: రూ.4,50,000
క్యాంపస్: ఎస్‌సిఐ మారిటైం ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్, పొవై, ముంబై
కోర్స్ ప్రారంభం: అక్టోబరు 1 నుంచి
అర్హత: ఆగస్టు 31 నాటికి బిఇ/ బిటెక్(మెకానికల్) పూర్తిచేసి ఉండాలి.
వయసు: అక్టోబరు 1 నాటికి 28 ఏళ్లు మించరాదు. మహిళలకు రెండేళ్ల సడలింపు వర్తిస్తుంది
ఎంపిక: ఆన్‌లైన్ టెస్ట్, ఇంటర్వ్యూ ద్వారా
ఆన్‌లైన్ టెస్ట్: సెప్టెంబరు 9న
పరీక్ష కేంద్రాలు: ముంబై, న్యూఢిల్లీ, కోల్‌కతా, చెన్నై
దరఖాస్తు ఫీజు: రూ.1000(ఎస్సీ/ ఎస్టీలకు రూ.500)
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 23
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 25
వెబ్‌సైట్: www.shipindia.com

ఇఎస్ఐసి

కోల్‌కతాలోని ఇఎస్‌ఐసి పీజీఐఎంఎస్‌ఆర్ & ఎంసి - కాంట్రాక్ట్ ప్రాతిపదికన **ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్** పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూ నిర్వహిస్తోంది.
మొత్తం ఖాళీలు: 23
పోస్టుల వారీ ఖాళీలు: ప్రొఫెసర్ 7, అసోసియేట్ ప్రొఫెసర్ 11, అసిస్టెంట్ ప్రొఫెసర్ 5
విభాగాలు: అనెస్థీషియా, బ్లడ్ బ్యాంక్/హెమటాలజీ, కమ్యూనిటీ మెడిసిన్, డెంటిస్ట్రీ, డెర్మటాలజీ, ఇఎన్‌టి, జనరల్ మెడిసిన్, మైక్రో బయాలజీ, ఆప్తల్మాలజీ, పీడియాట్రిక్స్, పాథాలజీ, సైకియాట్రి, రేడియాలజీ, టిబి/ చెస్ట్ మెడిసిన్.
వయసు: ఇంటర్వ్యూ నాటికి 69 ఏళ్లు మించరాదు
ఇంటర్వ్యూలు: సెప్టెంబరు 4 నుంచి 7 వరకు
వేదిక: ESIC - PGIMSR & MC, Joka, Kolkata
వెబ్‌సైట్: www.esic.nic.in

జిటిఆర్ఇ

డిఆర్‌డిఒ ఆధ్వర్యంలోని గ్యాస్ టర్బైన్ రీసెర్చ్ ఎస్టాబ్లిష్‌మెంట్ - **గ్రాడ్యుయేట్/ డిప్లొమా/ ఐటిఐ అప్రెంటిస్ ట్రైనీస్**‌ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 152

- **గ్రాడ్యుయేట్ అప్రెంటిస్ ట్రైనీస్**
ఖాళీలు: 90
అర్హత: బిఇ/ బిటెక్ / తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులై ఉండాలి
వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
స్టయిపెండ్: నెలకు రూ.4,984
- **డిప్లొమా అప్రెంటిస్ ట్రైనీస్**
ఖాళీలు: 30
అర్హత: డిప్లొమా / తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులై ఉండాలి
వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
స్టయిపెండ్: నెలకు రూ.3542
- **ఐటిఐ అప్రెంటిస్ ట్రైనీస్** **ఖాళీలు:** 32
అర్హత: రెండేళ్ల ఒకేషనల్ కోర్స్ / తత్సమాన కోర్సు పూర్తిచేసి ఉండాలి
వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
స్టయిపెండ్: ప్రభుత్వ నిబంధనల మేరకు
ఎంపిక: అకడమిక్ మెరిట్, ఇంటర్వ్యూ ద్వారా

ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తును పోస్టు ద్వారా పంపుకోవాలి.
దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 5
చిరునామా: The Director Gas Turbine Research Establishment, CV Raman Nagar, Bangalore - 560093

ఎంఒఐఎల్

నాగపూర్‌లోని మాంగనీస్ ఓర్ ఇండియా లిమిటెడ్ (ఎంఒఐఎల్)- కింది పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది. **ఖాళీలు:** 13
పోస్టులు: మేనేజర్ (మెడికల్ సర్వీసెస్) 8, ఎగ్జిక్యూటివ్ ట్రైనీ(జియాలజీ/ అప్లయిడ్ జియాలజీ) 3, సీనియర్ మేనేజర్(జియాలజీ) 1, మేనేజర్(సెక్యూరిటీ) 1
అర్హత: పోస్టును అనుసరించి ఎంబిబిఎస్/ పీజీ (జియాలజీ/ అప్లయిడ్ జియాలజీ)/ డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.
దరఖాస్తు ఫీజు: రూ.100
ఇంటర్వ్యూలు: మేనేజర్ పోస్టులకు ఆగస్టు 20న, ఇతర పోస్టులకు సెప్టెంబరు 4న
వేదిక: Moil Bhawan, 1 - A KATOL Road, Nagpur - 440013
వెబ్‌సైట్: www.moil.nic.in

అరవింద్‌కు ఫొటోలోని వ్యక్తి ఏమవుతారు?

మెంటల్ ఎబిలిటి




Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

(1 - 5): ఒక కోడ్ భాషలో NATIONALను 86523867 గాను, VOLUME ను 937401 గాను రాశారు. ఈ కోడ్ భాష ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి

1. **'LIMIT' కు సరైన కోడ్?**
ఎ) 27052 బి) 72025 సి) 52702 డి) ఏదీకాదు
2. **'ATTENTION' కు సరైన కోడ్?**
ఎ) 655185238 బి) 618555832
సి) 688532551 డి) ఏదీకాదు
3. **'LOVE' కు సరైన కోడ్?**
ఎ) 1379 బి) 3179 సి) 7391 డి) ఏదీకాదు
4. **'UNIT' కు సరైన కోడ్?**
ఎ) 4825 బి) 2458 సి) 8542 డి) ఏదీకాదు
5. **MOVE కు సరైన కోడ్?**
ఎ) 0391 బి) 3190 సి) 1903 డి) ఏదీకాదు
6. **4, 22, 108, 430, 1288, -----------**
ఎ) 2579 బి) 2574 సి) 2457 డి) 2547
7. **8, 3, 2, 3, 10, -------**
ఎ) 56 బి) 64 సి) 49 డి) 96
8. **10, 9, 20, 57, 232, ---------**
ఎ) 1155 బి) 1165 సి) 1175 డి) 1150
9. **85, 40, 69, 54, 72, 14, 56, ---------**
ఎ) 40 బి) 48 సి) 86 డి) 30
10. **13, 18, 31, 49, 80, -------**
ఎ) 192 బి) 129 సి) 921 డి) 219
11. **కింది రేఖాచిత్రంలో ఎన్ని త్రిభుజాలు ఉన్నాయి?**



ఎ) 12 బి) 13 సి) 15 డి) 10

12. **a - c - cb - ab - cab - ba - ca -**
ఎ) bacacbc బి) aabbccc
సి) caabbcc డి) ఏదీకాదు
13. **a - c - bc - acda - da - ca - cd**
ఎ) dbbdbb బి) bddbbb
సి) bbdbbd డి) ఏదీకాదు
14. **UZ, OR, IL, EH, -------**
ఎ) AF బి) FA సి) EB డి) BE
15. **AAZ, BDX, DIT, HPN, -----------**
ఎ) PFY బి) YPF సి) PYF డి) FYP
16. **క్యాలెండర్: తేదీలు :: నిఘంటువు: --------**
ఎ) అర్థాలు బి) పదాలు సి) వాక్యాలు డి) ఏదీకాదు
17. **రెస్టారెంట్ : మెను :: లైబ్రరి : ---------**
ఎ) పుస్తకాలు బి) చదువు సి) కేటలాగ్ డి) ఏదీకాదు

(18 - 20) - భిన్నమైనదాన్ని తెలపండి

18. ఎ) తేయాకు బి) పొగాకు సి) చెరకు డి) జొన్న
19. ఎ) 196 బి) 144 సి) 64 డి) 36
20. ఎ) KBPY బి) NRMJ సి) JDQW డి) HTSG
21. **ఫొటోలో ఉన్న వ్యక్తిని చూపిస్తూ అరవింద్ ఇలా అంటున్నాడు. 'అతను నా తండ్రి తల్లికి ఏకైక కూతురి భర్త భార్యకు ఏకైక సోదరుడి భార్య భర్త' అయితే అరవింద్‌కు ఫొటోలోని వ్యక్తి ఏమవుతారు?**
ఎ) సోదరుడు బి) మేనమామ
సి) తండ్రి డి) కుమారుడు
22. **పార్కుకి వెళుతున్న వ్యక్తిని చూపిస్తూ అమృత్ ఇలా అంటున్నాడు. 'అతను నా తల్లి తండ్రికి ఏకైక అల్లుడి భార్య సోదరుని తల్లికి భర్త' అయితే పార్కుకి వెళుతున్న వ్యక్తికి అమృత్ ఏమవుతాడు?**
ఎ) మనవడు బి) మేనల్లుడు
సి) కుమారుడు డి) అల్లుడు


(23 - 25): A, B లు సోదరులు. A, C లు వివాహిత జంట. B తల్లి M. C కుమారుడు K. A, B ల సోదరి Q. Z భార్య Q. పై సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి.

23. **A కి Z ఏమవుతారు?**
ఎ) సోదరుడు బి) కుమారుడు
సి) బావ డి) మేనమామ
24. **Q కి K ఏమవుతారు?**
ఎ) కుమారుడు బి) అల్లుడు
సి) సోదరుడు డి) మేనల్లుడు
25. **M కి C ఏమవుతారు?**
ఎ) కుమార్తె బి) కోడలు సి) మేనకోడలు డి) వదిన
26. **సూర్యోదయం తరవాత వివేక్ ఒక స్తంభాన్ని చూస్తూ నిలబడ్డాడు. స్తంభం నీడ వివేక్‌కు ఎడమవైపున ఉంది. అయితే వివేక్ ఏ దిశను చూస్తూ నిలబడ్డాడు?**
ఎ) ఉత్తరం బి) దక్షిణం సి) పడమర డి) ఏదీకాదు
27. **ఉదయం సూర్యునివైపుగా అచ్యుత్ నడకకు బయలుదేరాడు. కొంత దూరం తరవాత ఎడమవైపునకు తిరిగి నడిచాడు. మరల ఎడమవైపునకు తిరిగి నడుస్తున్నాడు. అయితే అచ్యుత్ చివరగా ఏ దిశలో నడుస్తున్నాడు?**
ఎ) ఉత్తరం బి) దక్షిణం సి) పడమర డి) తూర్పు
28. **వినోద్, వివేక్, విక్రమ్, విశాల్ క్యారమ్స్ ఆడుతున్నారు. వినోద్, విక్రమ్‌లు భాగస్వాములు. విక్రమ్ తూర్పునకు ముఖంతో ఉన్నాడు. విశాల్ దక్షిణానికి ముఖంతో ఉన్నాడనుకొంటే పడమరకు ముఖంతో ఉన్న వ్యక్తి?**
ఎ) వినోద్ బి) వివేక్ సి) విశాల్ డి) ఎవరూకాదు
29. **ప్రశ్నార్థకం గుర్తు ఉన్న స్థానంలో వచ్చే సంఖ్యను తెలపండి?**

5	6	17
33	63	126
86	171	?


ఎ) 346 బి) 348 సి) 341 డి) 382

30. **ప్రశ్నార్థకం గుర్తు ఉన్న స్థానంలో వచ్చే సంఖ్యను తెలపండి**




ఎ) 61 బి) 84 సి) 38 డి) 64

(31-35)



పై రేఖాచిత్రాన్ని ఆధారంగా చేసుకొని కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి

31. **గాయకులు, క్రికెట్ అభిమానులైన గ్రామీణ విద్యార్థులను సూచించే అక్షరం?**
ఎ) K బి) I సి) E డి) B
32. **గ్రామీణ విద్యార్థులను సూచించే అక్షరం?**
ఎ) G బి) D సి) F డి) E
33. **క్రికెట్ అభిమానులైన గ్రామీణ విద్యార్థులను సూచించే అక్షరం?**
ఎ) L బి) H సి) D డి) K
34. **గాయకులైన విద్యార్థులను సూచించే అక్షరం?**
ఎ) C బి) A సి) K డి) J
35. **కేవలం గాయకులను సూచించే అక్షరం?**
ఎ) B బి) D సి) I డి) A
36. **P అంటే x. Q అంటే ÷. R అంటే - . S అంటే +. అయితే 4P36Q3R752 విలువను తెలపండి?**
ఎ) 48 బి) 43 సి) 52 డి) 54
37. **A అంటే +. B అంటే x. C అంటే -. D అంటే ÷ అయితే 40D8A3B7C5 విలువను తెలపండి**
ఎ) 21 బి) 26 సి) 24 డి) 23
38.



పై డయాగ్రం ఆధారంగా ఎడమవైపున ఉన్న పాచికకు అడుగు ముఖభాగంలో ఉండే అక్షరం?
ఎ) C బి) A సి) E డి) F

39. **FRIENDSHIP పదంలో మొదటి అక్షరం ఆరో స్థానంలోకి, ఆరో అక్షరం మొదటి స్థానంలోకి, రెండో అక్షరం ఏడో స్థానంలోకి, ఏడో అక్షరం రెండో స్థానంలోకి, ఇలా పదంలోని అక్షరాలన్నీ మారాయి. మారిన తరవాత ఏర్పడిన నూతన పదంలో కుడి నుంచి అయిదో అక్షరానికి గల మూడో ఎడమ అక్షరం?**
ఎ) H బి) N సి) R డి) F
40. **ప్రస్తుతం అనుపమ్ వయసు కంటే అతని తండ్రి వయసు నాలుగు రెట్లు. అయిదేళ్ల తరవాత అతని తండ్రి వయసు అనుపమ్ వయసు కంటే మూడు రెట్లు అయితే ప్రస్తుతం అనుపమ్ తండ్రి వయసు?**
ఎ) 40 బి) 30 సి) 35 డి) 45
41. **లీపు సంవత్సరంలో జనవరి నెలలో ఏ తేదీకి ఏ వారం వస్తుందో అదే తేదీకి అదే వారం వచ్చే తదుపరి నెల?**
ఎ) మార్చి బి) జూన్ సి) ఏప్రిల్ డి) జూలై
42. **పాట్నాకు ప్రతి 80 నిలకు ఒక రైలు ఉంది. విచారణాధికారి తనను కలసిన ప్రయాణికుడితో రైలు వెళ్లిపోయి 15నిలు అయింది. తరవాత రైలు గం.10.15లకు అని చెప్పారు. అయితే ఈ సమాచారాన్ని విచారణాధికారి ప్రయాణికుడితో ఏ సమయంలో చెప్పారు?**
ఎ) గం.9.10ని బి) గం.10.20ని
సి) గం.9.30ని డి) ఏదీకాదు
43. **కింది సిరీస్‌లో ముందు సరి సంఖ్య ఉండి తరవాత బేసి సంఖ్య గల సరిసంఖ్యలు ఎన్ని ఉన్నాయి?**
8 4 3 9 8 6 5 9 2 3 6 8 4 2 7 9 2 8 3 9
ఎ) రెండు బి) మూడు సి) నాలుగు డి) ఏదీకాదు
44. **ఈ రోజు ఆగస్టు 15 గురువారం. కిందటి ఏడాది లీపు సంవత్సరం అయితే మూడేళ్ల క్రితం ఇదే తేదీకి ఏ వారం వస్తుంది?**
ఎ) సోమవారం బి) ఆదివారం
సి) శనివారం డి) ఏదీకాదు

సమాధానాలు

1) బి	7) సి	13) బి	21) సి	29) సి	37) ఎ
2) ఎ	8) ఎ	14) ఎ	22) ఎ	30) ఎ	38) డి
3) సి	9) డి	15) సి	23) సి	31) బి	39) ఎ
4) ఎ	10) బి	16) బి	24) డి	32) డి	40) ఎ
5) ఎ	11) బి	17) సి	25) బి	33) ఎ	41) సి
6) బి	12) ఎ	18) డి	26) ఎ	34) సి	42) ఎ
		19) సి	27) సి	35) డి	43) సి
		20) బి	28) ఎ	36) బి	44) బి

ఉద్యోగాలు

ఐఆర్‌డిఏఐ

హైదరాబాద్‌లోని ఇన్స్యూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా(ఐఆర్‌డిఏఐ)- **అసిస్టెంట్ మేనేజర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 30
విభాగాలవారీ ఖాళీలు: ఆక్చూరియల్ 4, అకౌంట్స్ 4, లీగల్ 2, జనరల్ 20
అర్హత: 60 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణతతో పాటు విభాగాన్ని అనుసరించి ఐఎఐ/ ఎసిఏ/ ఐసిడబ్ల్యుఏఐ/ ఎసిఎంఏ/ ఎసిఎస్/ సిఎఫ్ఏ/ ఎల్ఎల్‌బి పూర్తిచేసి ఉండాలి.
వయసు: దరఖాస్తు నాటికి 30 ఏళ్లు మించకూడదు
ఎంపిక: ఫేజ్ 1 - ఆన్‌లైన్ ప్రిలిమినరీ ఎగ్జామినేషన్, ఫేజ్ 2 - డిస్క్రిప్టివ్ ఎగ్జామినేషన్, ఇంటర్వ్యూ ద్వారా
ఫేజ్ 1 - ఆన్‌లైన్ ప్రిలిమినరీ ఎగ్జామినేషన్: అక్టోబరు 4న
ఫేజ్ 1 ఎగ్జామ్ సెంటర్లు: విజయవాడ, హైదరాబాద్
ఫేజ్ 2 ఎగ్జామ్ సెంటర్లు: హైదరాబాద్, కోల్‌కతా, ముంబై, న్యూఢిల్లీ
దరఖాస్తు ఫీజు: రూ.650(ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులకు రూ.100)
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 5
వెబ్‌సైట్: www.irdai.gov.in

ఎన్‌పిసిఐఎల్

న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పిసిఐఎల్)- **ట్రేడ్ అప్రెంటిస్**ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 80
ట్రేడ్స్ వారీ ఖాళీలు: ఫిట్టర్ 15, టర్నర్ 5, మెషినిస్ట్ 5, ఎలక్ట్రీషియన్ 20, వెల్డర్ 10, ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్ 15, ఎలక్ట్రానిక్ మెకానిక్ 10
ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
వయసు: జూలై 31 నాటికి 16 నుంచి 24 ఏళ్ల మధ్య ఉండాలి
అర్హత: అభ్యర్థులు పదోతరగతితో పాటు సంబంధిత విభాగంలో ఐటిఐ పూర్తిచేసి ఉండాలి
ఎంపిక: అకడమిక్ మెరిట్, మెడికల్ ఎగ్జామ్ ద్వారా
ఆసక్తిగలవారు తమ దరఖాస్తును కింది చిరునామాకు పంపుకోవాలి.
దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 24
చిరునామా: Manager(HRM), Nuclear Power Corporation of India Limited, Kaiga site, Via Karwar, PO Kaiga ,Dt. Uttara Khand - 581400, Karnataka
వెబ్‌సైట్: www.npcil.nic.in

అడ్మిషన్స్

యుసిఇఒయు

ఉస్మానియా యూనివర్సిటీ ఆధ్వర్యంలోని యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ (యుసిఇఒయు)- స్పాన్సర్డ్ కేటగిరీ కింద **ఎంఇ/ ఎంటెక్** ప్రోగ్రామ్స్‌లో ప్రవేశ ప్రక్రియను నిర్వహిస్తోంది.
ప్రవేశ ప్రక్రియ జరిగే తేదీ: ఆగస్టు 30
వెబ్‌సైట్: www.uceou.edu

ఇఫ్లూ

హైదరాబాద్‌లోని ద ఇంగ్లీష్ & ఫారిన్ లాంగ్వేజెస్ యూనివర్సిటీ వారి స్కూల్ ఆఫ్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ - **ఎమ్మే (ఇంగ్లీష్)** ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది
కోర్సు వ్యవధి: రెండేళ్లు
అర్హత: డిగ్రీ(ఇంగ్లీష్ ఒక సబ్జెక్టుగా) పూర్తిచేసి ఉండాలి.
ఆఫ్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: అక్టోబరు 31
వెబ్‌సైట్: www.efluniversity.ac.in

లింగంగుంట్లతో గట్టెక్కినట్టే..!

● తాగునీటి ప్రత్యామ్నాయ ఏర్పాట్లకు నరసరావుపేట పురపాలకుల కసరత్తు
● లింగంగుంట్లలోని నీటి పథకాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రణాళిక
● నాలుగు ఎంఎల్‌డీ నీటిని సేకరించేందుకు ఏర్పాట్లు
● ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

నరసరావుపేట : నీటి గండం గట్టెక్కేదెలా ? శీర్షికతో తరుముకొస్తున్న తాగు నీటి ఎద్దడిపై ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనానికి పురపాలక సంఘం స్పందించింది. కుడి కాలువకు నీటి సరఫరాలో జాప్యం జరిగితే పట్టణంలో తాగు నీటి సరఫరాకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై కసరత్తు ప్రారంభించింది. వందేళ్ల క్రితం మునిసిపాలిటీ కోసం ఏర్పాటు చేసిన లింగంగుంట్లలోని రక్షిత నీటి పథకాన్ని అభివృద్ధి చేసేందుకు అధికారులు ప్రణాళిక రూపొందిస్తున్నారు. కాలువలకు నీటి సరఫరా జరగక పోయినా నీటి కరువు నుంచి పట్టణ ప్రజలను గట్టెక్కించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. లింగంగుంట్లలోని రక్షిత మంచి నీటి పథకం ద్వారా నాలుగు ఎంఎల్‌డీ నీటిని పట్టణానికి సరఫరా చేసే విధంగా చురుగ్గా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఆంధ్రజ్యోతిలో వెలువడిన కథనం పురపాలకులను కదిలించింది.

1909లో నాడు బ్రిటిష్ పాలకులు పంచాయతీగా ఉన్న నరసరావుపేటకు రక్షిత నీటిని సరఫరా చేసేందుకు మండలంలోని లింగంగుంట్ల వాగు ప్రాంతంలో నీటి పథకాన్ని ఏర్పాటు చేశారు. 1970 వరకు ఈ పథకం ద్వారానే ప్రజల దాహార్తి తీరింది. స్వాతంత్రానికి పూర్వమే పూర్తి స్థాయిలో రక్షిత నీరు సరఫరా చేసే విధంగా ఫిల్టర్ బెడ్లు, పైపులైన్ నిర్మాణం జరిగింది. రక్షిత మంచి నీటి పథకం ఏర్పాటైన తరువాత సుమారు 25 ఏళ్లపాటు లింగంగుంట్లలోని నీటి పథకాన్ని మున్సిపాలిటీ వినియోగించలేదు. 1990 నుంచి పట్టణంలో తాగు నీటికి తీవ్ర ఎద్దడి నెలకొంది. ఈ సందర్భంగా 1997లో రక్షిత మంచి నీటి పథకాన్ని విస్తరించే పనులు చేపట్టి 2001లో వినియోగంలోకి తీసుకు వచ్చారు. విస్తరణలో భాగంగా నకరికల్లు వద్ద 260 ఎకరాల విస్తీర్ణంలో చెరువును నిర్మించారు. దీంతో



లింగంగుంట్ల వద్ద మున్సిపాలిటీ నీటి సేకరణ బావి (ఇన్‌సెట్‌లో) నీటిని సరఫరా చేసే పైపులైన్

వేసవిలో కూడా రెండు పూటలా నీటిని సరఫరా చేసే అవకాశం ఏర్పడింది. గత వేసవిలో కూడా పట్టణంలో రెండు పూటలా తాగు నీటిని సరఫరా చేసే విషయం తెలిసిందే.

నాగార్జున సాగర్ జలాశయం నుంచి నీరు విడుదల చేస్తేనే నరసరావుపేట పట్టణంలోని రెండు చెరువులకు నీటి సరఫరా జరుగుతుంది. ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో కాలువలకు నీరు విడుదల కాకపోవచ్చన్న అంచనాకు వచ్చిన మున్సిపల్ ఇంజినీరింగ్ విభాగం పట్టణంలో తాగు నీటి ఎద్దడి నివారణ చర్యలకు ఉపక్రమించింది. కష్టకాలంలో పట్టణానికి తాగు నీటిని అందించటంలో పలు మార్లు లింగంగుంట్లలోని నీటి పథకమే కీలకమైంది. దీనిని పరిగణలోకి తీసుకొని తిరిగి ఈ పథకాన్ని అభివృద్ధి చేస్తే వేసవిలో కూడా కాలువలకు నీటి సరఫరా పూర్తి స్థాయిలో జరగకపోయినా కొంత మేర లింగంగుంట్ల నుంచి నీటిని సరఫరా చేయవచ్చని మున్సిపల్ ఇంజినీరు జీ వెంకటేశ్వరరావు ప్రణాళిక రూపొందించారు. దీనికి మున్సిపల్ చైర్మన్ నాగసరపు సుబ్బరాయ గుప్తా, కమిషనర్ ఏ భాను ప్రతాప్ ఆమోద ముద్ర వేశారు. గత వేసవిలో నీటి ఎద్దడిని ఎదుర్కొనేందుకు ప్రభుత్వం కరువు నిధులు విడుదల చేసింది. ఈ నిధులతో బోరింగ్‌లు నిర్మించాలని నిర్ణయించారు. తాజాగా బోరింగ్‌ల ప్రతిపాదన నిలిపి వేసి ఈ నిధులను నీటి పథకానికి వినియోగించాలని నిర్ణయించారు. ఈ మేరకు కలెక్టర్‌కు లేఖ రాయనున్నారు. 13వ ఆర్థిక సంఘం నిధులతో గతంలో లింగంగుంట్ల నీటి పథకం నుంచి ఒక కిలో మీటరు పొడవున పది అంగుళాల పైపులైన్ నిర్మించారు. ఇందుకు రూ.13 లక్షలు వెచ్చించారు. ఇది నిరుపయోగంగా ఉంది. దీనిని వినియోగంలోకి తేవడంతో పాటు ఇదే సైజు గల పైపులైన్‌ను మరో నాలుగు కిలో మీటర్లు పొడిగిస్తే రూ.25 లక్షలు వ్యయం అవుతుందని ప్రాథమికంగా అంచనా వేశారు. ఈ పైపులైన్ నిర్మించి మున్సిపల్ బంగ్లాలో ఉన్న ఓవర్ హెడ్ ట్యాంక్‌కు నీరు ఎక్కించేందుకు చర్యలు తీసుకోనున్నారు. ఇందుకోసం అమృత్ పథకంలో భాగంగా సంప్ నిర్మిస్తున్నారు. నాలుగు ఎంఎల్‌డీ నీటిని లింగంగుంట్ల స్కీమ్ నుంచి వినియోగించుకున్నట్లుయితే పట్టణంలో తాగు నీటి ఎద్దడి ఉండదని అధికారులు చెపుతున్నారు. మొత్తం మీద పురాతనమైన లింగంగుంట్ల నీటి పథకం మళ్లీ వెలుగులోకి రానుంది. ఈ పనులు రెండు నెలల్లో పూర్తి చేయాలని యోచిస్తున్నారు.

పార్టీ శ్రేణులు 2019 ఎన్నికలకు సిద్ధమవ్వాలి

● టీడీపీ నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశంలో మంత్రి ప్రత్తిపాటి
● ప్రజల నుంచి నగదు వసూలు చేస్తే పార్టీ నుంచి సస్పెండ్ చేస్తామని హెచ్చరిక

చిలకలూరిపేట టౌన్ : నియోజకవర్గ టీడీపీ శ్రేణులు ఇప్పటి నుంచే 2019 ఎన్నికలకు సమాయత్తమవ్వాలని రాష్ట్ర పౌరసరఫరాలశాఖామంత్రి ప్రత్తిపాటి పుల్లారావు పిలుపునిచ్చారు. నియోజకవర్గ టీడీపీ సమన్వయ కమిటీ సమావేశం స్థానిక ప్రత్తిపాటి గార్డెన్స్‌లో శుక్రవారం నిర్వహించారు. సమావేశంలో మంత్రి ప్రత్తిపాటి మాట్లాడుతూ వచ్చే ఎన్నికలలో 40 వేల మెజార్టీ లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలన్నారు. ప్రతి వందమంది ఓటర్లకు ఓ ప్రతినిధి ఉండాలనే ఉద్దేశంతో నియోజకవర్గంలో 2,000ల మంది బూత్ కమిటీ సభ్యులను నియమించామని, బూత్ కమిటీ సభ్యులు ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి పనులు నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరికీ తెలియజేయాలన్నారు.

ప్రతి ఇంటికీ వస్తా..

సెప్టెంబర్ 1 నుంచి ప్రారంభించనున్న ఇంటింటికీ టీడీపీ కార్యక్రమాన్ని శ్రేణులు విజయవంతం చేయాలని కోరారు. ప్రతి గ్రామం, ప్రతి వార్డులోని ప్రతి ఇంటికీ తాను తిరుగుతానన్నారు. బూత్ కమిటీ సభ్యులు, టీడీపీ నాయకుల పనితీరుపై ప్రజల నుంచి



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు

సదభిప్రాయం రాకుంటే వారిని తొలగించి కొత్తవారికి అవకాశం కల్పిస్తామన్నారు. ప్రభుత్వ పథకాల లబ్ధి విషయంలో ఎవరైనా నగదు డిమాండ్ చేసినట్టు తెలిస్తే పార్టీ నుంచి సస్పెండ్ చేస్తామని హెచ్చరించారు. ఇకపై ప్రతి నెలా సమన్వయ కమిటీ సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. ప్రజలకు ఇబ్బందిగా ఉన్న చోట్ల బార్‌లు, వైన్‌షాపులు ఏర్పాటు చేస్తే సహించేది లేదని మంత్రి పేర్కొన్నారు. సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గంజి చెంచుకుమారి, వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ విడదల లక్ష్మీనారాయణ, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ కరిముల్లా, నియోజకవర్గ టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, టీడీపీ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు మల్లెల రాజేష్‌నాయుడు, పఠాన్ సమద్‌ఖాన్, చిలకలూరిపేట, యడ్లపాడు, నాదెండ్ల మండలాల అధ్యక్షులు , ఎంపీపీలు పలువురు మున్సిపల్ కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

నిరంతర పఠనంతో నైపుణ్యం, ఆత్మవిశ్వాసం

● గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ పార్వతి



కార్యక్రమంలో మాట్లాడుతున్న పార్వతి

నరసరావుపేట టౌన్ : నిరంతరం చదవడం ద్వారా నైపుణ్యం, ఆత్మ విశ్వాసం పెరుగుతుందని, సమస్య పరిష్కారం, వేగంగా నిర్ణయం తీసుకునే శక్తి అలవడతాయని గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ పి.పార్వతి అన్నారు. ఎస్ఎస్ఎన్ కళాశాల ఆడిటోరియంలో శుక్రవారం డివిజన్ స్థాయి ప్రధానోపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో పార్వతి మాట్లాడుతూ విద్యార్థులను పుస్తక ప్రేమికులుగా తయారు చేయాలని, నిరంతరం నేర్చుకొనే వాతావరణాన్ని ఉపాధ్యాయులు పాఠశాలలో సృష్టించాలన్నారు. విద్యార్థులకు చదివిన విషయాలపై పోటీలు నిర్వహించాలన్నారు. ప్రతి విద్యార్థిని ప్రధానమైన వ్యక్తిగా భావించి వారిలో ఏదైనా సాధించగలననే ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని ఆమె కోరారు. డిగ్రీ, పీజీలు పూర్తి చేసిన వారు సైతం నైపుణ్యం, ఆత్మ విశ్వాసం లేక వెనుకబడిపోతున్నారని, వీటన్నింటికీ పుస్తక పఠనం ఒక్కటే పరిష్కారమన్నారు. డీఈవో కే రఘుకుమార్ మాట్లాడుతూ పల్నాడు ప్రాంతంలో పాఠశాలల నిర్వహణ బాగుందని, బదిలీల సందర్భంగా ఏర్పడిన ఖాళీలను సర్దుబాటు, భర్తీ చేస్తామని చెప్పారు. తల్లిదండ్రులతో మమేకమై ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం కల్పించాలన్నారు. ఆర్ఎంఎస్ఏ ఉప విద్యా శాఖ అధికారి అంతయ్య మాట్లాడుతూ నిరంతర సమగ్ర మూల్యాంకనం అమలుకు ఉపాధ్యాయులకు, విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఈవోలు ఎం.శంకరరావు, రామకృష్ణారావు, పీవీజే రామారావు, ప్రధానోపాధ్యాయులు, ఎంఈవోలు, మోడల్ స్కూల్ హెచ్ఎంలు, కేజీబీవీ ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

అక్రమ పదోన్నతులపై విచారణ చేపట్టాలి

● సీఎంకు వినతి పత్రం అందజేసిన మున్సిపల్ ఇంజినీర్స్ అసోసియేషన్

పొన్నూరు: నకిలీ డిగ్రీలు, డిప్లొమాలతో పదోన్నతులు పొందిన వ్యవహారంపై సీబీసీఐడీ, ఏసీబీ అధికారులతో విచారణ చేపట్టాలని కోరుతూ సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు ఏపీ పబ్లిక్ హెల్త్ మున్సిపల్ ఇంజినీర్స్ అసోసియేషన్ ప్రతినిధులు శుక్రవారం వినతిపత్రం అందచేశారు. గుర్తింపు లేని యూనివర్సిటీల నుంచి చెల్లని డిగ్రీలు, డిప్లొమాలు సంపాదించి ప్రజారోగ్య, పురపాలక సంఘం సాంకేతిక ఇంజినీరింగ్ శాఖలలో కొంతమంది పదోన్నతులు పొంది వివిధ విభాగాల్లో పనిచేస్తున్నారని వారు పేర్కొన్నారు. ఆయా యూనివర్సిటీల్లో జారీచేసిన డిగ్రీలు, డిప్లొమాలకు ఏ విధమైన గుర్తింపు లేదన్న సమాచారంతో కూడిన వినతిపత్రాన్ని అసోసియేషన్ అధ్యక్షుడు, పొన్నూరు మున్సిపల్ డీఈఈ పి.సాంబశివరావుచౌదరి, ఉపాధ్యక్షుడు ఎం.శ్రీనివాసరావు, సభ్యులు సీఎంకు అందజేశారు. చెల్లని డిప్లొమా, డిగ్రీలతో పదోన్నతులు పొందిన ఇంజినీరింగ్ అధికారులపై చర్యలు తీసుకోవాలని సాంబశివరావుచౌదరి కోరారు.


పి.సాంబశివరావుచౌదరి

కృష్ణపట్నం పోర్టులో 2 లక్షల ఉద్యోగావకాశాలు

● సీఈవో ఎండ్లూరి అనిల్‌కుమార్


మాట్లాడుతున్న సీఈవో ఎండ్లూరి అనిల్‌కుమార్

నూజెండ్ల : యువతకు ఉపాధి కల్పనలో కృష్ణపట్నం పోర్టు ముందుందని పోర్టు సీఈవో ఎండ్లూరి అనిల్‌కుమార్ అన్నారు. స్వగ్రామమైన నూజెండ్ల మండలంలోని కమ్మవారి పాలెం గ్రామాన్ని దత్తత తీసుకున్న ఆయన గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులను శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా అనిల్‌కుమార్ మాట్లాడుతూ గతంలో ఉపాధి కోసం విదేశాలకు వెళ్లే యువత నేడు కృష్ణపట్నం పోర్టుకు ఉపాధి కోసం వస్తోందన్నారు. పోర్టు ద్వారా ప్రత్యక్షంగా 8 వేల మంది, పరోక్షంగా 25 వేలమంది ఉపాధి పొందుతున్నారన్నారు. పోర్టులో నూతన నిర్మాణాలు పూర్తయితే 2 లక్షల వరకు ఉద్యోగాలు అందుబాటులోకి వస్తాయన్నారు. పోర్టు ఆధ్వర్యంలో 6,800 ఎకరాల్లో 35 లక్షల మొక్కలు నాటి పెంచుతున్నామన్నారు. పరిసర ప్రాంతాల కంటే పోర్ట్ ఏరియాలో 2 డిగ్రీల ఉష్ణోగ్రత తక్కువగా ఉండేందుకు పచ్చదనం దోహదపడుతుందన్నారు.

రుణాలు మంజూరు చేయాలి : మున్సిపల్ కమిషనర్

పిడుగురాళ్లటౌన్: పురపాలక సంఘ పరిధిలో ఎస్సీ, ఎస్టీ, కాపు, మైనార్టీ కార్పొరేషన్ ద్వారా రుణాల కోసం దరఖాస్తు చేసుకున్నవారికి బ్యాంకులు నిర్ధేశించిన లక్ష్యం మేరకు రుణాలు మంజూరు చేయాలని కమిషనర్ శివ రామిరెడ్డి కోరారు. శుక్రవారం సాయంత్రం మున్సిపల్ కార్యాలయంలో పట్టణ పరిధిలోని అన్ని బ్యాంకుల మేనేజర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి బ్యాంకు వారికి కేటాయించిన మేరకు త్వరతిగతిన రుణాలు మంజూరు చేయాలని సూచించారు. లబ్ధిదారులను పదే పదే బ్యాంకుల చుట్టూ తిప్పించుకోవద్దన్నారు. భవనాశి యల్లారావు, వైస్ చైర్మన్ రత్నాకరరావు, కౌన్సిలర్లు సాంబయ్య, హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

అందని 'ఉపకారం'

- ఆ ఊసే ఎత్తని అధికారులు
- ఇబ్బందుల్లో విద్యార్థులు

పిడుగురాళ్లటౌన్: ప్రభుత్వం అందించే ఉపకార వేతనాలు విద్యార్థులకు సరైన సమయంలో అందడం లేదు. విద్యార్థులు ఆదాయం, కుల ధ్రువీకరణ పత్రాలు మీ-సేవా కేంద్రాల ద్వారా పొంది, బ్యాంకు ఖాతాలను జతచేసి ఆన్‌లైన్‌లో పొందుపరిచినా చాలా మంది విద్యార్థులకు ఉపకార వేతనం జమకాలేదు. అవసరమైన సమయంలో ఉపకార వేతనాలు ఖాతాలో జమకాకపోవడంతో నిరుపేద విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు ప్రభుత్వం ఉపకార వేతనాలు అందజేస్తున్నది. ఐదో తరగతి నుంచి పదో తరగతి వరకు చదివే ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు ఉపకార వేతనం కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. 5నుంచి 8 తరగతుల బాలురకు సంవత్సరానికి రూ.1000లు, బాలికలకు రూ.1500లు, 9,10 తరగతుల వారికి రూ.2,250 మంజూరు కావాల్సి ఉంది. అయితే, 2016-17 విద్యాసంవత్సరంలో ఉపకార వేతనాల కోసం పిడుగురాళ్ల మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో చదివే ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులు 4,320 మంది దరఖాస్తు చేసుకుంటే, సుమారు 1200ల మందికి మాత్రమే అందినట్టు విద్యాశాఖాధికారులు వెల్లడిస్తున్నారు. అవి కూడా వేసవి సెలవలకు ముందు జమయ్యాయి. మిగిలిన విద్యార్థులు బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారు.

ఇబ్బందిగా ఉంది



ఉపకార వేతనం కోసం గత ఏడాదే ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్నా. ఇంత వరకు మా బ్యాంక్ ఖాతాలో జమకాలేదు. రోజూ బ్యాంకు చుట్టూ తిరగాల్సి వస్తున్నది. ఆ సొమ్ము అందితే కొంత ఇబ్బంది తప్పుతుంది.

- అన్నం మణికంఠ

పంట కూడా పండలేదు



నా తల్లిదండ్రులు గత ఏడాది నుంచే కౌలుకు పొలం తీసుకుని పంట వేస్తే పండక ఆదాయం అంతంత మాత్రంగానే ఉంది. పదో తరగతి మెటీరియల్‌కు, ఇతర ఖర్చులకు డబ్బులు లేక ఇబ్బందిగా ఉంది.

- రామావత్ పావనిబాయి

త్వరగా వచ్చేలా చేయరూ..



ఉపకార వేతనం కోసం దరఖాస్తు చేసుకున్న మాలాంటి విద్యార్థులకు త్వరగా వచ్చేలా అధికారులు చర్యలు తీసుకుంటే బావుంటుంది. కొన్ని పుస్తకాలు, స్టడీ అవర్ ఫీజులకు అది ఉపయోగపడుతుంది.

- పొత్తూరి ఉషాలక్ష్మి

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం

- **ఇన్‌చార్జి ఎంఈవో మల్లికార్జున శర్మ**

ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ స్కాలర్‌షిప్‌ల కోసం దరఖాస్తు చేసుకున్నవారిలో కొందరికి అందలేదని నా దృష్టికి వచ్చింది. ఈ విషయం విద్యాశాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లాం.

ముళ్లపొదలను తొలగిస్తాం

- **ఐసీడీఎస్ అధికారి అనూరాధ**

పిడుగురాళ్లటౌన్: పట్టణంలోని ప్రజాశక్తినగర్‌లో ముళ్లపొదల మధ్య కొనసాగుతున్న అంగన్‌వాడీ కేంద్రం అనే కథనం ఈ నెల 7వ తేదీన ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైంది. ఐసీడీఎస్ పీడీ సుఖజీవన్‌బాబు ఆదేశాల మేరకు శుక్రవారం పిడుగురాళ్ల ఐసీడీఎస్ అధికారి అనూరాధ అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. అంగన్‌వాడీ కేంద్రం పక్కనే ప్రైవేటు వ్యక్తుల స్థలంలో ఉన్న ముళ్లపొదలను రెండు రోజుల్లో తొలగించేలా అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు.

పిడుగురాళ్ల కూరగాయల ధరలు (రూ.) 1 కిలో

టమోటా: 40, వంగ: 35, బెండ: 30, దొండ: 20, క్యారెట్: 60, క్యాబేజి: 20, దోస: 20, పచ్చిమిర్చి: 35, బంగాళదుంప: 20, చిక్కుళ్లు: 60, గోరుచిక్కుళ్లు: 30, బీట్‌రూట్: 40, బీర: 25, మునగ (1): 6.

హత్య కేసులో భర్త అరెస్టు



నిందితులను చూపుతున్న ఎస్‌ఐ ఆనంద్, సిబ్బంది

దాచేపల్లి: అనుమానంతో భార్యను హత్యచేసిన భర్తను పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. దాచేపల్లి మండలం భట్రుపాలానికి చెందిన పార్వతీబాయి పొలంలో ఉండగా ఈ నెల 8వ తేదీన భర్త రాళ్లతో మోది, హత్యచేసిన విషయం పాఠకులకు విదితమే. ఆ కేసులో నిందితులైన భర్త కృష్ణనాయక్, అతని అన్న సైదా నాయక్‌ను ఎస్‌ఐ ఆనంద్ అరెస్టు చేశారు.

దాడిచేసిన వారిని అరెస్టు చేయాలి

పిడుగురాళ్లరూరల్: వంశపారంపర్య జీవనం కొనసాగించాలని, మా దుస్తులు ఉతకాలని దౌర్జన్యానికి పాల్పడిన అగ్రకులస్థులను వెంటనే అరెస్ట్ చేయాలని రజకసంఘాల ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుర్రపుశాల రామకృష్ణ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 76 ఏళ్లయినా ఇంకా అగ్రకులస్థులు ఇలాంటి దాడులు చేయడం శోచనీయమన్నారు. అనారోగ్యంతో, వయోభారంతో దుస్తులు ఉతకడానికి రాలేనని చెప్పిన బాలయ్యపై దాడి చేసి, అసభ్యపదజాలంతో దూషించడం క్షమించరాని విషయమన్నారు. ఇది సాక్షాత్తు ముఖ్యమంత్రి సొంత జిల్లా చిత్తూరులోని పెనుములూరు మండలం మణియానంపల్లిలో జరగడం మరీ దారుణమన్నారు. బాలయ్య కుటుంబానికి ప్రభుత్వ ఉపాధిహామీ కింద పని కల్పించి, దౌర్జన్యం చేసినవారిని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో లీగల్ సెల్ అధ్యక్షుడు కోటేశ్వరరావు, ఎం.అమరకృష్ణ, ఎం.రాజు, వి.నరసింహారావు, కె.వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి ప్రదాత చంద్రబాబు

మార్కెట్ యార్డు కమిటీ చైర్మన్ 'పూజల'

రాజుపాలెం: రాష్ట్రం విడిపోయి ఆర్థికంగా లోటుబడ్జెట్‌లో ఉన్నప్పటికీ తన అనుభవంతో రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలోకి నడిపిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుపై దుర్మార్గమైన రీతిలో ప్రసంగాలు చేయడం దారుణమని మార్కెట్ యార్డు కమీటీ చైర్మన్ పూజల చినవెంకటకోటయ్య అన్నారు. శుక్రవారం రాజుపాలెంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, నంద్యాలలో ప్రచారం చేస్తున్న అంబటి రాంబాబు, రోజా తెలుగుదేశం పార్టీ పైన, ముఖ్యమంత్రిపైన అసత్య ఆరోపణలు చేయడం మానుకోకపోతే తగిన బుద్ధి చెపాల్సి వస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం రాయలసీమ అభివృద్ధి కోసం ముఖ్యంగా కడప, కర్నూలు జిల్లాలకు శ్రీశైలం రిజర్వాయర్, తెలుగుగంగ ప్రాజెక్టుల నుంచి రాయలసీమకు నీరు ఇచ్చిన ఘనత చంద్రబాబుదన్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు అంకిత భావంతో పనిచేస్తున్న ఆయనపై నిందలు వేయడం మానుకోవాలని హెచ్చరించారు. రాయలసీమను పారిశ్రామికంగా అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి ఎంతో కృషి చేస్తున్నారని చెప్పారు. ముఖ్యమంత్రి ఫ్యాక్షన్‌ను పురిగొల్పుతున్నారనే నిందలు వేయడం తగదన్నారు. చంద్రబాబు రాజకీయ జీవితంలో శాంతి, సహనంతో నడుచుకుంటున్న విషయం ప్రజలందరికీ తెలుసన్నారు. సమావేశంలో మండలాభివృద్ధి కమిటీ చైర్మన్ నర్రా బాబూరావు, మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు వర్ల భాగ్యమ్మ, సాగర్ కెనాల్ కమిటీ డైరెక్టర్ అంకాళ్ల ప్రభుదాసు, అనుపాలెం సొసైటీ అధ్యక్షుడు దగ్గుల అనంతలక్ష్మీ శ్రీనివాసరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు అంచుల నరసింహారావు, జంగవరపు రామలక్ష్మణరావు, శనగపోల నరసింహారావు, పల్లపాటి రాములు, వాసు పెంటు బుడే, తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

అశ్వని డీలక్స్ : జయజానకినాయక
జయలక్ష్మీ : నేనే రాజు నేనే మంత్రి
గంగామహల్ : లై

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో సామాజికపరమైన (వ్యక్తిగతమైనవికాదు) సమస్యలు ఉన్నాయా? ఫోన్ చేసి ఆంధ్రజ్యోతికి తెలపండి. ఆ సమస్య పరిష్కారానికి సంబంధిత అధికారి దృష్టికి తీసుకువెళ్తాం.

సమయం : ప్రతిరోజు సాయంత్రం 6 నుంచి 8 గంటల మధ్య
ఫోన్ నెంబర్ : 9908622915

కాంగ్రెస్ నాయకుడు సీతారాంనాయక్ మృతి



బెల్లంకొండ: కాంగ్రెస్ పార్టీ బెల్లంకొండ మండల అధ్యక్షుడు భూక్యా సీతారాం నాయక్ శుక్రవారం తెల్లవారుజామున మృతి చెందారు. ఆయన కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నట్టు కుటుంబసభ్యులు పేర్కొన్నారు. రెండు సంవత్సరాల నుంచి కాంగ్రెస్ పారీ బెల్లంకొండ మండల అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. పార్టీకి ఎనలేని సేవలు చేశారు.

పార్టీకి తీరని లోటు : పక్కాల

భూక్యా సీతారాంనాయక్ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటని పెదకూరపాడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి పక్కాల సూరిబాబు పేర్కొన్నారు. శుక్రవారం మధ్యాహ్నం సీతారాం నివాసంలో ఆయన మృతదేహానికి పూల మాలలు వేసి, నివాళి అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీతారాంనాయక్ కాంగ్రెస్ పార్టీకి ఎనలేని సేవలు చేశారన్నారు. అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించారు. దహన సంస్కారాలకు హాజరయ్యారు. అదేవిధంగా టీడీపీ జిల్లాఉపాధ్యక్షుడు పీఎస్‌కె మస్తాన్ షరీఫ్, మండలాధ్యక్షురాలు పద్మ, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ రామాంజనేయులు, బెల్లంకొండ మాజీ సర్పంచ్ షరీఫ్, కె.ఏడుకొండలు, వెంకట్రావు, నాయకులు, కార్యకర్తలు నివాళి అర్పించారు.

నెమలిపురి జడ్పీహెచ్ పాఠశాలకు బెంచీల వితరణ



పల్నాడు ప్రాంతంలో పాఠశాలల అభివృద్ధికి రోటరీ క్లబ్ పిడుగురాళ్ల శాఖ తమవంతు సాయం అందిస్తున్నదని అధ్యక్షుడు కొత్త లక్ష్మీనారాయణ తెలిపారు. శుక్రవారం నెమలిపురి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు 40 బెంచీలను బహూకరించారు. కార్యక్రమంలో డాక్టర్ విష్ణుబాబు, జూలకంటి సుబ్రమణ్యం, పసుమర్తి సుబ్రహ్మణ్యం, ఆత్మకూరి గురవయ్య, కొలిశెట్టి శ్రీనివాసరావు, జుజ్జూరి మురళీ, జి.హరికృష్ణ, డాక్టర్ రామకృష్ణ, పి.రమేష్‌బాబు, కాకుమాను శ్రీనివాసరావు, హెచ్ఎం ఎం. శైలజ పాల్గొన్నారు. **(రాజుపాలెం)**

అంగన్‌వాడీ కేంద్రాలకు వంట పాత్రల బహూకరణ



మండలంలోని పేటసన్నెగండ్ల పరిధిలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాలకు వంటపాత్రలు, వాటర్‌క్యాన్లను టీడీపీ మండలాధ్యక్షుడు చప్పిడి రాము, సర్పంచ్ సామ్రాజ్యం శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప ఎంపీపీ చావా వీరాంజనేయులు, ఎంపీటీసీ వేముల దుర్గాప్రసాద్, మాజీ సర్పంచులు దొడ్డ వెంకట నారాయణ, వల్లెపు ఏడుకొండలు, టీడీపీ గ్రామ అధ్యక్షులునర్సింగ నాగేశ్వరరావు, అంగన్‌వాడీ కేంద్ర టీచర్లు విజయలక్ష్మీ, సామ్రాజ్యం, సునీత, స్వరాజ్యం, రాజ్యలక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు. **(కారంపూడి)**

నేటి కార్యక్రమాలు

- దాచేపల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఉదయం గం.10ల నుంచి క్రెడిట్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో వెంకటకృష్ణకుమారి తెలిపారు. వ్యక్తిగత రుణాలకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపు వర్గాల లబ్ధిదారులుఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

దేవతామూర్తులకు విశిష్ట పూజలు



కారంపూడి, పిడుగురాళ్లలో వాసవీ, దుర్గమ్మలకు పుష్పాలంకరణ

కారంపూడి: శ్రావణ మాసం చివరి శుక్రవారం సందర్భంగా వాసవీకన్యకాపరమేశ్వరిని వివిధ రకాల పుష్పాలతో అలంకరించారు. ఆలయ ప్రధాన అర్చకుడు సాగి మణికంఠశాస్త్రి ఆధ్వర్యంలో ఆర్యవైశ్య మహిళా సంఘం సభ్యులు అమ్మవారికి కుంకుమ పూజ చేశారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి ఉమామహేశ్వరరావు, నిర్మాణ కమిటీ అధ్యక్షుడు సుబ్బారావు, గౌరవాధ్యక్షుడు వీరేశ్వరరావు ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఆర్యవైశ్య మహిళా సంఘ అధ్యక్షురాలు కలవల మధురిమ, ప్రధాన కార్యదర్శి శ్రీదేవి, ఉపాధ్యక్షులు సూర్యలక్ష్మి, కొల్లిపొర వెంకటలక్ష్మీ కుమారి, కజ్జం అరుణ, ఆతుకూరి భారతాంబ, తదితర మహిళా భక్తులు అమ్మవారి అలంకారానికి గులాబీలు, చామంతి, బంతి, మల్లెలు, తులసీదళాలు సేకరించారు.

శివాలయంలో అన్నాభిషేకం

పిడుగురాళ్లరూరల్: మండలంలోని చిన అగ్రహారంలో ఉన్న శ్రీ గంగాపార్వతి సమేత చంద్రమౌళేశ్వరస్వామి దేవాలయంలో శుక్రవారం స్వామికి అన్నాభిషేకం చేశారు. ఆరుద్ర నక్షత్రం, మహన్యాసపూర్వక ఏకాదశిని పురస్కరించుకొని దేవాలయంలో రుద్రాభిషేకాలు నిర్వహించారు. దేవాలయ వంశపారంపర్య అర్చకుడు చంద్రశేఖరశర్మ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పట్టణంలోని కనకదుర్గమ్మ ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. రకరకాల పుష్పాలతో అలంకరించారు. అనంతరం కుంకుమపూజ చేశారు. ఆలయకమిటీ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

షిరిడి సాయినాథుడి ఆలయంలో వరలక్ష్మీ వ్రతం

పిడుగురాళ్లటౌన్: పట్టణంలోని షిరిడి సాయి దేవాలయంలో శుక్రవారం వరలక్ష్మీ వ్రతం నిర్వహించారు. చైర్‌పర్సన్ భవనాశి హైమావతి, పట్టణానికి చెందిన సుమారు 200మందికిపైగా మహిళలు, దేవస్థానం అధ్యక్షుడు వెంకటశ్రీనివాసరావు, అర్చకుడు వాసుదేవశర్మ, కె.కృష్ణకిషోర్, వి. సూర్యనారాయణమూర్తి, రెడ్డి నాగేశ్వరరావు, కె. తిరుపతిరావు, బండి వెంకటేశ్వర్లు, కొత్త రామలింగేశ్వరరావు, శ్రీకాకుళం వెంకట కోటేశ్వరరావు, కె.శంకరరావు, కె.కాశీవిశ్వనాథం పాల్గొన్నారు.





కారంపూడిలో మహిషాసుర మర్ధని స్వరూప వీర్ల అంకాళమ్మకి కుంకుమబండ్లు కట్టి గ్రామోత్సవం జరిపిన నాయీ బ్రాహ్మణ నేతలు, మహిళలు

కోలాహలంగా వసంతోత్సవం

రాజుపాలెం: మండలంలోని అనుపాలెం ముత్యాలమ్మ కొలుపుల్లో భాగంగా శుక్రవారం బోడుపై వసంతోత్సవం కోలాహలంగా జరిగింది. గ్రామానికి చెందిన మహిళలు కార్యక్రమంలో పాల్గొన్నారు. పసుపు, కుంకుమ, గులాం, తదితర రంగులను ఒకరిపై ఒకరు చల్లుకున్నారు. వసంతోత్సవం ఘనంగా నిర్వహించేందుకు కమిటీ సభ్యులు సర్పంచ్ కోటినాగిరెడ్డి, అంచుల హనుమంతరావు, నల్లగొర్ల ఆవులయ్య, మాలపాటి శ్రీనివాసరెడ్డి, జిల్లా గురవయ్య, వేముల చెన్నయ్య తదితరులున్నారు.

ఆలయాల్లో వరలక్ష్మీ పూజలు

దాచేపల్లి: శ్రావణ మాసం చివరి శుక్రవారంతో దాచేపల్లి మండలంలో దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. మహిళలు వరలక్ష్మీ పూజలు చేశారు. లలిత, విష్ణు, చండీ, శ్రీకడ్గమాల పారాయణాలు, స్తోత్రాలు చదివారు. శ్రీవాసవీకన్యకాపరమేశ్వరి, అంకమ్మతల్లి దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

జింకు లోపం ఉంటే ఉచితంగా ఇస్తాం : ఏడీఏ



వర్క్‌షాపులో మాట్లాడుతున్న ఏడీఏ అమలకుమారి

రాజుపాలెం: భూసార పరీక్షలు చేయించుకున్న రైతుల ఫలితాల కార్డుల్లో జింకులోపం ఉన్నట్లు గుర్తిస్తే వారికి వందశాతం రాయితీతో జింకు ఇస్తామని క్రోసూరి ఏడీఏ అమలకుమారి తెలిపారు. శుక్రవారం రాజుపాలెం మార్కెట్ యార్డు పరిధిలో పొలం పిలుస్తోంది వర్క్‌షాపును మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ, ఎల్ఈసీ కార్డులు తీసుకోని కౌలుదారులు ఉంటే తీసుకోవాలన్నారు. ఈ పత్రాల వలన ఎన్నో ఉపయోగాలున్నాయని చెప్పారు. వ్యవసాయ రుణంతోపాటు రాయితీపై ఇచ్చే విత్తనాలను, యంత్ర పరికరాలను తీసుకోవచ్చని చెప్పారు. ప్రతి పంటపై రైతులకు అవగాహన కల్పించారు. పత్తిలో గులాబి రంగు పురుగువలన గుడ్డిపత్తి వస్తుందన్నారు. దీని ఉధృతిని తెలుసుకోవడానికి లింగాకర్షక బుట్టలను ఎకరాకు నాలుగు చొప్పున పెట్టాలని తెలిపారు. వరుసగా మూడురోజుల పాటు ఎనిమిది నుంచి పది పురుగులు ఉన్నట్టు గమనిస్తే నివారణ చర్యలను తీసుకోవాలన్నారు.

ఏవో శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ సూక్ష్మ ధాతు లోప లక్షణాలను వివరించారు. అందుకు చేపట్ట వలసిన నివారణ చర్యలను వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో ఎంపీఈవోలు చంద్రశేఖర్, జీవనజ్యోతి, భవాని, ఏటీఎం సునిత, కీర్తి పాల్గొన్నారు.

రైతు సమస్యల పరిష్కారానికే గ్రామసభలు : తహసీల్దారు

మాచవరం: గ్రామీణ ప్రాంతాల్లో నెలకొన్న ఉన్న రైతుల భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో గ్రామసభలు నిర్వహిస్తున్నట్టు తహసీల్దారు ఫణీంద్రబాబు తెలిపారు. శుక్రవారం మండలంలోని చెన్నాయపాలెంలో రైతుసేవలో రెవెన్యూ శాఖ గ్రామసభలు నిర్వహించారు. ఆరు అర్జీలు వచ్చినట్టు ఫణీంద్రబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బొగ్గవరపు అంజయ్య, ఆర్ఐలు రమేష్, మహాలక్ష్మమ్మ, వీఆర్వో బండ్ల రామారావు, మాజీ సర్పంచ్ బండ్ల రమాదేవి నరసింహారావు, రైతుల తదితరులు పాల్గొన్నారు.



చెన్నాయపాలెంలో రైతు నుంచి అర్జీ స్వీకరిస్తున్న తహసీల్దారు ఫణీంద్రబాబు

జూలకల్లులో రెవెన్యూ గ్రామసభ

జూలకల్లు (పిడుగురాళ్లటౌన్): రైతుల భూములు ఆన్‌లైన్‌లో నమోదు చేసేందుకు రెవెన్యూ అధికారులు రైతు సేవలో రెవెన్యూ శాఖ ముందుంటుందని డిప్యూటీ తహసీల్దారు కేశవనారాయణ తెలిపారు. శుక్రవారం జూలకల్లులో గ్రామసభ నిర్వహించి, రైతుల నుంచి దరఖాస్తులు తీసుకున్నారు. సర్పంచ్ నర్రా పద్మ, సాంబశివరావు, వీఆర్వోలు పాల్గొన్నారు.

బెల్లంకొండలో...

బెల్లంకొండ: రైతుల సమస్యలకు పరిష్కార మార్గాలు చూపించేందుకే ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేసిందని తహసీల్దారు పూర్ణచంద్రరావు పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని పాపాయపాలెంలో రెవెన్యూ గ్రామసభ జరిగింది. తహసీల్దారు మాట్లాడుతూ రైతులిచ్చిన అర్జీలను పరిశీలించి, పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. సమావేశంలో డీటీ కామేశ్వరరావు, సర్పంచ్ బ్రహ్మారెడ్డి, శ్రీనివాసరెడ్డి, సొసైటీ ఛైర్మన్ కల్పన డిసిందర్‌రెడ్డి, వీఆర్వో, రైతులు పాల్గొన్నారు.

శునకాల స్వైరవిహారం



పట్టణంలోని పోలీస్‌స్టేషన్ సెంటర్ రద్దీ ఎక్కువగా ఉండే ప్రదేశం. అలాంటి ఈ సెంటర్‌లో శుక్రవారం సుమారు పది శునకాలు ఒక్కసారిగా రోడ్డుపైకి రావడంతో ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. శునకాలు మాత్రం రోడ్డుమధ్యలో దర్జాగా నడుచుకుంటూ వెళ్లాయి. పట్టణంలో శునకాల సంచారం పెరుగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు స్పందించడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి, వాటిని నియంత్రించాలని కోరుతున్నారు.

(పిడుగురాళ్లరూరల్)

గ్రామాల్లో బోరుబావుల పూడ్చివేత

దాచేపల్లి: మండలంలోని పలు గ్రామాల్లో వాడని బోరుబావులను పూడ్చే కార్యక్రమంలో ప్రభుత్వ యంత్రాంగం నిమగ్నమైంది. శుక్రవారం సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, రెవెన్యూ, పంచాయతీ కార్యదర్శులు ఆ పనుల్లో పడ్డారు. ఇప్పటి వరకు దాచేపల్లి మండలంలో 40 బోరుబావులను పూడ్చినట్లు సమాచారం. గామాలపాడులో పంచాయతీ కార్యదర్శి బత్తుల విజయ్‌కుమార్ సిబ్బంది సహకారంతో 10 బోర్లను పూడ్చివేయించారు. మిగిలిన గ్రామాల్లో కూడా పనులు వేగవంతంగా సాగుతున్నాయి.

దివ్యాంగులకు శిక్షణ

దాచేపల్లి: మండలంలోని దివ్యాంగులకు ఉచితంగా శిక్షణ ఇస్తున్నట్లు నిర్వాహకులు శుక్రవారం తెలిపారు. కుట్టుమిషన్లు, సెల్‌ఫోన్ల రిపేరు, బ్యూటీషన్, కంప్యూటర్, టైలరింగ్‌లో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. 18 నుంచి 40 ఏళ్లలోపువారు అర్హులని చెప్పారు. పూర్తి వివరాలకు సెల్ 9949916845ను సంప్రదించవచ్చునన్నారు.

మొక్కలతో పర్యావరణ పరిరక్షణ

దాచేపల్లి: మొక్కల పెంపకంతోనే పర్యావరణాన్ని కాపాడుకోవచ్చని టీడీపీ నాయకుడు, మాజీ సర్పంచ్ తంగెళ్ల శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం తంగెళ్ల శ్రీనివాసరావు జన్మదిన వేడుకల సందర్భంగా దాచేపల్లిలోని ఉన్నత, మరో ఐదు ప్రాథమిక పాఠశాలల్లో మొక్కలు నాటారు. విద్యార్థులకు భోజనాలు అందజేశారు. ప్రతి ఒక్కరూ తమ గృహాల్లో జరిగే కార్యక్రమాల్లో భాగంగా మొక్కలు పెంచాలని, అదే విధంగా పాలిథిన్ కవర్లను నిషేధించాలని, జనపనారతో తయారుచేసిన సంచులు ఉపయోగించాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.



మొక్కకు రక్షణ కల్పించిన మాజీ సర్పంచ్ శ్రీనివాసరావు

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 1,8

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): బదిలీలు, మార్పులు అసౌకర్యం కలిగిస్తాయి. ప్రియతముల వైఖరిలో మార్పు ఆవేదన కలిగిస్తుంది. ఇంట్లో వేడుకలు, సమావేశాలకు ఏర్పాట్లు చేస్తారు. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): సోదరీ, సోదరుల వైఖరిలో మార్పు ఆవేదన కలిగిస్తుంది. విద్యా సంస్థల్లో ప్రవేశానికి అనుకూలం. రవాణా, ఏజెన్సీలు, స్టేషనరీ, బోధన రంగాల వారు చేపట్టిన పనులు పూర్తిచేస్తారు. ఒక వార్త కలవరపెడుతుంది.

మిథునరాశి: (మే21-జూన్21): ఆర్థిక విషయాలకు సంబంధించి ఒక సమాచారం కలవరపెడుతుంది. సన్నిహితులకు డబ్బు సర్దుబాటు చేయాల్సి వస్తుంది. రుణాలు, పెట్టుబడుల కోసం చేసే ప్రయాణాలు, చర్చలు ఫలిస్తాయి.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): పెట్టుబడులు, పొదుపు పథకాల విషయంలో ఆచితూచి నిర్ణయాలు తీసుకోవాలి. ఆర్థిక వ్యవహారాల్లో సంకల్పం నెరవేరుతుంది. అనుకున్న నిధులు సకాలంలో చేతికి అందుతాయి. లక్ష్యాలు సాధిస్తారు.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో లక్ష్య సాధనకు ఆటంకాలు ఎదురయ్యే అవకాశం ఉంది. గ్రానైట్, ఫొటోగ్రఫీ, టెక్స్‌టైల్స్, బోధన రంగాల వారికి సంకల్పం నెరవేరుతుంది. ఏదో తెలియని వెలితి మనసును బాధిస్తుంది.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): ఆర్థిక వ్యవహారాలు అశాంతికి కారణం అవుతాయి. సన్నిహితులకు సంబంధించి రహస్య సమాచారం తెలుసుకుంటారు. ప్రదర్శనలు, ఉత్సవాల్లో పాల్గొంటారు. ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): పెద్దల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. ఉద్యోగ, వ్యాపారాల్లో సన్నిహితుల సహకారం లోపిస్తుంది. బంధుమిత్రుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. జనసంబంధాలు విస్తరిస్తాయి.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): వృత్తి, వ్యాపారాల్లో అంచనాలు తప్పే అవకాశం ఉంది. భవిష్యత్ గురించి వ్యూహరచన చేస్తారు. వృత్తికి సంబంధించిన సమావేశాల్లో పాల్గొంటారు. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): రుణ ప్రయత్నాలు ఫలించకపోవచ్చు. ఆర్థిక విషయాల్లో అంచనాలు తప్పే అవకాశం ఉంది. పన్నుల వ్యవహారాలు ఇబ్బంది పెడతాయి. పాత వస్తువుల రవాణాకు అనుకూలం. గత అనుభవంతో లక్ష్యాలు సాధిస్తారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): పెట్టుబడులు, పందాలు, పోటీల్లో నష్టం సంభవం. ప్రియతముల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలి. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): శ్రీవారు, శ్రీమతి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి. సన్నిహితుల సహకారంతో వృత్తి, వ్యాపారాల్లో అనుకున్న పనులు పూర్తి చేస్తారు. విందు, వినోదాల్లో పరిమితి పాటించాలి.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): చిన్నారులు, ప్రియతముల ఆరోగ్యం కలవరపెడుతుంది. వృత్తిపరమైన శిక్షణలో పాల్గొనేందుకు అనుకూలం. కృషి రంగంలో కొత్త అనుబంధాలు ఏర్పడతాయి. విద్య, సృజనాత్మకరంగాల వారికి అనుకూలం.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

గన్నవరం విమాన సమాచారం

ఎయిర్ పోర్టు ఫోన్ నెంబర్ : 0866- 2846729

- **హైదరాబాద్** : ఉదయం 9:35, సాయంత్రం 5:20, 5:35, రాత్రి 9:55 (ప్రతి రోజు), మధ్యాహ్నం 1:20 (బుధవారం మినహా)
- **విశాఖపట్నం** : ఉదయం 10:55 (బుధవారం మినహా), మధ్యాహ్నం 3:35 (బుధవారం మాత్రమే)
- **బెంగళూరు** : ఉదయం 7:45, రాత్రి 8:00 (ప్రతిరోజు), మధ్యాహ్నం 2:00 (మంగళవారం మినహా)
- **ఢిల్లీ** : ఉదయం 9:05, సాయంత్రం 5:20 (హైదరాబాద్ మీదుగా), రాత్రి 8:40 (ప్రతిరోజు)
- **చెన్నై** : ఉదయం 7:55, సాయంత్రం 5:20 (ప్రతిరోజు)
- **తిరుపతి** : ఉదయం 7:55 (బుధవారం మినహా)

39 మండలాల్లో 6.6 మి.మీ సగటు వర్షపాతం

● ఈపూరు, మంగళగిరిలో అధికం

ఆంధ్రజ్యోతి, గుంటూరు: జిల్లాలో శుక్రవారం ఉదయం 8గంటల వరకు 39 మండలాల్లో 6.6 మిల్లీమీటర్ల సగటు వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు. ఈపూరు, మంగళగిరి మండలాల్లో అధికంగా 32.8 మిల్లీ మీటర్ల వంతున వర్షపాతం నమోదు కాగా, తక్కువగా తాడేపల్లి, ఫిరంగిపురంలో ఒక మి.మీ వంతున వర్షం కురిసింది. నెలాఖరువరకు జిల్లాలో 152 మి.మీ. వర్షపాతం నమోదు కావాలి. ఈ నెల 18 తేదీ ఉదయం 8 గంటల వరకు 93.3 మి.మీ. వర్షం కురవాల్సి ఉండగా 108.3 మి.మీ. కురిసి 16 శాతం ఎక్కువగా ఉంది. భట్టిప్రోలు, పెదకూరపాడు, దుగ్గిరాల, మాచవరం, పొన్నూరు, తాడేపల్లి, గుంటూరు, కాకుమాను, కారంపూడి, నూజెండ్ల, ప్రత్తిపాడు, తాడికొండ, తుళ్లూరు, వట్టిచెరుకూరు మండలాల్లో వర్షపాతం తక్కువగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. జిల్లాలో అధికంగా శావల్యాపురం మండలంలో 128 శాతం వర్షపాతం నమోదైంది.

● ఏఎన్‌యూ సమాచారం

వృత్తినైపుణ్య శిక్షణ తరగతులు ప్రారంభం

ఏఎన్‌యూ: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ప్రాంగణంలో సూర్య మిత్ర స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణ తరగతులు శుక్రవారం ప్రారంభయ్యాయి. ఈ తరగతులను ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు మేనేజర్ కె.మహేందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిమిత వనరులు రోజురోజుకు తరిగిపోతున్న దృష్ట్యా సౌరశక్తి ప్రధానవనరుగా ప్రాధాన్యం సంతరించుకుందన్నారు. సూర్యమిత్ర విభాగంలో శిక్షణలు పూర్తి చేసుకున్న వారికి ఉద్యోగ అవకాశాలు మెండుగ ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. నెడ్‌క్యాప్ ప్రాజెక్ట్ డైరెక్టర్ జి.హరనాథబాబు మాట్లాడుతూ సూర్యమిత్ర శిక్షణ కార్యక్రమాల్లో భాగంగా ఇప్పటికి తొమ్మిది బ్యాచ్‌లు పూర్తయినట్లు వెల్లడించారు. దాదాపు 270మంది శిక్షణ పొందగా, వారిలో 240 మంది ఉద్యోగాలు పొందినట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం సంస్థ ఎన్ఐఎస్ఈ గిరిజనాభివృద్ధి సంస్థ తదితర సంస్థల సహకారంతో శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు.

22, 23లలో యూజీసీ బృందం సందర్శన

కేంద్ర మానవ వనరుల మంత్రిత్వ శాఖ సూచన మేరకు ఈ నెల 22, 23 తేదీల్లో యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషనర్ (యూజీసీ) బృందం సందర్శన ఉంటుందని ఏఎన్‌యూ రిజిస్ట్రార్ ఆచార్య కె.జాన్‌పాల్ తెలిపారు. ఉన్నత విద్యాసంస్థల్లో చేపట్టిన పరిశుభ్రత, పచ్చదనం, నీటి సరఫరా, పనికిరాని వ్యర్థాలను శుభ్రపరిచే విధానం తదితర అంశాలను యూనివర్సిటీలో బృందం పరిశీలిస్తుందని ఆయన పేర్కొన్నారు. దానికి అనుగుణంగా స్వచ్ఛత, ర్యాంకింగ్‌ను కేటాయిస్తారన్నారు. ఈ నేపథ్యంలో యూనివర్సిటీలో పరిశుభ్రత, పచ్చదనం, మొక్కలు నాటడం తదితర పనులను వేగవంతం చేసినట్లు రిజిస్ట్రార్ తెలిపారు.

23న వ్యక్తిత్వ వికాసంపై శిక్షణ

యూనివర్సిటీలోని డైక్‌మెన్ ఆడిటోరియంలో ఈ నెల 23వ తేదీ వ్యక్తిత్వ వికాస అభివృద్ధిపై కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య కె.జాన్‌పాల్ తెలిపారు. కార్యక్రమానికి ముఖ్యవక్తగా ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు డాక్టర్ బీవీ పట్టాభిరామ్ హాజరవుతారని ఆయన తెలిపారు. అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు విధిగా హాజరుకావాలని కోరారు.

దూరవిద్య పీజీ ఫలితాలు విడుదల

యూనివర్సిటీ దూరవిద్యా కేంద్రం పరిధిలో మే నెలలో జరిగిన పీజీ పరీక్ష ఫలితాలను విడుదల చేసినట్లు డిప్యూటీ రిజిస్ట్రార్ భవనం ఆంజనేయరావు తెలిపారు. ఎంఏ పొలిటికల్ సైన్స్, సోషియాలజి, ఎంబీఏ, ఎమ్మెస్సీ కెమిస్ట్రీ ప్రథమ, ద్వితీయ సంవత్సర పరీక్షా ఫలితాలను విడుదల చేసినట్లు ఆయన పేర్కొన్నారు. రీవ్యాల్యూషన్ కోసం దరఖాస్తులు ప్రతి పేపర్‌కు రూ. 960 వంతున ఈ నెల 30వ తేదీ లోగా చెల్లించాలని డిప్యూటీ రిజిస్ట్రార్ కోరారు.

బ్రాయిలర్ ధరలు

అమరావతి

బ్రాయిలర్ బర్డ్	90.00,97.00,107.00
చికెన్ విత్ స్కిన్	174.00
చికెన్ స్కిన్‌లెస్	184.00

బ్రాయిలర్ ధరలు

వెన్‌కాబ్

రైతు ధర	84.00
రిటైల్ లైవ్	99.00
విత్‌స్కిన్	139.00
స్కిన్‌లెస్	163.00

జిల్లాలో నేటి వాతావరణం

గుంటూరు : జిల్లాలో శనివారం ఉష్ణోగ్రతలు ఈ విధంగా ఉండవచ్చు. గుంటూరులో పగలు అత్యధికంగా 28 డిగ్రీల సెల్సియస్, రాత్రి అత్యల్పంగా 25 డిగ్రీల సెల్సియస్. జిల్లాలో కొన్ని ముఖ్య ప్రాంతాల్లో గరిష్ఠ, కనిష్ఠ ఉష్ణోగ్రతలు. జంగమహేశ్వరపురం 29-24, తెనాలి 29-25, మాచర్ల 29-24, బాపట్ల 30-26, నరసరావుపేట 29-24 డిగ్రీల సెల్సియస్ ఉండవచ్చు.

ఆర్టీసీ సమాచారం

గుంటూరు : స్థానిక ఎన్‌టీఆర్ బస్టాండ్ నుంచి శనివారం రాత్రి బయలుదేరు దూర ప్రాంత సర్వీసుల సీట్ల ఖాళీల వివరాలను ఆర్‌ఎం జ్ఞానంగారి శ్రీహరి తెలిపారు. రిజర్వేషన్ కోసం 9959061597కు సంప్రదించాలని కోరారు. రాత్రి 11.00 - గుంటూరు - కేపీహెచ్‌బీ - గరుడ (ఏసీ) - 27, రాత్రి 10.50 - గుంటూరు - కేపీహెచ్‌బీ - అమరావతి (ఏసీ)- 6, రాత్రి 10.15 - గుంటూరు - కేపీహెచ్‌బీ - ఇంద్ర (ఏసీ) - 26, రాత్రి 9.45 - గుంటూరు - కేపీహెచ్‌బీ - ఇంద్ర (ఏసీ) - 0, రాత్రి 8.30 - గుంటూరు - చెన్నై- సూపర్‌లగ్జరీ - 31 అని ఆర్‌ఎం తెలిపారు.

సాగర్‌లో 500.30 అడుగుల నీటిమట్టం

విజయపురిసౌత్: నాగార్జున సాగర్ నీటిమట్టం శుక్రవారం నాటికి 500.30 అడుగులు ఉంది. ఇది 115.78 టీఎంసీలకు సమానం. ఎస్ఎల్‌బీసీ ద్వారా 629 క్యూసెక్కులు, మొత్తం ఔట్‌ఫ్లో వాటర్‌గా 850 క్యూసెక్కుల నీటిని విడుదలచేస్తున్నారు. శ్రీశైలం నుంచి నాగార్జున సాగర్‌కు ఇన్‌ఫ్లో వాటర్‌గా 850 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. శ్రీశైలం నీటిమట్టం 780.00 అడుగులు ఉంది. ఇది 20.36 టీఎంసీలకు సమానం.

సత్రశాల టెయిల్ పాండ్ సమాచారం

రెంటచింతల: సత్రశాలలోని కృష్ణానదిపై నిర్మితమైన నాగార్జునసాగర్ టెయిల్ పాండ్ విద్యుత్ ప్రాజెక్టులో 4.76 టీఎంసీల నీరు నిల్వ వున్నట్లు ప్రాజెక్టు ఎస్ఈ శేషారెడ్డి తెలిపారు. దిగువకు నీటి విడుదలను నిలిపివేశామన్నారు.

పులిచింతలలో 3.54 టీఎంసీల నీటి నిల్వ

అచ్చంపేట: పులిచింతల ప్రాజెక్టులో శుక్రవారం 3.54 టీఎంసీల నీటినిల్వ ఉన్నట్లు పులిచింతల ప్రాజెక్టు ఏఈ జీవీవీ ప్రసాద్ శుక్రవారం తెలిపారు. స్లూయిజ్‌లను మూసివేసి దిగువ కృష్ణకు నీటిని నిలిపివేశామన్నారు.

పశ్చిమ డెల్టాకు 4,012 క్యూసెక్కుల నీరు

దుగ్గిరాల : కృష్ణాపశ్చిమడెల్టాకు విజయవాడ ప్రకాశం బ్యారేజి నుంచి 4012 క్యూసెక్కుల నీరు శుక్రవారం విడుదల చేసినట్లు నీటిపారుదలశాఖ అధికారులు తెలిపారు. బ్యారేజి వద్ద ప్రస్తుతం 10.8 అడుగుల నీటిమట్టం ఉంది. దుగ్గిరాల సబ్ డివిజన్ నుంచి హైలెవెల్ చానల్‌కు 160 క్యూసెక్కుల నీరు, తూర్పుకాల్వకు 396 క్యూసెక్కుల నీరు, పశ్చిమ కాల్వకు 201 క్యూసెక్కుల నీరు, నిజాంపట్నం కాల్వకు 360 క్యూసెక్కుల నీరు, రేపల్లె కాల్వకు 962 క్యూసెక్కుల నీరు, కొమ్మమూరు కాల్వకు 1410 క్యూసెక్కుల నీరు విడుదల చేశారు.

45,556 టిక్కీల మిర్చి విక్రయం

ఆంధ్రజ్యోతి, గుంటూరు: గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీకి శుక్రవారం 45,320 మిర్చి టిక్కీలను రైతులు విక్రయానికి తీసుకొచ్చినట్లు యార్డు ఉన్నతశ్రేణి కార్యదర్శి ఎం. దివాకర్ తెలిపారు. యార్డులో నిల్వవున్న వాటితో కలుపుకొని 45,556 టిక్కీలు విక్రయం జరగగా, ఇంకా 21,912 టిక్కీలు నిల్వ ఉన్నట్లు వెల్లడించారు. యార్డులో శుక్రవారం నాన్ ఏసీ కామన్ వెరైటీ రకం క్వింటాల్ ధర కనిష్టంగా రూ. 1,200, గరిష్టంగా రూ. 7,500, నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ రకం రూ. 2,300, రూ. 11,000, తెల్లకాయలు రూ.750, రూ. 4,800, ఏసీ కామన్ వెరైటీ రూ. 2,000, రూ. 8,000, ఏసీ స్పెషల్ వెరైటీ రూ. 3,500, రూ. 8,300, ఏసీ తెల్లకాయలు రూ. 1,800, రూ. 3,600 ధర లభించినట్లు తెలిపారు.

774 బస్తాల పసుపు కొనుగోలు

దుగ్గిరాల: స్థానిక పసుపు మార్కెట్ యార్డులో శుక్రవారం ఈ-నామ్‌ద్వారా 774 బస్తాల పసుపును రైతులు వ్యాపారులకు విక్రయించారు. కొమ్ములు క్వింటాల్‌కు కనిష్ట ధర రూ. 4825, గరిష్ట ధర రూ. 7025, మోడల్ ధర రూ. 6850 పలికింది. కాయ క్వింటాల్‌కు కనిష్ట ధర రూ. 5425, గరిష్ట ధర రూ. 6891, మోడల్ ధర రూ. 6750 పలికింది.

రాయపూడి మార్కెట్‌లో నిమ్మ ధరలు

తుళ్ళూరు: రాయపూడి నిమ్మకాయల మార్కెట్‌లో శుక్రవారం జరిగిన లావాదేవీలు ఈ విధంగా ఉన్నాయి. పచ్చికాయ లావు రకం టిక్కీ రూ.700 నుంచి 1000, పండుకాయ, సన్న రకం రూ.400 నుంచి రూ.600 ధరలు పలికాయి.

ప్రభుత్వ ప్రతిష్ఠను పెంచారు

● సమష్టి కృషితోనే ఆపరేషన్ చందు విజయం
● అభినందనసభలో స్పీకర్ డాక్టర్ కోడెల

గుంటూరు: బోరుబావిలో పడిన చిన్నారిని కాపాడి ప్రభుత్వ ప్రతిష్ఠను పెంచారు.. అధికార యంత్రాంగం సమర్థతను తెలియజేశారని శాసనసభ స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు తెలిపారు. వినుకొండలో బోరుబోవిలో పడిన చిన్నారి చంద్రశేఖర్‌ను శ్రమించి బయటకు తీసిన ఆపరేషన్‌లో పాల్గొన్న సిబ్బందికి కలెక్టర్ కోన శశిధర్ ఆధ్వర్యంలో గుంటూరులోని రెవెన్యూ కల్యాణ మండపంలో శుక్రవారం సాయంత్రం అభినందనసభ జరిగింది. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ ఇటువంటి సంక్షోభాలను, సవాళ్ళను అవకాశంగా మలుచుకొని సమర్థవంతంగా పనిచేయాలన్నారు. చిన్నారి చందు కోసం చేసిన ఆపరేషన్‌ను స్ఫూర్తిగా తీసుకొని మూడేళ్ళ నవ్యాంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం అధికార యంత్రాంగం మరింత సమర్థవంతంగా పనిచేయాలని కోరారు. మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ బోరుబావి నుంచి చిన్నారిని బయటకు తీయటంపై సీఎం చంద్రబాబు ఎంతో సంతోషం వ్యక్తం చేశారని, సీఎంలో ఇంత సంతోషాన్ని ఇటీవల కాలంలో తాము చూడలేదన్నారు. తనకు రాష్ట్రం నుంచే కాక దేశ విదేశాల నుంచే ఫోన్‌లు, మెసేజ్‌లు వచ్చాయన్నారు. వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ ప్రభుత్వం, అధికార యంత్రాంగం కృషికి దైవానుగ్రహం తోడవటంతో ఆపరేషన్ చందు విజయవంతం అయిందన్నారు. గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే మోదుగుల వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ చిన్నారి బోరుబావినుంచి బయటపడటంతో ప్రజలు సంతోషంతో టపాసులు కాల్చారన్నారు. కలెక్టర్ కోన శశిధర్ మాట్లాడుతూ బోరుబావిలో చిన్నారిని రక్షించేందుకు అన్ని విభాగాలు సమష్టి కృషి చేయటంతోనే విజయం సాధించామన్నారు. ఆపరేషన్‌లో పాల్గొన్న వారంతా సొంత బిడ్డను కాపాడుకోవాలన్నంత తపన పడ్డారన్నారు. జడ్పీ ఛైర్‌పర్సన్ షేక్ జానీమూన్ మాట్లాడుతూ బోరుబావి నుంచి చిన్నారిని సురక్షితంగా తీయటంతో జిల్లా అధికార యంత్రాంగం కృషి స్ఫూర్తిదాయకమన్నారు. డీఐజీ గోపాల్‌రావు మాట్లాడుతూ అధికార యంత్రాంగం సమష్టి కృషితో అద్భుతాన్ని సాధించారన్నారు. రూరల్ ఎస్పీ వెంకట అప్పలనాయుడు మాట్లాడుతూ చిన్నారి చంద్రశేఖర్‌ని కారణ జన్ముడిగా అభివర్ణించారు. అధికార యంత్రాంగం సమర్థవంతంగా పనిచేస్తే ప్రజలు అధికారుల్ని నెత్తిన పెట్టుకుంటారని ఈ సంఘటన నిరూపించందన్నారు. అర్బన్ ఎస్పీ విజయరావు మాట్లాడుతూ సమష్టి కృషి చేస్తే విజయం సాధించటం ఖాయమని ఆపరేషన్ చందు నిరూపించిందన్నారు. మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ నన్నపనేని రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో ముగ్గురు చంద్రులున్నారని ఒకరు సీఎం చంద్రబాబు కాగా మరొకరు కలెక్టర్ అని శశి అంటే చంద్రడనే అర్థమని, మరొకరు చిన్నారి చంద్రశేఖర్ అని పేర్కొన్నారు. ఇద్దరు చంద్రులు కలిసి చిన్నారి చందూను సురక్షితంగా బయటకు తీశారన్నారు. అభినందనసభ అనంతరం కలెక్టర్ విందు ఏర్పాటు చేశారు. ఎన్‌డీఆర్‌ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ మధుసూదనరెడ్డి, డీఎఫ్‌వో జిలాని పలువురు అధికారులను అభినందించారు. జేసీ కృతిక శుక్లా, జేసీ 2 ఎం వెంకటేశ్వరరావు, డీఆర్‌వో నాగబాబు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



రూరల్ ఎస్పీ అప్పలనాయుడును సత్కరిస్తున్న స్పీకర్ డాక్టర్ కోడెల, మంత్రి పుల్లారావు, కలెక్టర్ శశిధర్ తదితరులు



చిన్నారి చందూని పరామర్శిస్తున్న స్పీకర్ డాక్టర్ కోడెల, నన్నపనేని, కలెక్టర్

జిల్లా కేంద్రాల్లో హ్యూమన్ లైబ్రరీ వింగ్ ఏర్పాటు

● నవంబర్ 14 నుంచి 21 వరకు గ్రంథాలయ వారోత్సవాలు
● పాఠశాలల విద్యార్థులకు వివిధ పోటీల నిర్వహణ
● విజేతలకు బహుమతులు ● రాష్ట్ర గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ పార్వతి

సత్తెనపల్లి: రాష్ట్రంలోని 13 జిల్లా కేంద్రాల్లో ఉన్న గ్రంథాలయాల్లో హ్యూమన్ లైబ్రరీ వింగ్ ఏర్పాటుచేసే ప్రయత్నం చేస్తున్నామని రాష్ట్ర గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ పి.పార్వతి తెలిపారు. పట్టణంలోని సరస్వతి శిశుమందిర్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ గ్రూప్ ఆఫ్ పీపుల్‌తో ఈ వింగ్‌ను ఏర్పాటు చేసి సమాజానికి ఉపయోగపడే అంశాలను ప్రజలకు వివరించే ప్రయత్నం చేస్తామన్నారు. పాఠశాల స్థాయిల్లో కూడా వారానికి మూడు పిరియడ్లు విద్యార్థులతో ఉపాధ్యాయులు పుస్తకాలు చదివించాలన్నారు. నవంబర్ 14 నుంచి 21 వరకు గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు వివిధ పోటీలను నిర్వహిస్తామని ఆమె తెలిపారు. ఆగస్టు నెలలో పాఠశాల స్థాయి, సెప్టెంబర్‌లో మండల స్థాయి, అక్టోబర్‌లో జిల్లా స్థాయి, నవంబర్‌లో రాష్ట్ర స్థాయి పోటీలను నిర్వహిస్తామన్నారు. పోటీల్లో విజేతలైన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతుల కింద కంప్యూటర్లు అందజేస్తామన్నారు. రాష్ట్ర స్థాయిలో పోటీలకు విద్యార్థులను ఎక్కువ మందిని పంపిన పాఠశాలలకు ప్రథమ బహుమతి కింద రూ.50 వేల విలువైన పుస్తకాలను, ద్వితీయ బహుమతిగా రూ. 25 వేల పుస్తకాలను, తృతీయ బహుమతిగా రూ. 15 వేల పుస్తకాలను అందిస్తామన్నారు. ఉపాధ్యాయులకు కూడా పోటీలను నిర్వహిస్తామన్నారు. రాష్ట్రంలోని ప్రతి హైస్కూల్‌లో 3 వేల నుంచి 20 వేల వరకు పుస్తకాలు ఉన్నాయని, ప్రైమరీ పాఠశాలల్లో కథల పుస్తకాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. విద్యార్థులు, ప్రజలు గ్రంథాయాలను ఉపయోగించుకోవాలని పార్వతి పేర్కొన్నారు.

దొంగలముఠాకు జనమే బుద్ధిచెబుతారు : ఎమ్మెల్సీ అన్నంసతీష్



బాపట్ల : నంధ్యాల ఉపఎన్నికల సందర్భంగా వైసీపీ నాయకుల గుట్టు రట్టవుతున్నదని, ఓటర్లను ప్రలోభపెట్టడానికి విచ్చలవిడిగా డబ్బు పంపిణీ చేస్తూ పెద్దసంఖ్యలో వైసీపీ కార్యకర్తలు పట్టుబడుతున్నారని ఎమ్మెల్సీ అన్నంసతీష్ ప్రభాకర్ అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వైసీపీ అధినేత జగన్ తన దొంగల ముఠాను రంగంలోకి దించి డబ్బు వరదగా పారిస్తున్నారని, ఓటమి భయంతోనే డబ్బు, మద్యం ఎరవేస్తున్నారని అన్నారు. నిన్నటివరకు అప్రజాస్వామిక పదజాలంతో ముఖ్యమంత్రిని దూషించిన జగన్ తాజాగా తనకు డబ్బు లేదని, పత్రికలేదని, టీవీ చానల్స్ లేవని విశ్వసనీయత మాత్రమే ఉందని చెప్పటం సిగ్గుచేటన్నారు. దొంగల ముఠాకు జనమే బుద్ధిచెబుతారని ఎమ్మెల్సీ అన్నంసతీష్ అన్నారు.

చేతి వృత్తుల వారి సంక్షేమానికి ప్రభుత్వం చేయూత

యడ్లపాడు : చేతివృత్తులపై ఆధారపడి జీవించే పేదవారి సంక్షేమం కోసం ప్రభుత్వం పెద్దఎత్తున నిధులను కేటాయిస్తోందని రాష్ట్ర నాయీబ్రాహ్మణ ఫెడరేషన్ ఛైర్మన్ గుంటుపల్లి నాగేశ్వరరావు పేర్కొన్నారు. శుక్రవారం యడ్లపాడుకు వచ్చిన ఆయన నాయీబ్రాహ్మణ కల్యాణమండపంలో జరిగిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. 2017-18 ఆర్థిక సంవత్సరానికి నాయీబ్రాహ్మణ సామాజిక వర్గంలోని పేదల సంక్షేమంకోసం రూ.210 కోట్లను ప్రభుత్వం కేటాయించిందన్నారు. ఇందులో రూ.105 కోట్లను సబ్సిడీ రూపంలోను, మరో రూ.105 కోట్లను బ్యాంకుల ద్వారా రుణాలుగా అందజేస్తోందన్నారు. 11 నుంచి 15 మంది సభ్యులు ఒక గ్రూపుగా ఏర్పడి బీసీ సంక్షేమశాఖ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. బీసీ సంక్షేమశాఖవారు గ్రూపును సొసైటీగా రిజిస్ట్రేషన్ చేస్తారన్నారు. సొసైటీగా రిజిస్ట్రేషన్ అయిన తరువాత రాష్ట్ర నాయీబ్రాహ్మణ ఫెడరేషన్‌కు రూ.165లు చెల్లించి అనుబంధం చేసుకుంటే రుణాలు పొందేందుకు అర్హత లభిస్తుందన్నారు. అనంతరం యడ్లపాడు గ్రామ నాయీబ్రాహ్మణసంఘం అధ్యక్ష, కార్యదర్శులుగా నాదెండ్ల రామకృష్ణ, శ్రీనివాసరావులును నియమించారు. కార్యక్రమంలో జిల్లా నాయీబ్రాహ్మణ సంఘం ప్రధాన కార్యదర్శి మద్దిరాల గంగాధర్, సాంస్కృతిక శాఖ కార్యదర్శి సుబ్బారావు, స్థానిక నాయీబ్రాహ్మణ సంఘం నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే జీవీ తనయుడి వివాహ రిసెప్షన్



సీఎం చంద్రబాబునాయుడును ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, శివశక్తి గ్రూప్ ఆఫ్ కంపెనీస్ ఎండీ నందిగం శ్రీనివాసరావు

వినుకొండ : టీడీపీ జిల్లా అధ్యక్షుడు, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు తనయుడు హరీష్ బాబు వివాహ రిసెప్షన్ వేడుకలు శుక్రవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్థానిక లయోలా ఉన్నత పాఠశాలలో నిర్వహించిన వేడుకల్లో రాష్ట్ర ప్రముఖులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబునాయుడు, పౌరసరఫరాల శాఖ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ నన్నపనేని రాజకుమారి, కృష్ణపట్నం సీఈవో ఎండ్లూరి అనిల్‌కుమార్, శివశక్తి గ్రూప్ ఆఫ్ కంపెనీస్ ఎండీ నందిగం శ్రీనివాసరావు, పెదకూరపాడు ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్, గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే మోదుగుల వేణుగోపాలరెడ్డి, జెడ్పీ మాజీ చైర్మన్ పాతూరి నాగభూషణం, సినీనటుడు జయప్రకాశ్‌రెడ్డి తదితరులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

- వధూవరులను ఆశీర్వదించిన సీఎం చంద్రబాబు,
- ప్రముఖుల ఆశీస్సులు
- భారీగా తరలివచ్చిన ప్రజానీకం



సీఎం చంద్రబాబునాయుడి అభివాదం





వధూవరులకు శుభాకాంక్షలు తెలుపుతున్న శివశక్తి గ్రూప్ ఆఫ్ కంపెనీస్ ఎండీ శ్రీనివాసరావు, శ్రీదేవి దంపతులు



దంపతులను ఆశీర్వదిస్తున్న మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు తదితరులు



ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు కుటుంబం



నూతన దంపతులతో ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్, రాయపాటి రంగారావు



వినుకొండ మార్కెట్‌యార్డు చైర్మన్ మాదినేని ఆంజనేయులు దంపతులు

ఛాయా చిత్రం.. సజీవం..








బాపట్ల : ఫొటోలు ప్రపంచంలోని వివిధ ప్రాంతాల చరిత్ర, ప్రజల జీవనం, సంస్కృతి, ప్రకృతి ఇలా సమస్త అంశాలు అందిస్తాయి. గత స్మృతులు నెమరువేసుకోవటానికి, వాటిని పదిలంగా కాపాడుకోవటానికి ఫొటోలు ఎంతగానో ఉపయోగపడతాయి. ఫొటోలు ఎందరికో ఉత్సాహాన్ని, ఉల్లాసాన్ని, ప్రేరణను ఇస్తాయి. ఫ్రాన్స్‌కు చెందిన జోసఫ్ నిసోఫోర్ నిప్స్, లూయిస్ డగెర్రీలు 1837లో డగెర్రీ విధానంలో ఫొటోలు తీసే పద్ధతిని కనిపెట్టారు. దీనిపై 1839 ఆగస్టు19న ఫ్రెంచి ప్రభుత్వం పేటెంటు తీసుకొని ఆ పద్ధతిని ప్రపంచానికి అందించింది. అందువల్ల ఏటా ఆగస్టు 19ని ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవంగా జరుపుకొంటారు. డగెర్రీ పద్ధతి ఫొటోలు తీయటానికి ఆచరణాత్మక, శాశ్వత పద్ధతి. 2009లో ఆస్ట్రేలియాకు చెందిన కొర్క్స్ ఆరా మొట్టమొదటిగా ఆగస్టు 19న ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవంగా జరపటానికి చొరవ తీసుకొని కృషి చేశారు. ప్రపంచ ఫొటోగ్రఫీ సంస్థ, ప్రపంచ గ్రాఫిక్ అకాడమీలు ఫొటోగ్రఫీ రంగ అభివృద్ధికి విశేషంగా కృషిచేస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ఫొటోగ్రఫీ ఫొటోలు నిర్వహించటం ముదావాహం. ఫొటోగ్రఫీ ప్రపంచవ్యాప్త వివిధ దశల్లో అభివృద్ధి చెందింది. ఇటీవల కలర్ ఫొటోగ్రఫీ అభివృద్ధి చెందింది. డిజిటల్ కెమెరాలు నేడు రాజ్యమేలుతున్నాయి. సెల్ఫీలు తీసుకోవటం నేడు అత్యంత ప్రాచుర్యం పొంది హాబీగా మారింది.

(నేడు ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం)

అల్లాబక్షు తీస్తే.. అద్భుతమే..!



నరసరావుపేట కల్చరల్: పట్టణానికి చెందిన ఫొటో గ్రాఫర్ అల్లాబక్షుకు మరో రెండు ప్రతిభా పురస్కారాలు లభించాయి. యునైటెడ్ స్టేట్ ఫొటోగ్రఫీ అలయన్స్ అమెరికా వారి అంతర్జాతీయ పురస్కారంతోపాటు ఇండియా ఇంటర్నేషనల్ ఫొటోగ్రఫీ కౌన్సిల్ ఆధ్వర్యంలో జాతీయస్థాయిలో నిర్వహించిన డిజిటల్ కాంటెస్ట్-2017లో మోనోక్రమ్ డిజిటల్ విభాగంలో ద్వితీయ బహుమతి రాగా, ఫొటోట్రావెల్ డిజిటల్ విభాగంలో తృతీయ బహుమతి అందుకున్నాడు. వెడ్డింగ్ ఫొటోగ్రఫీలో పేరొందిన అల్లాబక్షు పలు సినిమాలకు స్టిల్ ఫొటోగ్రాఫర్‌గా పనిచేశాడు. సృజనాత్మకతతో కెమెరా అద్భుతాలను ఆవిష్కరిస్తూ ఫొటోగ్రఫీలో తనదైన ముద్రవేశాడు అల్లాబక్షు.



ఫొటోగ్రఫీలో నాగరాజు!



బాపట్ల: గిరిజనుల జీవన విధానంపై బాపట్ల మండలం ముత్తాయపాలేనికి చెందిన ఫొటోగ్రాఫర్ పీవీఎస్ నాగరాజు తీసిన ఛాయాచిత్రాలకు (నలుపు, తెలుపు విభాగంలో) జాతీయ స్థాయిలో పురస్కారం లభించింది. ఆ మేరకు ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఫొటోగ్రఫీ, పాట్నా వారు గౌరవ పురస్కారానికి ఎంపిక చేసినట్లు ఎఫ్‌ఐపీ జనరల్ సెక్రటరీ డాక్టర్ బీకే సిన్హా మెయిల్ ద్వారా అభినందనలు తెలియజేశారు. మారుమూల గ్రామంలో జన్మించిన నాగరాజు గ్రామీణ స్థితిగతులపై అవగాహనతో తీసిన ఛాయాచిత్రాలకుగాను ఇప్పటివరకు 17 జాతీయ, మూడు అంతర్జాతీయ అవార్డులు లభించాయి. సుమారు 170 ఫొటోలు ఎంపికయ్యాయి.



తెల్లరేషన్‌కార్డు దారులకు వనిత ఫ్యామిలీ కార్డు

వెంకటేశ్వర్లు, ఆర్టీసీ డీఎం



చిలకలూరిపేట అర్బన్ : గ్రామీణ ప్రజలకు మరింత చేరువ కావడానికి తెల్లరేషన్‌కార్డు కలిగిన వారందరికి వనిత ఫ్యామిలీ కార్డు అందించే విధంగా చర్యలు చేపట్టినట్టు ఆర్టీసీ డీఎం జి.వెంకటేశ్వర్లు తెలిపారు. శుక్రవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 15 నుంచి 31వ తేదీ వరకు వనిత కార్డు పక్షోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని పదిశాతం మంది తెల్ల రేషన్‌కార్డుదారులకు ఈ ఫ్యామిలీ కార్డులను అందించడం ద్వారా తెలుగు వెలుగు, ఎక్స్‌ప్రెస్ సర్వీసుల నష్టాలను తగ్గించుకోవడానికి చూస్తున్నామని చెప్పారు. కేవలం 100 రూపాయలతో వనిత కార్డు తీసుకొని తెలుగు వెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్ చార్జిలో 10 శాతం రాయితీతో కూడిన టిక్కెట్లు పొందవచ్చున్నారు. రూ.20 చొప్పున నలుగురికి యాడ్ ఆన్ వనిత కార్డు కూడా తీసుకొని 10శాతం రాయితీ పొందవచ్చునని పేర్కొన్నారు.

అభివృద్ధికి నోచుకోని బీసీ కాలనీ

కొద్దిపాటి వర్షం కురిసినా ఆ కాలనీలో కాలుమోపడం కష్టం. జాతీయ రహదారి ప్రక్కనే కాలనీ ఉన్నా మౌళిక సదుపాయాలు లేక నిత్యం సమస్యల మధ్య నివాసం ఉంటున్నారు. బిక్కుబిక్కుమంటూ కాలం గడుపుతున్నారు. రహదారులన్నీ గుంతలు పడి అధ్వానంగా ఉంది. చీకటిపడితే బయటికి వెళ్లడం కష్టంగా ఉంటోందని కాలనీవాసులు వాపోతున్నారు.

- మురుగు, వరదనీటితో ఇక్కట్లు
- కాలనీ బురదగుంటలమయం
- జారుడుబల్లలను తలపిస్తున్న రోడ్లు
- పట్టించుకోని అధికారులు, ప్రతినిధులు



బురద గుంటను తలపిస్తున్న కాలనీలోకి వచ్చే ప్రధాన మార్గం



పిచ్చికంపతో మూసుకుపోయిన రోడ్డు

యడ్లపాడు : మండలకేంద్రమైన యడ్లపాడు పంచాయతీ పరిధిలోని జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న ఈ కాలనీలో 50 కుటుంబాలకు పైగా నివాసం ఉంటున్నాయి. రెండు దశాబ్దాల క్రితం ఏర్పడిన ఈ కాలనీలో నేటికీ కనీస సౌకర్యాలు కల్పించకపోవడం ప్రజాప్రతినిధుల, అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతోంది. ఎన్నికలప్పుడు తప్ప మిగిలిన సమయాల్లో తాము నాయకులకు గుర్తుకురావడం లేదని, ప్రజల సమస్యలను పాలకులు, అధికారులు పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

అన్నీ కచ్చారోడ్లే..

మండల కేంద్రం, మేజరుపంచాయతీ, జాతీయరహదారిని ఆనుకుని ఉన్న ఈ కాలనీలో ఆవిర్భావం నుంచి రోడ్లు, కాలువలు, తాగునీరు వంటి మౌలిక వసతులు కల్పన జరగలేదు. ఇళ్లముందే గుంతలు, వాటిలోకి వచ్చిచేరే మురుగునీరు, వర్షపునీటితోపాటు పెరిగిన ముళ్లచెట్లతో కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారు. కాలనీ ఏర్పడి రెండు దశాబ్దాలు దాటుతున్నా ప్రజలు నేటికీ తాగునీటిని హైవే అవతల ఉన్న గ్రామంలోకి వెళ్లి తెచ్చుకుంటున్నారు. కాలనీలో ఒక్క సిమెంటు రోడ్డుకాని, పక్కా డ్రెయిన్‌కాని లేవు. కనీసం కచ్చారోడ్లు కూడా సవ్యంగా లేవు. కాలువల్లో పూడిక తీయకపోవడంతో మురుగు, వర్షపునీరు రోడ్లపైనే నిల్వఉండి వీధులు బురద గుంటలను తలపిస్తున్నాయి. వర్షాకాలంలో ఎగువ ప్రాంతాల నుంచి వచ్చే నీరంతా కాలనీలోని ఇళ్లల్లోకి వచ్చి చేరుతోంది.

హైవే అధికారుల నిర్లక్ష్యం..

జాతీయరహదారి ఆరులైన్ల విస్తరణలో భాగంగా కాలనీ సమీపంలో రహదారి ప్రక్కన ఉన్న ప్రధాన మురుగు కాల్వను హైవే అధికారులు పూడ్చివేశారు. మూడేళ్లపాటు కాలనీ ప్రాంతంలో సర్వీసురోడ్డును ఏర్పాటు చేయలేదు. గతేడాది చివరలో తాత్కాలికంగా సర్వీసు రోడ్డును ఏర్పాటుచేసిన హైవే అధికారులు పూడ్చివేసిన ప్రధాన మురుగు కాలువను పునరుద్ధరించలేదు. దీనితో కాలనీలోని మురుగునీరు బయటకు వెళ్లే మార్గంలేక ఇళ్లమధ్యనే నిలిచిపోతోంది. అంతేగాకుండా హైవే పై నుంచి వచ్చే వర్షపునీరు కూడా కాలనీలోకి వచ్చి చేరుతుండడంతో మరిన్ని ఇబ్బందులు పడుతున్నారు. టీటీడీ ఆద్వర్యంలో రూ.1.20 కోట్లతో కల్యాణ మండపాన్ని కాలనీలో నిర్మిస్తున్నారు. అధికారులు, ప్రతినిధులు కాలనీలో మౌలిక సదుపాయాలను కల్పించాలని స్థానికులు కోరుతున్నారు.

నరకం కనిపిస్తోంది

- దొండపాటి శ్రీలక్ష్మి



కాలనీలో నుంచి బయటకు వెళ్లాలన్నా, రావాలన్నా నరకం కనిపిస్తోంది. జారుడు బల్లలుకన్నా అన్యాయంగా రోడ్లు తయారయ్యాయి. కమ్యూనిటీహాలు సమీపంలోని రోడ్డులో, ఇళ్ల మధ్య చిట్టడవిలా ముళ్లపొదలు పెరిగిపోయి పాములు సంచరిస్తున్నాయి. హైవేపై నుంచి వచ్చే వర్షపు నీరు, పొలాల్లో నుంచి వచ్చే వరద నీటితో కాలనీ జలమయమవుతోంది.

రాకపోకలు బంద్

- తాళ్ళూరి శేషయ్య



సరైన మార్గం లేకపోవడంతో వాహనాలు కాలనీలోకి రావడం లేదు. ఎవరైనా ఇంటి నిర్మాణం కోసం మెటీరియల్ తెచ్చుకోవాలన్నా చాలా కష్టంగా ఉంది. ఆటోలు, మినీవ్యాన్‌లు కూడా కాలనీలోకి రావడంలేదు.

ఆఫీసర్స్ వాయిస్

21న పట్టణంలో రుణమేళా

కనకారావు, మున్సిపల్ కమిషనర్



చిలకలూరిపేట టౌన్ : పట్టణంలోని అర్బన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న అంబేద్కర్ భవన్‌లో ఈ నెల 21న ఉదయం 10:30గంటలకు కాపు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం, క్రిస్టియన్ మైనార్టీ కార్పొరేషన్‌లకు సంబంధించి రుణమేళా నిర్వహిస్తున్నాం. 2017-18 సంవత్సరానికి సంబంధించి ఎస్సీ కార్పొరేషన్‌కు 185 మంది, ఎస్టీ 120, బీసీ 459, కాపు 532, ముస్లిం, క్రిస్టియన్ మైనార్టీలు 684, ఏపీ వడ్డెర 15 మంది రుణాల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేశారు. రుణాల కోసం ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్న సంబంధిత లబ్ధిదారులందరూ ఒరిజినల్ ధ్రువపత్రాలతో మేళాకు హాజరవ్వాలి. బ్యాంకు అధికారులు లబ్ధిదారులను ఇంటర్వ్యూ చేస్తారు. అర్హులైన వారికి త్వరలోనే రుణాలు అందిస్తాం. స్వయం ఉపాధిలో భాగంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకాన్ని లబ్ధిదారులు అందరూ సద్వినియోగించుకోవాలి.

ముఖ్యమైన ఫోన్ నంబర్లు

చిలకలూరిపేట

మున్సిపల్ ఛైర్‌పర్సన్	9849907279
మున్సిపల్ కమిషనర్	9849907278
మున్సిపల్ డీఈ	9849906585
ప్రభుత్వ ఆసుపత్రి	08647-254433
మార్కెట్‌యార్డు ఛైర్మన్	9240412306
తహసీల్దార్	9849904025
అర్బన్ సీఐ	9440796227
మోటారు వెహికల్ ఇన్స్‌పెక్టర్	9441952885
రూరల్ సీఐ	9440796268
ఆర్టీసీ డీఎం	9959225427

104 సమాచారం

చంద్రన్న సంచార వైద్యబృందం శనివారం ఉదయం కావూరు పీహెచ్‌సి పరిధిలోని బొప్పూడి, మధ్యాహ్నం తాతపూడి గ్రామాల్లో సేవలు అందిస్తుంది.

సినిమా గైడ్

కృష్ణమహల్	నిన్నుకోరి
విజయభాస్కర్	నేనేరాజు నేనే మంత్రి
కేఆర్ మినీ	గౌతమ్‌నంద
భాస్కర్	లై
మంగాడీలక్స్	జయ జానకీ నాయక
శ్రీనివాసా	కాటమరాయుడు
విజయలక్ష్మి	రెడ్‌లైట్
విశ్వనాథ్	ఇదేం దెయ్యం
రామకృష్ణ	జయ జానకీ నాయక
కళామందిర్	బాహుబలి 2
వెంకటేశ్వర	దండుపాళ్యం-2
సిటి సెంటర్‌స్క్రీన్-1	ఫిదా
సిటి సెంటర్‌స్క్రీన్-2	దర్శకుడు

యడ్లపాడులో..

జయలక్ష్మి మూవీల్యాండ్ నేనేరాజు నేనేమంత్రి/లై

జిల్లాస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో చార్లెస్ విద్యార్థుల ప్రతిభ



బహుమతులు సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న కరస్పాండెంట్ సుఖిత

చిలకలూరిపేట అర్బన్ : జొన్నలగడ్డలో జరిగిన జిల్లాస్థాయి సాఫ్ట్ బాల్ పోటీల్లో పట్టణానికి చెందిన సెయింట్ చార్లెస్ విద్యార్థులు సత్తాచాటి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఎస్.స్నేహ, కె.వర్షిత, జి.లక్ష్మితేజస్విని, వి.చంద్రికలు సాఫ్ట్‌బాల్ పోటీల్లో ప్రతిభ కనబరిచారు. సెప్టెంబర్ 1 నుంచి 3 వరకు ప్రకాశం జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో వీరు జిల్లా జట్టు తరపున తలపడనున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో కరస్పాండెంట్ సి.సుఖిత, హెడ్ మిస్ సి.జనిత, పీఈటీ శేఖర్ తదితరులు విద్యార్థులను అభినందించారు.

నేడు పసుమర్రులో సదస్సు

శనివారం ఉదయం 10 గంటల నుంచి పసుమర్రు పంచాయతీ కార్యాలయం వద్ద రైతు సేవలో రెవెన్యూ సదస్సు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని గ్రామానికి చెందిన రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పట్టణస్థాయి పోటీల్లో వికాస్ విద్యార్థుల సత్తా

చిలకలూరిపేట అర్బన్ : పట్టణంలోని గబ్బిటివారి వీధిలో ఉన్న ఎల్‌జీ షోరూం 20వ వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం పట్టణస్థాయి పాఠశాలల విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లో వికాస్ విద్యార్థులు సత్తా చాటారు. ఫ్యాన్సీ డ్రస్ పోటీలో షేక్ సుహానా మొదటి బహుమతిని కైవసం చేసుకుంది. చిత్రలేఖనం పోటీలో షేక్ సన 3 వ బహుమతిని అందుకుంది. ఎం.సంధ్యారాణి కలరింగ్ పోటీలో 3వ బహుమతిని సాధించింది. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో బహుమతులు సాధించిన విద్యార్థులను డైరెక్టర్‌లు దండా పవన్, ఎన్‌వీ స్వామి, ఉపాధ్యాయులు అభినందించారు.



బహుమతులు సాధించిన విద్యార్థులతో వికాస్ డైరెక్టర్ పవన్

చిలకలూరిపేట కూరగాయల ధరలు 1 కిలో రూపాయల్లో

టమోటా - రూ.52, వంకాయ- రూ.32, బెండకాయలు- రూ.24, పచ్చిమిర్చి- రూ.26, కాకరకాయలు - రూ.40, బీరకాయలు - రూ.18, దొండకాయలు - రూ.28, గోరుచిక్కుళ్లు -రూ.28, పెద్దచిక్కుళ్లు -రూ.50, దోసకాయలు -రూ.20, పొట్లకాయ- 1రూ.10, సొరకాయ -1రూ. 10, మునగకాయ- 1రూ.5, అరటి- 1రూ.10, బంగాళదుంప- రూ.18, క్యారెట్- రూ.56, క్యాబేజి- రూ.24, క్యాలీఫ్లవర్- రూ.34, బీట్‌రూట్- రూ.40, చేమదుంప -రూ.40, ఉల్లిపాయలు - రూ.22

గొట్టిపాడులో రెవెన్యూ సదస్సు

చిలకలూరిపేట : చిలకలూరిపేట మండలంలోని గొట్టిపాడులో శుక్రవారం రైతుసేవలో రెవెన్యూశాఖ సదస్సులు జరిగాయి. ఈ సందర్భంగా ముగ్గురు రైతులు భూ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తహసీల్దార్ పీసీహెచ్ వెంకయ్యకు దరఖాస్తులు అందించారు. ఈ సదస్సులలో వచ్చిన సమస్యలను సత్వరమే పరిష్కరిస్తామని తహసీల్దార్ పేర్కొన్నారు. రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని భూ సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు. సర్వేయర్ యద్దనపూడి ప్రసాద్, వీఆర్వోలు పాల్గొన్నారు.

పాల ఉత్పత్తిదారుల శ్రేయస్సుకు సంగం కృషి



పాల ఉత్పత్తిదారులకు బోనస్ పంపిణీచేస్తున్న యాజమాన్యం

యడ్లపాడు : పాల ఉత్పత్తిదారుల శ్రేయస్సుకు సంగండెయిరీ కృషిచేస్తోందని డెయిరీ మేనేజర్ శింగారావు పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం స్థానిక మహేంద్రసంఘం భవనంలో పాల ఉత్పత్తిదారులకు బోనస్ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ గత ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో 4.50 కోట్ల లీటర్ల పాలు రైతుల నుంచి సేకరించామన్నారు. వారికి రూ.17కోట్లను సంగం డెయిరీ బోనస్‌గా అందించిందన్నారు. యడ్లపాడు కేంద్రం 116 మంది సభ్యులు నుంచి సుమారు 90 వేల లీటర్ల పాలను గత ఆర్థిక సంవత్సరంలో సేకరించిందని, వారికి డెయిరీ నుంచి రూ.1.40 లక్షలు బోనస్‌గా అందిస్తున్నామన్నారు. అంతేగాకుండా మరో రూ.2.94 లక్షలు స్థానిక కేంద్రం లాభాల నుంచి రైతులకు బోనస్‌గా అందిస్తున్నామన్నారు. డెయిరీ డైరెక్టర్ శ్యామోహనరావు మాట్లాడుతూ పాడిరైతులకు సంగం డెయిరీ అన్ని విధాలా సహకారాన్ని అందిస్తుందన్నారు. పాల ఉత్పత్తిని పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన జరుగుల అంజేశ్వరరావు, రైతు చెన్నుపాటి ఆంజనేయులు మాట్లాడుతూ పాడిరైతులకు ప్రస్తుతం ఇస్తున్న ధర గిట్టుబాటు కావట్లేదని ధర పెంచాలని కోరారు. అనంతరం 116 మంది రైతులకు బోనస్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాల కేంద్రం అధ్యక్షుడు పోపూరి శివరాంప్రసాద్, కార్యదర్శి, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

డీడీల అందజేతకు నేటితో ముగియనున్న గడువు

చిలకలూరిపేట టౌన్ : అందరికీ ఇళ్లు పథకంలో భాగంగా పట్టణంలోని మంచినీటి చెరువు రహదారిలో ఉన్న 52 ఎకరాల విస్తీర్ణంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదలకు నిర్మించి ఇవ్వనున్న 4,512 గృహనిర్మాణాలకు సంబంధించి డీడీలు అందించేందుకు శనివారంతో గడువు ముగుస్తున్నదని కమిషనర్ నామా కనకారావు తెలిపారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఇప్పటికీ డీడీలు అందచేయని పథకానికి ఎంపికయిన లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగించుకోవాలన్నారు. మొత్తం 4,512 మందికిగాను శుక్రవారం నాటికి 3,600 మంది డీడీలు అందించారన్నారు. లబ్ధిదారులుగా ఎంపికై డీడీలు చెల్లించని వారిని రాబోతున్న గృహనిర్మాణ పథకాల్లో అనర్హులుగా నిర్ణయి స్తామన్నారు. ఇది గమనించి ఇల్లులేని లబ్ధిదారులు డీడీలు చెల్లించాలని సూచించారు.

ముగిసిన శ్రావణ శుక్రవార పూజలు

నాదెండ్ల : మండలంలోని పలు గ్రామాల్లో ఆఖరి శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకొని మహిళలు ప్రత్యేక పూజలు చేశారు. ప్రధానంగా గణపవరంలోని పోలేరమ్మ దేవాలయంలో సామూహిక కుంకుమ పూజలు చేశారు. గ్రామానికి చెందిన జంపని సుబ్బారావు ఉచితంగా అందజేసిన ఇత్తడి, వెండి ముఖద్వారం, కిరీటం తదితరాలను పోలేరమ్మకు అలంకరించారు. కార్యక్రమంలో పెద్దసంఖ్యలో మహిళలు పాల్గొని పూజలు నిర్వహించారు.



అలంకరణలో గణపవరంలోని పోలేరమ్మ అమ్మవారు

ప్రథమచికిత్సపై విద్యార్థులకు అవగాహన

వినుకొండ రూరల్: ప్రకృతి వైపరీత్యాలు, విపత్తులు జరిగినప్పుడు విద్యార్థులు సహాయకచర్యల్లో పాల్గొని బాధితులకు ప్రథమచికిత్స చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని ఇండియన్ రెడ్‌క్రాస్‌సొసైటీ సభ్యులు, వైద్యులు తెలిపారు. స్థానిక గంగినేని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు ప్రకృతివైపరీత్యాలపై యువజన సమాఖ్య, రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యులు, వైద్యుల ఆధ్వర్యంలో ప్రథమచికిత్సపై అవగాహన సదస్సును శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విజయ్, రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యులు బెల్లంకొండ ప్రసాద్, కళాశాల వైస్‌ప్రిన్సిపాల్ నిర్మలాదేవి, డాక్టర్ కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌ఆర్‌టీ సెంటర్ కూడలి.. సమస్యల లోగిలి

రోడ్డు దాటాలంటే ఇరవై నిమిషాలు ఆగాల్సిందే

స్కూలు పిల్లలు, ఉద్యోగులు, వృద్ధులకు తప్పని ఇబ్బందులు



జాతీయ రహదారిపై బారులు తీరిన వాహనాలు

చిలకలూరిపేట : ఐదో నెంబరు జాతీయ రహదారిపై చిలకలూరిపేట పట్టణంలోని ప్రధాన కూడలి అయిన ఎన్‌ఆర్‌టీ సెంటర్ సమస్యలకు లోగిలిగా మారింది. ప్రధానంగా నిత్యం ఈ కూడలిలో ట్రాఫిక్కు తీవ్రంగా అంతరాయం ఏర్పడుతోంది. కూడలిలో రాకపోకలు సాగించాలంటే ఇరవై నిమిషాలపాటు ట్రాఫిక్‌లో ఆగవలసి వస్తోందంటే పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. జాతీయ రహదారికి ఇరువైపులా పట్టణం విస్తరించి ఉన్నప్పటికీ ప్రధాన వర్తక వాణిజ్య కేంద్రం, మార్కెట్లు, పాఠశాలలు, దేవాలయాలు అన్నీ జాతీయ రహదారికి తూర్పు వైపున ఉన్నాయి. దీనితో పడమర వైపు నుంచి ఆయా ప్రాంతాలకు రాకపోకలు సాగించాలంటే జాతీయ రహదారి దాటడం తప్పనిసరి. ఈ రహదారిపై ఎన్‌ఆర్‌టీ సెంటర్, విజయాబ్యాంకు, అడ్డరోడ్డు సెంటర్లో మూడు కూడళ్లు ఉన్నప్పటికీ 50 శాతం ప్రజలు ఎన్‌ఆర్‌టీ సెంటర్ కూడలి నుంచి రాకపోకలు సాగిస్తుంటారు. చిలకలూరిపేట-నరసరావుపేట రహదారిలోని గ్రామాల నుంచి ప్రజలు ఈ మార్గం నుంచే పట్టణంలోకి రావలసి ఉంటుంది. ముఖ్యంగా ఉదయం సాయంత్రం వేళల్లో రోడ్డు దాటాలంటే స్కూలు పిల్లలు, ఉద్యోగులు, వృద్ధులు ఇలా అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వాహనాల రాకపోకలు, పట్టణ ప్రజల వాహన వినియోగం పెరగడంతో ఈ కూడలిలో వాహనాలు బారులు తీరుతున్నాయి. ట్రాఫిక్‌ను నియంత్రించేందుకు సిగ్నల్స్ లేవు. నిమిషాల తరబడి నిలిచిపోతున్న వాహనాల కారణంగా కాలుష్యం పెరిగిపోయింది. విస్తరణలో భాగంగా హైవే అధికారులు బైపాస్ రహదారి నిర్మించాలని భావిస్తున్నప్పటికీ బైపాస్ వ్యతిరేక సమితి కోర్టును ఆశ్రయించడంతో ఇది పెండింగ్‌లో పడింది. కనీసం విస్తరణ చేపట్టినా ఓవర్ బ్రిడ్జి ఏర్పాటుతో ఈ కూడళ్లలో అండర్‌పాస్‌లు వస్తాయి. తద్వారా ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం లభిస్తుంది. ఈ రెండు అంశాలపై ఇప్పటికీ స్పష్టత లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొనవలసి వస్తోంది. ఇక విజయాబ్యాంకు, అడ్డ రోడ్డు కూడళ్లలో తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతుండటంతో రోడ్డుదాటే పాఠశాల విద్యార్థులు, వాహనదారులు భయాందోళనలకు గురవుతున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి సమస్య పరిష్కారానికి చొరవ చూపవలసిన అవసరం ఉంది.



జాతీయ రహదారి పై వాహనాల రద్దీ

భూ సమస్యల పరిష్కారానికి సదవకాశం

చిరుమామిళ్ల (నాదెండ్ల) : దీర్ఘకాలికంగా రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యల పరిష్కారానికి రైతు సేవలో రెవెన్యూశాఖ కార్యక్రమం దోహదపడుతుందని తహసీల్దార్ మేడూరి శిరీష అన్నారు. మండలంలోని చిరుమామిళ్లలో శుక్రవారం రెవెన్యూశాఖ గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ గ్రామసభలో సమస్యలకు సంబంధించి వచ్చిన అర్జీలను త్వరగా పరిష్కరిస్తామన్నారు. అడంగల్, పాస్‌బుక్కుల తదితరాలకు సంబంధించి సవరణలకు దరఖాస్తులు ఇవ్వాలన్నారు. ఈ సందర్భంగా గ్రామస్థుల నుంచి ఐదు దరఖాస్తులు స్వీకరించారు. సమావేశంలో సర్వేయర్ టి.సుధాకర్, వీఆర్వో అశోక్, వాసు, రైతులు పాల్గొన్నారు.

విగ్రహాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి

నాదెండ్ల : గ్రామాల్లో వినాయక విగ్రహాల ఏర్పాటుకు పోలీసుల అనుమతి తప్పనిసరి అని ఎస్ఐ కొమ్మాలపాటి చంద్రశేఖర్ తెలిపారు. ఆయా గ్రామాలలో ఏ ప్రాంతంలో విగ్రహం ఏర్పాటు చేస్తున్నారు? ఊరేగింపు, నిమజ్జనం ఎప్పుడు చేస్తారు? అనే విషయాలతో దరఖాస్తు చేసుకోవాలన్నారు. కమిటీ సభ్యుల వివరాలను కూడా అందించాలని, ప్రజలకు ఇబ్బంది కలిగే ప్రాంతాలలో విగ్రహాలు ఏర్పాటు చేయరాదని సూచించారు.

ఉన్నత చదువుకు అండగా.. స్పందనఎడ్యుకేషనల్ సొసైటీ

చిలకలూరిపేట అర్బన్ : పేదరికం చదువుకు అడ్డంకి కాదని, దాతలు ప్రోత్సహిస్తే పేద బాలికలు సైతం మంచి ఉద్యోగాల్లో స్థిరపడి స్వతంత్ర జీవనం గడుపుతారని చెప్పేందుకు నిదర్శనమే పయ్యావుల మౌనిక. గుంటూరు జిల్లా నకరికల్లు మండలం చీమలమర్రి గ్రామానికి చెందిన మౌనిక ప్రకాశం జిల్లా పర్చూరులోని స్పందన ఎడ్యుకేషనల్ సొసైటీ సహకారంతో ఇటీవల ఇంజనీరింగ్ విద్యను పూర్తిచేసి టీసీఎస్‌లో ఉద్యోగం సాధించింది. పేద కుటుంబంలో జన్మించిన మౌనిక తల్లి చిన్నతనంలో మరణించింది. ప్రస్తుతం ఆమెకు తండ్రి కోటేశ్వరరావు, చెల్లి ఉన్నారు. తండ్రి కూలి పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. గ్రామంలోనే ఉన్న జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి పూర్తిచేసిన మౌనికను ఆర్థిక స్తోమత బాగోలేకపోవడంతో తండ్రి ఉన్నత చదువులు చదివించేందుకు నిరాకరించాడు. ఈ దశలో మౌనిక పర్చూరుకు చెందిన స్పందన ఎడ్యుకేషనల్ సొసైటీని ఆశ్రయించింది. సొసైటీ ఆధ్వర్యంలో గుంటూరు శ్రీచైతన్య జూనియర్ కళాశాలలో ఇంటర్, చౌడవరంలోని ఆర్‌వీఆర్‌అండ్‌జేసీ ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ పూర్తి చేసింది. ఇటీవల జరిగిన క్యాంపస్ ఇంటర్వ్యూలలో టీసీఎస్‌లో ఉద్యోగం సాధించింది. పేద కుటుంబంలో పుట్టిన తన ఉన్నత చదువులకు దాదాపు రూ.4లక్షల వరకు సొసైటీ ప్రెసిడెంట్ కొల్లా వెంకటేశ్వర్లు ఆర్థిక సహకారాన్ని అందించడాన్ని ఎప్పటికీ మరచిపోలేనని మౌనిక చెబుతోంది. కాగా క్రమశిక్షణతో చదివి ఉద్యోగానికి ఎంపికైన మౌనికను ఇటీవల గుంటూరులో జరిగిన ఒక కార్యక్రమంలో ఎస్సీ విజయారావు, బ్యాడ్మింటన్ క్రీడాకారుడు పుల్లెల గోపీచంద్‌లు అభినందించారు.



సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ మౌనికను అభినందిస్తున్న ఎస్సీ విజయారావు

బోరు బావులను ఉపయోగించుకోవాలి

పొట్లూరు (శావల్యాపురం): తీసిన బోరుబావులను రైతులు ఉపయోగించుకోవాలని, లేనిచో మూసివేయాలని ఎంపీడీవో చంద్రశేఖర్ తెలిపారు. మండలంలోని పొట్లూరు గ్రామంలో బోరుబావులను ఎంపీడీవో శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో బోర్లు వేసుకున్న రైతులు వ్యవసాయ అవసరాలకు ఉపయోగించుకోవాలని, లేనిపక్షంలో బోర్లు మూసివేయాలని తెలిపారు. కార్యక్రమంలో టీపీ హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీవో చంద్రశేఖర్

రెండు గ్రామాల్లో రైతుసేవలో రెవెన్యూశాఖ

క్రోసూరు : మండలంలోని గుడిపాడు, నాగవరం గ్రామాల్లో శుక్రవారం రైతుసేవలో రెవెన్యూశాఖ ఆధ్వర్యంలో అధికారులు గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా రెవెన్యూ అధికారులు వివిధ సమస్యలతో కూడిన అర్జీలను రైతుల నుంచి స్వీకరించారు. పట్టాదారు పాసుపుస్తకాలు, ఆధార్ నెంబర్లు, వెబ్ ల్యాండ్, సెక్షన్ 222-ఏ కింద భూముల మార్పులు, ఆర్ఎస్ఆర్ రికార్డుల దాఖలాలు మొదలైనవి సరిచేశారు. తహసీల్దార్ దుర్గేశ్వరరావు, పలువురు రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

సాగుకు అనుకూలమైన వాతావరణం

ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్


పెదకూరపాడులో రైతులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్

పెదకూరపాడు : ఈ ఏడాది సకాలంలో వర్షాలు పడి సాగుకు అనుకూలమైన వాతావరణం నెలకొందని పెదకూరపాడు శాసన సభ్యుడు డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. పెదకూరపాడులో శుక్రవారం మహాలక్ష్మమ్మ చెట్టువద్ద పలువురు రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఏఏ పంటలు వేశారని అడగగా ఇప్పటికే ప్రత్తి పంటను వేశామని పంట కూడా బాగా ఉందని, మిర్చి నారుమళ్లను నాటేందుకు పొలాలను కూడా సిద్ధం చేశామని తెలిపారు. పలుచోట్ల వర్షాలు కూడా అనుకూలంగా ఉండటంతో మిర్చి మొక్కలను వేశామని రైతులు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొమ్మాలపాటి మాట్లాడుతూ పంట సంజీవని కార్యక్రమం వల్ల వర్షపునీరు రైతులకు వ్యవసాయ అవసరాల కోసం ఎంతో ఉపయోగపడతాయన్నారు. వ్యవసాయ అధికారులు ఇప్పటికే రైతులందరికి భూసార పరీక్ష కార్డులు పంపిణీ చేసినందున ఏ పొలానికి ఎటువంటి సస్యరక్షణ చర్యలు చేపట్టాలి, ఎటువంటి పోషకాలు వినియోగించాలనే విషయంలో రైతాంగానికి వ్యవసాయ శాఖ అధికారుల ద్వారా సూచనలు ఇచ్చే విధంగా ఎప్పటికప్పుడు అధికారులతో మాట్లాడుతున్నామన్నారు. విత్తనాల రైతులను చూసి అవసరమైన మందులు వాడకుండా వ్యవసాయాధికారుల సూచనలు పాటించాలన్నారు. నకిలీ పురుగుమందులు ఎక్కడైనా చలామణి అయినట్లు తెలిస్తే తన దృష్టికి తేవాలన్నారు. అలాంటి నకిలీ విత్తనాలు ఎవరైనా చలామణి చేస్తే వారిపై చర్యలు తప్పవని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అత్యంత ప్రాధాన్యం ఇచ్చి రైతులను అన్నివిధాల ఆదుకుంటున్న విషయాన్ని రైతులు గమనించాలన్నారు. ఆయన వెంట పలువురు రైతులు ఉన్నారు.

చింతపల్లిలో రైతు సేవలో రెవెన్యూశాఖ


రెవెన్యూశాఖ కార్యక్రమంలో భాగంగా దరఖాస్తులు స్వీకరిస్తున్న తహసీల్దార్

అచ్చంపేట : మండలంలోని చెరుకుంపాలెం, చింతపల్లి, పుట్లగూడెంలో శుక్రవారం రైతుసేవలో రెవెన్యూశాఖ గ్రామసభలు జరిగాయి. చెరుకుంపాలెంలో జరిగిన గ్రామసభకు సర్పంచి చిలుకా ఆరోగ్యమ్మ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా చింతపల్లి గ్రామంలో సర్వే చేయాలని ఒకటి, రెండోది చెరుకుంపాలెంలో పొలం పట్టా కోసం ఒక దరఖాస్తు అందింది. కార్యక్రమంలో మండల తహసీల్దార్ ఏ సాంబశివరావు, వీఆర్వో సాంబశివరావు, చింతపల్లి సర్పంచి చిలుకా తేరేజమ్మ, ఆర్ఐ ప్రణతీ, సర్వేయర్ మాధవి, చిలుకా చిన్న సుబ్బారావు పాల్గొన్నారు.

కోనూరు అడ్డరోడ్డు నుంచి ఊటుకూరు వరకు


గుంతలమయంగా మారిన ఊటుకూరు రోడ్డు

అచ్చంపేట : మండలంలోని కోనూరు అడ్డరోడ్డు నుంచి ఊటుకూరు వరకు తారురోడ్డు గుంతలమయంగా ఇబ్బందిగా మారింది. వర్షాలకు తోడు ఇసుక లారీలు అధిక సంఖ్యలో తిరగటంతో ఒక్కోచోట రోడ్డుపై 2 అడుగుల గోతులు కూడా ఉన్నాయి. దీనివల్ల వర్షపునీరు గుంటలోకి చేరి వాహన రాకపోకలకు అంతరాయం కలుగుతోంది. సంబంధిత అధికారులు గుంతలమయమైనచోట తాత్కాలికంగా మరమ్మత్తులు చేపట్టాల్సి ఉంది.

విశ్వసనీయత గురించి జగన్ మాట్లాడటం విడ్డూరం


లగడపాడులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్

పెదకూరపాడు : అవినీతి కేసుల్లో సాక్షాధారాలు సహా నిరూపణ అయిన వ్యక్తి విశ్వసనీయత గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని పెదకూరపాడు శాసనసభ్యుడు డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. మండలంలోని లగడపాడులో శుక్రవారం నంద్యాలలో వైసీపీ నేత జగన్ మాట్లాడుతున్న మాటలను ఉద్దేశించి ఎమ్మెల్యే కొమ్మాలపాటి విలేకరులతో మాట్లాడుతూ నంద్యాల ఉప ఎన్నికలో ఓడిపోతామనే భావనతో నంద్యాలలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించి ఎన్నికలు నిలిపివేసే ఆలోచనలు జగన్‌కి ఉన్నాయన్నారు. నంద్యాల అభివృద్ధిని చూసి ప్రతిపక్ష హోదాను మరిచి మాట్లాడుతున్న జగన్ వచ్చే ఎన్నికల్లో ప్రతిపక్ష హోదాను కోల్పోతాడన్నారు. అభివృద్ధిని చూసి ప్రజలు ఓట్లు వేస్తారని, నంద్యాలలో తమ పార్టీ అభ్యర్థి విజయం ఖాయమని ఆయన అన్నారు. సమావేశంలో మండల అధ్యక్షుడు బెల్లంకొండ రామగోపాలరావు, మండల ప్రధాన కార్యదర్శి కూరపాటి వాసు, మండల తెలుగు రైతు అధ్యక్షుడు వట్టికూటి శివరామకృష్ణయ్య, మాజీ ఎంపీపీ గల్లా బాబూరావు, జిల్లా తెలుగు రైతు కార్యదర్శి భాష్యం ఆంజనేయులు, మండల నేతలు మోదుగుల చంద్రశేఖర్, డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ వడ్లమూడి అప్పారావు, వాసు ఉన్నారు.

డవ్ ఆగ్రో ట్రాన్స్‌ఫార్మ్‌పై అవగాహన సదస్సు

అచ్చంపేట: మండల కేంద్రమైన అచ్చంపేటలోని సాయిబాబా కళ్యాణ మండపంలో డవ్ ఆగ్రో పైప్సెస్ కంపెనీ ట్రాన్స్‌ఫార్మ్ అనే నూతన ప్రత్తి సంరక్షణ కీటకనాశిని గురించి రైతులకు అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో డవ్ ఆగ్రో కంపెనీ ప్రతినిధి రైతులను ఉద్దేశించి మాట్లాడారు. డవ్ ఆగ్రో ట్రాన్స్‌ఫార్మ్ అనే మందు ప్రత్తిపంట పెరుగుదల, పంట నాణ్యత, రసం పీల్చు పురుగులను పూర్తిగా అరికడుతుందని, పంట ఆరోగ్యకరంగా పెరిగేందుకు తోడ్పడుతుందని రైతులకు తెలియజేశారు. ఈ సదస్సులో కోనూరు, తాళ్ళచెరువు, కొత్తపల్లి, కెవి పాలెం, అంబడిపూడి, పెదపాలెం, వేల్పూరు గ్రామాల నుంచి వందలాదిమంది రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధి వెంకటకృష్ణన్‌తో పాటు కిరణ్‌కుమార్, చంద్రశేఖర్, సంపత్, వేమవరపు రాజారావు, ఎం ఖాసిం తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుడు సీతారాంనాయక్ మృతి



బెల్లంకొండ: కాంగ్రెస్ పార్టీ బెల్లంకొండ మండల అధ్యక్షుడు భూక్యా సీతారాం నాయక్ శుక్రవారం తెల్లవారుజామున మృతి చెందారు. ఆయన కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నట్టు కుటుంబసభ్యులు పేర్కొన్నారు. రెండేళ్ల నుంచి కాంగ్రెస్ పారీ బెల్లంకొండ మండల అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. పార్టీకి ఎనలేని సేవలు చేశారు.

పార్టీకి తీరని లోటు : పక్కాల

భూక్యా సీతారాంనాయక్ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటని పెదకూరపాడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి పక్కాల సూరిబాబు పేర్కొన్నారు. శుక్రవారం మధ్యాహ్నం సీతారాం నివాసంలో ఆయన మృతదేహానికి పూల మాలలు వేసి, నివాళి అర్పించారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ సీతారాంనాయక్ కాంగ్రెస్ పార్టీకి ఎనలేని సేవలు చేశారన్నారు. అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించారు. దహన సంస్కారాలకు హాజరయ్యారు. అదేవిధంగా టీడీపీ జిల్లాఉపాధ్యక్షుడు పీఎస్‌కె మస్తాన్ షరీఫ్, మండలాధ్యక్షురాలు పద్మ, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ రామాంజనేయులు, బెల్లంకొండ మాజీ సర్పంచ్ షరీఫ్, కార్యకర్తలు నివాళి అర్పించారు.

అభివృద్ధి ప్రదాత చంద్రబాబు

మార్కెట్ యార్డు కమిటీ చైర్మన్ 'పూజల'

రాజుపాలెం: రాష్ట్రం విడిపోయి ఆర్థికంగా లోటుబడ్జెట్‌లో ఉన్నప్పటికీ తన అనుభవంతో రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలోకి నడిపిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుపై దుర్మార్గమైన రీతిలో ప్రసంగాలు చేయడం దారుణమని మార్కెట్ యార్డు కమీటీ చైర్మన్ పూజల చినవెంకటకోటయ్య అన్నారు. శుక్రవారం రాజుపాలెంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, నంద్యాలలో ప్రచారం చేస్తున్న అంబటి రాంబాబు, రోజా తెలుగుదేశం పార్టీ పైన, ముఖ్యమంత్రిపైన అసత్య ఆరోపణలు చేయడం మానుకోకపోతే తగిన బుద్ధి చెపాల్సి వస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం రాయలసీమ అభివృద్ధి కోసం ముఖ్యంగా కడప, కర్నూలు జిల్లాలకు శ్రీశైలం రిజర్వాయర్, తెలుగుగంగ ప్రాజెక్టుల నుంచి రాయలసీమకు నీరు ఇచ్చిన ఘనత చంద్రబాబుదన్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు అంకిత భావంతో పనిచేస్తున్న ఆయనపై నిందలు వేయడం మానుకోవాలని హెచ్చరించారు. రాయలసీమను పారిశ్రామికంగా అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి ఎంతో కృషి చేస్తున్నారని చెప్పారు. ముఖ్యమంత్రి ఫ్యాక్షన్ను పురిగొల్పుతున్నారనే నిందలు వేయడం తగదన్నారు. చంద్రబాబు రాజకీయ జీవితంలో శాంతి, సహనంతో నడుచుకుంటున్న విషయం ప్రజలందరికీ తెలుసన్నారు. సమావేశంలో మండలాభివృద్ధి కమిటీ చైర్మన్ నర్రా బాబూరావు, మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు వర్ల భాగ్యమ్మ, సాగర్ కెనాల్ కమిటీ డైరెక్టర్ అంకాళ్ల ప్రభుదాసు, అనుపాలెం సొసైటీ అధ్యక్షుడు దగ్గుల అనంతలక్ష్మీ శ్రీనివాసరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు అంచుల నరసింహారావు, రామలక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమైన ఫోన్ నంబర్లు

పెదకూరపాడు మండలం	
తహసీల్దార్	: 9949098618
ఎస్ఐ	: 9440796269
ఎంపీడీవో	: 7032983509
ఎంఈవో	: 9110331798
వ్యవసాయాధికారి	: 8886614096
వైద్యాధికారి	: 8121943623
క్రోసూరు మండలం	
ఎంపీడీవో	: 7032983498
ఎంఈవో	: 9502423782
ఎస్ఐ	: 9440796235
ఏడీఏ	: 8886614114
ఏఈ (ఎలక్ట్రికల్)	: 9440812336
అచ్చంపేట మండలం	
తహసీల్దార్	: 9949098611
ఎస్ఐ	: 9440796234
ఎంపీడీవో	: 7032983482

లబ్ధిదారులకు రుణాల చెక్కుల అందజేత


చైతన్య గోదావరి బ్యాంక్‌లో రుణాల చెక్కులను లబ్ధిదారులకు అందజేస్తున్న ఇన్‌చార్జి ఎంపీపీ పొన్నెకంటి రామారావు

అచ్చంపేట : మండల కేంద్రమైన అచ్చంపేటలోని చైతన్య గ్రామీణ గోదావరి బ్యాంక్‌లో 45 మంది రుణాల లబ్ధిదారులకు ఇన్‌చార్జి ఎంపీపీ పొన్నెకంటి రామారావు శుక్రవారం చెక్కులను అందించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపు రుణాల చెక్కులను అందజేయగా ఎస్టీలకు 12, ఎస్సీ 1, బీసీలకు 14, కాపులకు 15, మైనార్టీలకు 3 లబ్ధిదారులకు అందించారు. పంపిణీలో ఇన్‌చార్జి ఎంపీపీ పొన్నెకంటి రామారావుతో పాటు క్రోసూరు మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ నందిగం ఆశీర్వాదం, ఎంపీడీవో డీజీ నాయక్, ఈవోపీఆర్‌డీ ప్రసాద్‌బాబు, మేనేజర్ బీవీఎస్ఆర్ ప్రసాద్, ఎంపీటీసీ ఎస్‌కే రసూల్ తదితరులు ఉన్నారు.

రైతు ఉత్పత్తిదారుల సంఘాల ఏర్పాటు

అమరావతి : వెలుగు ప్రోజెక్టు ద్వారా రైతు ఉత్పత్తి సంఘాలను ఏర్పాటు చేస్తున్నట్లు సీసీ ఆదిలక్ష్మీ తెలిపారు. మండల పరిధిలో ఇప్పటి వరకు 70సంఘాలు ఏర్పాటు చేశామని అన్నారు. ఐదు ఎకరాలలోపు భూమి ఉన్న రైతులు పది నుండి 15మంది కలసి సంఘంగా ఏర్పడితో వారికి ఆరునెలల అనంతరం రుణ సదుపా యం కల్పిస్తామని అన్నారు. ముందుగా సభ్యులకు వెయ్యిరూపాయల చొప్పున మంజూరు చేస్తామన్నారు. రైతులు సేంద్రియ ఎరువులు వినియోగించితే వెలుగు ప్రాజెక్టు ద్వారా రుణసదుపాయం మంజూరు చేస్తామన్నారు.

గ్రామాల్లో పీఆర్ఐఎస్ డిజిటల్ సర్వే

డీఎల్‌పీవో సుబ్రమణ్యం


పంచాయతీ కార్యదర్శులతో మాట్లాడుతున్న డీఎల్‌పీవో సుబ్రమణ్యం

పెదకూరపాడు : పంచాయతీరాజ్ ఇన్‌స్ట్రక్షన్ డిజిటల్ సర్వేను వేగవంతం చేయాలని డీఎల్‌పీవో ఎంవీఎస్ సుబ్రమణ్యం అన్నారు. పెదకూరపాడు పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గుంటూరు డివిజన్ పరిధిలోని 307 గ్రామాల్లో 2 లక్షల 62 వేల 751 గృహాలను డిజిటల్ సర్వే చేయాల్సి ఉందన్నారు. ఇప్పటికీ 32 వేల 294 గృహాల డిజిటల్ సర్వే జరిగిందని 2 లక్షల 30 వేల 457 గృహాలు ఇంకా చేయాల్సి ఉందన్నారు. పంచాయతీ కార్యదర్శులు డిజిటల్ సర్వేని వేగవంతం చేయాలని నెలాఖరు లోపు సర్వేను పూర్తి చేయాలన్నారు. ఆయా గ్రామ గృహాలను బట్టి 100 నుంచి 200 గృహాలకు పైగా ప్రతిరోజూ సర్వే చేయాలని, ఇప్పటికే చాలా గ్రామాల్లో సర్వే నత్తనడకన నడుస్తుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ఈ డిజిటల్ సర్వేని ఎప్పటికప్పుడు పరిశీలించి ఏ రోజు వివరాలను ఆ రోజు జిల్లా కార్యాలయానికి పంపించాలని ఈవోపీఆర్‌డీ నూతన సూర్యారావుతో ఆయన అన్నారు. పంచాయతీ కార్యదర్శులను అప్రమత్తం చేయాలని సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శు లు శ్రీనివాసరావు, నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

రైతుల కోసం రెవెన్యూ సేవలు


తహసీల్దార్ శ్రీనివాసులుకు వినతిపత్రం అందిస్తున్న రైతు

పెదకూరపాడు : రైతులు రెవెన్యూ సేవలను ఉపయోగించుకోవాలని తహసీల్దార్ ఎస్వీ శ్రీనివాసులు అన్నారు. మండలంలోని లింగంగుంట్లలో శుక్రవారం రైతుసేవలో రెవెన్యూశాఖ గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు అడంగుల్‌లో పేర్ల నమోదు, సర్వే కొలతలు, ఇతర సమస్యలపై దరఖాస్తులను తహసీల్దార్‌కు అందించారు. ఈ సందర్భంగా దరఖాస్తులను పరిశీలించి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని ఆయన అన్నారు.

మొక్కలతో పర్యావరణ పరిరక్షణ

దాచేపల్లి: మొక్కల పెంపకంతోనే పర్యావరణాన్ని కాపాడుకోవచ్చని టీడీపీ నాయకుడు, మాజీ సర్పంచ్ తంగెళ్ల శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం తంగెళ్ల శ్రీనివాసరావు జన్మదిన వేడుకల సందర్భంగా దాచేపల్లిలోని ఉన్నత, మరో ఐదు ప్రాథమిక పాఠశాలల్లో మొక్కలు నాటారు. విద్యార్థులకు భోజనాలు అందజేశారు. ప్రతి ఒక్కరూ తమ గృహాల్లో జరిగే కార్యక్రమాల్లో భాగంగా మొక్కలు పెంచాలని, అదే విధంగా పాలిథిన్ కవర్లను నిషేధించాలని, జనపనారుతో తయారుచేసిన సంచులు ఉపయోగించాలని సూచించారు.

వేగవంతంగా బ్రిడ్జి నిర్మాణపు పనులు


మాదలలో బ్రిడ్జి నిర్మాణపు పనులను చేస్తున్న కూలీలు

ముప్పాళ్ళ : మండలంలోని మాదల గ్రామంలో బ్రిడ్జి నిర్మాణపు పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. మాదల, రుద్రవరం, తొండపి గ్రామాలకు వెళ్లేవారు బ్రిడ్జి కూలిపోవటంతో ఇబ్బందులు పడుతున్నామని ఇటీవల స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావును కలిసి విన్నవించుకున్నారు. స్పందించిన డాక్టర్ కోడెల వెంటనే నిర్మాణానికి నిధులను మంజూరు చేశారు. వెంటనే పనులను చేపట్టాలని నాయకులను ఆదేశించారు. దీంతో పనులను వేగవంతంగా చేస్తున్నారు. మరో వారం రోజుల్లో నిర్మాణం పూర్తవుతుందని ఉప ఎంపీపీ రావిపాటి మధుబాబు తెలిపారు.

సమృద్ధిగా వర్షాలు - ముమ్మరంగా సాగు పనులు


నారుమళ్లలో నారు పీకి వరినాట్లను సిద్ధం చేస్తున్న రైతు కూలీలు


ఏపుగా పెరిగి ఫలసాయానికి సిద్ధంగా ఉన్న బెండకాయల తోట

క్రోసూరు: మండలంలో నాలుగు రోజులుగా సమృద్ధిగా వర్షాలు కురుస్తున్నాయి. దీంతో ఇప్పటివరకు వేసిన పంటలన్నీ కళకళలాడుతున్నాయి. ముఖ్యంగా ప్రత్తి, కూరగాయల తోటలు ఏపుగా పెరిగి రైతులకు ఆనందాన్ని కలిగిస్తున్నాయి. మండలంలో సుమారు 8 వేల ఎకరాల్లో వేసిన ప్రత్తి పంట వర్షాలకు కళకళలాడుతోంది. ముందస్తుగా వేసిన పంటలలో పూత కూడా కనబడుతోంది. మాగాణి పంటలు నిన్న, మొన్నటి వరకు మందకొడిగా సాగగా వరుసగా కురిసిన వర్షాలకు పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. రైతులు నారుమళ్లను తీసి కట్టలు కడుతూ వరినాట్లకు సిద్ధం చేస్తున్నారు. 500 నుంచి 1000 ఎకరాల్లో ఇప్పటికే వరినాట్లు పూర్తయ్యాయి. మాగాణి పంట అధికంగా పండించే దొడ్లేరు, అనంతవరం, ఆవులవారిపాలెం, పెరికపాడు గ్రామాల రైతులు ట్రాక్టర్లతో దమ్ములు చేసి వరినాట్లకు సిద్ధం చేస్తున్నారు. కొంతమంది రైతులు మాత్రం కాల్వల నీళ్ళ కోసం ఎదురుచూస్తున్నారు. మరోప్రక్క కూరగాయల తోటలు భారీ వర్షాలకు ఏపుగా పెరిగి ఫలసాయానికి సిద్ధమయ్యాయి. బెండ, వంగ తోటలు ప్రతిరోజూ దిగుబడులను ఇస్తున్నాయి. మిర్చి రైతులు కూడా పొలాలను మొక్కలు నాటడానికి సిద్ధం చేస్తున్నారు. మొత్తం మీద వర్షాల వల్ల రైతుల మోముల్లో ఆనందం వెల్లివిరిస్తోంది. వ్యవసాయ పనుల్లో రైతులు పూర్తిగా నిమగ్నమయ్యారు.

గ్రామాల్లో బోరుబావుల పూడ్చివేత

దాచేపల్లి: మండలంలోని పలు గ్రామాల్లో వాడని బోరుబావులను పూడ్చే కార్యక్రమంలో ప్రభుత్వ యంత్రాంగం నిమగ్నమైంది. శుక్రవారం సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, రెవెన్యూ, పంచాయతీ కార్యదర్శులు ఆ పనుల్లో పడ్డారు. ఇప్పటి వరకు దాచేపల్లి మండలంలో 40 బోరుబావులను పూడ్చినట్లు సమాచారం. గామాలపాడులో పంచాయతీ కార్యదర్శి బత్తుల విజయ్‌కుమార్ సిబ్బంది సహకారంతో 10 బోర్లను పూడ్చివేయించారు. మిగిలిన గ్రామాల్లో కూడా పనులు వేగవంతంగా సాగుతున్నాయి.

దివ్యాంగులకు శిక్షణ

దాచేపల్లి: మండలంలోని దివ్యాంగులకు ఉచితంగా శిక్షణ ఇస్తున్నట్లు నిర్వాహకులు శుక్రవారం తెలిపారు. కుట్టుమిషన్లు, సెల్‌ఫోన్ల రిపేరు, బ్యూటీషన్, కంప్యూటర్, టైలరింగ్‌లో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. 18 నుంచి 40 ఏళ్లలోపువారు అర్హులని చెప్పారు. పూర్తి వివరాలకు సెల్ 9949916845ను సంప్రదించవచ్చునన్నారు.

ముళ్లపొదలను తొలగిస్తాం

- ఐసీడీఎస్ అధికారి అనూరాధ

పిడుగురాళ్లటౌన్: పట్టణంలోని ప్రజాశక్తినగర్‌లో ముళ్లపొదల మధ్య కొనసాగుతున్న అంగన్‌వాడీ కేంద్రం అనే కథనం ఈ నెల 7వ తేదీన ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైంది. ఐసీడీఎస్ పీడీ సుఖజీవన్‌బాబు ఆదేశాల మేరకు శుక్రవారం పిడుగురాళ్ల ఐసీడీఎస్ అధికారి అనూరాధ అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. అంగన్‌వాడీ కేంద్రం పక్కనే ప్రైవేటు వ్యక్తుల స్థలంలో ఉన్న ముళ్లపొదలను రెండు రోజుల్లో తొలగించేలా అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు.

గ్రామాల్లో పారిశుధ్యంపై అవగాహన కల్పించాలి

- *డివిజనల్ పంచాయతీ అధికారి సుబ్రమణ్యం*

పెదకూరపాడు : గ్రామాల్లో చెత్తాచెదారం లేకుండా, ఉన్నా ఎక్కడపడితే అక్కడ వేయకుండా ప్రజల్లో అవగాహన కల్పించాలని గుంటూరు డివిజనల్ పంచాయతీ అధికారి ఎవీఎస్ సుబ్రమణ్యం తెలిపారు. శుక్రవారం పెదకూరపాడులోని పంచాయతీ కార్యాలయంలో ఆయన ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ గ్రామాల్లో సైడుకాల్వలు క్లీనింగ్, సిమెంట్ కాల్వలను క్లీన్ చేయించాలని, ప్లాస్టిక్ కవర్లు, సీసాలు కాల్వల్లో వేయకుండా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలను మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం నిధులతో ప్రతి గ్రామంలో నిర్మాణం చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ఆయా గ్రామ జనాభాని బట్టి 1000 మంది జనాభాకి ఒక స్వీపర్‌ను పెట్టుకోవచ్చని, వారికి జీతాన్ని ఎంజీ ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా పొందవచ్చన్నారు. ఇప్పటికే డివిజన్‌లోని పలు గ్రామాల్లో చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాల్లో నిర్మాణాలు జరిగాయని, మరికొన్ని గ్రామాలలో నిర్మాణాలు జరుగుతున్నాయని, కొన్ని గ్రామాలలో మాత్రమే స్థలాలు పూర్తిస్థాయిలో అందుబాటులో పూర్తిగా రాలేదని ఆ గ్రామాల్లో కూడా ఆయా మండలాల తహసీల్దార్ల నుంచి స్థలాలను సేకరించి చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలను, నిర్మాణపు పనులను వేగవంతం చేస్తామన్నారు. గ్రామాల్లో పనిచేయని బోరింగ్‌లు ఏమైనా ఉన్నా వాటిని వెంటనే పూడ్చి వేయాలన్నారు. పంచాయితీరాజ్ కమిషనర్ ఆంజనేయులు సూచనలతో చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలను నిర్మాణాన్ని వేగవంతంగా చేపట్టనున్నట్లు ఆయన వివరించారు.

మల్లాదిలో రైతు సమస్యలకు పరిష్కారం



రైతుల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న తహసీల్దార్ భాస్కరరావు

అమరావతి : రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ సమస్యల పరిష్కారానికి గ్రామాల వారీగా అమలు చేస్తున్న రైతు సేవలో రెవిన్యూ శాఖ కార్యక్రమం ద్వారా మండల పరిధి గ్రామాలలో గత ఐదు రోజుల నుంచి గ్రామసభలు జరుగుతున్నాయి. శుక్రవారం జూపూడి గ్రామంలో జరిగిన గ్రామసభలో రైతుల నుంచి అడంగల్‌లో తమ వివరాలు సరిచేయాలని 15, ఎఫ్ లైన్‌కు ఒకటి అర్జీలు అందాయి. వాటిని తక్షణం పరిష్కరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ భాస్కరరావు, రెవిన్యూ సిబ్బందితో పాటు సర్పంచ్ సొంగా సరోజిని పాల్గొన్నారు.

రూ. 2.37కోట్లతో

అడిషనల్ స్టోర్ బేసిడ్ యూనిట్

అధికారులతో కలిసి స్థల పరిశీలన చేసిన ఎమ్మెల్సీ సతీష్

బాపట్ల : చేపలవేటపై ఆధారపడి జీవనం సాగించే మత్స్యకారులకు మెరుగైన వసతులు కల్పించేందుకు స్టోర్ బేసిడ్ యూనిట్ ఏర్పాటు చేయాలనేది చిరకాల వాంఛ. దీనిని నెరవేర్చేందుకు మత్స్యశాఖ నుంచి 2.37కోట్ల రూపాయలను మంజూరు చేయించారు. అడిషనల్ స్టోర్ బేసిడ్ యూనిట్‌ను తీరంలో ఏర్పాటు చేసేందుకు అవసరమైన స్థలాన్ని శుక్రవారం ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ పంచాయతీరాజ్ ప్రాజెక్ట్స్ అధికారులతో కలిసి పరిశీలించారు. అడవిపల్లెపాలెం సమీపంలో గల ఈపూరుపాలెం స్ట్రయిట్ కట్ డ్రైనేజి వద్ద స్థలాన్ని చూశారు. మత్స్యకారులు వలలు రిపేరు చేసుకునే హాలు, ఆక్షన్ హాలు, ఫ్లాట్‌ఫారాలు నిర్మించాలని నిర్ణయించారు. మత్స్యకారులతో మాట్లాడి వారికి మేలు జరిగేలా చూస్తామని ఎమ్మెల్సీ హామినిచ్చారు. అలాగే, సూర్యలంక సముద్రతీరంలో 2.25 కోట్ల రూపాయలు వెచ్చించి నిర్మిస్తున్న తుఫాను షెల్టర్ భవనాన్ని సతీష్ అధికారులతో కలిసి పరిశీలించారు. నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తిచేసి, ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని సూచించారు. అనంతరం బాపట్ల పట్టణంలోని మున్సిపల్ హైస్కూల్ గ్రౌండ్‌లో కోటిన్నరతో చేపట్టే క్రీడా వికాస కేంద్రానికి సంబంధించిన స్థలాన్ని ఎమ్మెల్సీ పరిశీలించారు. అన్ని పనులు సజావుగా జరిగేలా చర్యలు తీసుకుంటానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ప్రాజెక్ట్స్ డీఈ సుబ్రహ్మణ్యం, ఏఈ సాంబశివరావు, టీడీపీ మండల అధ్యక్షుడు కావూరి శ్రీనివాస రెడ్డి, అడవి సర్పంచ్ బొడ్డు సుబ్బారెడ్డి, నక్కా వీరారెడ్డి, రాములు, డేవిడ్ తదితరులు ఉన్నారు.


సూర్యలంక సముద్రతీరంలో నిర్మిస్తున్న తుఫాన్ షెల్టర్‌ను పరిశీలిస్తున్న అధికారులు, ఎమ్మెల్సీ


ఈపూరుపాలెం స్ట్రయిట్ కట్ వద్ద స్టోర్ బేసిడ్ యూనిట్‌కు అవసరమైన స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ సతీష్ ప్రభాకర్, పంచాయతీరాజ్ ప్రాజెక్ట్స్ అధికారులు

హౌసింగ్ అధికారులతో సమీక్ష

బాపట్ల పట్టణంలో శుక్రవారం హౌసింగ్ అధికారులతో ఎమ్మెల్సీ సతీష్ సమీక్షాసమావేశం ఏర్పాటు చేశారు. నియోజకవర్గంలోని బాపట్ల, కర్లపాలెం, పిట్టలవానిపాలెం మండలాల్లో ఎన్టీఆర్ గృహనిర్మాణ పథకం కింద మంజూరైన గృహాలపై సమీక్షించారు. ఇప్పటి వరకు రెండు విడతల్లో మంజూరైన గృహాలలో ఎంతమంది లబ్ధిదారులు గృహనిర్మాణాలు చేపట్టారు, ఇంకా ఎంతమంది చేపట్టాల్సి ఉంది అనే విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. గృహనిర్మాణాలు వేగవంతం చేయించాలని, అలాగే బిల్లులు కూడా సకాలంలో వచ్చేలా చూడాలని ఆదేశించారు. ఇంకా వివిధ అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో డీఈ సుబ్బారావు, మూడు మండలాల ఏఈలు పాల్గొన్నారు.

బోరు బావులను గుర్తించాలి

- తహసీల్దార్ సుధారాణి

పిట్టలవానిపాలెం : పిట్టలవానిపాలెం మండలంలో ఎక్కడైనా బోరుబావులుంటే గుర్తించి, పూడ్చాలని తహసీల్దార్ సిహెచ్. సుధారాణి, విలేజ్ రెవెన్యూ కార్యదర్శులను ఆదేశించారు. కలెక్టర్ కోన శశిధర్ ఆదేశాల మేరకు వీఆర్వోలతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అన్ని గ్రామాలలో సర్పంచ్‌లు, కార్యదర్శులతో కలిసి బోరుబావుల వివరాలను తెలియజేయాలన్నారు. నిరుపయోగంగా ఉన్న బోర్లను వెంటనే పూడ్చేయాలని సూచించారు. ఎవరైనా బోరుబావులు తీయించుకోవాలంటే భూగర్భశాఖాధికారి నుంచి అనుమతులు తీసుకోవాలన్నారు. అనుమతి కోసం తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని తెలియజేశారు.

బాపట్ల — కూరగాయల ధరలు (రూ.) 1 కిలో

వంకాయలు: 30, బీర: 15, బెండ: 25, టమోట: 60, దొండ: 20, దోస: 20, కాకర: 30, క్యారెట్: 60, క్యాబేజి: 24, పచ్చిమిర్చి: 30, బీట్‌రూట్: 35, చేమ: 30, బంగాళ దుంప: 16, ములక్కాయ: 05, సొరకాయ: 20, కీరదోస: 30, గోరుచిక్కుడు: 30.

'జీవో నెం.64ను రద్దు చేయాలి'

బాపట్లటౌన్ : ఐసీఏఆర్ అక్రిడేషన్ లేని వ్యవసాయ కళాశాలలో చదివినవారికి ఉద్యోగాలు కల్పించేలా ప్రభుత్వం జారీ చేసిన జీవో నెం.64 వలన ప్రతిభావంతులకు అన్యాయం జరుగుతోందని అఖిల భారత వ్యవసాయ విద్యార్థుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రవీణ్‌రాజ్ అన్నారు. జీవో నెంబర్ 64ను రద్దుచేయాలని డిమాండ్ చేస్తూ వ్యవసాయ కళాశాల విద్యార్థుల రిలే దీక్ష 17వ రోజుకు చేరుకుంది. ఎంసెట్‌లో కష్టపడి చదివి ర్యాంక్ సాధించి ఏజీ బీఎస్సీ పూర్తిచేసిన విద్యార్థులకు ప్రభుత్వం ఉద్యోగపరంగా న్యాయం చేసే వరకు తమ సమ్మెను కొనసాగిస్తామని స్పష్టం చేశారు. కొందరు అధికారులు ప్రభుత్వాన్ని తప్పుదోవ పట్టించి జీవో నెం.64ను జారీచేయించారని విద్యార్థులు ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్పందించి జీవో నెం.64ను రద్దు చేసి, జీవో నెం.16ను అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఎం.రవి, సంధ్య, రవళి, రమ్య, సునీత, సురేష్, శ్రీనివాసరావు, లక్ష్మి, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.



వ్యవసాయ కళాశాల ప్రధాన గేటు ముందు ఆందోళన చేస్తున్న విద్యార్థినులు

ధీశాలి నేతాజి

బాపట్ల : ఇండియన్ నేషనల్ ఆర్మీని స్థాపించి బ్రిటీష్ వారిపై యుద్ధం ప్రకటించిన ధీశాలి నేతాజి సుభాష్‌చంద్రబోస్ అని ఫోరం ఫర్ బెటర్ బాపట్ల కార్యదర్శి డాక్టర్ పిసి.సాయిబాబు పేర్కొన్నారు. నేతాజి 73వ వర్ధంతిని ఫోరం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలోని నేతాజి విగ్రహానికి పుష్పాంజలి ఘటించి, అక్కడ జరిగిన సమావేశంలో డాక్టర్ సాయిబాబు మాట్లాడుతూ విదేశాల మద్దతు కూడగట్టి 1941లోనే .జర్మనీలో స్వతంత్ర్య భారత ప్రభుత్వాన్ని నేతాజి ఏర్పాటు చేశారన్నారు. బోస్ అద్భుతమైన కృషివల్ల సత్వరం దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు లంబు సాంబశివరావు, చల్లాపల్లి పౌలురాజు, బడుగు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసి సంక్షేమ సంఘం నివాళి

నేతాజి సుభాస్ చంద్రబోస్ వర్ధంతి సందర్భంగా ఆదివాసి సంక్షేమ సంఘం శుక్రవారం ఆయనకు నివాళి అర్పించింది. రాష్ట్ర కార్యదర్శి తిరువీధుల శంకరప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయ సూపరింటెండెంట్ జి.శ్రీరామమూర్తి పాల్గొని నేతాజి విగ్రహానికి పుష్పాంజలి ఘటించి, ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కారుమంచి ఏసుపాదం, జంపాని శ్రీనివాసరావు, డేగల ప్రసాద్, పి.వెంకటేశ్వరరావు, చలంచర్ల వెంకటేశ్వర్లు, పద్మరాజు, బక్కారోశయ్య, ఎస్.శ్రీనివాసరావు, ఐవి.శ్రీనివాసరావు, జాన్‌సురేష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు నిరుద్యోగులకు రుణ మేళా

ఆఫీసర్స్ వాయిస్


కాళీవరప్రసాద్, ఎంపీడీవో

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఉదయం 10గంటలకు రుణమేళా జరుగుతుంది. పిట్టలవానిపాలెం మండల పరిధిలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు, ముస్లిం, క్రిస్టియన్ వర్గాల కోసం దీనిని ఏర్పాటుచేశారు. 2017-2018 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఆన్‌లైన్ చేసిన దరఖాస్తు దారులు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ఫారం, ఆధార్‌కార్డుతో రుణమేళాకు హాజరుకావాలి. ఎస్సీ కార్పొరేషన్‌కు 52, ఎస్టీ కార్పొరేషన్ 12, బీసీ కార్పొరేషన్‌కు 53, కాపుకార్పొరేషన్‌కు 33, ముస్లిం మైనార్టీకి 21, క్రిస్టియన్ మైనార్టీకి ఒకటి బ్యాంక్ యూనిట్ టార్గెట్లు. **(పిట్టలవానిపాలెం)**

రేపు వయోజనులకు ఎన్ఐవోఎస్ పరీక్షలు

పిట్టలవానిపాలెం : ఈ నెల 20వ తేదీన మండలంలోని 14 పంచాయతీల పరిధిలో వయోజనులకు ఎన్ఐవోఎస్ పరీక్షలను సాక్షర భారత్ కేంద్రాల్లో నిర్వహిస్తున్నట్లు తెనాలి డివిజన్ పర్యవేక్షకుడు కోణిదల మనోరంజన్‌బాబు తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం సాక్షరభారత్ గ్రామ విలేజ్‌కో ఆర్డినేటర్లతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. హాజరైన ఎంపీడీవో కాళీవరప్రసాద్ మాట్లాడుతూ వయోజన విద్యాకేంద్రం ద్వారా నూతనంగా అక్షరాస్యులైనవారు, చిన్నతనంలో బడిమానేసినవారు గతంలో పరీక్షలు తప్పినవారు ఎవరైనా సరే ఈ పరీక్షలు రాయవచ్చునన్నారు. ఉత్తీర్ణులకు సర్టిఫికెట్లు ఇవ్వనున్నట్లు చెప్పారు.



సాక్షరభారత్ కో ఆర్డినేటర్‌కి పరీక్ష పత్రాలు అందిస్తున్న ఎంపీడీవో కాళీవరప్రసాద్

సినిమా గైడ్

విజయకృష్ణ - నేనే రాజు నేనే మంత్రి
అన్నపూర్ణ - లై
శ్రీనివాస - జయ జానకి నాయక
అలంకార్ - ఫిదా
తిరుమల పిక్చర్ ప్యాలెస్ (కర్లపాలెం) - నేనే రాజు నేనే మంత్రి
విజయలక్ష్మి(ఖాజీపాలెం)
(పిట్టలవానిపాలెం)- జయ జానకి నాయక
వెంకటరమణ పిక్చర్ ప్యాలెస్
(పిట్టలవానిపాలెం)- జయ జానకి నాయక

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో సామాజికపరమైన (వ్యక్తిగతమైనవికాదు) సమస్యలు ఉన్నాయా? అలా ఉన్న సమస్యల గురించి ఫోన్ చేసి ఆంధ్రజ్యోతికి తెలపండి. ఆ సమస్య పరిష్కారానికి సంబంధిత అధికారి దృష్టికి తీసుకువెళ్తాం.

సమయం : ప్రతిరోజు సాయంత్రం 6 నుంచి 8 గంటల మధ్య
ఫోన్ నెంబర్ : 9985411240





బాపట్ల ఫొటోగ్రాఫర్ తన కెమెరాలో బంధించిన చిత్రాలు

బాపట్ల ఫొటోగ్రాఫర్‌కు జాతీయ పురస్కారం

• గిరిజన నేపథ్య ఫొటోలతో పేరొందిన నాగరాజు

బాపట్ల : మండలంలోని ముత్తాయపాలేనికి చెందిన ఫొటోగ్రాఫర్ పీవీఎస్ నాగరాజుకు జాతీయ స్థాయిలో పురస్కారం లభించింది. నాగరాజు తీసిన ఫొటోలకు ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఫొటోగ్రఫీ పాట్నా వారు గౌరవ పురస్కారానికి ఎంపిక చేశారు. గిరిజనుల జీవన విధానంపై చిత్రీకరించిన ఛాయాచిత్రాలకుగాను నలుపు, తెలుపు విభాగంలో ఈ పురస్కారం లభించింది. గిరిజనుల జీవన విధానం తీసిన ఫొటోలను జూలైలో పంపించారు. వీటిని పరిశీలించిన న్యాయ నిర్ణేతలు నాగరాజును పురస్కారానికి ఎంపికచేశారని ఎఫ్ఐపీ జనరల్ సెక్రటరీ డాక్టర్ బికె సిన్హా మెయిల్ ద్వారా అభినందనలు తెలియజేశారు. మారుమూల గ్రామంలో జన్మించి గ్రామీణ స్థితిగతులపై అవగాహనతో తీసిన ఛాయా చిత్రాలకు 17 జాతీయ, మూడు అంతర్జాతీయ అవార్డులు లభించాయి. సుమారు 170 ఫొటోలు ఎంపికయ్యాయి.

బాపట్లకు ఫొటోగ్రఫీలో పేరు తీసుకొచ్చిన నాగరాజును బాపట్ల ప్రగతి ఫొటోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు పి.నాగేశ్వరరావు, ఎం.సుధాకర్, కె.ప్రసాద్, బి.జయరావు, ఎస్.ఏడుకొండలు తదితరులు అభినందించారు.

సంప్రదాయం ప్రకారమే

గాలిగోపుర నిర్మాణం

● ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా సూపరింటెండెంట్ శ్రీలక్ష్మి



18బిపిటి 07ఎ ఫొటోరైటప్ : గాలిగోపురపు నిర్మాణపు నమూనాను పరిశీలిస్తున్న సూపరింటెండెంట్ శ్రీలక్ష్మి

బాపట్ల రూరల్ : సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించి సంప్రదాయబద్ధంగానే గాలిగోపుర నిర్మాణ పనులు నిర్వహిస్తున్నట్లు ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా సూపరింటెండెంట్ శ్రీలక్ష్మి తెలిపారు. పట్టణంలోని మత్సుందరవల్లీరాజ్యలక్ష్మీ సమేత క్షీరభావన్నారాయణస్వామి దేవస్థానం ప్రాంగణంలో ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా చేపట్టిన గాలిగోపురపు నిర్మాణ పనులను పరిశీలించేందుకు శుక్రవారం ఆమె విచ్చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గాలిగోపురపు నిర్మాణం ప్రథమ దశ అనంతరం కొంత జాప్యం జరిగిందని, తిరిగి నిర్మాణ పనులు ప్రారంభించామన్నారు. పురాతన కాలంలో దేవాలయాలను నిర్మించేందుకు ఎలాంటి పదార్థాలు వాడారో వాటినే ఉపయోగిస్తున్నామని, సున్నం, బెల్లం, కరక్కాయ వంటి పదార్థాలను ఉపయోగిస్తున్నామని, వాటితోపాటు కొంత సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటున్నామన్నారు. గుడి పరిసర ప్రాంతాలలో 100 మీటర్ల వరకు ఎలాంటి నిర్మాణాలు చేపట్టకూడదన్న నిబంధనలను కఠినంగా అమలు చేస్తామని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన వారికి తప్పనిసరిగా నోటీసులు జారీ చేసి, చర్యలు తీసుకుంటామన్నారు.

వైభవంగా శ్రావణ శుక్రవార పూజలు

బాపట్ల రూరల్ : పట్టణంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం చందనాలంకరణ చేశారు. ఆర్యవైశ్య సంఘ సభ్యులు ఉదయం ఖడ్గమాల, లలితా సహస్రనామం, అష్టోత్తరం, కుంకమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు అధ్యక్షుడు తటవర్తి నారాయణ, ఉపాధ్యక్షుడు బూర్లె అనీల్‌కుమార్, కార్యదర్శి కోళ్ళపూడి సురేష్, సహాయ కార్యదర్శి వెండూరి రమేష్, కోశాధికారి నాగవరపు కృష్ణమూర్తిలతోపాటు భక్తులు పెద్దఎత్తున పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.



చందన అలంకరణలో శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి

డిగ్రీ స్థాయిలో మార్కెట్ ఓరియంటెడ్ కోర్సులు అవసరం

ఆంధ్ర విశ్వవిద్యాలయం విశ్రాంతాచార్యుడు చిట్టిబాబు

బాపట్ల : డిగ్రీస్థాయిలో మార్కెట్ ఓరియంటెడ్ కోర్సుల బోధన ద్వారా విద్యార్థులకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా అధ్యాపకులు కృషి చేయాలని ఆంధ్ర విశ్వవిద్యాలయం విశ్రాంత గణాంకాచార్యుడు డాక్టర్ ఎం.చిట్టిబాబు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో మూడు రోజులుగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలల అధ్యాపకులకు నిర్వహిస్తున్న శిక్షణ తరగతులు శుక్రవారంతో ముగిశాయి. ముగింపు సభలో డాక్టర్ చిట్టిబాబు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించే విధానాన్ని వారికి వివరించారు. ఇన్సూరెన్స్ ఆర్గనైజేషన్ రంగంలో అందుకు సంబంధించిన కోర్సులలో నిష్ణాతుల అవసరం ఉందన్నారు. అందుకు అనుగుణంగా డిగ్రీ స్థాయిలో విద్యార్థులను తీర్చిదిద్దాల్సిన బాధ్యత అధ్యాపకులపై ఉందని ఆయన తెలిపారు.



అధ్యాపకులకు శిక్షణ ఇస్తున్న డాక్టర్ చిట్టిబాబు

ఈ శిక్షణ కార్యక్రమంలో మానవ వనరుల అభివృద్ధి సంస్థ డైరెక్టర్ జనరల్ డి.చక్రపాణి, డి.బాలాజీ శ్రీనివాస్, జి.నాగేశ్వరరావు, షేక్ నఫీజ్ ఉమర్, వి.శ్రీనివాసరావు, బి.మునిస్వామి తదితరులు పాల్గొన్నారు.

పాల ఉత్పత్తిదారులకు బోనస్ పంపిణీ

బాపట్ల టౌన్ : సంగం డెయిరీకి వచ్చే లాభాలను తిరిగి రైతులకు బోనస్ రూపంలో పంపిణీ చేస్తున్నామని సంగం డెయిరీ డైరెక్టర్ మరీదు వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని గోపాపురంలో 27 మంది రైతులకు రూ.79,130, పూండ్లలో 123మంది రైతులకు రూ.2,89,336, పూండ్లలో అప్పసాని మహేంద్ర సంగం డెయిరీ పాలకేంద్రంలో 25 మంది రైతులకు రూ.56,024, మర్రిపూడిలో 34 మంది రైతులకు రూ.51,895లు పంపిణీ చేశామన్నారు. కర్లపాలెం మండల పరిధిలో నక్కలవారిపాలెంలో 66మంది రైతులకు రూ.1,79,150, యాజలిలో 32మంది రైతులకు రూ.74,994 బోనస్‌గా ఇచ్చామన్నారు. కార్యక్రమంలో సంగం డెయిరీ రూట్ సూపర్ వైజర్లు అంజనేయులు, సందీప్ కృష్ణ, అప్పికట్ల సంగం డెయిరీ మేనేజర్ వెంకటరమణనాయుడు, పూండ్ల నీటి సంఘం అధ్యక్షుడు రావిపాటి రవి, పాల ఉత్పత్తిదారులు, సంగం డెయిరీ సిబ్బంది పాల్గొన్నారు.



బోనస్ పంపిణీ చేస్తున్న సంగం డెయిరీ డైరెక్టర్ మరీదు వెంకటేశ్వర్లు



సామూహిక వరలక్ష్మీ పూజ

పట్టణంలోని శ్రీ శంకర విద్యాలయంలో శుక్రవారం సామూహిక వరలక్ష్మీపూజ నిర్వహించారు. బ్రాహ్మణ సమైక్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పూజ అనంతరం భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. కార్యక్రమాన్ని బి.బాబునాగేంద్ర, మారుతీప్రసాద్, పొట్లూరి ప్రసాద్, కొలను మోహన్, నాగరాజు, చలపతిరావు, మౌళి, కోటేశ్వరశర్మ తదితరులు పర్యవేక్షించారు. **(బాపట్ల)**

అంజనేయుడికి వెండి కవచం సమర్పణ

బాపట్ల టౌన్ : శ్రీరామాలయంలో ఉన్న శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో స్వామికి కేజిన్నర వెండి (విలువ రూ.65వేలు) కవచాన్ని ఉమ్మారెడ్డి అంకమ్మ దంపతులు శుక్రవారం బహూకరించారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, అర్చకస్వామి, ఆర్.శ్రీనివాసచార్యులు, పవన్‌సాయి తదితరులు పాల్గొన్నారు.



స్వామికి వెండి కవచం బహూకరించిన ఉమ్మారెడ్డి అంకమ్మ దంపతులు

పత్రికా ప్రకటన

నా క్లైయింట్ అయిన బాపట్ల టౌన్ కాపురస్థులు మారం సత్యనారాయణ కుమారుడు మారం శివరామకృష్ణ సంజాయిషీ పొంది తెలియజేయునది ఏమనగా నా క్లైయింట్ ది.09-01-2014 తేదీన శ్రీ లక్ష్మీసత్యనారాయణ రైస్‌మిల్ [illegible] 14 సెంట్ల [illegible] దస్తావేజు ద్వారా బాపట్ల కాపురస్థులు (లేటు) పొన్నూరు గోపాల కృష్ణమూర్తి గారి భార్య సరస్వతి గారి వద్ద నుండి కొనుగోలు చేసినారు. అనంతరం నా క్లైయింట్ [illegible] ది.27-09-2014వ సంవత్సరమున [illegible] శ్రీ లక్ష్మీసత్యనారాయణ రైస్‌మిల్‌లోని 14 సెంట్ల [illegible] ద్వారా [illegible] రామయ్య గారి కుమారుడు [illegible] మరియు ఇతరులకు అమ్మటం జరిగినది. అనంతరం పొన్నూరు సరస్వతి మరియు వారి [illegible] వ్యక్తులు [illegible] జరిగినది. నా క్లైయింట్‌ని ఫోను ద్వారా మరియు వ్యక్తిగతంగా బెదిరించుచూ నా క్లైయింట్ యొక్క గౌరవ మర్యాదలకు సమాజంలో భంగం కలిగించే విధముగా అసత్యప్రచారము చేయుచున్నారు. కావున నా క్లైయింట్ తీవ్ర ఆందోళనకు [illegible] గురై ఆయన ఆరోగ్యము [illegible] క్షీణించుచున్నది. కావున నా క్లైయింట్ గౌరవ మర్యాదలకు పొన్నూరు సరస్వతి మరియు ఇతరులు ఏదేమైనా ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గాని హాని తలపెట్టదలచి చూసిన నా క్లైయింట్ తీసుకునే సివిల్ మరియు క్రిమినల్ చర్యలకు బాధ్యులు కాగలరని తెలియపరచటమైనది.

నారదాసు వీరా మహేంద్ర బాబు, అడ్వకేట్,
2/1 బ్రాడీపేట, గుంటూరు. సెల్ : 9885834560

మట్టి గణపయ్యకు కేరాఫ్‌గా ఆంధ్రాప్యారిస్


రసాయనాలు లేని రంగులతో రూపొందిన మట్టి విగ్రహాలు

● తెనాలి నుంచి తెలంగాణ పట్టణాలకు ఎగుమతి
● బొమ్మల తయారీయే వృత్తిగా జీవిస్తున్న 30 కుటుంబాలు
● రసాయనాల్లేని రంగులు వాడుతూ పర్యావరణ పరిరక్షణకు కృషి
● జీవనోపాధికి ప్రభుత్వ ప్రోత్సాహం తోడు

తెనాలి కల్చరల్ : కళలకు కాణాచిగా గుర్తింపు పొందిన తెనాలిలో రంగస్థల, సినీ, శిల్ప, చిత్రకారులకు కొదువలేదు. పూర్వీకుల సంప్రదాయ వృత్తులను కొనసాగిస్తూ ఆత్మ సంతృప్తి పొందుతున్న వారెందరో ఉన్నారు. ఇదే కోవలోకి వస్తారు ఐతానగర్ ముట్లూరి వారి వీధికి చెందిన కళాకారులు. ముట్లూరి వారి వీధిలో 30 కుటుంబాలకు చెందిన కళాకారులు విగ్రహాల తయారీతో జీవనం సాగిస్తున్నారు. బొమ్మల తయారీలో తృప్తి ఉందంటూ గర్వంగా చెబుతున్నారు. వినాయక చవితి సందర్భంగా చేతినిండా పనితో బిజీగా గడుపుతున్నారు. ప్రభుత్వ, ప్రవేటు సంస్థలు, మీడియాలు పర్యవరణ పరిరక్షణపై అవగాహన కల్పించడంతో విగ్రహాల తయారీ శైలిని మార్చుకున్నారు. కెమికల్స్ లేని రంగులను వాడుతున్నారు. రంగులు వేయని మట్టి విగ్రహాలను తయారు చేస్తూ పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తున్నారు. చేబ్రోలు, కొలకలూరు, కృష్ణాజిల్లాలోని ఆత్మకూరు, మైలవరం, తదితర ప్రాంతాల నుంచి విగ్రహాల తయారీకి పనికి వచ్చే మట్టిని తెప్పించుకుంటూ ఆందమైన వినాయక ప్రతిమలను లక్షల సంఖ్యలో తయారు చేస్తున్నారు. కుటుంబంలోని సభ్యులంతా గత నాలుగు నెలలుగా విగ్రహాల తయారీలోనే నిమగ్నమయ్యారు. తెనాలి, ప్రరిసర ప్రాంతాలతోపాటు, హైదరాబాద్, తెలంగాణలోని పలు పట్టణాలకు విఘ్నేశ్వరుడి ప్రతిమలను ఎగుమతులు చేయడం విశేషం. 5 అంగుళాల సైజు నుంచి 12 అడుగుల మట్టి విగ్రహాలను వివిధ రూపాల్లో తయారు చేసున్నారు. శ్రీలక్ష్మీ మహిళా గణపతి మహిళా పొదుపు సంఘం, శ్రీలక్ష్మీ దుర్గా మహిళా పొదుపు సంఘం సభ్యులు ప్రభుత్వం డ్వాక్రా పథకం ద్వారా కల్పిస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకుంటూ మెరుగైన ఉపాధి పొందుతున్నారు. ప్రభుత్వ ప్రోత్సాహంతోనే తాము అధిక సంఖ్యలో విగ్రహాలు తయారు చేసి ఎగుమతులు చేసి ఆదాయం పొందుతున్నట్లు చెప్పారు. ఐతానగర్, సల్తానాబాద్‌లో విగ్రహాల విక్రయ కేంద్రాలు ప్రారంభించారు. ఇప్పటికే విగ్రహాల అమ్మకాలు జోరందుకున్నాయి. పలు స్వచ్ఛంద సంస్థలు మట్టి విగ్రహాలను కొనుగోలు చేసి ప్రజలకు పంపిణీ చేయడంతో తమ ఆదాయం మరింత పెరిగిందని హర్షం వ్యక్తం చేస్తున్నారు. చవితిని పురస్కరించుకుని విజయవాడ రోడ్డులోని 60 అడుగుల మహాగణపతి దేవాయలం వేడుకలకు ముస్తాబవుతోంది.



మట్టి విగ్రహాల తయారీలో ఐతానగర్ కళాకారులు, తెలంగాణకు ఎగుమవుతున్న మట్టి విగ్రహాలు


ముస్తాబవుతున్న మహా గణపతి

పదవి నిలబెట్టుకున్న ముప్పలనేని


● స్వల్ప మెజార్టీతో బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షుడిగా ఎన్నిక
● కార్యదర్శిగా మానం నాగేశ్వరరావు ● అధ్యక్షుడు మినహా మిగిలినవన్నీ మానం ప్యానల్‌కే..

బాపట్ల : బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షుడిగా ముప్పలనేని శేషగిరిరావు మూడు పుష్కరాలుగా తిరుగులేకుండా విజయబావుటా ఎగరేస్తున్నారు. తాజాగా శుక్రవారం నిర్వహించిన ఎడ్యుకేషన్ సొసైటీ ఎన్నికలలో ముప్పలనేని మళ్లీ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. 1981 నుంచి ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికవుతూ వస్తున్న ముప్పలనేని శేషగిరిరావు 1997లో ఒకసారి పోటీని ఎదుర్కోవాల్సి వచ్చింది. ఆ ఎన్నికల్లో విజయం ముప్పలనేనినే వరించింది. ఇలా మూడుపుష్కరాలుగా ముప్పలనేని ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షుడిగా ఆయన కొనసాగుతున్నారు. ఈ ఏడాది ఎడ్యుకేషన్ సొసైటీలో ఏర్పడిన విభేదాలు తారస్థాయికి చేరి సొసైటీలోని కొందరు సభ్యులు ముప్పలనేని నాయకత్వంపై ధ్వజమెత్తారు. నియమ నిబంధనలకు వ్యతిరేకంగా సొసైటీ పనితీరు ఉందని ధ్వజమెత్తారు. కోర్టుకు సైతం వెళ్లారు. కోర్టు ఆదేశాల మేరకు శుక్రవారం సొసైటీ ఎన్నిక నిర్వహించారు. ఎడ్యుకేషన్ సొసైటీలో మొత్తం 153 మంది సభ్యులు ఉన్నారు. వారిలో 135 మంది సభ్యులు ఎన్నికకు హాజరయ్యారు. 134 ఓట్లు చెల్లగా ఒక ఓటు తిరస్కరణకు గురైంది. ఈ ఎన్నికల్లో ముప్పలనేని శేషగిరిరావుకు 75 ఓట్లు రాగా చెన్నుపాటి సోమయ్యకు 59 ఓట్లు వచ్చాయి. ముప్పలనేని 16 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. శుక్రవారం ఉదయం నుంచి రాత్రి వరకు బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన ఈ ఎన్నికలలో ముందుగా అధ్యక్షుడి ఎన్నికకు సంబంధించిన ఓట్ల లెక్కింపు పూర్తి చేశారు. అత్యంత ఉత్కంఠభరితంగా జరిగిన ఈ ఎన్నికలో ముప్పలనేని విజయం సాధించటంతో ఆయన వర్గీయులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పలువురు ప్రముఖులు ముప్పలనేనిని అభినందించారు. విజయం సాధించిన సందర్భంగా ముప్పలనేని మాట్లాడుతూ స్వల్ప మెజార్టీ రావడం బాధ కలిగించిందన్నారు. ఇలాంటి ఫలితాలు రావటం నిజంగా దురదృష్టకరమన్నారు. వచ్చే ఎన్నికల్లో పోటీచేయనని చెప్పారు. 7 కళాశాలలు, 13 వేల మంది విద్యార్థులు, 1000 కోట్ల రూపాయల టర్నోవర్‌తో నడుస్తున్న ఎడ్యుకేషన్ సొసైటీని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని ముప్పలనేని తెలిపారు.



ఎన్నికల్లో పాల్గొన్న ఓటర్లు, (ఇన్‌సెట్‌లో)ముప్పలనేని

కార్యదర్శిగా మానం నాగేశ్వరరావు..



బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ నూతన కార్యవర్గ ఎన్నికల్లో తొలుత తాత్కాలిక అధ్యక్ష పదవికి ఎన్నిక నిర్వహించగా డాక్టర్ జరుగుల సతీష్‌పై పెద్ది సుబ్బారావు ఒక్క ఓటు మెజార్టీతో గెలుపొందారు. అధ్యక్ష ఎన్నిక అనంతరం నిర్వహించిన ఎన్నికలో కార్యదర్శిగా కారుమంచి లక్ష్మీనారాయణపై 34 ఓట్ల మెజార్టీతో మానం నాగేశ్వరరావు మరోసారి గెలుపొందారు. ఆయన గత నాలుగు పర్యాయాలుగా ఎడ్యుకేషన్ సొసైటీ కార్యదర్శిగా పని చేస్తున్నారు. రెండు ఉపాధ్యక్షల పదవులకు నిర్వహించిన ఎన్నికల్లో పులిపాక రఘురాంపై బూర్లె శివరామకృష్ణ 17 ఓట్ల మెజార్టీతో విజయం సాధించగా, తాళ్ళూరి రామకృష్ణపై పాలడుగు పాపారావు ఒక ఓటు మెజార్టీతో గెలిచారు. జాయింట్ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్‌గా డాక్టర్ జరుగుల సతీష్‌పై పంగులూరి భావన్నారాయణ 24 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. కోశాధికారిగా కోళ్ళపూడి కోటేశ్వరరావుపై చంద్రపాటి వెంకయ్య 32 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. శుక్రవారం అర్ధరాత్రి వరకు ఉత్కంఠభరితంగా కొనసాగిన ఎన్నికలలో అధ్యక్షుడిగా ముప్పలేని శేషగిరిరావు గెలుపొందినప్పటికి మిగిలిన వారంతా మానం నాగేశ్వరరావు ప్యానల్‌కు చెందినవారే గెలుపొందారు.

నిరంతర పఠనంతో నైపుణ్యం, ఆత్మవిశ్వాసం

● గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ పార్వతి



కార్యక్రమంలో మాట్లాడుతున్న పార్వతి

నరసరావుపేట టౌన్ : నిరంతరం చదవడం ద్వారా నైపుణ్యం, ఆత్మ విశ్వాసం పెరుగుతుందని, సమస్య పరిష్కారం, వేగంగా నిర్ణయం తీసుకునే శక్తి అలవడతాయని గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ పి.పార్వతి అన్నారు. ఎస్ఎస్ఎన్ కళాశాల ఆడిటోరియంలో శుక్రవారం డివిజన్ స్థాయి ప్రధానోపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో పార్వతి మాట్లాడుతూ విద్యార్థులను పుస్తక ప్రేమికులుగా తయారు చేయాలని, నిరంతరం నేర్చుకొనే వాతావరణాన్ని ఉపాధ్యాయులు పాఠశాలలో సృష్టించాలన్నారు. విద్యార్థులకు చదివిన విషయాలపై పోటీలు నిర్వహించాలన్నారు. ప్రతి విద్యార్థిని ప్రధానమైన వ్యక్తిగా భావించి వారిలో ఏదైనా సాధించగలననే ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు ఉపాధ్యాయులు కృష చేయాలని ఆమె కోరారు. డిగ్రీ, పీజీలు పూర్తి చేసిన వారు సైతం నైపుణ్యం, ఆత్మ విశ్వాసం లేక వెనుకబడిపోతున్నారని, వీటన్నింటికీ పుస్తక పఠనం ఒక్కటే పరిష్కారమన్నారు. డీఈవో కే రఘుకుమార్ మాట్లాడుతూ పల్నాడు ప్రాంతంలో పాఠశాలల నిర్వహణ బాగుందని, ˘ల్లిదండ్రులతో మమేకమై ప్రభుత్వ పాఠశాల లపై నమ్మకం కల్పించాలన్నారు. ఆర్ఎంఎస్ఏ ఉప విద్యా శాఖ అధికారి అంతయ్య మాట్లా డుతూ నిరంతర సమగ్ర మూల్యాంకనం అమలుకు ఉపాధ్యాయులకు, విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఈవోలు ఎం.శంకరరావు, రామకృ ష్ణారావు, పీవీజే రామారావు, ప్రధానోపాధ్యా యులు, ఎంఈవోలు, మోడల్ స్కూల్ హెచ్ఎంలు, కేజీబీవీ ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

కృష్ణపట్నం పోర్టులో 2 లక్షల ఉద్యోగావకాశాలు

● సీఈవో ఎండ్లూరి అనిల్‌కుమార్


మాట్లాడుతున్న సీఈవో ఎండ్లూరి అనిల్‌కుమార్

నూజెండ్ల : యువతకు ఉపాధి కల్పనలో కృష్ణపట్నం పోర్టు ముందుందని పోర్టు సీఈవో ఎండ్లూరి అనిల్‌కుమార్ అన్నారు. స్వగ్రామమైన నూజెండ్ల మండలంలోని కమ్మవారి పాలెం గ్రామాన్ని దత్తత తీసుకున్న ఆయన గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులను శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా అనిల్‌కుమార్ మాట్లాడుతూ గతంలో ఉపాధి కోసం విదేశాలకు వెళ్లే యువత నేడు కృష్ణపట్నం పోర్టుకు ఉపాధి కోసం వస్తోందన్నారు. పోర్టు ద్వారా ప్రత్యక్షంగా 8 వేల మంది, పరోక్షంగా 25 వేలమంది ఉపాధి పొందుతున్నారన్నారు. పోర్టులో నూతన నిర్మాణాలు పూర్తయితే 2 లక్షల వరకు ఉద్యోగాలు అందుబాటులోకి వస్తాయన్నారు. పోర్టు ఆధ్వర్యంలో 6,800 ఎకరాల్లో 35 లక్షల మొక్కలు నాటి పెంచుతున్నామన్నారు. పరిసర ప్రాంతాల కంటే పోర్ట్ ఏరియాలో 2 డిగ్రీల ఉష్ణోగ్రత తక్కువగా ఉండేందుకు పచ్చదనం దోహదపడుతుందన్నారు.

మట్టి విగ్రహాలతో పండుగ జరుపుకుందాం: జైభారత్

నరసరావుపేట టౌన్: మట్టి వినాయక విగ్రహాలతో పండుగ జరుపుకోవాలని జైభారత్ సంస్థ ప్రతినిధి మందలపు విజయలక్ష్మి అన్నారు. శుక్రవారం జైభారత్ పల్నాడు డివిజన్ వినియోగదారుల సంఘం కార్యాలయంలో ఎకో వినాయక క్యాంపియన్ పోస్టర్‌ను ముఖ్య అతిథిగా హాజరై మునిసిపల్ చైర్మన్ నాగసరపు సుబ్బరాయ గుప్తా ఆవిష్కరించారు. పర్యావరణానికి హాని లేకుండా ప్రతి ఒక్కరూ మట్టి వినాయక విగ్రహాలను తయారు చేసి పర్యావరణ పరిరక్షణకు పాటు పడాలన్నారు. ఈ కార్యక్రమంలో కరణం సుబ్బారావు, వినియోగ దారుల సంఘం నాయకురాలు ఘంటా నిర్మలా బోసు, కేవీ చలమయ్య, నాగసరపు నరసింహారావు, బుజ్జమ్మ, దీప్తి, లీలారాణి తదితరులు పాల్గొన్నారు.

కౌన్సిలర్ ఆదేశించాడని కాలువ పనులు నిలిపి వేశారు

- నెల రోజులుగా ముత్తయ్య తోట వాసులకు ఇక్కట్లు
- డయల్ యువర్ చైర్మన్‌కు కాలువ నిర్మించాలని వినతులు



ముత్తయ్య తోటలో నిలిచిపోయిన కాలువ నిర్మాణం

నరసరావుపేట: ప్రగతి పనుల్లోనూ రాజకీయ జోక్యం పెరుగుతున్నది. ప్రజా ప్రతినిధులు అభివృద్ధి పనులు చేపట్టేందుకు సహకరించాల్సి ఉండగా ఇందుకు విరుద్ధంగా పట్టణంలో వ్యవహరిస్తున్నారు. ఒక కౌన్సిలర్ ఆదేశించటంతో మునిసిపల్ అధికారులు కాలువ నిర్మాణ పనులు నిలిపివేశారు. నెల రోజుల క్రితం 33వ వార్డు ముత్తయ్య తోటలో మురుగు కాలువ నిర్మాణం కోసం మునిసిపాలిటీ రోడ్డు మార్జిన్‌లో తవ్వారు. ఈ ప్రాంతంలో ఒకరిద్దరు కాలువ నిర్మించటానికి వీల్లేదని అడ్డుకున్నారు. వీరు కౌన్సిలర్‌ను ఆశ్రయించారు. తాను చెప్పే వరకు కాలువ నిర్మించటానికి వీల్లేదని మునిసిపల్ ఇంజనీర్లకు కౌన్సిలర్ హుకుం జారీ చేశారు. దీంతో చేసేదేమి లేక కాలువ పనులను మునిసిపాలిటీ నిలిపివేసింది. ఈ సమస్యపై పలు మార్లు డయల్ యువర్ చైర్మన్ ఆ ప్రాంత వాసులు ఫిర్యాదు చేశారు. మూడు వారాలుగా ఇదే తంతు కొనసాగుతోంది. కౌన్సిలర్ అడ్డు చెప్పటంతో పనులు నిలిపివేసి మునిసిపల్ ఇంజనీర్లు సదరు ప్రజా ప్రతినిధికి వత్తాసు పలుకుతున్నారు. కాలువ నిర్మాణం నిలిపి వేయటంపై ఇంజనీరింగ్ విభాగం అధికారులను వివరణ కోరగా కౌన్సిలర్ ఆదేశాల మేరకు పనులు నిలిపి వేశామని తెలిపారు. ఈ అంశం చైర్మన్ దృష్టికి వెళ్ళింది. రెండు రోజులుగా దీనిపై సదరు కౌన్సిలర్‌తో చర్చించేందుకు ప్రయత్నిస్తున్నా ఫలితం శూన్యంగా ఉంది. అభివృద్ధి పనులు చేయించాల్సిన కౌన్సిలర్లు పనులను నిలిపి వేయటంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ కాలువ నిర్మించి తమ ఇబ్బందులను తొలగించాలని ఆ ప్రాంత వాసులు పురపాలకులను కోరుతున్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఆరోగ్య శాఖ అధికారి కాశీ విశ్వేశ్వరరావు

జ్వరం వస్తే రక్త పరీక్షలు చేయించుకోవాలి

ఆరోగ్య శాఖ అధికారి కాశీవిశ్వేశ్వరరావు

నరసరావుపేట టౌన్: జ్వరం వస్తే రక్త పరీక్షలు చేయించుకోవాలని ఆరోగ్య శాఖ అధికారి కాశీ విశ్వేశ్వరరావు అన్నారు. పట్టణంలో డెంగ్యూ అనుమానిత కేసు నమోదైన నేపథ్యంలో నవోదయ నగర్‌లోని అంగన్ వాడీ కేంద్రంలో డెంగ్యూ, మలేరియాపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మలేరియాకు అవసరమైన మందులు అందుబాటులో ఉన్నాయన్నారు. పగలు కుట్టే దోమల వలన డెంగ్యూ, రాత్రి కుట్టే దోమల వలన మలేరియా వస్తుందన్నారు. గృహాల్లో ఉన్న ఖాళీ టైర్లు, ట్యూబులు, కొబ్బరి బోండాలు తొలగించాలని, గాబులు వారానికి ఒకసారి శుభ్రం చేయాలన్నారు. కూలర్లు, పూల కుండీలలో ఉండే నీటిలో కూడా డెంగ్యూ దోమ పెరుగుతుందన్నారు. డెంగ్యూ వ్యాధికి వృద్ధులు, పిల్లలు లోనయ్యే అవకాశం ఉందని, లక్షల్లో ఖర్చు పెట్టాల్సిన పరిస్థితి వస్తుందన్నారు. ఎన్టీఆర్ వైద్య సేవల కింద ప్రభుత్వమే ఉచితంగా డెంగ్యూ పరీక్షలు నిర్వహిస్తారన్నారు.

ఈ కార్యక్రమంలో ఏసీడీపీవో స్వరూపరాణి, సూపర్ వైజర్ శాంత కుమారి, అంగన్‌వాడీ ఉపాధ్యాయిని జీ ప్రమీల, మహిళలు పాల్గొన్నారు.



విప్పర్లలో రెవెన్యూ గ్రామ సభలో పాల్గొన్న డిప్యూటీ తహసీల్దార్, ఆర్ఐలు

విప్పర్ల రెవెన్యూ గ్రామ సభకు ఐదు దరఖాస్తులు

రొంపిచర్ల: మండలంలోని విప్పర్ల గ్రామంలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో రైతు సేవలో రెవెన్యూ శాఖపై సమావేశం శుక్రవారం జరిగింది. డిప్యూటీ తహసీల్దార్ షేక్ నాగుల్ మీరా, ఆర్ఐలు మస్తాన్‌వలి, దీక్షితులు పాల్గొన్నారు.

పట్టాదారు పాసు పుస్తకాల కోసం రెండు, అడంగల్ కాపీల కోసం రెండు, చుక్కల భూములపై ఒక దరఖాస్తు అందాయి. వీటిని విచారించి సమస్యలను పరిష్కరిస్తామని డిప్యూటీ తహసీల్దార్ షేక్ నాగుల్ మీరా తెలిపారు. రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న ఈ కార్యక్రమాన్ని రైతులు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వీఆర్వో పాల్గొన్నారు.

మెడికల్ కంపెనీకి జరిమానా

నరసరావుపేట లీగల్: హిమాచల్ ప్రదేశ్‌కు చెందిన ఎమిల్ ఫార్మాస్యూటికల్ లిమిటెడ్‌కు, కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ కే కుమావత్ శర్మలకు ఒక్కొక్కరికి రూ. 10 వేలు జరిమానా విధిస్తూ స్థానిక మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు శుక్రవారం తీర్పు వెలువరించింది. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం వివరాలు ఈ విధంగా ఉన్నాయి. కంపెనీ తమ ఔషధాలను వాడితే కిడ్నీలో రాళ్లు తగ్గుతాని ఔషధ కవరుపై ముద్రించింది. ఈ విధంగా ముద్రించటం చట్ట వ్యతిరేకం కావటంతో ఔషధ తనిఖీ అధికారి పారా రామ్మూర్తి కేసు నమోదు చేశారు. ఈ మేరకు ఆయన కోర్టులో అభియోగపత్రం దాఖలు చేశారు. నిందితుడు నేరాన్ని అంగీకరించటంతో కోర్టు జరిమానా విధించింది.

నేడు టౌన్‌హాల్‌లో రుణమేళ

నరసరావుపేట టౌన్: మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించాల్సిన రుణ మేళ ప్రకాష్ నగర్‌లోని భువనచంద్ర టౌన్ హాల్‌కు మార్చామని ఎంపీడీవో జీ శివ ప్రసాదు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. లబ్ధిదారులందరూ భువనచంద్ర టౌన్‌హాల్‌కు హాజరు కావాలన్నారు.

పంట దిగుబడికి విత్తనమే కీలకం

బాపట్ల రైతు శిక్షణ కేంద్రం వ్యవసాయ అధికారి రమణ



సమావేశంలో మాట్లాడుతున్న ఏవో వెంకట్రామయ్య

గుండ్లపల్లి (నకరికల్లు): పంట దిగుబడికి విత్తన ఎంపిక చాలా కీలకమని బాపట్ల రైతు శిక్షణ కేంద్రం వ్యవసాయ అధికారి కేవీ రమణ రైతులకు తెలిపారు. శుక్రవారం మండలంలోని గుండ్లపల్లిలో గ్రామీణ విత్తన ఉత్పత్తి శిక్షణ కార్యక్రమంలో భాగంగా రైతులకు శిక్షణ నిర్వహించారు. ఈ సమావేశంలో కేవీ రమణ మాట్లాడుతూ విత్తనాలు మొలకెత్తే శాతం, పంట సాంద్రత, విత్తనాల రకం, కేళీలను గుర్తించటం వంటి అంశాల గురించి రైతులకు అవగాహన కల్పించారు. విత్తన శుద్ధికి చేపట్టాల్సిన చర్యలను సూచించారు. సాగుచేసిన పలు పైర్లకు సస్యరక్షణ చర్యలను సూచించారు. రైతులు గ్రామీణ విత్తనోత్పత్తి కార్యక్రమంలో నేర్చుకున్న మెళుకవలను అమలు చేయటం ద్వారా మంచి దిగుబడులు సాధించవచ్చని మండల వ్యవసాయ అధికారి డీ వెంకట్రామయ్య తెలిపారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆర్ సేవ్లా నాయక్, ఎంపీఈవో జాన్ అహమ్మద్, కరాలపాటి వలి, బండారు జైనుల్లా, పలువురు రైతులు పాల్గొన్నారు.

ముఖ్యమైన ఫోన్ నెంబర్లు

శాసన సభ్యుడు	: 9440993399
మునిసిపల్ చైర్మన్	: 9848157403
ఆర్డీవో	: 9849150077
ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్	: 9885334747
బ్లడ్ బ్యాంక్	: 08647- 224455
మునిసిపల్ కమిషనర్	: 9849905831
డీఎస్పీ	: 9440796209
నరసరావుపేట తహసీల్దార్	: 9849904024
నరసరావుపేట ఎంపీడీవో	:9849903369
ఆర్టీసీ డీఎం	: 9959225428
వ్యవసాయ అధికారి	: 8886614117
నీటి పారుదల శాఖ ఎస్ఈ	: 9490757900
పబ్లిక్ హెల్త్ ఈఈ	: 9849906229
పౌర సరఫరాల అధికారి	: 9701027286

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో సామాజికపరమైన (వ్యక్తిగతమైనవి కాదు) సమస్యలు ఉన్నాయా? అలా ఉన్న సమస్యల గురించి ఫోన్ చేసి ఆంధ్రజ్యోతికి తెలపండి. ఆ సమస్య పరిష్కారానికి సంబంధిత అధికారి దృష్టికి తీసుకువెళ్తాం.

సమయం: ప్రతిరోజు సాయంత్రం 6 నుంచి 8 గంటల మధ్య **సెల్ నెంబర్**: 9985411239

సినిమా గైడ్

ఈశ్వరమహల్	గౌతమ్‌నంద
విజేత	ఆనందో బ్రహ్మ
చిత్రాలయ	నక్షత్రం
శారదాంబ	జయ జానకి నాయక
రవికళామందిర్	ఫిదా
లక్ష్మీనరసింహ	నేనే రాజు...నేనే మంత్రి

నరసరావుపేట కూరగాయల ధరలు 1 కిలో రూపాయల్లో

టమోటా:55, బెండ:30, గోరుచిక్కుళ్లు:30, వంకాయలు:40, బీర:30, పచ్చిమిర్చి:40, క్యారెట్:80, బంగాళదుంప:25, దోస:20, దొండ:25, క్యాబేజి:30, కాకర:50, బీట్‌రూట్:50, పెద్ద చిక్కుళ్లు:60, క్యాలీఫ్లవర్:50, కీరదోస:40, సొరకాయ(1):15, ములక్కాయ(1):రూ.10



ప్రధాన తపాలా కార్యాలయం వద్ద ఆందోళన చేస్తున్న గ్రామీణ డాక్ సేవకులు

గ్రామీణ డాక్ సేవకుల ఆందోళన

నరసరావుపేట టౌన్: ఆల్ ఇండియా గ్రామీణ డాక్ సేవక్ యూనియన్ సూచించిన సవరణలతో సహా జీడీఎస్ కమిటీ రిపోర్టును త్వరగా అమలు పరచాలని గ్రామీణ డాక్ సేవక్ యూనియన్ డిమాండ్ చేసింది. శుక్రవారం ప్రధాన తపాలా శాఖ కార్యాలయం వద్ద గ్రామీణ డాక్ సేవక్‌లు ఆందోళన చేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ గ్రామీణ డాక్ సేవకులకు ఎనిమిది గంటలు పని కల్పించి క్రమబద్ధీకరించాలన్నారు. ఢిల్లీ సీఏటీ ప్రిన్సిపాల్ బెంచ్, మద్రాసు సీఏటీ బెంచ్ తీర్పుల ప్రకారం జీడీఎస్‌లకు పెన్షన్ మంజూరు చేయాలన్నారు. టార్గెట్ల పేరుతో గ్రామీణ డాక్ సేవకులను వేదించటం ఆపాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు వై పాపిరెడ్డి, కార్యదర్శి పీవీ నారాయణ, కోశాధికారి సీహెచ్ వెంకటేశ్వర్లు, సీహెచ్ కోటేశ్వర రావు, రమణయ్య, గ్రామీణ డాక్ సేవకులు పాల్గొన్నారు.

కుంకలగుంటలో బొడ్డు రాయి ప్రతిష్ఠ

నకరికల్లు: బొడ్డు రాయి ప్రతిష్ఠను మండలంలోని కుంకలగుంటలో శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. గ్రామంలోని గ్రామ దేవతలందరికీ ప్రత్యేక పూజలు చేశారు. పొంగళ్ళు చేసి మొక్కుబడులు చెల్లించుకున్నారు. గమిడి రాళ్ళకు ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని భక్తి శ్రద్ధలతో ప్రతిష్ఠ ఉత్సవాలను నిర్వహించారు. యువకులు మంగళవాయిద్యాలతో ఊరేగింపుగా గ్రామ వీధుల్లో కుంకుమలు చల్లుకుంటూ ప్రతిష్ఠ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

నేడు షిరిడీ సాయి ఆలయ వార్షికోత్సవం

నకరికల్లు: మండలంలోని చల్లగుండ్ల శివారు సున్నపుబట్టీ వద్ద ఉన్న షిరిడీ సాయి దేవాలయ నాల్గవ వార్షికోత్సవాన్ని శనివారం నిర్వహించనున్నారు. ఆలయ నిర్వాహక కమిటీ ఈ మేరకు ఏర్పాట్లను చేస్తున్నారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొనాలని ఆలయ కమిటీ కోరింది.

వైభవంగా శ్రీనివాసునికి పుష్పార్చన



శ్రీనివాసునికి పుష్పార్చన చేస్తున్న అర్చకులు

నరసరావుపేట: మునిసిపల్ కార్యాలయంలోని శ్రీకల్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రావణ శుక్రవారం పురస్కరించుకొని శ్రీనివాసునికి వైభవంగా పుష్పార్చన జరిగింది. మల్లెలు, గులాబీలు, చామంతులు, లిల్లీలు, తామరలు, బంతి, పలు రకాల పూలతో అలివేలు మంగ పద్మావతి సమేత కల్యాణ వెంకటేశ్వర స్వామికి పుష్పార్చన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో విశేష పూజలు జరిగాయి. భక్తులు పెద్ద సంఖ్యలో పుష్పార్చన పూజల్లో పాల్గొన్నారు. 11వ వార్డు కౌన్సిలర్ ఆధ్వర్యంలో ఈ పూజా కార్యక్రమాలు జరిగాయి.

అతని ఛాయా చిత్రాలు సజీవ దృశ్య కావ్యాలు

- అల్లాబక్షుకు జాతీయ, అంతర్జాతీయ పురస్కారాలు
- అద్భుత ఫొటోగ్రఫీతో రాష్ట్ర వ్యాప్త గుర్తింపు

నరసరావుపేట కల్చరల్: అతను తీసిన ఛాయా చిత్రాలు జీవం తొణికిసలాడుతూ చూపరులను పలకరిస్తాయి...సప్త వర్ణాలతో కంటిని, హృదయాన్ని పులకింపచేస్తాయి. కాంతిని, రంగును సమపాళ్ళలో రంగరించుకొని ప్రకృతి అందాలకు మరింత శోభనిస్తాయి. అతనే పట్టణానికి చెందిన ఫోటో గ్రాఫర్ అల్లాబక్షు. తన సృజనాత్మకతతో కెమేరా అద్భుతాలను ఆవిష్కరిస్తూ ఫోటోగ్రఫీలో తన దైన సంతకాన్ని చేస్తున్న అల్లాబక్షుకు ఇప్పుడు అంతర్జాతీయ ప్రతిభా పురస్కారం వరించింది. ఫోటోగ్రఫీలో నరసరావుపేట పేరు అంతర్జాతీయ స్థాయిలో మెరిసేటట్లు చేశాయి.

పొనుగుపాడు నుంచి ప్రస్థానం...

ఫోటో గ్రఫీలో రెండు దశాబ్దాలుగా సాగుతున్న అల్లాబక్షు సుదీర్ఘ ప్రస్థానం పొనుగుపాడు గ్రామం నుంచి ప్రారంభమైంది. ఆ గ్రామానికి చెందిన ప్రముఖ ఫోటో గ్రాఫర్ రామస్వామి చౌదరి స్ఫూర్తితో 1990లో నరసరావుపేటకు చేరుకొని తన గురువు సాయి రమేష్ శిక్షణలో ఫోటోగ్రఫీలోని మెళకువలను నేర్చుకున్నాడు. ఆ తరువాత తనదైన నిరంతర అధ్యయనం, కృషి, పట్టుదలతో ఫొటోగ్రఫీలో అంచలంచెలుగా ఎదిగాడు. ఈ క్రమంలో ఆయన జాతీయ, రాష్ట్రస్థాయిలలో జరిగే అనేక పోటీలలో బహుమతులను అందుకున్నారు. జాతీయ స్థాయిలో వెడ్డింగ్ ఫోటోగ్రఫీలో జరిగిన ఒక పోటీలో దేశంలోనే 50 మందిలో ఒకడిగా అల్లాబక్షు నిలిచాడు. ఈ ఏడాది జనవరిలో విజయవాడలో నిర్వహించిన మహిళా పార్లమెంటేరియన్ల సదస్సుకు ఆయన సేవలు అందించారు. అమెరికాకు చెందిన తానా సంస్థ నుంచి రెండుసార్లు ఆహ్వానాన్ని అందుకున్నారు. త్వరలో గిరిజన జీవన విధానంపై ఫోటో ఎగ్జిబిషన్‌ను నిర్వహించనున్నారు.



అవార్డుకు ఎంపికైన అల్లాబక్షు ఫోటో తన్మయత్వం



ఓపీ శర్మ నుంచి ప్రశంసా పత్రాన్ని అందుకుంటున్న అల్లాబక్షు

అంతర్జాతీయ పురస్కారం

నరసరావుపేట పట్టణానికి చెందిన ఫొటోగ్రాఫర్ అల్లాబక్షుకు యునైటెడ్ స్టేట్ ఫోటోగ్రఫీ అలయన్స్ అమెరికా వారి అంతర్జాతీయ పురస్కారంతో పాటు ఇండియా ఇంటర్నేషనల్ ఫోటోగ్రఫీ కౌన్సిల్ ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో నిర్వహించిన డిజిటల్ కాంటెస్ట్ 2017లో జాతీయ స్థాయిలో ద్వితీయ, తృతీయ బహుమతులు లభించాయి. మోనోక్రమ్ డిజిటల్ విభాగంలో ద్వితీయ బహుమతి రాగా ఫోటో ట్రావెల్ డిజిటల్ విభాగంలో తృతీయ బహుమతి అందుకున్నాడు. విజయవాడలోని ఆంధ్రా ఆర్ట్స్ అకాడమీ, ఫొటో ఇండియా ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో ఇండియన్ లెజెండరీ ఫొటోగ్రాఫర్ డాక్టర్ ఓపీ శర్మ (న్యూఢిల్లీ) ముఖ్య అతిథిగా పాల్గొని అల్లాబక్షుకు ప్రశంసా పత్రాన్ని, జ్ఞాపికను అందించారు. గత నెలలో అమెరికా వారి ఏఐసీఎస్ అంతర్జాతీయ పురస్కారాన్ని కూడా అల్లాబక్షు అందుకున్నారు. విజయవాడలో జరిగిన కార్యక్రమంలో ఫోటోగ్రఫీ గ్రాండ్ మాస్టర్, ఆంధ్రప్రదేశ్ ఫోటోగ్రఫీ అకాడమీ జనరల్ సెక్రటరీ టీ శ్రీనివాసరెడ్డి, స్తపతి శివనాగిరెడ్డిలు పాల్గొన్నారు.

భూములను ఆన్‌లైన్‌లో నమోదు చేయించుకోండి

తహసీల్దార్ ఎంఎల్ సంజీవ కుమారి

గుండ్లపల్లి (నకరికల్లు): రైతుల భూమలన్నీ ఆన్‌లైన్‌లో నమోదు చేసేందుకు ప్రభుత్వం రైతు సేవలో రెవెన్యూ శాఖ కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టిందని తహసీల్దార్ ఎంఎల్ సంజీవ కుమారి అన్నారు. శుక్రవారం మండలంలోని గుండ్లపల్లి గ్రామంలో రెవెన్యూ గ్రామ సభ నిర్వహించారు. రైతుల నుంచి వచ్చిన దరఖాస్తులను స్వీకరించారు. చుక్కల భూములను ఆర్‌ఎస్‌ఆర్‌లో తనిఖీ చేసి ఫారం-3 అవసరం ఉన్న రైతులను మీసేవలో దరఖాస్తు చేసుకోవాల్సిందిగా సూచించారు. రైతులు తమ భూమి హక్కులను పొందేందుకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో ఈ కార్యక్రమాన్ని అన్ని రెవెన్యూ గ్రామాలలో నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఐ షేక్ జానీ బాషా, వీఆర్వో సైదా, కంప్యూటర్ ఆపరేటర్ సుభానీ, రైతులు పాల్గొన్నారు.

ఫిరంగిపురంలో రెవెన్యూ సదస్సు

ఫిరంగిపురం: ఫిరంగిపురంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం రెవెన్యూ సదస్సు జరిగింది. సదస్సులో తహసీల్దార్ జే పార్థసారథి పాల్గొని మాట్లాడుతూ రెవెన్యూ సమస్యలను తీర్చటానికి రాష్ట్ర ప్రభుత్వం రైతు సేవలో ప్రభుత్వం అనే అంశంపై సదస్సులు నిర్వహిస్తున్నామని ఆయన చెప్పారు. రైతులు తమ సమస్యలపై అర్జీలు ఇస్తే పరిష్కరిస్తామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఆర్‌ఐ హనుమంతరావు, వీఆర్వోలు, సిబ్బంది పాల్గొన్నారు.

నిరుపయోగంగా ఉన్న బోర్ల మూసివేత

నరసరావుపేట రూరల్: వినుకొండ ప్రాంతంలో బోరు బావిలో చిన్నారి పడిన నేపథ్యంలో మండలంలో నిరుపయోగంగా ఉన్న బోర్లను మూసివేస్తున్నారు. దీనిలో భాగంగా ములకలూరు వద్ద పొలంలో ఉన్న బోరు బావిని శుక్రవారం మూసివేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి కేవీఎస్ ప్రసాదు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

శివాలయ నిర్మాణ పనులకు శంకుస్థాపన

ఫిరంగిపురం: మండలంలోని వేమవరం గ్రామంలో నూతనంగా నిర్మించనున్న శివాలయ పనులకు శుక్రవారం శంకుస్థాపన జరిగింది. గుంటూరు అమ్మా ట్రస్ట్‌కు చెందిన బాబా ఈ శంకుస్థాపన చేశారు. భక్తులు సంఘటితంగా ఆలయాన్ని నిర్మించుకోవాలని బాబా కోరారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ నెల 20వ తేదీ సాయంత్రం 6 గంటలకు గ్రామంలో మహా రుద్రాభిషేకం జరగనున్నదని గ్రామ పెద్దలు తెలిపారు. ఈ కార్యక్రమానికి భక్తులు, మహిళలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



వేమవరం శివాలయ
శంకు స్థాపనలో పాల్గొన్న అమ్మా ట్రస్ట్ బాబా

ప్రత్యేక అవసరాల విద్యార్థులను ప్రోత్సహిస్తే ఉత్తమ ఫలితాలు

కాకుమాను: ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులలో ప్రతిభను గుర్తించి ప్రోత్సహిస్తే ఉత్తమ ఫలితాలు వస్తాయని డాక్టర్ శ్యామ్‌శివరావు అన్నారు. స్థానిక ఎంఆర్‌సీ సమీపంలో గల పాఠశాలలో దివ్యాంగులకు శుక్రవారం ఫిజియోథెరపీ నిర్వహించారు. డాక్టర్ శ్యామ్‌శివరావు మాట్లాడుతూ పౌష్టికాహారం, క్రమం తప్పని వ్యాయామం చేయాలని, ఆ విధంగా తల్లిదండ్రులు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థుల ఎత్తు, బరువులను నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగేశ్వరరావు, దయమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వ్యర్థాలతో ఆదాయం : డీఎల్‌పీవో


సమావేశంలో మాట్లాడుతున్న డీఎల్‌పీవో లక్ష్మణరావు

పొన్నూరుటౌన్: గ్రామాల్లో పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించి పంచాయతీలు వాటిని ఆదాయ వనరులుగా మార్చుకోవాలని డీఎల్‌పీవో ఈవీఎల్.లక్ష్మణరావు అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం డీఎల్‌పీవో గ్రామ కార్యదర్శులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరిస్తే ప్రభుత్వం వాటిని కొనుగోలు చేస్తుందన్నారు. కొనుగోలు చేసిన వ్యర్థాలను పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగానికి విక్రయించి రోడ్ల నిర్మాణంలో వినియోగిస్తుందన్నారు. పంచాయతీలు సేకరించే ప్లాస్టిక్‌కు నగదు చెల్లిస్తుందన్నారు. అలాగే వర్షాకాలం ప్రారంభమైనందున గ్రామాల్లో సైడ్‌కాల్వల్లో మురుగునీరు నిల్వ ఉండకుండా పూడికతీత చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రభుత్వం ఆదేశించిన మేరకు సీఆర్‌ఎస్ ఇళ్ల సర్వేను నెలాఖరునాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. మండలంలో ఇప్పటివరకు 20 శాతం మాత్రమే సర్వే పూర్తయిందని, నూరుశాతం పూర్తి చేసేందుకు వేగవంతంగా సర్వేలు నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో టి.శ్రీనివాసరావు, ఈవోపీఆర్డీ రామచంద్రరావు, గ్రామకార్యదర్శులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల బలోపేతానికి ప్రభుత్వం చర్యలు : ఎంపీపీ


అంగన్‌వాడీ భవనానికి శంకుస్థాపన చేస్తున్న ఎంపీపీ సీతమ్మ తదితరులు

పొన్నూరుటౌన్: గర్భిణులు, చిన్నారులకు పౌష్టికాహారాన్ని అందచేసే అంగన్‌వాడీ కేంద్రాలను బలోపేతం చేయటానికి ప్రభుత్వం చర్యలు తీసుకుందని ఎంపీపీ బొర్రు సీతమ్మ అన్నారు. మండల పరిధిలోని మాచవరం, దండమూడి గ్రామాల్లో నూతన అంగన్‌వాడీ భవనాల నిర్మాణానికి శుక్రవారం భూమిపూజ చేసి శంకుస్థాపన చేశారు. ఎంపీపీ సీతమ్మ మాట్లాడుతూ మండలంలోని 29 గ్రామాల్లో 85 అంగన్‌వాడీ కేంద్రాలున్నాయి. వీటిలో అత్యధిక కేంద్రాలకు సొంతభవనాలు లేవని గుర్తించారన్నారు. ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ గ్రామాల్లో స్థలాలను సూచిస్తూ అంగన్‌వాడీలకు సొంత భవనాలు సమకూర్చేందుకు నిధులు మంజూరు చేయిస్తానని ఇప్పటికే పలుమార్లు తెలిపినట్లు చెప్పారు. ప్రస్తుతం ఐదు కేంద్రాలకు నిధులు మంజూరైనందున త్వరిత గతిన భవన నిర్మాణాలు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. మిగిలిన గ్రామాల్లో అంగన్‌వాడీ కేంద్రాలకు స్థలాలు సమకూరిస్తే సొంత భవనాలు నిర్మించేందుకు కృషి చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ ప్రాజెక్ట్ సీడీపీవో డి.సుజాతాదేవి, తహసీల్దార్ ఆర్‌వి రమణా నాయక్, ఎంపీడీవో టి.శ్రీనివాసరావు, సంగం డెయిరీ డైరెక్టర్ బొర్రు రామారావు, ఏఎంసీ మాజీ చైర్మన్ మాదల వెంకటేశ్వరరావు, మాజీ వైస్ చైర్మన్ బండ్లమూడి బాబూరావు, వివిధ గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి విరాళం


ఎంపీపీ ముద్దన నగరాజకుమారికి విరాళాన్ని అందచేస్తున్న దాతలు

పెదనందిపాడు: స్థానిక కొత్తపాలెం పాఠశాల అభివృద్ధికి దాత శుక్రవారం విరాళాన్ని అందచేశారు. ఎంపీపీ ముద్దన నగరాజకుమారికి దాత, ప్రవాసాంధ్రుడు పి.నరసింహారావు, లక్ష్మీలు రూ.20 వేల నగదును అందచేశారు. పాఠశాలలో అధునాతన హంగులతో మెరుగైన విద్యను విద్యార్థులకు అందిస్తున్న తీరును చూసి ఆకర్షితులైై దాతలు చేయూతనందిస్తున్నారన్నారు. అనంతరం దాతలను దుశ్శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం జవహర్‌రాణి, ఉపాధ్యాయులు శివయ్య పాల్గొన్నారు.

మాంటిస్సోరి విద్యార్థికి ట్రిపుల్ ఐటీలో సీటు


వేముల మోహన్

పెదనందిపాడు: స్థానిక లయన్స్ మాంటిస్సోరి పాఠశాలలో గతేడాది పది జీపీఏ సాధించిన వేముల మోహన్ ట్రిపుల్ ఐటీలో సీటు సాధించినట్లు హెచ్ఎం ఎన్.రమణీశ్వరి శుక్రవారం తెలిపారు. ఈ విద్యార్థి నూజివీడు ట్రిపుల్ ఐటీ కళాశాలలో సీటుకు ఎంపికైనట్లు చెప్పారు. విద్యార్థిని పాఠశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ దాసరి శేషగిరిరావు, కోశాధికారి అరవపల్లి కృష్ణమూర్తి, అకడమిక్ అడ్వైజర్ రాఘవయ్య, పాలకవర్గ సభ్యులు విద్యాసాగర్ గుప్తా, ఉపాధ్యాయులు అభినందించారు.

కమలేష్ చంద్రకమిటీ నివేదిక అమలు చేయాలి



కోర్కెలు పరిష్కరించాలని ర్యాలీ చేస్తున్న గ్రామీణ డాక్ సేవక్ యూనియన్ సభ్యులు

పొన్నూరు: గ్రామీణ తపాలా ఉద్యోగులను కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేస్తూ ఆలిండియా గ్రామీణ డాక్ సేవక్స్ యూనియన్ ఇచ్చిన పిలుపు మేరకు శుక్రవారం పట్టణంలో పొన్నూరు శాఖ గ్రామీణ డాక్ సేవక్స్, ఇతర యూనియన్ సభ్యులు నల్లరిబ్బన్లు ధరించి ర్యాలీ నిర్వహించారు. తొలుత స్థానిక సబ్ పోస్టాఫీస్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామీణ డాక్ సేవక్స్ యూనియన్ తెనాలి డివిజన్ శాఖ అధ్యక్షుడు బి.కిరణ్‌కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వానికి కమలేష్ చంద్ర కమిటీ ఇచ్చిన నివేదికను అమలు చేయాలని కోరారు. ఈ నెల 16వ తేదీ నుంచి గ్రామీణ, పట్టణంలోని డాక్ సేవక్స్ నిరవధిక సమ్మె ప్రారంభించామని తెలిపారు. గ్రామీణ డాక్ సేవక్స్ కనీస వేతనం రూ.18 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

తెనాలి రెవెన్యూ డివిజన్‌లోని, గ్రామీణ డాక్ సేవక్స్ నిరవధిక సమ్మెలో 90 శాతం ఉద్యోగులు పాల్గొన్నారని ఆయన తెలిపారు. ఈ ర్యాలీలో గ్రామీణ డాక్ సేవక్స్ యూనియన్ కార్యదర్శి మేడ ఏసు, ఉపాధ్యక్షుడు డి.మల్లికార్జునరావు, కోశాధికారి ఎం.సాంబశివరావు, సభ్యులు ఎండీ గౌస్, బి.శివనాగేశ్వరరావు, షేక్ రషీద్ పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో సామూహిక వరలక్ష్మి వ్రతాలు


ప్రత్యేక పూజలందుకున్న శ్రీరాజ్యలక్ష్మి అమ్మవారు

పొన్నూరు టౌన్: పట్టణంలోని ఆలయాల్లో శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకుని సామూహిక వరలక్ష్మి వ్రతాలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. శ్రావణ మాసం చివరి శుక్రవారం సందర్భంగా మహిళలు ఆలయానికి పెద్దసంఖ్యలో తరలివచ్చారు. పురాణ ప్రసిద్ధి చెందిన శ్రీసుందరవల్లీ రాజ్యలక్ష్మి సమేత, శ్రీసాక్షిభావన్నారాయణస్వామి ఆలయంలో సామూహిక వరలక్ష్మి వ్రతాలు వైభవోపేతంగా జరిగాయి. ఆలయ అర్చకులు పరాశరం రఘు, ప్రసాద్ ఆధ్వర్యంలో వరలక్ష్మి వ్రతాలను నిర్వహించారు. అమ్మవారి ఉత్సవ మూర్తుని ప్రత్యేకంగా వేదికపై ప్రతిష్ఠించి మహిళలు చేత వరలక్ష్మి వ్రతాలు నిర్వహించారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా మహిళలు ఈ సామూహిక వరలక్ష్మి వ్రతాల్లో పాల్గొన్నారు. అలాగే పట్టణ శివారులో వెంచేసి ఉన్న శ్రీకనకదుర్గ భవానీ ఆలయంలో సామూహిక వరలక్ష్మి వ్రతాలు జరిగాయి. పట్టణంలోని శ్రీతోటమ్మతల్లి ఆలయం, శ్రీకన్యకాపరమేశ్వరి ఆలయం, తదితర ఆలయాల్లో శుక్రవారపు పూజలు నిర్వహించగా మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

వైభవ లక్ష్మిగా ...

పెదనందిపాడు: స్థానిక వాసవీ కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా కన్యకా పరమేశ్వరి అమ్మవారు వైభవ లక్ష్మిగా భక్తులకు దర్శనమిచ్చారు. అర్చకులు కందిబోట్ల శ్రీనివాసశర్మ భక్తులచే సామూహిక లక్ష గాజుల సుహాసిని పూజ నిర్వహించారు. ఈ పూజల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని దర్శించుకున్నారు. కార్యక్రమాలను కమిటీ నిర్వాహకులు పర్యవేక్షించారు.


సామూహిక వరలక్ష్మి వ్రతాల్లో పాల్గొన్న మహిళలు


పెదనందిపాడులో పూజలు నిర్వహిస్తున్న మహిళలు

నేత్రపర్వంగా గరుడోత్సవం


గరుడ వాహనంపై ఊరేగుతున్న స్వర్ణ వేంకటేశ్వరస్వామి

పొన్నూరు టౌన్: శ్రీపద్మావతీ గోదాదేవి సమేత శ్రీస్వర్ణ వేంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం స్వామివారి గరుడోత్సవం నేత్రపర్వంగా సాగింది. ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై స్వామివారి గరుడ వాహనాన్ని ఉంచి నగరోత్సవం నిర్వహించారు. శ్రీపద్మావతీ గోదాదేవి సమేతంగా శ్రీస్వర్ణ వేంకటేశ్వరస్వామి గరుడ వాహనంపై ఆశీనులై భక్తులను అలరించారు. సాయంత్రం ఆలయంలో మహాశాంతి హోమం, బలిహరణ కార్యక్రమాలను జరిపారు. రాత్రికి స్వామివారి రథోత్సవం కన్నుల పండువగా సాగింది. సాంప్రదాయ డప్పువాయిద్యాలు, మహిళల కోలాటాల మధ్య రథోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఉత్సవ ఏర్పాట్లను ఈవో యార్లగడ్డ రాధాకృష్ణ, పాలకమండలి చైర్మన్ చీమకుర్తి నాగభూషణరావు, ఆలయ అర్చకులు రొంపిచర్ల రాజాకృష్ణమాచార్యులు పర్యవేక్షించారు. ఉత్సవాల్లో ఆలయ నిర్మాణ దాతలు పాల్గొని పూజలు నిర్వహించారు.

సినిమా గైడ్

శ్రీలక్ష్మి	నేనే రాజు నేనే మంత్రి
వీపీఎస్	లై
శ్రీనివాస	జయ జానకి నాయక
సుబ్బరాయ	నక్షత్రం

ప్రత్తిపాడు వార్తలు

అద్దెంకమ్మ తల్లి దేవాలయంలో సామూహిక పూజలు

ప్రత్తిపాడు: శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని శుక్రవారం మండల పరిధిలోని పలు దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానికంగా ఉన్న అద్దెంకమ్మ తల్లి దేవాలయంలో మహిళలు సామూహిక పూజలు నిర్వహించారు. ఉదయాన్నే పుణ్య స్నానాలు ఆచరించి నియమ నిష్టలతో దేవాలయాలలో పూజలు నిర్వహించారు.


అద్దెంకమ్మ తల్లి దేవాలయంలో సామూహిక పూజలు నిర్వహిస్తున్న మహిళలు

రైతు సమస్యలకు తక్షణ పరిష్కారం : ఎంపీపీ

పొన్నూరుటౌన్: రెవెన్యూ గ్రామసభల ద్వారా రైతు సమస్యలకు తక్షణ పరిష్కారం అందిస్తున్నట్లు మండల పరిషత్ అధ్యక్షురాలు బొర్రు సీతమ్మ అన్నారు. మండల పరిధిలోని దండమూడి, ఆరెమండ గ్రామాల్లో శుక్రవారం రెవెన్యూ గ్రామ సదస్సును నిర్వహించారు. ఎంపీపీ సీతమ్మ మాట్లాడుతూ గ్రామాల్లోకే రెవెన్యూ అధికారులు వచ్చి రైతు సమస్యలు తెలుసుకుని పరిష్కరించటం శుభపరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టాదారు పాసు పుస్తకాలు మంజూరైన రైతులకు ఎంపీపీ చేతుల మీదుగా రెవెన్యూ అధికారులు పంపిణీ చేశారు. గ్రామసభల ద్వారా నాలుగు అర్జీలు దాఖలయ్యాయి. గ్రామసభల్లో తహసీల్దార్ ఆర్.వి.రమణానాయక్, ఎంపీడీవో టి.శ్రీనివాసరావు, ఏఎంసీ మాజీ చైర్మన్ మాదల వెంకటేశ్వరరావు, సంగం డెయిరీ డైరెక్టర్ బొర్రు రామారావు, ఆయా గ్రామాల సర్పంచులు, టీడీపీ నాయకులు, రెవెన్యూ సిబ్బంది గ్రామస్థులు పాల్గొన్నారు.


పట్టాదారు పాస్‌పుస్తకాలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ సీతమ్మ తదితరులు

మంత్రి వ్యాఖ్యలపై వైసీపీ నిరసన

ప్రత్తిపాడు: మంత్రి ఆదినారాయణరెడ్డి వ్యాఖ్యలకు నిరసనగా ప్రత్తిపాడులో వైసీపీ నాయకులు నిరసన కార్యక్రమం నిర్వహించా రు. స్థానిక మల్లాయపాలెం సెంటర్‌లో ఉన్న వైఎస్ఆర్ విగ్రహం నుంచి ఆ పార్టీ నాయకులు బస్టాండ్ వరకు పాదయాత్ర నిర్వహించారు. అనంతరం అంబేద్కర్, జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు ఎస్సీ నాయకులు పాలాభిషేకం నిర్వహించారు. మంత్రి ఆదినారాయణరెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ సంతకాలతో కూడిన వినతి పత్రాన్ని రెండు విగ్రహాల వద్ద ఉంచారు. ఈ కార్యక్రమంలో లక్ష్మారెడ్డి, బాపతు వెంకటరమణ, మన్నవ మహీంద్ర, పార్టీ నాయకులు బాపతు శ్రీనివాసరెడ్డి, చెర్లోపల్లి వెంకటేశ్వర్లు, ఏసు, మామిడి అశోక్, సుబ్బారెడ్డి, గుజ్జుల శివారెడ్డి, కుందూరి లక్ష్మారెడ్డి, కొత్తమల్లాయపాలెం సర్పంచ్ వణుకూరి వీరారెడ్డి, ఫ్రాన్సిస్ పాల్గొన్నారు.


అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేస్తున్న వైసీపీ నాయకులు

నేడు రుణ మేళా

పెదనందిపాడు: స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో శనివారం రుణ మేళా నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో షేక్ ఖాజాబీ శుక్రవారం తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు, మైనార్టీ కార్పొరేషన్ నుంచి రుణాలు మంజూరు కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులు రుణమేళాలో పాల్గొనాలని తప్పనిసరిగా ధ్రువీకరణ పత్రాలను తీసుకుంటామని తెలిపారు.

తపాలా ఉద్యోగుల సమ్మె

ప్రత్తిపాడు: ఆలిండియా గ్రామీణ డాన్ సేవక్ ఇండియా ఇచ్చిన పిలుపు మేరకు ప్రత్తిపాడులో తపాలా ఉద్యోగులు సమ్మె నిర్వహించారు. ఉద్యోగులు తమ విధులను బహిష్కరించారు. ఈ సందర్భంగా తపాలా నాయకులు ప్రత్తిపాడు, అబ్బినేనిగుంటపాలెం, కాకుమానులలో సమీక్షా సమావేశాలు నిర్వహించారు.

ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో డివిజన్ సెక్రటరీ అప్పారావు మాట్లాడుతూ గ్రామీణ తపాలా ఉద్యోగులను కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. ఎనిమిది గంటల పనిదినాలు కల్పించి పింఛను సౌకర్యాన్ని కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. తపాలా ఉద్యోగులపై అధికారుల వత్తిడి, వేధింపులను ఆపివేయాలన్నారు. ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్న గ్రామీణ తపాలా ఉద్యోగులపై ప్రభుత్వం కరుణ చూపాలని లేకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి ఎం వెంకటేశ్వరరావు, రాజ, పాల్గొన్నారు.



ప్రత్తిపాడులో సమ్మె నిర్వహిస్తున్న తపాలా ఉద్యోగులు

23న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ రుణమేళా

వట్టిచెరుకూరు: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఈ నెల 23న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ రుణమేళా నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో సుధాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటివరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న వారు రేషన్ కార్డు, ఆధార్, కుల ధ్రువీకరణ పత్రాలతో ఉదయం 10 గంటలకు కార్యాలయంలో హాజరుకావాలన్నారు.

చిరుజల్లులతో ఊరట

వట్టిచెరుకూరు: పది రోజులుగా ఉదయం సూర్యతాపంతో అల్లాడిన రైతులు, గ్రామస్థులు రెండు రోజుల నుంచి ఆకాశం మేఘావృతమై కురుస్తున్న చిరుజల్లులతో ఊరట చెందారు. వేడిగాలులకు దెబ్బతిన్న వెద పద్ధతిలో ఉన్న వరి నారుమళ్ళు, మిరప నారుమళ్లు వాతావరణంలో వచ్చిన మార్పుతో ఊపిరి పీల్చుకుని కళకళలాడుతున్నాయి. దీంతో రైతుల్లో హర్షం వ్యక్తమవుతోంది.

నదుల రక్షణ గురించి అవగాహన కల్పించాలి

చేబ్రోలు: నదుల రక్షణ గురించి విద్యార్థులకు, ప్రజలకు అవగాహన కల్పించాలని ఇషా ఫౌండేషన్ గుంటూరు శాఖ వాలెంటర్ సిహెచ్ జగదీష్ తెలిపారు. చేబ్రోలు ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం నదుల రక్షణపై విద్యార్థులకు ఫౌండేషన్ వాలెంటర్లు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. చెట్లు అంతరించిపోతున్నందున వర్షాలు కూడా ఎక్కువ గా పడటంతో నదుల్లో నీరు అడుగంటిపోతుందని జగదీష్ ఆందోళన వ్యక్తం చేశారు. నదులకు రెండువైపులా కిలో మీటరు దూరం వరకు మొక్కలు నాటితే వర్షపాతం పెరుగుతుందన్నారు. తమ ఫౌండేషన్ దేశవ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తుందని, గాంధీ జయంతి నాటికి ప్రధానమంత్రి దృష్టికి ఈ విషయాన్ని తీసుకుని వెళ్ళి మొక్కలు నాటి పెంచే కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు పరిచేవిధంగా కృషి చేస్తున్నామన్నారు. వాలెంటర్ అలేఖారావ్, ప్రిన్సిపాల్ కొత్తపల్లి హరిబాబు, కళాశాల కార్యదర్శి రావిళ్ళ వెంకటకృష్ణయ్య, డైరెక్టర్లు నిమ్మగడ్డ వెంకట్రావు, గొట్టిపాటి బాలమస్తానయ్య కార్యక్రమంలో పాల్గొన్నారు.



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న వాలెంటర్

గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలి

అన్నపర్రు (పెదనందిపాడు): రైతుల సమస్యల పరిష్కారం కోసం నిర్వహించే గ్రామసభలను సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ కె.మోహన్‌రావు అన్నారు. మండల పరిధిలోని అన్నపర్రు పంచాయతీ ఆఫీస్ వద్ద శుక్రవారం రైతు సేవలో రెవెన్యూ శాఖ కార్యక్రమాన్ని నిర్వహించారు. తహశీల్దార్ మాట్లాడుతూ గ్రామంలోని భూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించటం జరుగుతుందన్నారు. అడంగల్ మార్పు కోసం ఆరు అర్జీలు, పాస్‌బుక్ కోసం ఒక అర్జీ, కౌలు రైతు కార్డుల కోసం రెండు అర్జీలు వచ్చినట్లు ఆయన చెప్పారు. కార్యక్రమంలో సర్పంచి కొల్లా ఉమామహేశ్వరి, ఎంపీటీసీ కొల్లా రత్తయ్య, వీఆర్వో మోజేష్ పాల్గొన్నారు.


అర్జీలను స్వీకరిస్తున్న తహసీల్దార్ కె.మోహన్‌రావు

ఆంగ్లభాష అవసరాన్ని గుర్తించాలి

పొన్నూరుటౌన్: నేటి పోటీ ప్రపంచంలో ఆంగ్లభాష ప్రాముఖ్యతను, అవసరాన్ని విద్యార్థులు గుర్తించాలని అర్బన్ సీఐ కోదాటి కోటేశ్వరరావు అన్నారు. స్థానిక నారాయణ ఇంగ్లీషు మీడియం హైస్కూల్‌లో శుక్రవారం ఇంగ్లీష్ క్లబ్ ఏర్పాటు, విద్యార్థులతో క్యాబినేట్ ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అర్బన్ సిఐ కోటేశ్వరరావు విద్యార్థులకు ఇంగ్లీషు భాష, భారతీయ ప్రజాస్వామ్యం, ప్రాముఖ్యతను తెలియచేశారు. అనంతరం ఎన్నికైన విద్యార్థులకు కాబినెట్ నియామక ప్రశంసా పత్రాలను అందచేశారు. ఈ కార్యక్రమంలో నారాయణ విద్యాసంస్థల గుంటూరు డివిజన్ డీన్ ఆర్.పవన్‌కుమార్, ప్రిన్సిపల్ కె.కిరణ్‌కుమార్, ఏవో ఎం.సాంబశివరావు, ఇఆర్‌సి నవీన్, ఎఆర్‌సి బేబీరాణి, విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


ప్రశంసా పత్రాలు అందచేస్తున్న నారాయణ విద్యాసంస్థల నిర్వాహకులు

అక్రమ పదోన్నతులపై విచారణ చేపట్టాలి

● సీఎంకు వినతి పత్రం అందజేసిన మున్సిపల్ ఇంజినీర్స్ అసోసియేషన్

పొన్నూరు: నకిలీ డిగ్రీలు, డిప్లొమాలతో పదోన్నతులు పొందిన వ్యవహారంపై సీబీసీఐడీ, ఏసీబీ అధికారులతో విచారణ చేపట్టాలని కోరుతూ సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు ఏపీ పబ్లిక్ హెల్త్ మున్సిపల్ ఇంజినీర్స్ అసోసియేషన్ ప్రతినిధులు శుక్రవారం వినతిపత్రం అందచేశారు. గుర్తింపు లేని యూనివర్సిటీల నుంచి చెల్లని డిగ్రీలు, డిప్లొమాలు సంపాదించి ప్రజారోగ్య, పురపాలక సంఘం సాంకేతిక ఇంజినీరింగ్ శాఖలలో కొంతమంది పదోన్నతులు పొంది వివిధ విభాగాల్లో పనిచేస్తున్నారని వారు పేర్కొన్నారు. ఆయా యూనివర్సిటీల్లో జారీచేసిన డిగ్రీలు, డిప్లొమాలకు ఏ విధమైన గుర్తింపు లేదన్న సమాచారంతో కూడిన వినతిపత్రాన్ని అసోసియేషన్ అధ్యక్షుడు, పొన్నూరు మున్సిపల్ డీఈఈ పి.సాంబశివరావుచౌదరి, ఉపాధ్యక్షుడు ఎం.శ్రీనివాసరావు, సభ్యులు సీఎంకు అందజేశారు. చెల్లని డిప్లొమా, డిగ్రీలతో పదోన్నతులు పొందిన ఇంజినీరింగ్ అధికారులపై చర్యలు తీసుకోవాలని సాంబశివరావుచౌదరి కోరారు.


పి.సాంబశివరావుచౌదరి

23న కామన్ క్రెడిట్ క్యాంప్

నగరం: ఓబీబీఎంఎస్ ద్వారా రుణాలకు లబ్ధిదారుల ఎంపిక చేసేందుకు ఈ నెల 23న మండల పరిషత్ కార్యాలయంలో కామన్ క్రెడిట్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ఉప్పలపు గణేష్‌బాబు తెలిపారు. రుణాల కొరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు, మైనార్టీలకు చెందిన అభ్యర్థులందరూ జాయింట్ కమిటీ ఎదుట హాజరు కావాలన్నారు. పంచాయతీ కార్యదర్శులు ఆయా పంచాయతీల్లో చాటింపుతో అభ్యర్థులకు తెలియచేయాలని ఆయన ఆదేశించారు. మండల పరిధిలోని అన్ని బ్యాంక్‌ల మేనేజర్లు వీలు కలిగించుకుని క్రెడిట్ క్యాంప్‌కు హాజరు కావాలని కోరారు. ఎంపీటీసీలు, గ్రామ సర్పంచ్‌లు కామన్ క్రెడిట్ క్యాంప్ గురించి ప్రచారం నిర్వహించాలన్నారు.

పౌర సరఫరాల్లో పారదర్శకత పెరగాలి

జిల్లా పౌర సరఫరాల శాఖాధికారి చిట్టిబాబు


సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా పౌర సరఫరాల శాఖాధికారి చిట్టిబాబు

రేపల్లె: ప్రభుత్వం పౌర సరఫరాల శాఖ ద్వారా అందిస్తున్న నిత్యావసర వస్తువులు, ప్రజా పంపిణీ సరుకులు పంపిణీలో పారదర్శకత పాటించాలని జిల్లా పౌరసరఫరాల శాఖాధికారి ఈ.చిట్టిబాబు అన్నారు. శుక్రవారం రేపల్లె మండలంలో ఆయన పర్యటించి గ్యాస్ సరఫరా కేంద్రంలో రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యాహ్న భోజనం, ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాలు, హాస్టల్స్‌కు ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్యాస్ సమృద్ధిగా అందిస్తారన్నారు. వసతి గృహాల నిర్వాహకులు బియ్యం పౌరసరఫరాల శాఖ లోగో ఉన్న వంద కేజీల బస్తాలను మాత్రమే గుర్తించి తీసుకోవాలన్నారు. అదేవిధంగా అయిదు కేజీల గ్యాస్ బండ ఉన్న వారు 14.2 కేజీలుగా మార్పు చేసుకోవాలన్నారు. ప్రజాపంపిణీ దుకాణాల్లో తూనికలు, కొలతల్లో అవకతవకలు జరిగితే అట్టివారిని సహించేది లేదని హెచ్చరించారు.

కార్యక్రమంలో ఎంపీపీ కారుమూరు జ్యోతి, తహసీల్దార్ ఎన్వి రమణకుమారి, గ్యాస్ ఏజెంట్లు, డీలర్లు పాల్గొన్నారు.

కార్పొరేషన్ రుణాలను సద్వినియోగం చేసుకోండి

స్పెషలాఫీసర్ వెంకటేశ్వర్లు


దరఖాస్తులను పరిశీలిస్తున్న స్పెషలాఫీసర్ వెంకటేశ్వర్లు, బ్యాంకు అధికారులు

నిజాంపట్నం: బడుగు, బలహీన, వెనుకబడిన తరగతుల ప్రజల ఆర్థికాభివృద్ధి చెందేవిధంగా ప్రభుత్వం అందించే కార్పొరేషన్ రుణాలను సద్వినియోగం చేసుకోవాలని స్పెషలాఫీసర్ ఆర్.వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం నిజాంపట్నం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన రుణమేళా కార్యక్రమంలో ఆయన పాల్గొని దరఖాస్తులను పరిశీలించారు. 2017-18 సంవత్సరానికి గాను రుణాలు పొందేందుకు దరఖాస్తు చేసుకున్న వారు ఇంటర్వ్యూలకు హాజరై పత్రాలను అధికారులకు అందించారు. నిజాంపట్నం మండలానికి గాను ఆయా బ్యాంక్‌ల పరిధిలో బీసీ 53, ఎస్సీ 48, ఎస్టీ 12, మైనార్టీ 19, కాపు 73 రుణాలు మంజూరైనట్లు తెలిపారు.

కార్యక్రమంలో ఎంపీడీవో పృద్వీరాజ్, బ్యాంక్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

శ్రావణ శుక్రవారం ప్రత్యేక పూజలు


మల్లెపూల చీర అలంకారంలో గ్రామదేవత బూరగలమ్మ

రేపల్లె: శ్రావణమాసాన్ని పురస్కరించుకుని పట్టణంలోని పలు ఆలయాల్లో సామూహిక వరలక్ష్మి వ్రతాలు నిర్వహించారు. శుక్రవారం గ్రామదేవత శ్రీ బూరగలమ్మ ఆలయంలో అమ్మవారికి 108 బంగారు పుష్పాలతో మహిళలు విశేష పూజలు చేసి కుంకుమ పూజలలో పాల్గొన్నారు. ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఓల్డ్ టౌన్ పాత శివాలయం, శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయం, ఇసుకపల్లి శ్రీ శారదాంబ అమ్మవారి ఆలయంలో అమ్మవారికి మహిళలు కుంకుమ పూజలు నిర్వహించి తమ మొక్కుబడులు చెల్లించుకున్నారు. రాత్రికి గ్రామదేవత బూరగలమ్మ వారికి మల్లెపూలతో ప్రత్యేకంగా చేసిన చీరను అలంకరించి ప్రత్యేక పూజలు, అర్చనలు చేశారు. భక్తులకు ఆలయ కమిటీల ఆధ్వర్యంలో తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి: డీఆర్‌డీఏ పీడీ బాషా

రేపల్లె: సమాజంలో మహిళలు ఆర్థికంగా ఎదిగితే అది వారి కుటుంబాల ఆర్థికాభివృద్ధికి ఉపయోగకరమని డీఆర్‌డీఏ పీడీ షేక్ అబీబ్ బాషా అన్నారు. శుక్రవారం స్థానిక స్త్రీ శక్తి భవన్‌లో ఆర్థిక స్వావలంబన, భవనాలు, బ్యాంక్ రుణాలు, వెలుగు, గ్రామ సంఘాలకు వచ్చే ప్రయోజనాలు వంటి అంశాలపై ఆయా సంఘాల సభ్యులకు, మహిళలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బ్యాంకు రుణాలు తీసుకొని, వాటిని సద్వినియోగం చేసుకొని సకాలంలో తిరిగి చెల్లించేలా కృషి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో కోఆర్డినేటర్ ప్రమీలారాణి, ఏపీఎం రాము పాల్గొన్నారు.

28న బస్సు యాత్రను జయప్రదం చేయండి: జంగాల

రేపల్లె: అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ అగ్రిగోల్డ్ ఏజెంట్స్ అండ్ కస్టమర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న బస్సు యాత్రలో భాగంగా ఈ నెల 28వ తేదీన రేపల్లెకు చేరుకుంటుందని అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు జంగాల అజయ్‌కుమార్ తెలిపారు. శుక్రవారం సాయంత్రం రేపల్లెలో జరిగిన అగ్రిగోల్డ్ ఏజెంట్స్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సమావేశానికి సీపీఐ రేపల్లె ఏరియా కార్యదర్శి జి.బాలాజీ అధ్యక్షత వహించారు. అజయ్‌కుమార్ మాట్లాడుతూ అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయకుండా కుంటి సాకులు చెబుతుందని ఆరోపించారు. బాధితులకు తక్షణమే న్యాయం చేయాలని కోరుతూ శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం నుంచి అనంతపురం జిల్లా హిందూపురం వరకు జరుగుతున్న ఈ బస్సు యాత్రలో భాగంగా ఈ నెల 28వ తేదీన రేపల్లెకు చేరుకుంటుందని, అనంతరం నెహ్రూ విగ్రహం వద్ద బహిరంగ సభ జరుగుతుందన్నారు.

కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పులి సాంబశివరావు, కె.కోటేశ్వరరావు, ఏఐ ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎంవి సుబ్బారావు, సీపీఐ పట్టణ కార్యదర్శి కన్నెగంటి రమేష్‌బాబు, అగ్రిగోల్డ్ ఏజెంట్లు కె.శ్రీనివాసరాజు, గోపిరాజు, ఉమామహేశ్వరరావు, రాము పాల్గొన్నారు.

20న ఎస్టీయూ జిల్లా కార్యవర్గ సమావేశం

రేపల్లె: రాష్ట్రోపాధ్యాయ సంఘం గుంటూరు జిల్లా కార్యవర్గ సమావేశం ఈ నెల 20వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు గుంటూరులోని మల్లయ్యలింగం భవన్‌లో జరుగుతుందని ఎస్టీయూ రాష్ట్ర అసోసియేటివ్ అధ్యక్షుడు కోడె గౌరీశంకర్ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమావేశంలో సీపీఎస్ విధానం రద్దు, సెల్ఫ్ ఫైనాన్స్ ఇండిపెండెంట్ స్కూల్స్ యాక్ట్, ఎయిడెడ్ పాఠశాలల్లో పోస్టుల భర్తీ, కరువు భత్యం చెల్లింపు, పీఆర్సీ ఎరియర్ తదితర అంశాలపై చర్చ జరుగుతుందన్నారు.

సమావేశంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి, ఎస్టీయూ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పాల్గొంటారని, జిల్లాలోని అన్ని మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, రాష్ట్ర, జిల్లా కౌన్సిలర్లు, జోన్ కన్వీనర్లు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

రైతులు తప్పులను సవరించుకోవాలి: తహసీల్దార్

చెరుకుపల్లి: రైతులు రికార్డుల్లో ఉన్న తప్పులను సవరించుకోవాలని తహసీల్దార్ శేషకుమార్ అన్నారు. రైతు సేవలో రెవెన్యూ శాఖ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో గ్రామసభ నిర్వహించారు ఈ సందర్భంగా శేషకుమార్ మాట్లాడుతూ రైతుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలనే సంకల్పంతో ప్రభుత్వం అన్ని విధాల కృషి చేస్తుందన్నారు. రైతుల వ్యక్తిగత రికార్డుల్లో తప్పులు దొర్లినట్లయితే అక్కడికక్కడే సరిచేస్తున్నట్లు ఆయన తెలిపారు. 25 రూపాయలు చెల్లించినట్లయితే పట్టాదార్ పాస్ పుస్తకం వెంటనే పొందవచ్చన్నారు. రైతు సేవలో రెవెన్యూ శాఖ కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

కార్యక్రమంలో డీటీ సుందరమ్మ, ఆర్ఐ సునీత, వీఆర్వోలు రోశయ్య, బేబీ సుజాత, పుల్లయ్య, ఎంఆర్‌కే మూర్తి, డి.వెంకట్రావు, ఈవోపీఆర్ఆర్డీ మోహన్‌రావు పాల్గొన్నారు.

రక్తదానంతో పలువురికి ప్రాణదానం: రవీంద్ర


రక్తదాన శిబిరాన్ని పరిశీలిస్తున్న రవీంద్రబాబు

చెరుకుపల్లి: రక్తదానంతో ఆపదలో ఉన్నవారి ప్రాణాలు కాపాడవచ్చని అఖిల భారత చిరంజీవి యూత్ ఫ్యాన్స్ అధ్యక్షుడు మేకల రవీంద్రబాబు అన్నారు. ఈ నెల 22 జరుగనున్న చిరంజీవి జన్మదినాన్ని పురస్కరించుకుని స్థానిక ఆర్యవైశ్య కల్యాణ మండపంలో చిరంజీవి ఫ్యాన్స్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. రక్తదాన శిబిరాన్ని రవీంద్రబాబు ప్రారంభించి మాట్లాడారు. చిరంజీవి స్ఫూర్తితో అభిమానులు సేవా కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. శిబిరంలో 36 మంది చిరంజీవి అభిమానులు రక్తదానం చేశారు.

కార్యక్రమంలో తెనాలి మార్కెట్ యార్డు చైర్మన్ తోటకూర వెంకట రమణ, ఎస్ఐ రాజేశ్వరరావు, ఎంఆర్‌కే మూర్తి, కే శ్రీనివాస్, జిల్లా చిరంజీవి ఫ్యాన్స్ అధ్యక్షుడు కె.నాంచారయ్య, ఎం భాస్కరరావు, రెడ్డి సాంబశివరావు పాల్గొన్నారు.

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన


అంగన్‌వాడీ భవనానికి శంకుస్థాపన చేస్తున్న ఎంపీపీ వీరయ్య

కొలగానివారిపాలెం (నగరం): రూ.40 లక్షల రూపాయలతో కొలగానివారిపాలెంలో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు ఎంపీపీ విచారపు వీరయ్య శుక్రవారం శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొలగానివారిపాలెంలో పది లక్షల రూపాయలతో, లుక్కావారిపాలెంలో 12 లక్షల రూపాయలతో సీసీ రోడ్లు నిర్మిస్తున్నామన్నారు. కొలగానివారిపాలెంలో 7.5 లక్షలతో అంగన్‌వాడీ భవనాన్ని, పది లక్షల రూపాయలతో శ్మశాన వాటిక పనులు చేపడతామన్నారు. గ్రామంలో ఇప్పటికే 5 లక్షల రూపాయలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణం పూర్తయిందని ఆయన తెలిపారు. గ్రామస్థులు తమవంతు సహకారాన్నందిస్తే తాము చేపట్టిన పనులను తక్షణంగా పూర్తి చేయగలుగుతామన్నారు. గ్రామంలోని సమస్యలను తెలిపితే ప్రజలు సౌకర్యం కోసం అవసరమైన పనులు ప్రాధాన్యక్రమంలో చేపడతామని ఆయన హామీ ఇచ్చారు.

కార్యక్రమంలో సి చలమయ్య, గ్రామ సర్పంచ్ కే వెంకట దుర్గా శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ సి మోతీలాల్, కే రామాంజనేయులు, బీమా శ్రీనివాసరావు, డి సాయిబాబు, కే వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

దళిత ఐక్య పోరాటాలు చేయాలి

సత్తెనపల్లి: రాష్ట్రంలో ఆరు నెలలుగా దళితులపై జరుగుతున్న దాడులపై మాల, మాదిగలు కలిసి దళిత ఐక్య పోరాటాలు చేయాలని మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు గోదా జాన్‌పాల్ శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. రాజ్యాధికారం వైపు దళిత సోదరులు పయనించాలన్నారు. దళితులను ఓటు బ్యాంక్ కోసం రాజకీయ పార్టీలు మాల, మాదిగలను వాడుకుంటున్నాయన్నారు. వర్గీకరణ జరగదని కేంద్ర ప్రభుత్వం ప్రకటనపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ప్రకటన చేసిన వారిలో కె.వెంకయ్య, రమేష్, శ్రీనివాసులు ఉన్నారు.

పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు

పుస్తకాలు చదివే అలవాటు చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ పార్వతి, హాజరైన ఎంఈవోలు

సత్తెనపల్లి: పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు పుస్తకాలు చదివే అలవాటును ఉపాధ్యాయులు నేర్పించాలని రాష్ట్ర గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ పార్వతి సూచించారు. పట్టణంలోని సరస్వతి శిశుమందిర్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం సత్తెనపల్లి సబ్-డివిజన్‌లోని ఎంఈవోలు, ప్రధానోపాధ్యాయులతో వివిధ అంశాలపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.

సదస్సులో పాల్గొన్న పార్వతి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాష్ట్రాన్ని నాలెడ్జ్ రాష్ట్రంగా తయారు చేయాలని చూస్తున్నారన్నారు. అందుకు ఉపాధ్యాయులు కూడా సహకరించాలన్నారు. పాఠశాలల్లో 6వ తరగతి నుంచే విద్యార్థులకు పుస్తకాలు చదివే అలవాటు నేర్పించాలన్నారు. విద్యార్థులకు జ్ఞానాన్ని అందించేవి గ్రంథాలయాలే అన్నారు. వివిధ శుభకార్యాలయాల్లో మంచి పుస్తకాలను బహుమతులుగా ఇవ్వాలన్నారు. 100 మంది స్నేహితులకన్నా ఒక మంచి పుస్తకం చదవటం ఎంతో మంచిదన్నారు. పాఠశాలల్లో ఉన్న పుస్తకాలను విద్యార్థులంతా ఉపయోగించుకునేలా చూడాలన్నారు. డీఈవో రఘుకుమార్ మాట్లాడుతూ పుస్తకం చదవటం ద్వారా జ్ఞానాన్ని సంపాదించవచ్చన్నారు. హైస్కూల్‌లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను సెప్టెంబర్ నెలలో భర్తీ చేస్తామన్నారు. ఉపాధ్యాయులు కొరత ఉన్న పాఠశాలలకు ఎక్కువమంది ఉపాధ్యాయులు ఉన్న పాఠశాల నుంచి తాత్కాలిక డెప్యూటేషన్‌పై ఎంఇఓలు ఉపాధ్యాయులను పంపవచ్చున్నారు. 2017-18 విద్యా ప్రణాళిక గురించి, బయోమెట్రిక్ అంశాల గురించి, చేతుల పరిశుభ్రత, మధ్యాహ్న భోజనం పథకం అమలు, స్వచ్ఛ పాఠశాల, స్కౌట్స్ అండ్ గైడ్స్, బడికొస్తా, అమ్మకు వందనం, ఏటీఎల్ టింకరింగ్ ల్యాబోరేటరీస్ తదితర అంశాల గురించి ఆయన వివరించారు. ప్రధానోపాధ్యాయులు, ఎంఈవోలు విద్యాభివృద్ధికి మరింతగా కృషి చేయాలన్నారు. 10వ తరగతిలో మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులకు ఇవ్వమని మండలానికి 6 చొప్పున 16 మండలాలకు చెందిన ఎంఇఓలకు, ప్రధానోపాధ్యాయులకు 96 ట్యాబ్‌లను పార్వతి, డీఈవో రఘుకుమార్ అందించారు. సమావేశంలో డిప్యూటీ ఈవో రామకృష్ణారావు, ఎంసిహెచ్ అంతయ్య, ముప్పాళ్ళ శంకరరావు, ఎంఈవో శ్రీనివాసరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కుమార్‌రాజా, 16 మండలాల ఎంఈవోలు, ఆయా మండలాల్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

అభివృద్ధికి పెద్దపీట వేసిన ప్రభుత్వం : స్పీకర్ కోడెల



సీసీ రోడ్డును ప్రారంభించిన స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు

గండ్లూరు, అబ్బూరు(సత్తెనపల్లి రూరల్): అభివృద్ధికి ప్రభుత్వం పెద్ద పీట వేసిందని స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు అన్నారు. మండలంలోని గండ్లూరు, అబ్బూరు గ్రామాల్లో శుక్రవారం అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం, భూమి పూజలో స్పీకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితుల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఓసీ కాలనీలతో సమానంగా నేడు ఎస్సీ, ఎస్టీ, బీసీ కాలనీలు అభివృద్ధి చెందుతున్నాయన్నారు. ఈ కాలనీలలో అన్నిరకాల మౌలిక వసతులను ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. రాబోయే కాలంలో గ్రామాల్లో అన్ని సీసీ రోడ్లుగా చేస్తామన్నారు. గండ్లూరులో రూ.12 లక్షలతో నిర్మించిన మూడు సీసీ రోడ్లను, అబ్బూరులో రూ.35 లక్షలతో నిర్మించిన మూడు సీసీ రోడ్లను స్పీకర్ ప్రారంభించారు. రెండు గ్రామాల్లో ఎన్టీఆర్ గృహ నిర్మాణాలకు భూమి పూజ చేశారు. అబ్బూరు అంగన్‌వాడీ భవనానికి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు గొట్టిముక్కల వెంకాయమ్మ, కట్టా రమేష్, చిలకా సత్యం, ఎంపీటీసీ గొర్రెపాటి సుశీల, మేడూరి రవీంద్రబాబు, ఎంపీపీ బొర్రా కోటేశ్వరరావు, టీడీపీ మండల అధ్యక్షుడు మక్కపాటి రామచంద్రరావు, జిల్లా పార్టీ కార్యదర్శి కోమటినేని శ్రీనివాసరావు, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ ఆళ్ళ సాంబయ్య, పార్టీ నేతలు గరికపాటి చిన్న నరసింహారావు, కొనికినేని సత్యనారాయణ, కొల్లు మల్లేశ్వరరావు, భీమినేని వందనాదేవి, బాదరబోయిన వెంకటరావు, గరికపాటి రమేష్, శ్రీనివాసరావు, గొట్టిముక్కల భూపతి, తొరటి వెంకటరావు, మక్కపాటి రవిచంద్ర, మందడపు శ్రీనివాసరావు, ఆలోకం పూర్ణయ్య, నలజాల కృష్ణప్రసాద్, అప్పారావు, శేషయ్య, వినాయకరావు, వక్కంటి అజయ్, పలుశాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఫుట్‌బాల్ జట్టుకు సుగాలీకాలనీ విద్యార్థి ఎంపిక



విద్యార్థి ప్రశాంత్‌కుమార్‌ను అభినందిస్తున్న ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు

సత్తెనపల్లి: జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నల్లపాడులోని లయోలా పబ్లిక్ స్కూల్లో నిర్వహించిన జిల్లా ఫుట్‌బాల్ జట్టు ఎంపికలో సత్తెనపల్లి సుగాలీకాలనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థి కె.ప్రశాంత్‌కుమార్ ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కోడెల రామకృష్ణారావు శుక్రవారం విలేకరులకు తెలిపారు. ఈ నెల 20వ తేదీ నుంచి 23 వ తేదీ వరకు అనంతపురం జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లా జట్టు తరఫున ప్రశాంతకుమార్ పాల్గొంటారని ఆయన తెలిపారు. ప్రశాంత్‌కుమార్‌ను పీఈటీ నరసింహారావు, పీడీ శ్రీనివాసరావు అభినందించారన్నారు.

ఉద్యోగులకు డీఏ పెంపుపై హర్షం

సత్తెనపల్లి: రాష్ట్ర ప్రభుత్వం డీఏ ప్రకటించటం ఉద్యోగులకు సంతోషకరమని ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్ సత్తెనపల్లి శాఖ అధ్యక్షుడు పెండెం మణిరావు అన్నారు. ధరల సూచికకు అనుగుణంగా ఉద్యోగులకు కరువు భత్యాన్ని ప్రభుత్వం అందించటం ఊరటనిచ్చిందన్నారు. ఇది కొంత ఉపశమనం పొందేందుకు ఉపయోగపడుతుందన్నారు. జనవరి 17 నుంచి రావాల్సిన మరో డీఏ చెల్లిస్తే ఉద్యోగులకు ఉపయోగపడుతుందన్నారు.

అంగన్‌వాడీ కార్యకర్తకు అభినందన

పట్టణంలోని 9వ వార్డు మోడల్ అంగన్‌వాడీ కేంద్రంలో అంగన్‌వాడీ కార్యకర్తగా పనిచేస్తూ ఆగస్టు 15న గుంటూరు లో జరిగిన కార్యక్రమంలో జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి అయ్యన్నపాత్రుడు చేతులమీదుగా జిల్లా ఉత్తమ అంగన్‌వాడీ కార్యకర్తగా అవార్డు అందుకున్న మేళం భారతిని స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు అభినందించారు.

న్యాయవాద వృత్తి పవిత్రమైనది

న్యాయవాద వృత్తి అత్యంత పవిత్రమైనదని సీనియర్ న్యాయమూర్తి రవికుమార్ అన్నారు. టి.పూర్ణచంద్రరావు శుక్రవారం న్యాయవ్యాది వృత్తిలో ప్రవేశించిన సందర్భంగా బార్ అసోసియేషన్ హాలులో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ప్రధాన జూనియర్ సివిల్ జడ్జీ ఎస్.జయలక్ష్మి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొల్లా వెంకటేశ్వరరావు, కార్యదర్శులు ఆర్.నరసింహారావు, జొన్నలగడ్డ విజయ్‌కుమార్, న్యాయవాదులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సమాజంలో మంచి గుర్తింపు : సర్పంచ్



హెచ్‌ఎం జయశ్రీని సన్మానిస్తున్న సర్పంచ్ అనురాధ

కట్టమూరు(సత్తెనపల్లి రూరల్): భావిభారత పౌరులను తయారు చేసే ఉపాధ్యాయులకు సమాజంలో ఎప్పటికి మంచి గుర్తింపు ఉంటుందని సర్పంచ్ నందిగం అనురాధ అన్నారు. మండలంలోని కట్టమూరు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేస్తూ బదిలీపై వెళ్ళిన హెచ్‌ఎం జయశ్రీ, సుధారాణి, సుభానిలను సర్పంచ్, విద్యాకమిటీ చైర్మన్ బొగ్గవరపు మాధవరావు ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. సర్పంచ్ మాట్లాడుతూ విద్యాభివృద్ధికి ఉపాధ్యాయులు ఎంతగానో కృషి చేశారన్నారు. ప్రతి ఒక్క విద్యార్థిపై ప్రత్యేక దృష్టి పెట్టి చక్కని విద్యాబుద్ధులు నేర్పారన్నారు. అనంతరం ఉపాధ్యాయులను పూలదండలు, దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందించారు. కార్యక్రమంలో కాలనీవాసులు కొండెపోగు దావీదు, నందిగం వెంకటరావు, ముట్లూరి పిచ్చయ్య, ఉపాధ్యాయుడు వెంకటరావు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉపాధి శిక్షణ మేళాకు హాజరుకావాలి

సత్తెనపల్లి రూరల్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ (స్కిల్ ఇండియా) సహకారంతో శ్రీ టెక్నాలజీస్ వారి ఆధ్వర్యంలో గుంటూరులోని గోరంట్ల వద్ద గల తపస్య బిల్డింగ్‌లో రాష్ట్రంలోని 13 జిల్లాల గ్రామీణ ప్రాంత నిరుద్యోగ యువతీ, యువకులకు దీన్‌దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌసల్య యోజన పథకం కింద వివిధ కోర్సుల్లో మూడు నెలలపాటు వసతి, ఉపాధితో కూడిన శిక్షణ ఇవ్వటం జరుగుతుందని శ్రీ టెక్నాలజీస్ జిల్లా మొబలైజర్ షేక్ బాషా శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 19 నుంచి 27 సంవత్సరాలలోపు వయసు కలిగి ఇంటర్, డిగ్రీ పాస్, ఫెయిల్ అయిన విద్యార్థులకు సొసైటీ రిటైర్డ్ ట్రైనింగ్ ప్రోగ్రాం, సెక్యూరిటీ సర్వీసెస్ హోటల్ మేనేజ్‌మెంట్, హౌస్ కీపింగ్ అటెండెంట్, ఇన్వెంటరీ క్లర్క్, డాక్యుమెంటరీ రైటర్ కోర్సుల్లో శిక్షణ ఇవ్వటం జరుగుతుందన్నారు. శిక్షణ కొరకు ఈ నెల 19, 21 తేదీల్లో మేళా నిర్వహించనున్నట్లు చెప్పారు.

ఆసక్తి గల యువతీ, యువకులు సంబంధిత మార్కుల లిస్టు జిరాక్స్, ఆధార్, రేషన్ కార్డు జిరాక్స్‌లతో పాటు పాసు పోర్టు ఫొటోలతో మేళాకు హాజరుకావాలన్నారు. పూర్తి వివరాలకు 8500433312 నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

చలో విజయవాడను జయప్రదం చేయాలి



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న మున్సిపల్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు

సత్తెనపల్లి: సీఐటీయూ ఆధ్వర్యంలో ఈనెల 22న జరిగే చలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ సత్తెనపల్లి శాఖ గౌరవ అధ్యక్షుడు మామిడి జగన్నాధరావు పిలుపునిచ్చారు. పురపాలక సంఘ కార్యాలయం వద్ద శుక్రవారం కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను యూనియన్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. జగన్నాధరావు మాట్లాడుతూ జీవో నెంబర్ 279ని రద్దు చేయాలని, 151 జీవో ప్రకారం వేతనాలను చెల్లించాలన్నారు. తమ డిమాండ్స్‌తో కూడిన వినతిపత్రాన్ని మున్సిపల్ కమిషనర్‌కు అందించారు. కార్యక్రమంలో సైదులు, సీహెచ్ వెంకయ్య, సత్యవతి, రఘుకుమార్, మరియమ్మ, శివయ్య పాల్గొన్నారు.

మంత్రిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

వెన్నాదేవి(సత్తెనపల్లిరూరల్): దళితులపై మంత్రి ఆదినారాయణరెడ్డి చేసిన వ్యాఖ్యలు దుర్మార్గమని దళిత బహుజన రీసోర్స్ సెంటర్ (డీబీఆర్‌సీ) జిల్లా కో ఆర్డినేటర్ మల్లెల చిన్నప్ప అన్నారు. మండలంలోని వెన్నాదేవిలో శుక్రవారం డీబీఆర్‌సీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ దళితులపై అనుచితంగా మాట్లాడిన మంత్రిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో దావల ప్రేమ్ కుమార్, భట్లూరి కోటేశ్వరరావు, గుజ్జర్లపూడి శ్యాంసన్, గుజ్జర్లపూడి ఇన్నయ్య పాల్గొన్నారు.

సినిమా గైడ్

శ్రీలక్ష్మి టాకీస్	గౌతమ్‌నంద
ఈశ్వరసాయి	నిన్నుకోరి
సాయికృష్ణ	ఫిదా
నాజ్(పేరేచర్ల)	నేనే రాజు నేనే మంత్రి

పట్టణాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతా : స్పీకర్ కోడెల


రైల్వేస్టేషన్ రోడ్డులో వాకింగ్ ట్రాక్ వద్ద మ్యాప్‌ను పరిశీలిస్తున్న స్పీకర్ డాక్టర్ కోడెల

సత్తెనపల్లి: నవ్యాంధ్రప్రదేశ్ రాజధానికి ముఖద్వారమైన సత్తెనపల్లిని రాష్ట్రంలోనే అత్యంత సుందర పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతానని స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు అన్నారు. శుక్రవారం సాయంత్రం పట్టణంలోని 16వ వార్డులో, రైల్వేస్టేషన్ రోడ్డులో రూ.2 కోట్ల 11 లక్షల అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. రైల్వేస్టేషన్ రోడ్డులో వాకింగ్ ట్రాక్ వద్ద చేపట్టనున్న అభివృద్ధి పనుల గురించి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, డీఈ చంద్రశేఖర్‌తో మాట్లాడారు. అభివృద్ధి పనులు వేగవంతం అయ్యేలా చూడాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ యెల్లినేడి రామస్వామి, టీడీపీ పట్టణ అధ్యక్షుడు చౌటా శ్రీనివాసరావు, కౌన్సిలర్లు తోట అంబికా, బచ్చు మనోహర్, మార్కెట్ రాజు, అట్లూరి ధనలక్ష్మి, నందిగం ఆదాం, నేతలు మస్తాన్‌వలి, బత్తుల చంద్రశేఖర్, వక్కంటి అజయ్, హరేకృష్ణ పాల్గొన్నారు.

వాస్తవ రైతులకే గుర్తింపు కార్డులు : ఏడీఎం

సత్తెనపల్లి రూరల్: రైతుబజారులో స్టాల్స్ నిర్వహిస్తున్న వారిలో వాస్తవ రైతులకే గుర్తింపు కార్డులు ఇస్తామని మార్కెటింగ్ శాఖ ఏడీఎం వరలక్ష్మి అన్నారు. సత్తెనపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డులోని రైతుబజారును శుక్రవారం ఆమె సందర్శించారు. స్టాల్స్ నిర్వహిస్తున్న రైతులతో మాట్లాడారు. మీ పేరు, ఊరు, ఏఏ కూరగాయలు పండిస్తున్నారు, ఎంత భూమిలో కూరగాయలు సాగు చేస్తున్నారు అన్న విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఎంతమందికి గుర్తింపుకార్డులు ఉన్నాయని ప్రశ్నించగా గురవయ్య అనే రైతు మర్యాద లేకుండా చెప్పిన సమాధానంతో ఏడీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులతో మాట్లాడేటప్పుడు ఎలా మాట్లాడాలో తెలుసుకో అంటూ రైతుపై మండిపడ్డారు. ఆవరణ అపరిశుభ్రంగా ఉండటంపై ఆమె అసహనం వ్యక్తం చేశారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ రైతుబజారులో అసలు రైతులు ఎవరో నిర్ధారణ కాలేదన్నారు. నిజనిర్ధారణ కొరకు ఉద్యానవన, రెవెన్యూ శాఖల అధికారుల సహకారం తీసుకుంటామన్నారు. వాస్తవ రైతులను గుర్తించి గుర్తింపు కార్డులు జారీ చేస్తామన్నారు. ఆవరణ అపరిశుభ్రంగా ఉందని, ధరల బోర్డు ఏర్పాటు చేయలేదని, ఎక్కువ ధరలకు కూరగాయలు అమ్ముతున్నారనే నిర్ధారణకు వచ్చినట్లు ఆమె చెప్పారు. రైతుబజారులో నెలకొన్న పరిస్థితులపై నివేదిక తయారుచేసి ఉన్నతాధికారులకుఅందించనున్నట్లు ఏడీఎం వరలక్ష్మి చెప్పారు.

సరస్వతి శిశుమందిర్‌లో వరలక్ష్మి వ్రతాలు



వరలక్ష్మి వ్రతాలలో పాల్గొన్న ఉపాధ్యాయులు

సత్తెనపల్లి: సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం వరలక్ష్మి వ్రతాన్ని ఘనంగా నిర్వహించారు. వ్రతం ప్రాధాన్యత గురించి ప్రధానోపాధ్యాయులు మన్నవ ధనలక్ష్మి, పి.బ్రహ్మాచార్యులు వివరించారు. ముందుగా విఘ్నేశ్వర పూజ చేశారు. పూజారులు శ్రీనివాసరావు, రాము శ్రావణమాసం ప్రాధాన్యత గురించి వివరించారు. లలితసహస్ర నామాలు, పూజలు పాఠశాలలో జరిగాయి. కార్యక్రమంలో నాగరాజు, కోట వెంకటేశ్వర్లు, డాక్టర్ శ్రీధర్, పి రామకోటేశ్వరరావు, అబ్బూరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో ఎంఆర్ వ్యాక్సిన్


అంగన్‌వాడీ కేంద్రంలో ఎంఆర్ వ్యాక్సిన్ వేస్తున్న డాక్టర్ శ్రీజ్యోతి

ముప్పాళ్ళ: మండలంలోని మూడు గ్రామాల్లో శుక్రవారం అంగన్‌వాడీ పిల్లలకు ఎంఆర్ వ్యాక్సిన్‌ను వేసినట్లు డాక్టర్ శ్రీజ్యోతి తెలిపారు. కుందురువారిపాలెం, ముప్పాళ్ళ, ఇరుకుపాలెం గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు ఎంఆర్ వ్యాక్సిన్‌ను వేశామన్నారు. 14 సంవత్సరాలలోపు పిల్లలందరికి ఎంఆర్ వ్యాక్సిన్ వేయాలని డాక్టర్ శ్రీజ్యోతి తెలిపారు. కార్యక్రమంలో ఎంపీహెచ్‌ఈవో భూపాల్‌రెడ్డి, సూపర్‌వైజర్లు పీటర్‌డానియేన్, ఏఎన్‌ఎంలు శోభారాణి, అన్నమ్మ, నీరజ పాల్గొన్నారు.

అల్పపీడన ప్రభావంతో రైతుల్లో ఆందోళన

- కొద్దిరోజుల క్రితం కురిసిన వర్షాలకు పత్తి, మిరపలో నిలిచిన వర్షపునీరు
- రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో రైతుల్లో దిగులు


వర్షాల వల్ల ఎర్రబడ్డ పత్తి మొక్క, వర్షాలకు తడుస్తున్న నూగు బుట్టలు

సత్తెనపల్లిరూరల్: అల్పపీడన ప్రభావంతో మరో 48 గంటలపాటు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు చెప్పటంతో మండలంలోని అన్నదాతల్లో ఆందోళన మొదలైంది. రెండు రోజులుగా వర్షాలు కురుస్తుండటం, మరో రెండు రోజులపాటు వర్షాలు పడతాయని అధికారులు చెప్పటంతో రైతన్నకు కంటిమీద కునుకులేకుండా ఉంది. మండలంలో సుమారు 8 వేల హెక్టార్లలో పత్తి సాగైంది. ఇప్పుడిప్పుడే మిరప మొక్కలు నాటుతున్నారు. వర్షాలకు ముఖ్యంగా పత్తి రైతులు దిగులు చెందుతున్నారు. గత వారంలో కురిసిన వర్షాలకు, ఆదివారం ఎడతెరపిలేకుండా కురిసిన భారీ వర్షానికి మండలంలోని పలు గ్రామాల్లోని మాగాణి, పల్లపు నేలల్లో సాగైన పత్తి, మిరప చేలల్లో, భృగుబండ, గోగులపాడు, పాకాలపాడు, దీపాలదిన్నెపాలెం, కట్టమూరు, అబ్బూరు, గోరంట్ల గ్రామాలగుండా ప్రవహించే ఎద్దు వాగు పరివాహక ప్రాంతంలో సాగైన పత్తి చేలో కూడా వర్షపు నీరు నిలిచిపోయింది. ఆ నీటిని బయటకు పంపటానికి అన్నదాతలు నానాతంటాలు పడ్డారు. అప్పటి నుంచి మూడురోజులు మాత్రమే ఎండకాయటం జరిగింది. అప్పటి వానకే నేల ఇంకా తడారకముందే రెండు రోజులు నుంచి మరలా వర్షాలు కురుస్తుండటం పంటలకు కీడు చేస్తుందని రైతులు వాపోతున్నారు. మూడు రోజుల క్రితం వరకు నీళ్ళల్లో నానిన పత్తి, మిరప మొక్కలు మరలా వర్షాలు పడుతుండటంతో ఉరకెత్తే అవకాశం ఉందని రైతులు చెబుతున్నారు.

ముప్పాళ్లలో...

ముప్పాళ్ల: మండలంలో కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు పంటలకు నష్టం వాటిల్లుతుందని రైతులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. పత్తి పైరులో వర్షాల వల్ల మొక్కలు అక్కడక్కడ ఉరకెత్తి ఎర్రబారిపోతున్నాయి. నూగు బుట్టలు వర్షానికి తడిసిపోతున్నాయని, దీంతో బూజుపట్టి నూగులు పాడైపోతాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్షాల వల్ల చేలల్లో నీరు నిలబడి మినుము కూడా ఆశించినంత దిగుబడి రాదని రైతులు చెబుతున్నారు. ముప్పాళ్ళలో మాగాణి భూములు కావటంతో మూడు సంవత్సరాలుగా వరిని సాగు చేయటంలేదు. దీంతో ఎక్కువమంది రైతులు పత్తిని సాగు చేస్తున్నారు. మాగాణి భూములు కావటంతో వర్షాలకు పొలాల్లో నీరు నిలిచి మొక్కలు ఉరకెత్తుతున్నాయని రైతులు చెబుతున్నారు. మండలంలో 4,619 హెక్టార్లలో ప్రత్తి, 45 హెక్టార్లలో మొక్కజొన్న, 226 హెక్టార్లలో మినుము, 41 హెక్టార్లలో పెసర, 179 హెక్టార్లలో నువ్వులు, 248 హెక్టార్లలో పసుపు, 33 హెక్టార్లలో కంది, 30 హెక్టార్లలో మిర్చి, 50 హెక్టార్లలో జూట్, మరో 50 హెక్టార్లలో కూరగాయలు, పూలు రైతులు సాగు చేస్తున్నారు. ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల పత్తి, మినుము, పెసర పంటలకు నష్టమని చెబుతున్నారు.

పత్తిలో మెగ్నిషియం లోపం



వర్షాల వల్ల పత్తిలో మెగ్నీషియం లోపం ఉంటుంది. భూమిలో నుంచి పోషక విలువలను తీసుకొనే శక్తిని మొక్క కోల్పోవటంతోటే ఈ పరిస్థితి వస్తుంది. రెండు రోజులకు ఒకసారి యూరియా, పొటాషియం నైట్రేట్, మెగ్నిషియం సల్ఫేట్‌ను వివిధ మోతాదుల్లో పిచికారి చేయటంతో సమస్యను పరిష్కరించవచ్చు. **- ఏవో సుజాత.**

నేడు క్రెడిట్ క్యాంపు

మేడికొండూరు: మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీతో పాటు కాపు కార్పొరేషన్ ద్వారా రుణాల కొరకు దరఖాస్తు చేసుకున్న వారికి శనివారం మేడికొండూరు మండల పరిషత్ కార్యాలయంలో క్రెడిట్ క్యాంపు నిర్వహిస్తున్నట్టు ఎంపీడీవో కరణం పద్మశ్రీ శుక్రవారం తెలిపారు. ఆయా కార్పొరేషన్‌లకు ఆన్‌లైన్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకున్న వారు తమ ఆధార్, రేషన్ కార్డుతో పాటు విద్యార్హత, కుల ధ్రువీకరణ పత్రాలు తీసుకొని శనివారం ఉదయం పది గంటలకు హాజరు కావలసిందిగా ఆమె కోరారు. గతంలో రుణాల కోసం ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకొని రుణాలు తీసుకోని వారు సైతం క్రెడిట్ క్యాంపునకు హాజరు కావసిందిగా ఎంపీడీవో వివరించారు.

యువతి కనిపించటం లేదని ఫిర్యాదు

సత్తెనపల్లి: పట్టణంలోని కూరగాయల మార్కెట్ ఏరియాకు చెందిన ఆర్.శ్రీలక్ష్మీ అనే యువతి కనిపించటంలేదని కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదుమేరకు గురువారం రాత్రి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ సీఐ సాంబశివరావు తెలిపారు. బుధవారమే ఇంటి నుంచి శ్రీ లక్ష్మీ వెళ్ళిపోయిందని, బంధువుల ఇంటి వద్ద వెతికినప్పటికీ ప్రయోజనం లేకపోవటంతో ఫిర్యాదు చేసినట్లు కుటుంబసభ్యులు పేర్కొన్నారు. ఆర్.శ్రీలక్ష్మి ఆత్మనూన్యతకు గురైనట్లు కూడా కనిపిస్తుందని కుటుంబసభ్యులు ఫిర్యాదులో పేర్కొన్నారన్నారు.

గ్రామసభలను సద్వినియోగం చేసుకోవాలి


కంటెపూడిలో జరిగిన సభలో రైతుల సమస్యలు వింటున్న తహసీల్దార్ శంకరబాబు

కంటెపూడి, కొమెరపూడి(సత్తెనపల్లిరూరల్): రైతుసేవలో రెవెన్యూ శాఖ గ్రామసభలను రైతులు వినియోగించుకోవాలని తహసీల్దార్ శంకరబాబు అన్నారు. మండలంలోని కంటెపూడి, కొమెరపూడి గ్రామాల్లో శుక్రవారం గ్రామసభలు జరిగాయి. కంటెపూడిలో 5, కొమెరపూడిలో 6 అర్జీలు వచ్చినట్లు తహసీల్దార్ చెప్పారు. వీటిలో అడంగల్‌లో పేరు నమోదు కొరకు 9, పాసు పుస్తకం కొరకు ఒకటి, 22-ఎ లిస్టులో సర్వే నెంబర్ తొలగింపునకు ఒక దరఖాస్తు వచ్చాయన్నారు. ఆర్ఐ నాగేశ్వరరావు, వీఆర్వో కృష్ణారావు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

దమ్మాలపాడులో...

ముప్పాళ్ళ: మండలంలోని దమ్మాలపాడులో శుక్రవారం రైతుసేవలో రెవెన్యూశాఖ గ్రామసభ జరిగింది. గ్రామసభలో అడంగళ్‌లో పేర్ల నమోదు, పాస్ పుస్తకాలు, సర్వేకు 36 దరఖాస్తులు అందాయని తహసీల్దార్ జి.సుజాత తెలిపారు. రైతుల గ్రామాల వద్దకే వెళ్ళి సమస్యలను పరిష్కరించేందుకు ప్రవేశపెట్టిన రైతుసేవలో రెవెన్యూ శాఖ కార్యక్రమాన్ని ఉపయోగించుకోవాలని తహసీల్దార్ అన్నారు. కార్యక్రమంలో ఆర్ఐలు సత్యం, శ్రీనివాసరావు, వీఆర్వోలు పాల్గొన్నారు.



పట్టణంలోని సుగాలీకాలనీలో గల మండల పరిషత్ ఆదర్శ పాఠశాలలో మధ్యాహ్న భోజనానికి మురిగిపోయిన గుడ్లను సరఫరా చేస్తున్నారని వార్డు కౌన్సిలర్ పున్నయ్యనాయక్ శుక్రవారం విలేకరులకు తెలిపారు. మధ్యాహ్న భోజనం పథకానికి అందిస్తున్న గుడ్లను పరిశీలించగా, కాంట్రాక్టర్ సరఫరా చేసిన చాలా గుడ్లు మురిగిపోయాయని ఆయన తెలిపారు. **- సత్తెనపల్లి.**

బడీడు చిన్నారులను గుర్తించాలి

● సర్వ శిక్ష అభియాన్ సీఎంవో అరుణకుమారి


మాట్లాడుతున్న సీఎంవో అరుణకుమారి

తెనాలి రూరల్ : పాఠశాలలకు వెళ్లకుండా బయట ఉన్న పిల్లలను గుర్తించేందుకు ఏర్పాటు చేసిన సర్వేను వేగవంతం చేయాలని సర్వ శిక్ష అభియాన్ సీఎంవో కె.అరుణకుమారి సూచించారు. ఈ సర్వే పరిశీలనకు శుక్రవారం ఇక్కడికి విచ్చేశారు. స్థానిక మండల విద్యావనరుల కేంద్రంలో సీఆర్పీలతోనూ, ఇన్‌స్ట్రక్టర్లతోనూ సమావేశం ఏర్పాటు చేశారు. మండలంలో బడికి రాకుండా ఎంతమంది చిన్నారులున్నారు? నివారణకు సీఆర్పీలు తీసుకున్న చర్యలపై ఆరా తీశారు. బాల్య వివాహాలు ఏవైనా జరిగాయా ఎన్ని గుర్తించారు? వారి వివరాలు పిల్లలు బడికి రాకపోవడానికి కారణాలు? వంటి పలు అంశాలపై చర్చించారు. అనంతరం ఎంఈవో మేకల లక్ష్మీ నారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో అరుణకుమారి మాట్లాడారు. డివిజన్ స్థాయి సర్వేను పరిశీలించే క్రమంలో ఇక్కడికి విచ్చేసినట్లు తెలిపారు. ఈనెల 20వ తేదీలోపు సర్వేను పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించినట్లు చెప్పారు. పనుల నిమిత్తం వలసలు వెళ్లేవారి వివరాలు సేకరించాలని, అందులో బడీడు పిల్లలు ఎంత మంది ఉన్నారు? అన్న విషయాలపై కచ్చితంగా రికార్డు రూపేణ తయారు చేయాలన్నారు. ఎంఈవో లక్ష్మీనారాయణ మాట్లాడుతూ మండలంలో 4,600 మంది బడికిరాని పిల్లలను గుర్తించినట్లు అందులో 3,000 మందిని తిరిగి పాఠశాలలో చేర్పించినట్లు చెప్పారు. సంగం జాగర్లమూడి, బుర్రిపాలెం గ్రామాల్లో ప్రభుత్వం ఈ ఏడాది ఆనందలహరి పేరుతో డిజిటల్ పాఠశాలలను ఏర్పాటు చేసిందన్నారు. కార్యక్రమంలో ఏసీఎంవో మోజెష్, సీఆర్పీలు, ఇన్‌స్ట్రక్టర్లు పాల్గొన్నారు.

జిల్లా వైద్యశాలలో సేవలు సంతృప్తికరం

● ఇన్‌చార్జి డీసీహెచ్‌ఎస్ ప్రసన్నకుమార్


డీసీహెచ్ ప్రసన్నకుమార్‌ను సత్కరిస్తున్న హాస్పిటల్ సిబ్బంది

తెనాలి క్రైం : తెనాలి ప్రభుత్వ జిల్లా వైద్యశాలలో సేవలు సంతృప్తికరం డీసీహెచ్‌ఎస్ డి. ప్రసన్న కుమార్ అన్నారు. శుక్రవారం తెనాలి జిల్లా ప్రభుత్వ వైద్యశాల సూపరిం టెండెంట్, సిబ్బంది సన్మానించారు. ఈ సందర్భంగా ప్రసన్నకుమార్ మాటాడారు. త్వరలో ప్రారంభం కానున్న తల్లీపిల్ల ల వైద్యశాలకు 34 మంది సిబ్బందిని కేటా యించినట్లు వెల్లడించారు. అలాగే జిల్లా వైద్యశాలలో ఇంటెన్సివ్ కేర్ యూనిట్ మంజూరైనట్లు పేర్కొన్నారు. ఈ సేవలు త్వరలో తెనాలి పరిసర ప్రాంత ప్రజలకు అందుబాటులోనికి రానున్నట్లు వివరించారు. హాస్పటల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్ సనత్‌కుమారి డీసీహెచ్‌ఎస్‌ను దుశాలువాతో నూ, పూలమాలతోనూ సత్కరించారు. కార్యక్ర మంలో హాస్పిటల్ పాలనాధికారి జీ శ్రీనివాస రావు వైద్యులు జె హనుమంతరావు, ఆర్‌ఎం వో సురేష్‌బాబు, సీహెచ్ నాగేశ్వరరావు, ఇతర సిబ్బంది ఉన్నారు.


అనంతపురంలో పందుల పెంపకం కోసం ఏర్పాటు చేసిన షెడ్లను పరిశీలిస్తున్న ఎంహెచ్‌వో రమణ

అనంత పురంలో పందుల పెంపకాన్ని పరిశీలించిన అధికారులు

తెనాలి రూరల్ : ప్రభుత్వ ఆదేశాల మేరకు అనంతరపురంలో పురపాలక సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న పందుల పెంపక విధానాన్ని పరిశీలించేందుకు శుక్రవారం అనంత పురంలో పర్యటించినట్లు ఎంహెచ్‌వో డాక్టర్ బీవీ రమణ తెలిపారు. పందుల నియంత్రణకు పురపాలక సంఘం అమలు చేస్తున్న విధానంపై అనంతరపురం మున్సిపల్ కమిషనర్ కే సత్యనారాయణమూర్తితో భేటీ జరిగింది. అనంతరం పందుల కోసం ఏర్పాటు చేసిన షెడ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంహెచ్‌వో రమణ మాట్లాడారు. అనంతరపురంలో పందుల కోసం పురపాలక సంఘ ఆధ్వర్యంలో పది ఖానాలు ఉండే విధంగా రెండు షెడ్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఒక్కో ఖానాలో పెద్దవి 12, చిన్నవి 20 పందుల చొప్పున ఉంచినట్లు చెప్పారు. వాటి సంరక్షణ, ఆహార బాధ్యత యజమానులే చూసుకుంటారని తెలిపారు. తెనాలిలోనూ మెరుగైన షెడ్లను ఏర్పాటు చేసే ఆలోచన ఉన్నట్లు తెలిపారు. ఈ పర్యటనలో చీరాల ఏఈ శ్రీనివాసరెడ్డి, తెనాలి డీఈ మన్నె నరసింహారావు ఉన్నారు.

సహకార రుణాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి

● జీడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ చంద్రమోహన్

దుగ్గిరాల: సహకార బ్యాంకులు ఇచ్చే రుణాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జీడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ చంద్రమోహన్ అన్నారు. దుగ్గిరాలలోని కేంద్ర సహకార బ్యాంకు బ్రాంచిలో గృహ మరమ్మతు రుణాలకు సంబంధించి ఏడుగురికి ఒక్కొక్కరికీ రూ.2లక్షల చొప్పున చెక్కులను శుక్రవారం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సహకార బ్యాంకులు ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.11.8కోట్ల రుణాలు అందించాయని అన్నారు. దుగ్గిరాల బ్రాంచి వారు రూ. 20లక్షల వరకూ రుణ ం ఇచ్చారని, రైతులకు అదనపు రుణాలను రూ.11లక్షల వరకూ ఇచ్చారని, క్యాష్ క్రెడిట్ కింద రూ. 2.15 కోట్లను అందించారని అన్నారు. బ్రాంచి మేనేజర్ డి. శ్రీనివాసరావు, బోడె మహేష్, దొడ్డా మహేష్, తలశిల వెంకటరమణ రైతులు పాల్గొన్నారు.

కాలనీ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి



పరిశుభ్రతపై రైల్వే కాలనీలో అవగాహన కల్పిస్తున్న డివిజనల్ ఇంజనీర్ అప్పలరాజు

తెనాలి క్రైం : రైల్వే కాలనీలోని పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత అందరిది అని విజయవాడ సెంట్రల్ సీనియర్ డివిజనల్ ఇంజనీర్ ఎస్ అప్పలరాజు సూచించారు. శుక్రవారం స్థానిక రైల్వే కాలనీలో ఏర్పాటు చేసిన స్వచ్ఛ భారత్ కార్యక్రమలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికీ తిరుగుతూ గృహిణిలకు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. చెత్తాచెదారం రోడ్లపై వేయరాదని నిర్దేశించిన ప్రాంతాల్లోనే వ్యర్థాలు ఉంచాలని తెలిపారు. అనంతరం రైల్వే హాస్పిటల్ వద్ద సదస్సు ఏర్పాటు చేసి సిబ్బందికి సూచనలు చేశారు. కార్యక్రమంలో డివిజనల్ మెడికల్ ఆఫీసర్ ఎం వివేక వర్ధని, స్టేషన్ మేనేజర్ షేక్ అబ్దుల్ హాక్, బాపట్ల ఏడీఎం ప్రకాష్, హెల్త్ ఇన్‌స్పెక్టర్ నరేష్ మీనా, ఎం సత్యరాజ్, సిబ్బంది పాల్గొన్నారు.

మెప్మా ఆర్‌పీలకు శిక్షణ


ఆర్‌ఎంలకు శిక్షణ ఇస్తున్న చిత్రం

తెనాలి రూరల్ : స్థానిక నాజరుపేటలోని పురపాలక సంఘ స్త్రీశక్తి భవన్‌లో పట్టణ పేదరిక నిర్మాలనా సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం మెప్మా ఆర్‌పీలకు శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేశారు. జిల్లా రిసోర్స్‌పర్సన్ నాగరాజు ముఖ్య అతిథిగా విచ్చేశారు. పంచ సూత్రాలు, లీడర్ల మార్పిడి, మహిళలకు జీవనోపాధి, సమైక్యల బలోపేతం, రికార్డుల నిర్వహణ, ఆర్‌పీల విధులు, బాధ్యతలపై వివరించారు. కార్యక్రమంలో ఐవీ శ్రీనివాసరావు, సీఎంఎం జయకుమార్, సీవోలు భవిత, హరిణి, సత్యవతి విజయకుమారి పాల్గొన్నారు.

22న లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు

తెనాలి టౌన్ : ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం, క్రిస్టియన్ మైనారిటీ, కాపు కార్పొరేషన్ ద్వారా రుణాలకు దరఖాస్తు చేసుకున్న మండలంలోని లబ్ధిదారులకు ఈనెల 22న ఉదయం 10 గంటలకు ఎంపీడీవో కార్యాలయంలో ఇంటర్వ్యూలున్నాయని ఎంపీడీవో డీ వీరయ్య శుక్రవారం తెలిపారు. ఒరిజినల్ సర్టిఫికెట్‌లతో హాజరు కావాలని కోరారు.

తెనాలి రైతు బజారులో
కూరగాయల ధరలు 1 కిలో రూపాయల్లో

టమాటా-49, వంకాయ-26,28 బెండ-20, మిర్చి- 18, కాకర-18,28 బీర-20, క్యాబేజి-22, క్యారెట్-52, దొండ-24, బంగాళదుంప-18, ఉల్లిపాయలు-24, గోరుచిక్కుడు-30, దోస-16, సొర-10, పొట్ల-6,12, అరటి(1)-6, చామ-26, పెద్దచిక్కుడు-36, ములక్కాయ-6, ఆకుకూర-కట్ట-4, బీట్ రూట్- 28, కీర-26, బీన్స్-62, క్యాప్సికం-50, నిమ్మకాయలు (డజను)-15



వైకుంఠపురంలో నేటి కార్యక్రమాలు

తెనాలి: వైకుంఠపురంలోని శ్రీ లక్ష్మీ పద్మావతీ సమేత శ్రీవేంకటేశ్వరస్వామి దేవస్థానంలో శుక్రవారం ఉదయం 5.00 గంటలకు అభిషేకం, 5.30 గంటలకు స్వామికి బిందె తీర్థం సమర్పించి 6 గంటలకు బాలభోగం, నివేదన చేస్తారు. ఉదయం 10 గంటలకు శాంతి కల్యాణం నిర్వహిస్తారు. 11.30 గంటలకు 50 మందికి అన్నదానం చేస్తారు. మధ్యాహ్నం 12.30 గంటలకు మహా నివేదన అనంతరం ఒంటి గంటకు ద్వార బంధన చేస్తారు. తిరిగి 3.50 గంటలకు ఆలయం తలుపులు తెరిచి రాత్రి 7.30 గంటలకు బాల భోగం, 8 గంటలకు ద్వార బంధనం నిర్వహిస్తారు.

తెనాలి సినిమా గైడ్

పెమ్మసాని- అనబెల్, **స్వరాజ్-** నిన్నుకోరి , **వీనస్-** నక్షత్రం, **గెయిటీ** - దువ్వాడ జగన్నాథం, **ప్రియ-** ఫిదా, **శ్రీప్రియ** -లై, **అలంకార్** -కొదమసింహం, **లక్ష్మి-** ఆనందోబ్రహ్మ, **శ్రీలక్ష్మి** - జయ జానకి నాయక **సంగమేశ్వర-** నేనే రాజు నేనే మంత్రి, **మినీ సంగమేశ్వర-** గౌతమ్‌నంద

హలో... ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో సామాజికపరమైన (వ్యక్తిగతమైనవి కాదు) సమస్యలు ఉన్నాయా? అలా ఉన్న సమస్యల గురించి ఫోన్‌చేసి ఆంధ్రజ్యోతికి తెలపండి. ఆ సమస్య పరిష్కారానికి సంబంధిత అధికారి దృష్టికి తీసుకువెళ్తాం.

సమయం : ప్రతి రోజు సాయంత్రం 6 నుంచి 8 గంటల మధ్య
ఫోన్ నెంబర్ : 08644-225900

భూ సరిహద్దుల రక్షణ రైతులదే..



తెనాలి టౌన్ : రైతు సేవలో గ్రామ సభలో తహసీల్దార్ సుబ్బారెడ్డి తదితరులు



కొల్లిపర: సిరిపురంలో 1-బీ ఖాతా నకలను రైతులకు అందజేస్తున్న తహసీల్దార్ వెంకటరమణమూర్తి

తెనాలి టౌన్ : భూ సరిహద్దుల రక్షణ బాధ్యత రైతులదేనని తహసీల్దార్ జీవీ సుబ్బారెడ్డి అన్నారు. స్థానిక ఐతానగర్‌లోని నన్నపనేని సీతారామయ్య, సరస్వతమ్మ కల్యాణ మండపంలో శుక్రవారం గ్రామ సభ జరిగింది. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడారు. భూ స్థితికి తగిన రుసుం చెల్లించి భూ సరిహద్దులను జాగ్రత్తగా కాపాడుకోవాల్సిన బాధ్యత రైతులపై ఉందని అన్నారు. ప్రజలకు సంబంధించిన భూ స్థితి రికార్డులను రికార్డు చేయడానికి ప్రజల భాగస్వామ్యం ఉండాలని, రైతులు బాధ్యతగా ఉండి పరిశీలించుకుంటే రికార్డులో తప్పులు జరగవన్నారు. నిరుపయోగంగా ఉన్న బోరు బావులు ఎక్కడ ఉన్నా వాటిని పంచాయతీ కార్యదర్శులు, మున్సిపాలిటీ సిబ్బంది గుర్తించి వెంటనే తమ దృష్టికి తీసుకొస్తే వాటిని మూసివేస్తామన్నారు. 10 అర్జీలు వచ్చినాయని, నెలాఖరులోపు పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ బాలాజీ సింగ్, సర్వేయర్ గోపాలరావు, వీఆర్వో శ్రావణ్‌కుమార్, మీ సేవా ప్రతినిధి పవన్‌కుమార్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

భూ సమస్యలు పరిష్కరించుకోవాలి

సిరిపురం (కొల్లిపర) : గ్రామ సభల ద్వారా రైతులు భూ సమస్యలను పరిష్కరించుకోవాలని తహసీల్దార్ వెంకటరమణమూర్తి శుక్రవారం మండల పరిధిలోని చివలూరు, సిరిపురం గ్రామాల్లో రైతు సేవలో రెవెన్యూ శాఖ గ్రామ సభలను అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటరమణమూర్తి మాట్లాడారు. మీభూమి పోర్టల్ గురించి అవగాహన కల్పించుడానికి కరపత్రాలు ముద్రించామని తెలిపారు. పట్టాలో పేరు, ఇంటి, తండ్రి, భర్తపేర్లు, ఆధార్ నంబరు వంటి చిన్న సమస్యలైతే వెంటనే పరిష్కరిస్తున్నట్లు తెలియజేశారు. సర్వేనంబరు, విస్తీర్ణంలో మార్పులు- చేర్పులు వంటి వాటికి రైతులు దస్తావేజుల జిరాక్స్ ఆర్జీతో జతచేసి గ్రామసభలలో ఇవ్వాలన్నారు. తొలుత భూములకు చెందిన రికార్డులను పరిశీలించారు. రైతులకు తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో ఆర్ఐ మూర్తి, సర్వేయర్ ప్రసాద్, ఏఎస్‌వో మనోహర్‌రెడ్డి, వీఆర్వోలు ప్రసన్నకుమారి, సబేష్టిన్ పాల్గొన్నారు.

ఆలయాల్లో శ్రావణ శుక్రవారం పూజలు

కొల్లిపర : శ్రావణ శుక్రవారం సందర్భంగా మండలంలోని దేవాలయాల్లో పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. మహిళలు వరలక్ష్మీ వ్రతాన్ని చేశారు. పండితులు, మహిళల చేత కలశాలతో పూజలు చేయించి, వరలక్ష్మీ వ్రతం గురించి తెలియజేశారు. మండల కేంద్రం కొల్లిపర శ్రీ గంగా పార్వతీ సమేత ముక్తేశ్వరస్వామి దేవస్థానంలో, శ్రీ వేణుగోపాలస్వామి దేవస్థానంలో, శ్రీ షిర్డీసాయిబాబా మందిరంలో పండితులు జగన్నాథాచార్యులు, కుమారస్వామి, కుటుంబరావు అమ్మవారిని అలంకరించి కుంకుమ పూజలు నిర్వహించారు. శ్రావణ మాసంలో ఆఖరి శుక్రవారం కావడంతో మహిళలు తమ ఇండ్లలో ఏర్పాటు చేసిన లక్ష్మీదేవి అమ్మవారి ప్రతిమలకు విశేష అలంకరణను, పూజలను చేశారు. ముత్తయిదువులను పిలిచి పసుపు, కుంకుమలు, తాంబూలాలు సమర్పించి, ఆశీర్వాదం పొందారు.

భట్టిప్రోలు: పవిత్ర శ్రావణ మాస శుక్రవారం సందర్భంగా మండలంలోని పలు ఆలయాల్లో మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక రథం సెంటర్లో



కొల్లిపర: శ్రీ జనార్ధనస్వామి ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న పండితులు

వేంచేసియున్న వేణుగోపాలస్వామి దేవస్థానంలో శుక్రవారం వేణుగోపాలస్వామి వారికి పూజలు నిర్వహించి, సామూహిక శ్రావణమాస పూజలు గావించారు. శ్రావణ మాసం ఆఖరి శుక్రవారం రిత్యా మహిళలు ఉదయం నుండే ఆలయాలకు చేరుకున్నారు. దేవాలయాలు విద్యుత్తు దీప కాంతులతో మెరిసిపోతున్నాయి. రాత్రి దేవాలయాల్లో భజనబృందాల ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక గీతాలను ఆలపించనున్నారు.

మహాలక్ష్మీ అమ్మవారికి చైర్మన్ పూజలు

తెనాలి అర్బన్ : నాజరుపేటలోని వేంచేసియున్న శ్రీ మహలక్ష్మీ అమ్మవారి ఆలయంలో మున్సిపల్ చైర్మన్ పెండేల వెంకట్రావు శుక్రవారం జరిగిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. శ్రావణ మాసం పురస్కరించుకొని ఆలయంలో ప్రతి



అమ్మవారికి చీరను సమర్పిస్తున్న చైర్మన్ వెంకట్రావు

వారమూ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి చీర, పసుపు, కుంకుమలను సమర్పించారు. కౌన్సిలర్లు శాంతకుమారి, దంతాల ప్రేమ్‌కుమార్, సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

22న మున్సిపల్ కార్మికుల చలో విజయవాడ

తెనాలి అర్బన్ : జీవో 279 రద్దు చేయాలని కోరుతూ ఈనెల 22న మున్సిపల్ కార్మికులు చలో విజయవాడ కార్యక్రమం విజయవంతం చేయాలని సీఐటీయూ నాయకు లు ఎస్కే. హుస్సేన్‌వలి తెలిపా రు. ఈ మేరకు శుక్రవారం అసిస్టెంట్ కమిషనర్ విజయసారధికి వినతిపత్రం అందించినట్లు తెలిపారు. కార్మికులంతా తరలివచ్చి ఆందోళన జయప్రదం చేయాలని కోరారు. మంగళగిరి వెంకటేశ్వర్లు, మరియమ్మ సుధాకర్ పాల్గొన్నారు.

స్వదేశీ ముద్దు... విదేశీ వద్దు

● ఎంపవర్ ఇండియా కార్యక్రమంలో చైతన్య పాఠశాల విద్యార్థుల ర్యాలీ



ఎంపవర్ ఇండియా ప్రదర్శనలో విద్యార్థులు

తెనాలి రూరల్ : స్వదేశీ వస్తువులను మాత్రమే వినియోగించాలని... విదేశీ వస్తువుల వాడకాన్ని తగ్గించాలని చైతన్య పాఠశాల విద్యార్థులు నినాదించారు. శుక్రవారం స్థానిక దేవీచౌక్‌లోని ఆ పాఠశాల విద్యార్థులు ఎంపవర్ ఇండియా కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. ప్లకార్డులు ప్రదర్శిస్తూ, నినాదాలు చేస్తూ బోస్‌రోడ్డు గుండా గాంధీచౌక్ వరకు ప్రదర్శన నిర్వహించారు. అక్కడ స్వదేశీ వస్తువుల వినియోగం ఆవశ్యకతపై సాంస్కృతిక ప్రదర్శనలు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ వీ పూర్ణిమ మాట్లాడారు. దేశ అభివద్ధిలో ప్రతి పౌరుడూ భాగస్వామి కావాలన్న లక్ష్యంతోపాటు విదేశీ వస్తువుల వాడకం తగ్గించి స్వదేశీ వస్తువులు వాడే విధంగా అవగాహన కల్పించడమే ఈ ర్యాలీ ముఖ్యోద్దేశం అని అన్నారు. చైనా ఉత్పత్తులు ఉపయోగించడం వలన ఏడాదికి రూ. 40వేల కోట్లు వారి ఆర్థిక వ్యవస్థకు పరోక్షంగా దోహదం చేస్తున్నామన్నారు. ఏజీఎం ఎన్ అంజియ్య, ఆర్వో అప్పాజీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తపాలా కాంట్రాక్టు ఉద్యోగుల ర్యాలీ

తెనాలి టౌన్ : తమ సమస్యలు పరిష్కరించాలని తపాలా శాఖలోని కాంట్రాక్టు ఉద్యోగులు నిరసన ర్యాలీ నిర్వహించారు. రెవెన్యూ డివిజన్‌లోని తెనాలి, రేపల్లె, పొన్నూరు గ్రామీణ ప్రాంతాల్లోని తపాల ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారం మూడోరోజుకు చేరిన సందర్భంగా ఈ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. గ్రామీణ తపాల శాఖలో కాంట్రాక్టు ఉద్యోగులున్నారని, వారిని కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. కమలేష్ చంద్ర కమిటీ నివేదికను అమలు



నిరసన ర్యాలీలో గ్రామీణ తపాలా ఉద్యోగులు

పరచాలన్నారు. పెన్షన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తెనాలి డివిజన్ గ్రామీణ తపాలా సంఘం అధ్యక్షుడు బీ కిరణ్‌కుమార్, సెక్రటరీ మేడా ఏసు, గ్రామీణ తపాలా ఉద్యోగులు పాల్గొన్నారు.

విద్యార్థులు లక్ష్యం పెట్టుకోవాలి



మాట్లాడుతున్న ఏపీ మాజీ ప్రిన్సిపల్ సెక్రటరీ పడమటి సుందరకుమార్

నగరం: జీవితంలో మనం సాధించాల్సిందేమిటో ముందుగా లక్ష్య నిర్దేశం చేసుకున్న వారు విజయం సాధించగలుగుతారని ఏపీ ప్రభుత్వ మాజీ ప్రిన్సిపల్ సెక్రటరీ పడమటి సుందరకుమార్ అన్నారు. శుక్రవారం స్థానిక శ్రీ వెలగపూడి రామకృష్ణా స్మారక కళాశాలలో నిర్వహించిన కెరీర్ గైడెన్స్ కార్యక్రమంలో ఆయన డిగ్రీ విద్యార్థులకు మార్గదర్శనం చేశారు. ఉద్యోగం, వ్యాపారం, పారిశ్రామిక రంగం, వైద్యం తదితర రంగాల్లో తమ జీవిత గమ్యాన్ని ఎంచుకోవాలన్నారు. ఆశయసాధనకు అవసరమైన క్రమశిక్షణ, కష్టపడి పనిచేయడం, అందరితోనూ కలిసిమెలసి మెలగడం, సమస్యను పరిష్కరించేందుకు తగిన ఆలోచనా విధానాలను చదువుకునే దశలోనే అభ్యాసం చేయాలన్నారు. లక్ష్యాన్ని సాధించే క్రమంలో ఎదురయ్యే సమస్యలను ఓర్పుతోనూ, నేర్పుతో నూ పరిష్కరించుకోవాలని అన్నారు. కార్యదీక్షతో కష్టించే వారికి అవసరమైతే ఆపన్నహస్తం అందించేందుకు వ్యక్తిగతం గానూ, చారిటబుల్ ట్రస్ట్ ద్వారా గానూ తాను సిద్ధంగా ఉన్నానన్నారు. కార్యక్రమంలో ఐ.క్యూ.ఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ గోగినేని హనుమంతరావు, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ సాతులూరి దాస్ పాల్గొన్నారు.

నెలాఖరుకు డిజిటల్ సర్వే పూర్తి

అమృతలూరు : మండల పరిధిలోని గ్రామాల్లో ఈ నెలాఖరులోపు గృహాల డిజిటల్ సర్వే పూర్తి కావాలని, లేకుంటే చర్యలు తప్పవని పంచాయతీ కార్యదర్శులను తెనాలి డివిజన్ పంచాయతీ అధికారి వీ.లక్ష్మణరావు



కార్యదర్శులతో సమావేశం నిర్వహిస్తున్న చిత్రం

చెప్పారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వర్షాకాలం దృష్ట్యా గ్రామాలోని మురుగు కాల్వల పూడిక తీయించాలని, అలాగే బ్లీచింగ్ చల్లించాలని ఆదేశించారు. ఇంటూరు, యలవర్రు గ్రామాల్లో పర్యటించి, పారిశుధ్యంపై అసంతృప్తి రి వ్యక్తం చేశారు. పలు రికార్డులను పరిశీలించారు. ఆయన వెంట ఎంపీడీవో శ్రీనివాసులు, ఈవోపీఆర్డీ మరియాదేవి ఉన్నారు.

ప్రవల్లికకు పలువురి అభినందనలు

దుగ్గిరాల: మండలంలోని పెదకొండూరు గ్రామానికి చెందిన బర్మా ప్రవల్లిక నూజివీడు ట్రిపుల్ఐటీలో సాధించినట్లు ప్రధానోపాధ్యాయుడు టి. శ్రీధర్ శక్రవారం తెలిపారు. ప్రవల్లిక ట్రిపుల్ఐటీలో సీటు పొందినందుకు గానూ ఆమెను హెచ్ఎం టి. శ్రీధర్, శ్రీమన్నారాయణ, పీఈటీ శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు అభినందించారు.

24 గంటల్లో పట్టాదారు పాసు పుస్తకం



దుగ్గిరాల: కేఆర్ కొండూరులో అధికారులకు అర్జీలిస్తున్న రైతులు



కొల్లూరు : ఈపూరు గ్రామసభలో తహసీల్దార్

కొల్లూరు : పట్టాదారు పాసు పుస్తకాలను 24గంటల్లో రైతులకు అందజేసే విధానాన్ని త్వరలో అమలు చేయబోతున్నట్లు తహసీల్దార్ ఏ శేషగిరిరావు స్పష్టం చేశారు. శుక్రవారం మండల పరిధిలోని ఈపూరు గ్రామంలో రైతు సేవలో రెవెన్యూశాఖ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. భూ సమస్యలపై అధికారులకు 14 మంది రైతులు అర్జీలు అందజేశారన్నారు. ప్రతి రైతూ తమ పొలం ఖాతాలను ఆధార్ నంబర్లుతో అనుసంధానం చేసుకోవాలని, తద్వారా కలిగే ప్రయోజనాల గురించి ఈ గ్రామ సభలో రైతులకు వివరించారు. కార్యక్రమంలో డీటీ రమేష్‌బాబు, ఆర్ఐ ప్రమీలాదేవి, పంచాయతీ కార్యదర్శి కల్యాణి, ప్రజా ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

రైతు సమస్యల పరిష్కారానికే ...

దుగ్గిరాల: రైతుసమస్యల సత్వర పరిష్కారం కోసమే రైతు సేవలో రెవెన్యూ సభలని తహసీల్దార్ ఎం. స్వర్ణలత అన్నారు. మండలంలోని కంఠంరాజుకొండూరు గ్రామంలో గ్రామసభ శుక్రవారం నిర్వహించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడారు. రైతులు, దీర్ఘకాలంగా ఉన్న సమస్యలను నేరుగా మాట్లాడేందుకు ఈ గ్రామసభలు ఉపయోగపడుతాయని, సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అడంగల్ కాపీలను అన్ని ధ్రువీకరణ పత్రాలుంటే గ్రామసభల ద్వారా సత్వరమే అందిస్తామని అన్నారు. పట్టాదారు పాసుపుస్తకాలకు ఐదు అర్జీలు, అడంగల్‌కు ఆరు, ఆధార్ సీడింగ్‌కు రెండు, ఇతర సమస్యలపై అర్జీ వచ్చినట్లు తహసీల్దార్ తెలిపారు. ఆర్ఐ ఫణికుమార్, సర్పంచ్ షేక్ నూర్జహాన్, ఎంపీటీసీ కొరిటాల నవరత్నం, సర్వేయర్ విజయ్ చార్లెస్; వీఆర్‌వో చంద్రశేఖర్, పలువురు రైతులు పాల్గొన్నారు.

మూల్పూరులో 27 అర్జీలు

మూల్పూరు (అమృతలూరు) : మండల పరిధిలోని మూల్పూరులో రైతు సేవలో రెవెన్యూ శాఖ గ్రామ సభను నిర్వహించారు. ఈ సభలో 27 అర్జీలు రాగా, 19 అర్జీలు ఆమోదించినట్లు చెప్పారు. మరో 9 అర్జీలను పరిశీలించి ఆమోదించనున్నట్లు తహసీల్దార్ శ్రీనివాసరావు తెలిపారు.

భట్టిప్రోలు: భూ సమస్యల సత్వర పరిష్కారానికే రైతు సేవలో రెవెన్యూ శాఖ గ్రామసభలని తహసీల్దార్ కేఎల్ ప్రసాద్ తెలిపారు. మండలంలోని వెల్లటూరు గ్రామ రెవెన్యూ కార్యాలయం వద్ద శుక్రవారం గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామసభలో రైతు లు వివిధ సమస్యలపై 7 అర్జీలు అందించారన్నారు. అడంగల్‌లో సవర ణల కోసం 4 అర్జీలు, అడంగల్‌కు ఆధార్ అనుసంధానం కోసం 3 అర్జీలు అందించారన్నారు. అర్జీలను పరిశీలించి, సత్వరమే సమస్యలను పరిష్కరిస్తామన్నారు.

కార్యక్రమంలో ఆర్ఐ శ్రీనివాసరావు, సర్వేయర్ ఆది రామచంద్రరావు, కంప్యూటర్ ఆపరేటర్ దరియా, వీఆర్వోలు, వీఆర్ఏలు పాల్గొన్నారు.



భట్టిప్రోలు : వెల్లటూరులో అర్జీని స్వీకరిస్తున్న తహసీల్దార్ కేఎల్ ప్రసాద్

మధ్యాహ్న ఏజెన్సీలకు ఎండీఎం లోగో బియ్యం



మాట్లాడుతున్న ఏఎస్‌వో ఎల్లమందయ్య, తహసీల్దార్ స్వర్ణలత, డీలర్‌లు

దుగ్గిరాల: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకాలకు ఎండీఎం లోగో ఉన్న బియ్యాన్నే ఏజెన్సీలకు అందించాలని సీఎస్‌డీటీ మెహర్‌కుమార్ తెలిపారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన రేషన్ డీలర్‌ల సమావేశంలో ఆయన మాట్లాడారు. అన్ని ఎండీఎం ఏజన్సీలకు లోగో ఉన్న బియ్యాన్ని మాత్రమే ప్రతినెలా 5వ తేదీ లోపు అందించాలన్నారు. గత డిసెంబర్‌నెలలో నోట్లు రద్దు సమయంలో ఇచ్చిన కందిపప్పుకు, పామాయిల్‌కు డీడీలు రెండ్రోజుల్లోగా ఎంఎల్ఎస్ పాయింట్ ఇన్‌చార్జి అనిల్‌కు అందించాలన్నారు. ప్రతి నెలా 15వతేదీ వరకూ ఉదయం 8 నుంచి 11గంటల వరకూ, సాయంత్రం 4 నుంచి 8 గంటల వరకూ లబ్ధిదారులకు సరుకులు అందించాలన్నారు. ఏఎస్‌వో పి. యల్లమందరావు, తహసీల్దార్ ఎం. స్వర్ణలత, ఆర్ఐ ఫణికుమార్, డీలర్లు పాల్గొన్నారు.

జూదరుల అరెస్టు

కొల్లూరు : పేకాట ఆడుతోన్న 8 మంది జూదరులను శుక్రవారం అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి నగదును స్వాధీనం చేసుకున్నారు. ఎస్ఐ అశోక్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం... మండల పరిధిలోని గాజుల్లంక, ఆవులవారి పాలెం మధ్య ఉన్న ఇటుక బట్టీల్లో పేకాట ఆడుతున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. ఎస్ఐ, సిబ్బందితో పేకాట స్థావరంపై దాడులు చేశారు. ఈ క్రమంలో 8 మంది జూదరులను అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుంచి రూ. 30,100లను స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడుల్లో కానిస్టేబుల్, స్థానిక పోలీసులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న కారు-ముగ్గురికి గాయాలు

భట్టిప్రోలు: ద్విచక్ర వాహనాన్ని, కారు ఢీకొంది. ఈ ఘటనలో ఒకరికి తీవ్ర గాయాలు కాగా, ఇద్దరికి స్వల్ప గాయాలయ్యాయి.ఈ ఘటన వెల్లటూరు ఉత్తర సంఘం మలుపు వద్ద శుక్రవారం జరిగింది. భట్టిప్రోలు హెడ్‌కానిస్టేబుల్ రమణ తెలిపిన వివరాల ప్రకారం... కొల్లూరు మండలం చినపులివర్రు నుంచి ద్విచక్రవాహనం వస్తోంది. కొల్లూరు వైపునకు వెళుతున్న కారు మండలంలోని వెల్లటూరు ఉత్తర సంఘం మలుపు వద్దకు రాగానే ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టింది. ఈ ఘటనలో ద్విచక్రవాహనంపై ఉన్న ముగ్గురు వ్యక్తులు కిందపడ్డారు. ఒకరు తీవ్రంగా గాయపడ్డాడు. మరో ఇద్దరు స్వల్పంగా గాయాలపాలయ్యారు. సమాచారం మేరకు 108 సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని, క్షతగాత్రుడిని తెనాలి వైద్యశాలకు తరలించారు. కేసును దర్యాప్తు చేస్తున్నట్లు రమణ తెలిపారు.



గుంపులుగా సంచరిస్తున్న వరాహాలు!

పట్టణంలో పందులు గుంపులు గుంపులుగా సంచరిస్తున్నాయి. రహదారి పక్కనే పలువురు వ్యర్థాలు వేస్తున్నారు. అక్కడకు పందులు చేరుకుంటున్నాయి. వర్షాకాల సీజనల్ కావడంతో వ్యాధుల బారిన పడకుండా వ్యక్తిగత పరిశుభ్రత తీసుకోవాలని అధికారులు హెచ్చరిస్తున్నారు. అయినా నిర్లక్ష్యం వీడలేదనడానికి మార్కెట్ సెంటర్లో తీసిన ఈ చిత్రం అందుకు నిదర్శనంగా నిలుస్తోంది. **-భట్టిప్రోలు**



విద్యార్థులకు బిస్కెట్లు అందజేస్తున్న ఎన్ఆర్ఐ రామకృష్ణ

హాస్టల్ విద్యార్థులకు బిస్కెట్ల అందజేత

అమృతలూరు : మండల కేంద్రంలోని బీసీ హాస్టల్ లో విద్యార్థులకు దాత బిస్కెట్లు శుక్రవారం అందజేశారు. గ్రామానికి చెందిన కొత్తపల్లి హనుమంతరావు, కమలమ్మల జ్ఞాపకార్థం వారి కుటుంబసభ్యులు సహకారంతో హాస్టల్ వార్డెన్ చంద్రశేఖర్‌కు ఎన్ఆర్ఐ రామకృష్ణ అందజేశారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి గొట్టిపాటి గంగాధర్, సర్పంచ్ కూచిపూడి సతీష్‌కుమార్, మైనేని రత్నప్రసాద్, భాస్కరరావు, చంద్రం, రాంబాబు పాల్గొన్నారు.

ఆకు కూరలు పెంచేందుకు స్థలం పరిశీలన

ముప్పాళ్ల(ఈపూరు): మండలంలోని ముప్పాళ్ల గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రాల సమీపంలో ఉన్న ఖాళీ స్థలాలను ఐసీడీయస్ ప్రాజెక్టు సీడీపీవో కే ప్రవీణ శుక్రవారం పరిశీలించారు.పోషక విలువలతో కూడిన ఆకుకూరలను అందించేందుకు ప్రతి అంగన్‌వాడీ కేంద్రం వద్ద ఖాళీస్థలం ఉంటే ఆకుకూరలు పెంచే విధంగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఆమెతో పాటు సర్పంచ్ మోదుగుల నరసింహారావు, సూపర్‌వైజర్లు రమాదేవి, పద్మజారాణి అంగన్‌వాడీ కార్యకర్తలు ఉన్నారు.

జీవీ తనయుని వివాహ రిసెప్షన్‌లో ప్రముఖుల సందడి





సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జీవీ , వధూవరులకు శుభాకాంక్షలు తెలుపుతున్న రాష్ట్రమహిళా కమిషన్ చైర్‌పర్సన్ నన్నపనేని, ఎమ్మెల్యే మోదుగుల

వినుకొండ : టీడీపీ జిల్లా అధ్యక్షుడు, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు తనయుడు హరీష్‌బాబు వివాహ రిసెప్షన్ వేడుకలు శుక్రవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్థానిక లయోలా ఉన్నత పాఠశాలలో నిర్వహించిన వేడుకల్లో రాష్ట్ర ప్రముఖులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబునాయుడు, పౌరసరఫరాల శాఖ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ నన్నపనేని రాజకుమారి, కృష్ణపట్నం సీఈవో ఎండ్లూరి అనిల్‌కుమార్, శివశక్తి గ్రూప్ ఆఫ్ కంపెనీస్ ఎండీ నందిగం శ్రీనివాసరావు, పెదకూరపాడు ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్, గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే మోదుగుల వేణుగోపాలరెడ్డి, జెడ్పీ మాజీ చైర్మన్ పాతూరి నాగభూషణం, సినీనటుడు జయప్రకాశ్‌రెడ్డి, వినుకొండ, నరసరావుపేట మున్సిపల్ చైర్‌పర్సన్‌లు సీహెచ్. సమీరాషమీమ్‌ఖాన్, నాగవరపు సుబ్బరాయగుప్తా, వినుకొండ మార్కెట్‌యార్డు చైర్మన్ మాదినేని ఆంజనేయులు, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ తుపాకుల కొండలరెడ్డి, జొన్నలగడ్డ వెంకటేశ్వర్లు, ఏజీపీ నలబోతు రామకోటేశ్వరరావు, ప్రముఖ న్యాయవాదులు ముప్పాళ్ల జ్ఞానేశ్వరరావు, పి.సైదారావు, యలవర్తి శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు యరమాసు కోటేశ్వరరావు, లగడపాటి వెంకట్రావు, మక్కెన రామాంజనేయులు, మక్కెన కొండలు, రాపర్ల జగ్గారావు, గడిపూడి విశ్వనాథం, బోడెపూడి ప్రసాద్, మద్దుల వెంకటకోటయ్యయాదవ్, సత్యనారాయణ యాదవ్, మద్దుల వెంకటేశ్వరరెడ్డి, బోడెపూడి గోవిందరాజులు, మేఘావత్ పెదతులశ్యానాయక్, ఆరికట్ల వాసుదేవరెడ్డి, సనిశెట్టి లక్ష్మీనారాయణ, సౌదాగర్ జానీబాషా, అనుమోలు సుబ్బారెడ్డి తదితరులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

భారీగా తరలివచ్చిన జనం

నియోజకవర్గం నలుమూలల నుంచి ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు తనయుని రిసెప్షన్ వేడుకలకు భారీగా జనం తరలివచ్చారు. ఈ సందర్భంగా 70 వేల మందికి భోజన ఏర్పాట్లు చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు రిసెప్షన్ వేడుకలకు ప్రజలు భారీగా తరలిరావడంతో పట్టణంలో పండుగ వాతావరణం నెలకొంది. ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ప్రజలను అప్యాయంగా పలకరించి భోజన సదుపాయాలను దగ్గరుండి పరిశీలించారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

రిసెప్షన్ వేడుకల్లో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. హైదరాబాద్ నుంచి ప్రముఖ మిమిక్రీ ఆర్టిస్ట్, సినీనటుడు శివారెడ్డి, గాయనీగాయకులు హేమచంద్ర, గీతామాధురి, మాలతిలు సాంస్కృతిక కార్యక్రమాలతో ప్రజలను అలరించారు. శివారెడ్డి మిమిక్రి ఆకట్టుకుంది.

ఆకట్టుకున్న మండపం

వారం రోజులుగా హైదరాబాద్, గుంటూరువారు సంయుక్తంగా లయోలా హైస్కూల్ ప్రాంగణంలో నిర్మించిన భారీ రిసెప్షన్ వేదిక పలువురిని అబ్బురపరిచింది. వర్షంపడినా ఎలాంటి అంతరాయం లేకుండా భోజన సదుపాయాలకు వేసిన షెడ్లలో ప్రజలు భోజనాలు చేశారు. బెంగళూరు నుంచి తెచ్చిన పూలతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దిన మంటపం వేడుకలకు హాజరైన ప్రముఖలతోపాటు నియోజకవర్గ ప్రజలను ఆకట్టుకుంది.

ప్రథమచికిత్సపై విద్యార్థులకు అవగాహన

వినుకొండ రూరల్: ప్రకృతి వైపరీత్యాలు, విపత్తులు జరిగినప్పుడు విద్యార్థులు సహాయకచర్యల్లో పాల్గొని బాధితులకు ప్రథమచికిత్స చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని ఇండియన్ రెడ్‌క్రాస్‌సొసైటీ సభ్యులు, వైద్యులు తెలిపారు. స్థానిక గంగినేని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు ప్రకృతివైపరీత్యాలపై యువజన సమాఖ్య, రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యులు, వైద్యుల ఆధ్వర్యంలో ప్రథమచికిత్సపై అవగాహన సదస్సును శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విజయ్, రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యులు బెల్లంకొండ ప్రసాద్, కళాశాల వైస్‌ప్రిన్సిపాల్ నిర్మలాదేవి, డాక్టర్ కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యార్థులకు న్యాయసేవపై సదస్సు

వినుకొండ రూరల్: మండలంలోని విఠంరాజుపల్లి సమీపంలో గల ఎస్ఆర్ బీఈడీ కళాశాలలోని విద్యార్థులకు న్యాయసేవపై అవగాహన సదస్సును శనివారం నిర్వహిస్తున్నట్లు జడ్జి అంబటి ఓంకార్ శుక్రవారం తెలిపారు. స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ర్యాగింగ్, ఈవ్‌టీజింగ్‌లకు దూరంగా ఉండాలని, అవసరమైన న్యాయసలహాలు అందించడం జరుగుతుందన్నారు.

రోడ్లకు పక్కన ఉన్న ఎరువు దిబ్బలను తొలగించాలి

● డీఎల్‌పీవో కృష్ణమోహన్

శావల్యాపురం: రోడ్లకు పక్కన ఉన్న ఎరువుదిబ్బలను తొలగించాలని డీఎల్‌పీవో కృష్ణమోహన్ అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎరువు దిబ్బలను తొలగించాలని ఈవోపీఆర్‌డీ ఫిరోజ్‌ఖాన్‌కు ఆదేశించారు. సంబంధిత రైతులకు నోటీసులు ఇవ్వాలని అన్నారు.



పోట్లూరు గ్రామంలో బోరుబావిని మూసివేయిస్తున్న ఎంపీడీవో చంద్రశేఖర్

బోరు బావులను ఉపయోగించుకోవాలి

ఎంపీడీవో చంద్రశేఖర్

పోట్లూరు (శావల్యాపురం): తీసిన బోరు బావులను రైతులు ఉపయోగించుకోవాలని, లేనిచో మూసివేయాలని ఎంపీడీవో చంద్రశేఖర్ తెలిపారు. మండలంలోని పోట్లూరు గ్రామంలో బోరుబావులను ఎంపీడీవో శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో బోర్లు వేసుకున్న రైతులు వ్యవసాయ అవసరాలకు ఉపయోగించుకోవాలని, లేనిపక్షంలో బోర్లు మూసివేయాలని తెలిపారు. కార్యక్రమంలో టీఏ హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

కమ్మవారిపాలెం సమగ్రంగా అభివృద్ధి

● కృష్ణపట్నం సీఈవో ఎండ్లూరి అనిల్‌కుమార్

నూజెండ్ల: కమ్మవారిపాలెం గ్రామాన్ని సమగ్రంగా అభివృద్ధి పరిచి ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని కృష్ణపట్నం పోర్ట్ సీఈవో ఎండ్లూరి అనిల్‌కుమార్ అన్నారు. సంవత్సరం కాలంగా దత్తత తీసుకొని అభివృద్ధి పరుస్తున్న స్వగ్రామం కమ్మవారిపాలెంలో అనిల్‌కుమార్ శుక్రవారం పర్యటించారు. ఆర్వో ప్లాంట్, బోర్లు, రోడ్ల పక్కన నాటిన మొక్కలను పరిశీలించారు. బంధుమిత్రులను అప్యాయంగా పలకరిస్తూ చిన్ననాటి మధురస్మృతులను గుర్తు చేసుకున్నారు. రామాలయంలో గ్రామస్థులతో సమావేశమై గ్రామాభివృద్ధికి చేయవల్సిన కార్యక్రమాలపై చర్చించారు. ఈ సందర్భంగా అనిల్‌కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పెంచడం బాధ్యతగా స్వీకరించాలన్నారు. ఉన్నత చదువుల ద్వారా ఉత్తమమైన ఉపాధి లభిస్తుందన్నారు. నైపుణ్య శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పిస్తామని హామీ ఇచ్చారు. గ్రామానికి రోడ్డు సౌకర్యం, కమ్యూనిటీ భవనం, గృహనిర్మాణం తదితర పనులు ప్రారంభించి త్వరితగతిన పూర్తిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణపట్నం పోర్ట్ అసిస్టెంట్ మేనేజర్ మన్నం చంద్రశేఖర్, దుగ్గిరాల యార్డు కార్యదర్శి ఎడ్లూరి బ్రహ్మం, గంగినేని రాధాకృష్ణమూర్తి, మేదరమెట్ల శ్రీనివాసరావు, త్రిపురాపురం మాజీ డీసీ గంగినేని చంద్రశేఖర్, మన్నం కుమార్, గ్రామపెద్దలు పాల్గొన్నారు.



గ్రామంలో పర్యటిస్తున్న కృష్ణంపట్నం పోర్ట్ సీఈవో అనిల్‌కుమార్

బోరుబావి, సమాంతర గుంత మూసివేత

వినుకొండరూరల్: మండలంలోని ఉమ్మడివరం గ్రామంలో బోరుబావి, సమాంతర గుంతను శుక్రవారం మూసివేశారు. కనువిప్పు కలగలేదా అని ఆంధ్రజ్యోతి జిల్లా పేజీలో వచ్చిన కథానికి స్పందించిన మండల అధికారులు స్పందించారు. అంతేగాక పొలాల్లో ఇళ్ల మధ్య ఉన్న బోర్లను మూసివేయాలని గ్రామంలో దండోరా వేయించారు. ఇక నుంచి బోర్లు వేసే కాంట్రాక్టర్లే నీరు పడని పక్షంలో మూసివేయాలని, లేకపోత కేసులను నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు.



బోరుబావిని, సమాంతర గుంతను మూయిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

విద్యార్థినికి ఆర్థికసాయం

ఈపూరు: మండలంలోని బొమ్మరాజుపల్లి ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థిని నాశిన ఐశ్వర్యకు బదిలీపై వెళ్లిన ప్రధానోపాధ్యాయురాలు జీ విజయలక్ష్మీ రూ.5వేలు ఆర్థికసాయం చేశారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనం హెల్పర్‌గా పని చేసే ఆదిలక్ష్మీ భర్త సుబ్బారావు అనారోగ్యంతో మృతి చెందాడు. ఆదిలక్ష్మీ,సుబ్బారావు దంపతులకు ముగ్గురు కుమార్తెలు. పిల్లలను చదివించేందుకు ఆర్థిక స్తోమత లేకపోవడంతో విజయలక్ష్మి రూ.5వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కొంగా వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు నాగబాబు, ఝాన్సీ, మల్లేశ్వరీ, అనూష, అపర్ణ తదితరులు పాల్గొన్నారు.

రైతు సేవలో గ్రామసభలు


గ్రామసభలో దరఖాస్తులను స్వీకరిస్తున్న డీటీ నరసింహారావు

వినుకొండరూరల్ : మండలంలోని పెరుమాళ్లపల్లి, ఏనుగుపాలెం గ్రామాల్లో గురువారం ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతు సేవలో రెవెన్యూ శాఖ అనే అంశంపై గ్రామ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా డీటీ నరసింహారావు మాట్లాడుతూ రెవెన్యూ శాఖలో రైతులకు ఉన్న సమస్యలను దరఖాస్తు రూపంలో అందజేయాలని కోరారు. ఈ నెలాఖరు వరకు మండలంలో గ్రామసభలు నిర్వహించడం జరుగుతుందన్నారు. సభల్లో మూడు దరఖాస్తులు వచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు ప్రకాశ్, ఫైన్‌బాబు, వీఆర్వో చిట్టిబాబు, జన్మభూమి కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ముక్కెళ్లపాడులో...

నూజెండ్ల: మండలంలోని ముక్కెళ్లపాడు గ్రామంలో రెవెన్యూ అధికారులు శుక్రవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. గ్రామస్థుల నుంచి రెవెన్యూ, సర్వే సమస్యలపై వినతిపత్రాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్ నాగేశ్వరరావు, ఆర్ఐ సుబ్బారావు, వీఆర్వో భుజంగరావు తదితరులు పాల్గొన్నారు.

కొండ్రముట్లలో..

ఈపూరు: మండలంలోని కొండ్రముట్ల గ్రామంలో శుక్రవారం రైతు సేవలో రెవెన్యూ శాఖ గ్రామ సభను పంచాయతీ కార్యాలయంలో నిర్వహించారు. సభలో పాల్గొన్న ఆర్ఐ నాగరాజారావు మాట్లాడుతూ భూసమస్యల పరిష్కారం కోసం రైతులు ధరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. కార్యక్రమంలో సర్వేయర్ అబ్బూరి శ్రీనివాసరావు, వీఆర్వోలు రామకోటయ్య, రామారావు,రైతులు పాల్గొన్నారు.

జోరు వాన.. మెట్ట పొలంలో నిలిచిన నీరు

పెసర, మినుము పంటలకు తీవ్ర నష్టం ● ఆందోళనలో రైతులు

ఈపూరు: వారం నుంచి కురుస్తున్న వర్షాలకు మాగాణి భూముల్లో మెట్ట పంటలకు తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఏర్పడింది. రెండేళ్ల నుంచి సాగర్ నీరు కరువై పంటలు సాగు చేయని రైతులు, ఈ ఏడాది ముందస్తుగా కురిసిన వర్షాలకు ప్రత్యామ్నాయ పంటల సాగుకు మొగ్గు చూపారు. మండలంలో కంది సుమారు 15 వందల హెక్టార్లు, పెసర 200 హెక్టార్లు, సజ్జ 150 హెక్టార్లు, మినుము వంద హెక్టార్లలో సాగు చేశారు. కాగా, ఎడతెరిపిలేని వర్షం కారణంగా అపరాల పంటలు దెబ్బతినే ప్రమాదం ఏర్పడింది. ఇప్పటికే ముదురు పెసర కాయలు బూజుపట్టి రంగు మారాయి. లేత పెసర ప్రస్తుతం పూత, పిందె దశలో ఉన్నాయి. వర్షానికి పూత రాలడంతో కాయ లు పడే పరిస్థితి లేదు. పైరు ఏపుగా పెరగడంతో సంతోషంగా ఉన్న రైతులు, వర్షాల కారణంగా పంట దెబ్బతినే అవకాశం ఉండటంతో ఆందోళన చెందుతున్నారు.


పొలంలో వర్షపు నీరు

పెసర పైరు అధికంగా కొండ్రముట్ల, బోడెపూడివారిపాలెం, సత్యన్నారాయణపురం, కొత్తనెల్లూరు, అంగలూరు, కొచ్చర్ల గ్రామాల్లో కందిలో అంతర పంటగా సాగు చేశారు. చీడపీడల నుంచి కాపాడుకునేందుకు పురుగు మందులు స్ప్రే చేసేందుకు వేల రూపాయలు ఖర్చు పెట్టారు. పంట చేతికి వచ్చే సమయంలో ప్రకృతి అన్నదాతపై కన్నెర్ర చేసింది. గురు, శుక్రవారాలలో ఆగకుండా వర్షం కురవడంతో పత్తి, జొన్న, కంది, పెసర పొలాల్లో వర్షపు నీరు నిలిచిపోయింది.


బూజుపట్టి రంగు మారిన పెసరకాయలు


పూత రాలిన లేత పెసర పైరు

పంట చేతికి వచ్చే పరిస్థితి లేదు



వర్షం వల్ల పెసర పంట చేతికి వచ్చే పరిస్థితి లేదు. రెండు ఎకరాల స్వంత పొలంతో పాటు మరో నాలుగు ఎకరాలు కౌలుకు తీసుకొని కంది, అంతర పంటగా పెసర సాగు చేశా. నాలుగు ఎకరాలు ముదురు,రెండ ఎకరాలు లేత సాగు చేశాను. ప్రస్తుతం పంట చేతికి వచ్చే పరిస్థితి లేదు.

- అత్తులూరి శ్రీనివాసరావు, రైతు, కొండ్రముట్ల

తగ్గిన దిగుబడి..

ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు పెసర పంటకు నష్టం వాటిల్లుతుంది. కందికి నష్టం లేదు. పెసర పైరు పూత దశలో ఉండటం వల్ల దిగుబడి బాగా తగ్గడంతోపాటు పంట దెబ్బతినే ప్రమాదం ఉంది.

- అశోకా, ఏఈవో, ఈపూరు

సినిమా గైడ్

అరుణా	నక్షత్రం
వెంకటేశ్వర	జయ జానకి నాయక
సురేష్	నేనే రాజు నేనే మంత్రి
కీర్తి	లై

ముఖ్యమైన ఫోన్ నెంబర్లు

శాసనసభ్యుడు	984950111
వ్యవసాయ శాఖాధికారి	8886614124
మున్సిపల్ కమీషనర్	9849905835
సర్కిల్ ఇన్‌స్పెక్టర్	9440796248
వినుకొండ తహసీల్దార్	9849904030
వినుకొండ ఎంపీడీవో	9849903368
వినుకొండ ఎంఈవో	9704440568
ఆర్టీసీ డీఎం	9959225431
మున్సిపల్ చైర్మన్	9440449361
పౌరసరఫరాల అధికారి	8897509585
ఆర్ అండ్‌బీ డీఈ	9440818328
ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ	9100121416

వినుకొండ కూరగాయల ధరలు (రూ.) 1 కిలో

టమోటా:రూ.40, వంకాయలు:రూ.30, బెండ: రూ.30, దొండ:రూ30, క్యారెట్ :రూ.60, క్యాబేజీ: రూ.30, దోస: రూ.20, పచ్చిమిర్చి:రూ.60,బంగాళదుంప: రూ.30, గోరు చిక్కుళ్లు:రూ.30, బీర :రూ.30, కాకర: రూ.30, బీట్‌రూట్: 60, పొట్లకాయ: రూ.30, పెద్ద చిక్కుళ్లు: రూ.60, మునక్కాయ (1): రూ.5, ఆకుకూర కట్ట: రూ.5

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో సామాజికపరమైన (వ్యక్తిగతమైనవికాదు) సమస్యలు ఉన్నాయా? అలా ఉన్న సమస్యల గురించి ఫోన్ చేసి ఆంధ్రజ్యోతికి తెలపండి. ఆ సమస్య పరిష్కా రానికి సంబంధిత అధికారి దృష్టికి తీసుకువెళ్తాం.

సమయం : ప్రతిరోజు సాయంత్రం 6 నుంచి 8 గంటల మధ్య
ఫోన్ నెంబర్ : 9985411238

ఎంఆర్ వ్యాక్సిన్‌ను ప్రతి చిన్నారి తప్పనిసరిగా వేయించుకోవాలి

వినుకొండరూరల్: ఎంఆర్ వ్యాక్సిన్‌ను ప్రతి చిన్నారి తప్పనిసరిగా వేయించుకోవాలని వైద్యాధికారి సునీల్‌నాయక్ అన్నారు. మండలంలోని ఏనుగుపాలెం, పెదకంచర్ల, పెరుమాళ్లపల్లి, కోటప్పనగర్, గోనుగుంట్లవారిపాలెం గ్రామాల్లోని పాఠశాలలో 813మంది విద్యార్థులకు గాను 740 మందికి శుక్రవారం ఎంఆర్ వ్యాక్సిన్ వేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ పున్నయ్య, సీహెచ్‌వో బేబీప్రమీల, మేరిజోన, ఏఎన్ఎంలు ఆదిలక్ష్మి, రమణ, ఆరోగ్య, ఆశ సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వనికుంట, కొండాయిపాలెం గ్రామాల్లో..

ఈపూరు: మండలంలోని వనికుంట, కొండాయిపాలెం గ్రామాల్లో శుక్రవారం వైద్య,ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో పిల్లలకు ఎంఆర్ వ్యాక్సిన్ వేశారు. తట్టు లాంటి వ్యాధుల నుండి రక్షించేందుకు 15యేళ్లల్లోపు వయస్సు చిన్నారులకు వ్యాక్సిన్ వేస్తున్నట్లు ఏఎన్ఎం వెంకటరత్నం తెలిపారు.


వనికుంటలో ఎంఆర్ వ్యాక్సిన్ వేస్తున్న ఆరోగ్య సిబ్బంది

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి: డీఎల్‌పీవో

వినుకొండరూరల్: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని డీఎల్‌పీవో కృష్ణమోహన్ తెలిపారు. మండలంలోని విఠంరాజుపల్లి గ్రామంలో శుక్రవారం ఆయన పారిశుధ్య పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా డీఎల్‌పీవో మాట్లాడుతూ ప్రజలు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటూ సైడ్‌కాలువల్లో ఎప్పటికప్పుడు మురుగునీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రైడేగా పాటించి పారిశుధ్య చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్‌డీ లిల్లిపుష్పం, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు, సర్పంచ్ విజయలక్ష్మి, ఎంసీవో ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

సంగం డెయిరీ బోనస్ పంపిణీ

శావల్యాపురం: మండలంలోని పోట్లూరు, కొత్తలూరు గ్రామాల్లో శుక్రవారం పాల ఉత్పత్తిదారులకు సంగం డెయిరీ బోనస్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మేనేజర్ యలవర్తి యోగేశ్వరరావు మాట్లాడుతూ పోట్లూరు గ్రామంలో 100మందికి రూ.7.20లక్షలు, కొత్తలూరులో 12మందికి రూ.80వేలు బోనస్‌ను అందజేశామని అన్నారు. పాల ఉత్పత్తిదారుల సంక్షేమమే సంగం డెయిరీ ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ గంగినేని హనుమంతరావు, సూపర్‌వైజర్ వెంకటేశ్వర్లు, సంగం అధ్యక్షులు దావులూరి వెంకటేశ్వర్లు, దివ్యకోలు శ్రీనివాసరావు, శావల్యాపురం సొసైటీ అధ్యక్షుడు దివ్యకోలు వెంకయ్య పాల్గొన్నారు.

ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై నిరసన

వినుకొండ : ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై కేంద్ర కమిటీ పిలుపు మేరకు ఈ నెల 28,29,30,31 తేదీల్లో మండల, పట్టణాల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు వై.రాధాకృష్ణమూర్తి తెలిపారు. స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జీఎస్‌టీ, రైల్వే, ఆర్టీసీ చార్జీలు పెంచి ప్రజలపై భారం మోపడంపై నిరసనగా కార్యక్రమాలు ప్రచార రూపంలో నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు కె.హనుమంతరెడ్డి, గుంజరి ఏసు, బి.కొండయ్య, ఎం. చిదంబరం, తిరుమలలక్ష్మి, మదార్‌వలి తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు రాధాకృష్ణమూర్తి